# పాంచరాత్ర వైఖానసాగమములలో 'క్రియ'- సవిమర్శక పరిశీలనము

రచయిత :

డా॥ ఎస్. బి. ఎస్. భట్టాచార్యులు
ఎం.ఏ., పిహెచ్.డి.,

1993

# పాంచరాత్రవైఖానసాగమములలో 'క్రియ'.
# సవిమర్శక పరిశీలనము


రచయిత :

**డా॥ ఎస్. వి. ఎస్. భట్టాచార్యులు**

ఎం.ఏ., పిహెచ్.డి.,



**1993**

పాంచరాత్ర వైఖానసాగమములలో "క్రియా"-
సవిమర్శక పరిశీలనము.

First Edition : 1993

Copies : 1000

Price : Rs. **50/-**

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
Acc. No. 49174
Date.
TIRUPATI

This book is published with the financial assistance of Tirumala-Tirupati Devasthanams under their scheme 'Aid to Publish Religious Books.'

For Copies :

Dr. S.B.S. BHATTACHARYA, M.A., Ph.D.,
Lecturer in Sanskrit
V.S. College, Nellore.

Printed at :

SRI SATYA SAI PRINTERS
6-2-151-C, T. Nagar,
Tirupati.

# పాంచరాత్ర వైఖానసాగమములలో 'క్రియ' — సవిమర్శక పరిశీలనము

## 1 ప్రథమాధ్యాయము :

### 1.1 పాంచరాత్రవాఙ్మయము :

ప్రవృత్తి మార్గమున విరక్తుడైన మానవుడు నివృత్తి మార్గమును ఆశ్రయించి, ఏకాన్తి ధర్మమును అవలంబించి, భగవంతుని ఉపాసించి, మోక్షమును పొందుటకు సాధన చేయును.[1] ఉపాసన సగుణము, నిర్గుణము అని రెండువిధములుగా నుండును. అందు నిర్గుణోపాసనము అందరకు సాధ్యమైనదిగాదు. సగుణోపాసనము చాలావరకు సులభ సాధ్యము. వ్యక్తి తనకు తానుగా స్వగృహమునందే సగుణోపాసన చేయుటకు వీలున్నది. కాని సామూహికముగ రాష్ట్రమునకు, దేశమునకు, లోకమునకంతటికిని మేలుకలుగవలెనను ఆకాంక్షతో సగుణారాధన చేయుటకు గ్రామమునందొక కేంద్రము కావలసి వచ్చినది. అట్లు

1. Jan Gonda, A History of Indian Literature, Vol. II. Fasc. 1. Medieval Religious Literature in Sanskrit, p. 51· Otto Harrassowitz Wiesbaden, 1977.

లోకములకు క్షేమము కలుగవలెనని భగవంతుని ఆరాధించుటకు ఏర్పడిన కేంద్రమే దేవాలయము. గ్రామనిర్మాణము, దేవాలయనిర్మాణము, విగ్రహనిర్మాణము ప్రతిష్ఠలతోపాటు నిత్యనైమిత్తిక కామ్యోత్సవాదులను నిర్వహించు విధులను బోధించు శాస్త్రములకే ఆగమశాస్త్రములని పేరు.

ఈ ఆగమశాస్త్రములు వైష్ణవ, శైవ, శాక్తభేదములతో మూడు విధములుగ నున్నవి. అందు వైష్ణవాగమములు విష్ణుపారమ్యమును, శైవాగమములు శివపారమ్యమును శాక్తాగమములు శక్తిపారమ్యమును బోధించుచున్నవి.[2] పాంచరాత్ర వైఖానసభేదముతో వైష్ణవాగమములు రెండు విధములు. శైవాగమములందును కామికాగమ కారణాగమాది భేదములున్నవి. శాక్తాగమములు తంత్రములను పేరుతో అనేక విధములుగా ప్రసిద్ధములైయున్నవి.

పైన పేర్కొనబడిన వైష్ణవాగమములలో ఒకటియగు పాంచ-రాత్రము ఒకప్పుడు ఏకాయన వేదముగ ప్రసిద్ధినందినది.[3] ఋగాది వేద విభాగము జరుగక ముందున్న వైదికవాఙ్మయమునకు ఏకాయనమను ప్రసిద్ధియున్నట్లు తెలియుచున్నది.[4] ఛాందోగ్యోపనిషత్తునందలి భూమ విద్యాప్రకరణమున నారదుడు సనత్కుమారునకు తాను అధ్యయన

---

2. Venkatachari, K.K.A. the crucial role of Agamas in Temple worship and in Hindu Society Agama and Silpa p. 1.
3. మూలభూతస్తు మహతో వేదవృక్షస్య యో మహాన్ ।
సద్బ్రహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రయమ్ ।
దివ్యైర్వ్రలాదిభిర్మన్త్రైః సాక్షాత్ప్రత్యుపాదకైః ।
అలంకృత మసందిగ్ధమవిద్యా తిమిరాపహమ్ ।
ఈ సం. 1. 20-21.
4. వేదమేకాయనం నామ వేదానాం శిరసి స్థితమ్ ।
తదర్థకం పాంచరాత్రం మోక్షదం తత్క్రియావతామ్ ।
శ్రీ. ప్ర. సం. 2.38.

మొదర్పిన విద్యలనుగూర్చి వివరించు సందర్భమున ఏకాయనప్రసక్తి వచ్చుచున్నది.[5]

యుగాదివేదవిభాగము జరిగిన తరువాత ఏకాయనవేదము అంతర్ధానమైనది. అంతర్హితమైన ఏకాయనవేదమును ఆధారముగ జేసి కొనియే శ్రీమన్నారాయణుడు, బ్రహ్మ, నారదుడు మొదలగు వారికి ఈ సాత్త్వతశాస్త్రమునుపదేశించెను. అయిదు అహోరాత్రములలో అయిదు గురికి ఈ శాస్త్రము బోధింపబడుటచే దీనికి పాంచరాత్రమను ప్రసిద్ధి కలిగినది. శ్రీమన్నారాయణుడుపదేశించిన ఈ శాస్త్రమును బ్రహ్మాదులు తిరిగి మహర్షులకుపదేశించిరి. ఆ ఉపదేశసంగ్రహములే సంహితలుగా ప్రసిద్ధినందినవి. ఇట్లు మహర్షి పరంపరగా, ఉపదేశవాహినిగా వచ్చిన ఈ శాస్త్రము అనేక రూపములతో, నామములతో సుప్రసిద్ధమైన పాంచ రాత్ర వాఙ్మయముగా విస్తరించినది.

### 1.1.1 ఆగమశబ్దార్థము :

భారతీయవాఙ్మయమును పరిశీలించినచో ఆగమశబ్దము సాంకేతికముగా ప్రయోగించబడినట్లు తెలియుచున్నది. "ఆఙ్" అను ఉపసర్గ ముందుగల గమనార్థకమగు "గమ్" అను ధాతువునకు "అచ్" ప్రత్యయము చేరగా ఆగమశబ్దమేర్పడుచున్నది.[6] ఆగమశబ్దార్థమును అనేక గ్రంథములు అనేక విధములుగా అభివర్ణించినవి, గమనార్థక ధాతువు

---

5. "ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేద-
మథర్వణం చతుర్థమితిహాస పురాణం పంచమం
వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకో
వాక్యమేకాయనం దేవ విద్యామ్"
ఛాం. ఉ. 7.1 2.

6. Varadachari, V. Agamas and South Indian Vaisnavisam. p. 10.

అన్నియు జ్ఞానార్థకములగుటను వైయాకరణ సంప్రదాయమునను సరించి ఆగమశబ్దమునకు "మోక్షప్రాపకమగు జ్ఞానమునుపదేశించు శాస్త్ర"మని అర్థము చెప్పుకొనవచ్చును. వాచస్పతిమిశ్రులు తమ తత్త్వవైశారది వ్యాఖ్యానమున ఆగమశబ్దమునకు ఇదే అర్థమును చెప్పియున్నారు.[7]

శబ్దకల్పద్రుమమునందు "సృష్టి, ప్రళయము, దేవతార్చనము, సాధనము, మంత్రపురశ్చరణము, యోగము అను షట్కర్మలను వివరించు శాస్త్రమునకు "ఆగమ"మను సంజ్ఞ చెప్పబడినది.[8]

తర్కవాచస్పత్యమునందు "సృష్టి, ప్రళయము, దేవతార్చనము, ఐహికసుఖసాధనము, మంత్రపురశ్చరణము, వశ్యాది షట్కర్మసాధనము, చతుర్విధ ధ్యానయోగము" అను ఏడు లక్షణములు గల శాస్త్రము ఆగమమని వివరింపబడినది.[9] ఆగమశబ్దము తంత్రవార్తికము నందును ఇదే విధముగా చెప్పబడినట్లు తెలియుచున్నది. అనాది సంప్రదాయసిద్ధమైన గురుశిష్య పరంపరద్వారా ఉపదేశక్రమాగతమైన శాస్త్ర సందర్భమే ఆగమమని లక్ష్మీతంత్రోపోద్ఘాతమునందు శ్రీమాన్ వి.కృష్ణమాచార్యుల వారు ఆగమశబ్దమును వివరించియున్నారు.[10]

---

7. A.S. P. 3.

8 శ.క. I. పు. 165.

9. సృష్టిశ్చ ప్రళయశ్చైవ దేవతానాం తథార్చనమ్ ।
సాధనం చైవ సర్వేషాం పురశ్చరణమేవ చ ।
షట్కర్మసాధనం చైవ ధ్యానయోగశ్చతుర్విధః ।
సప్తభిర్లక్షణైర్యుక్తం త్వాగమం తద్విదుర్బుధాః ।
త. వా. పు. 618.

10. ఆగమో నామ అనాది సంప్రదాయసిద్ధ గురుశిష్య-
పరంపరోపదేశక్రమాగత శాస్త్ర సందర్భః.
ల.తం. ఉపోద్ఘాతః పు. 1.

పాంచరాత్రశాస్త్రమునందలి పురుషోత్తమసంహితయందు "మోక్ష ప్రాప్తికి కావలసినఆచరణమునుపదేశించుటవలన, భగవన్మాహాత్మ్యమును వర్ణించుటవలన, తత్త్వజ్ఞానమును వివరించుటవలనను పాంచరాత్ర శాస్త్రమునకు ఆగమమను వ్యవహారము ఏర్పడినట్లు తెలియజేయ బడినది.11

1.1.2 ఆగమప్రామాణ్యము :

క్రీ.శ. దశమశతాబ్దములోనివాడు, శైవుడు, సుప్రసిద్ధనైయాయి కుడు అయిన జయంతభట్టు తన న్యాయమంజరి అను గ్రంథమునందు ఆగమప్రామాణ్యమును తదనుసారముగా జరుగు ఆరాధనావిధానము లను గురించి చర్చించెను. ఇతడు పురాణేతిహాస ధర్మశాస్త్రములను ఒక వర్గము క్రింద చేర్చి వాటినే ఆగమములనెను. ఇవి వేదప్రతిపాది తములైన విషయములకు అనుబంధములుగాను, ఉపోద్బలకములు గాను, వేదవాక్యములతో విరోధములేకను ఉండుటచే వేదతుల్యము లుగా ప్రామాణికములని ఇందు నిర్ధారణచేయబడినవి.12 జయంతభట్టు తన ఆగమడంబరమను వేరొక గ్రంథమున ఆగమముల ప్రామాణ్య మును గూర్చి వివరించుచు, ఛాందసుడగు ఒక ఋత్విక్కునకు ఆగమ సంప్రదాయవాదులకు మధ్య చిన్నవాదమును కల్పించెను. శైవ పాశు పత పాంచరాత్ర, శాక్త, సౌగతాద్యాగమములు అపార్థములనుబోధించు చున్నవని ఋత్విక్కు ఆక్షేపించగా ఈ ఆక్షేపమును ఖండించుచు, ధైర్య రాశి అనువాడు మోక్షమార్గ ప్రతిపాదనమే ఆగమముల ఏకైకలక్ష్య మని వాదించును. ఆగమములమధ్య పరస్పరము వైరుధ్యమేలేదనియు

---

11. ఆచార కథనాద్దివ్య గతిప్రాప్తి విధానతః ।
మాహాత్మ్యతత్త్వకథనాదాగమశ్చేతి గద్యతే॥
పు. సం. 1.13.

12. A.S. P. 3.

ఆగమములన్నియు పరమ పురుషార్థమగు మోక్షమును పొందుటకు కావలసిన సాధనమార్గములను బోధించునవే అనియు ఏకదీకరించెను. మానవుడు ఒకే నగరమును పలుమార్గములద్వారా ప్రవేశించు అవకాశమున్నట్లు మోక్షార్థియగు వానికి విభిన్నములైన ఆగమములను అనుగ్రహించి, స్వేచ్ఛగా వాటినుండి ఏ ఆగమమార్గము ననుసరించి నైనను జీవుడు తనను చేరు అవకాశమును భగవానుడే కల్పించియున్నట్లు వివరించెను.[13]

న్యాయమంజరిలో జయంతుడు ఆగమములను రెండువిధములుగ విభజించెను. అందు వేదావిరోధులగు ఆగమములు శైవ పాంచరాత్రములనెను. పాంచరాత్రోక్త ధర్మములు వైదికములని[14] సోపష్టంభముగ నిరూపించి ఆ శాస్త్రమప్రమాణమని నిరూపించుటకు సద్హేతువు లేవియును లేవని మహాజనపరిగ్రహము కలదని, కనుక అది ప్రమాణమే వని ఇట్లు ప్రతిపాదించెను—

"పంచరాత్రేపి తేనైవ ప్రామాణ్యముపవర్ణితమ్ ।
అప్రామాణ్య నిమిత్తం హి నాస్తి తత్రాపి కించన ॥"

---

13. A.S. P. 4.

14. వేదే చ పఠ్యతే "ఏక ఏవ రుద్రోఽవతస్థే న ద్వితీయః" (అథ.3) "ఇదం విష్ణుర్విచక్రమే" (తై.స. 12.13; ఋ.సం. 1.22.7) ఇతి రుద్రో విష్ణుశ్చ పఠ్యతే । తద్యోగాశ్చ తదారాధనోపాయా వేదేఽపి చోదితా ఏవ. శైవ-పాంచరాత్రయోస్తు తద్యోగా ఏవాన్యథోపదిశ్యంతే న చైష ఏవ వేదవిరోధః వైకల్పికత్వాదుపాయానామ్ అతః ఆప్తప్రణీతత్వాత్ వేదావిరుద్ధత్వాచ్చ న తయోర ప్రామాణ్యమ్.

న్యా.మం. పు. 636-637

క్రీ.శ. పదకొండవ శతాబ్దమునందుద్భవించిన కవికథకచక్రవర్తి శ్రీయామునాచార్యులు ఆగమప్రామాణ్యమను గ్రంథమును రచించి పాంచరాత్రాగమప్రామాణ్యమును పవిత్రముగ నిరూపించెను.

"పంచరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణః స్వయమ్"(మ.భా XII. 337. 63. A) మొదలగు ప్రమాణవచనములననుసరించి భగవత్ప్రణీతమగు పాంచరాత్రశాస్త్రమునకు వేదములవలె నిరపేక్ష ప్రామాణ్యము సిద్ధించుచున్నదని చక్కగా సిద్ధాంతీకరించెను.[15]

1.1.3 తంత్రశబ్దనిరుక్తి :

ఆగమములకే తంత్రములనియు వ్యవహారముకలదు. విస్తారార్థకమగు "తన్" ధాతువునకు ఉణాది ప్రత్యయము "ష్ట్రన్" చేరగా తంత్రమను శబ్దము ఏర్పడుచున్నది.[16] ఆగమశాస్త్రజ్ఞులు "తత్త్వమంత్రసమాశ్రితములైన విపులార్థములను వివరించునది, మానవులను భవబంధములనుండి కాపాడునది తంత్ర" మగునని తంత్రశబ్దమును వివరించుచున్నారు.[17]

---

15. ఏవమాది పురాణోక్తి సహస్రైః న్యాయబృంహితైః ।
వాసుదేవ ప్రణీతత్వం పంచరాత్రస్య నిర్ణీతమ్ ॥
కింతు వేదస్య నిత్యత్వే వదన్తే విపశ్చితః ।
తేన నిర్దోష విజ్ఞాన కారణత్వాత్ ద్వయోరపి ॥
నిర్విశంకం ప్రమాణత్వం భగవచ్ఛాస్త్రవేదయోః ।
తతశ్చ తుల్య శిష్టత్వాత్ వికల్పేన ప్రమాణతా ॥
ఇతి మత్వా తదాచష్ట సూత్రకారో మహామనాః ।
ఆ.ప్రా. పు. 130.

16. A.S.V. p. 10.

17. తనోతి విపులానర్థాన్ తత్త్వమంత్రసమాశ్రితాన్ ।
త్రాణం చ కురుతే యస్మాత్తంత్రమిత్యభిధీయతే ॥
పు.సం. 1,16.

"మానవులకు సకలపురుషార్థములు దేనివలన సిద్ధించుచున్నవో దేనివలన వారికి భవభయము తొలగునో అది తంత్ర" మని విష్ణు సంహిత నిర్వచించుచున్నది.[18]

తంత్రశబ్దమును శాస్త్రపర్యాయముగా అనేక శాస్త్రములయందు ప్రయోగించియున్నారు. తంత్రవార్త్తికము, షష్టితంత్రము, తంత్రసారము మొదలగు గ్రంథములు దీనికి ఉదాహరణములు. పరస్పరము సంబద్ధములైన సిద్ధాంతసమూహములనుపదేశించు శాస్త్రమునకే తంత్రమను పేరని వాత్స్యాయనుడు న్యాయభాష్యమున వివరించియున్నాడు.[19]

### 1.2 పాంచరాత్రశబ్దార్థము :

పాంచరాత్రమను సంజ్ఞ పంచరాత్ర శబ్దము నుండి ఏర్పడినది. పంచరాత్రశబ్దము "పంచ" "రాత్ర" అను శబ్దద్వయ సమ్మేళనమువలన ఏర్పడినది. "పంచ" శబ్దము సంఖ్యావాచకముకాగా "రాత్ర" శబ్దము "రాత్రి" శబ్దముయొక్క పరిణామరూపము. పాంచరాత్ర శబ్దము రాత్రి పంచకబోధకమైనను కాలక్రమమున రాత్రి పంచకోత్పన్నశాస్త్రబోధకముగా ప్రసిద్ధినందినది. ఇచ్చట రాత్రి శబ్దమునకు "నిశ" అను అర్థముగాక నవరాత్రాదులయందువలె "దివానిశ" (అహోరాత్ర) మను అర్థము కలిగియుండును.[20]

పాంచరాత్ర శబ్దవ్యుత్పత్తిని వివరించు వ్యాఖ్యానములనేకములు లభించుచున్నవి.

పురాణములు, వేదములు, వేదాంతములు, సాంఖ్యయోగములు అను అయిదు విద్యాస్థానములను ప్రకాశరహితముల నొనరించినందు

---

18 సర్వేఽర్థా యేన తన్యంతే త్రాయంతే చ భయాజ్జనాః ।
ఇతి తంత్రస్య తంత్రత్వం తంత్రజ్ఞాః పరిచక్షతే ॥
విష్ణు.సం. A.S. P. 11.

19. తంత్రమితరేతరాభిసంబద్ధస్యార్థసమూహస్యోపదేశః శాస్త్రమ్.
న్యా.ద. 1.1 26.

20. "రాత్రిశబ్దః అహోరాత్ర పరః"
ల.తం. ఉపో. పు. 8.

వలన ఈ శాస్త్రమునకు పాంచరాత్రమను వ్యవహారమేర్పడినదని పౌష్కరసంహితావచనము.[21]

తన పంచాయుధాంశ సంభవులగు శాండిల్య, ఔపగాయన, మౌంజ్యాయన, కౌశిక, భారద్వాజ మహర్షులు అయిదుగురికి, ఒక్కొక్కరికి ఒక్కొక్క దివారాత్రము చొప్పున పంచరాత్రులయందు, అనాదియై, రహస్యామ్నాయసంజ్ఞితమై, దివ్యమంత్రక్రియోపేతమై మోక్షైకఫల లక్షణమై వెలుగొందు ఏకాయనవేదమును జగన్నాథుడైన భగవానుడుపదేశించినందువలన ఈ శాస్త్రము లోకమునందు జనులందరిచేత పాంచరాత్రమని వ్యవహరించబడుచున్నదని ఈశ్వరసంహితవలన తెలియుచున్నది.[22]

ప్రసిద్ధములైనప్పటికిని పంచసంఖ్యాకములైన, సాంఖ్య, యోగ, జైన, బౌద్ధ, శైవశాస్త్రములు ఈ శాస్త్రసమక్షమునందు అంధకారముతో

---

21. పురాణం వేదవేదాంతం తథాన్యత్సాంఖ్యయోగజమ్।
పంచప్రకారం విజ్ఞేయం యత్ర రాత్ర్యాయతేఽబ్జజః।
ఫలోత్కర్షవశేనైవ పంచరాత్ర మితి స్మృతమ్॥
పౌ.సం. 38. 307-308.

22. పంచాయుధాం శాస్త్రే పంచ శాండిల్యశ్చౌపగాయనః।
మౌంజ్యాయనః కౌశికశ్చ భారద్వాజశ్చ యోగినః॥
ఈ.సం. 21-519.
అద్యమేకాయనం వేదం రహస్యామ్నాయ సంజ్ఞితమ్।
దివ్యమంత్రక్రియోపేతం మోక్షైక ఫలలక్షణమ్॥
పంచాపి పృథగేకైకదివారాత్రం జగత్ప్రభుః।
అధ్యాపయామాస యతః తదేతన్మునిపుంగవాః॥
శాస్త్రం సర్వజనైర్లోకే పంచరాత్రమితీర్యతే।
అందులోనే 21. 531-533.

చిందిన రాత్రులవలె ప్రకాశరహితములైనందువలన ఈ శాస్త్రమునకు పాంచరాత్రమను వ్యవహారము తగియున్నదనియు, చంద్రుడు, నక్షత్రములు పగటియందెట్లు ప్రకాశించవో అట్లే ఇతర శాస్త్రములైనను, ఈ శాస్త్రప్రకాశమునందు ప్రకాశించవు కనుక ఈ శాస్త్రమునకు పాంచరాత్రమను పేరు ఏర్పడినదనియు, సూర్యుడు తన సహస్రకిరణములతో లోకమును ప్రకాశవంతముగా చేయగా రాత్రులెట్లు తమంత తాముగానే క్షీణించుచున్నవో, అట్లే పాంచరాత్రశాస్త్రముదయించగానే ఇతర శాస్త్రములైనను క్షీణించుచున్నవి; కాబట్టి దీనికి పాంచరాత్రమను సంజ్ఞ తగియున్నదనియు పాద్మసంహిత ప్రకటించుచున్నది.[23]

జీవునకు పంచమహాభూతములు అజ్ఞానాంధకార వర్ధకములై రాత్రులవంటివగుచున్నవనియు, వానియందలి సంగము ఈ శాస్త్రజ్ఞానమువలన నశించుటచే దీనికి పంచరాత్రమను సంజ్ఞ ఏర్పడినదనియు బోధింపబడినది. అట్లే పంచభూతములు, గర్వము బుద్ధి అవ్యక్తము అను అజ్ఞానస్వరూపములగు రాత్రులు, పురుషుడు, ఈ శాస్త్రమునందు ప్రతిపాదింపబడుటచే దీనికి పంచరాత్రమను పేరేర్పడినదని పరమ సంహితయందు చెప్పబడినది.[24]

---

23. పంచేతరాణి శాస్త్రాణి రాత్రీయంతే మహాన్త్యపి।
తత్సన్నిధౌ సమాఖ్యాసౌ తేన లోకే ప్రవర్తతే।
చంద్రతారాగణం యద్వద్భాసతే నైవ వాసరే।
తథేతరాణి శోభన్తే పంచ వైవాస్య సన్నిధౌ।
పంచత్వమథవా యద్వద్దీప్యమానే దివాకరే।
ఋచ్ఛన్తి రాత్రయస్తద్వదితరాణి తదన్తికే॥
పా.సం. I. 1.72.74.

24. మహాభూతగణాః పంచరాత్రయో దేహినః స్మృతాః।
తద్యోగాద్వినివృత్తిర్వా పంచరాత్రమితి స్మృతమ్॥
భూతమాత్రాది గర్వశ్చ బుద్ధిరవ్యక్తమేవచ।
రాత్రయః పురుషశ్చోక్తం పంచరాత్ర మిదం తతః॥
ప.సం. I 39-41.

మొదటిది బ్రహ్మరాత్రమనియు, రెండవది శివరాత్రమనియు మూడవది ఇంద్రరాత్రమనియు నాల్గవదినాగరాత్రమనియు, అయిదవది ఋషిరాత్రమనియు ప్రసిద్ధినందిన, పంచరాత్రులయందు ఈ శాస్త్రము పదేశింపబడిన కారణముగా దీనికి పాంచరాత్రమను వ్యవహార మేర్పడినదని భారద్వాజ సంహిత తెలియజేయుచున్నది.[25]

ఒకటిన్నరకోటిశ్లోక సంఖ్యగల ఈ శాస్త్రము విష్ణువుచేత రాత్రి పంచకమున బోధింపబడుటచే పాంచరాత్రమను సంజ్ఞ ఏర్పడినదని మార్కండేయసంహితద్వారా తెలియుచున్నది.[26]

శబ్దాది పంచవిషయములు, లేదా పంచమహాభూతములు అంధకారమయములైన పంచరాత్రులుగా పేర్కొనబడుచున్నవి. పరమ తేజోమయమైన భగవన్మూర్తిని దర్శించుటచే అట్టి పంచరాత్రులు నశించునని బోధించుటవలన సర్వాజ్ఞానవినాశకమైన ఈ శాస్త్రమునకు పంచరాత్రమను సంజ్ఞ ఏర్పడియున్నదని విష్ణుసంహితావచనము.[27]

---

25. ప్రథమం బ్రహ్మరాత్రం తు ద్వితీయం శివరాత్రకమ్।
తృతీయ మింద్రరాత్రం తు చతుర్థం నాగరాత్రకమ్॥
పంచమం ఋషిరాత్రం తు పంచరాత్రమితి స్మృతమ్।
ఏవం జాతం ఋషిశ్రేష్ఠః పంచరాత్రం పురాయుగే॥
భా.సం. 2.12-13.

26. సార్ధకోటి ప్రమాణేన కథితం తస్య విష్ణునా।
రాత్రిభిః పంచభిః సర్వం పంచరాత్రమతః స్మృతమ్॥
మా.సం. 1.22-23.

27. రాత్రయో గోచరాః పంచశబ్దాది విషయాత్మకాః।
మహాభూతాత్మకా వాత్ర పంచరాత్రమిదం తతః॥
అహావ్యతు పరం తేజో య త్రైతాః పంచరాత్రయః।
నశ్యంతి పంచరాత్రం తత్సర్వాజ్ఞానవినాశనమ్॥
వి.సం. 1 49-51.

వైకుంఠమునందు పరరూపముగను, క్షీరసముద్రమునందు వ్యూహరూపముగను, అవతారములయందు విభవరూపముగను, సర్వ ప్రదేశములయందును అంతర్యామిరూపముగను, ఆలయములయందు అర్చారూపముగను, పరబ్రహ్మస్వరూపము పంచవిధములుగనున్నట్లు తెలియజేయబడుచున్నందువలన మోక్షప్రాపకమగు ఈ శాస్త్రమునకు పాంచరాత్రమను వ్యవహారము తగియున్నదని అహిర్బుధ్న్యసంహిత యందు చెప్పబడుచున్నది.[28]

సాంఖ్యము, యోగము, శైవము, వేదములు, ఆరణ్యకములు ఈ ఐదున్నూ సాధకునకు ఆత్మసందేశములైనందువలన అయిదు రాత్రులుగా చెప్పబడినవి. ఈ అయిదు విద్యలవలన పొందదగిన పరమానందమును ఒకే ఒక శాస్త్రము అందించుచున్నందువలన ఈ శాస్త్రమునకు పాంచరాత్రశాస్త్రమను సంజ్ఞ ఏర్పడినదని శాండిల్య సంహితావచనము.[29]

శ్రీమన్నారాయణమూర్తి నుండి బ్రహ్మ, ఒకటిన్నరకోటిశ్లోక సంఖ్యగల ఈ శాస్త్రమును పంచరాత్రులలో వినిన కారణముగా ఈ శాస్త్రమునకు పాంచరాత్రమనుపేరు వచ్చెనని పురుషోత్తమసంహిత

---

28. తత్పరవ్యూహ విభవ స్వభావాది నిరూపణమ్ ।
పాంచరాత్రాహ్వయం తంత్రం మోక్షైకఫలలక్షణమ్ ॥
అహి. సం. 11.63-64.

29. సాంఖ్యం యోగస్తథా శైవం వేదారణ్యే చ పంచకమ్ ।
ప్రోచ్యంతే రాత్రయః కాంతే ఆత్మసంద సమర్పకాః
పంచానాం మిళితో యోఽర్థః స యత్ర సమవాప్యతే ।
పరమానందమేకత్ర ప్రాప్నోతి పరమాత్మనః ॥
శా.సం. 1.4.75-76.

వలన తెలియుచున్నది.[30] ఇదే అభిప్రాయమును పరమపురుష సంహితకూడ వ్యక్తము చేయుచున్నది.[31]

కృతయుగమునందు కేశవుడు అనంతునకు మొదటిరాత్రియందును గరుడునకు రెండవరాత్రియందును, విష్వక్సేనునకు మూడవరాత్రి యందును, బ్రహ్మకు నాల్గవరాత్రియందును, రుద్రునకు అయిదవరాత్రి యందును వేర్వేరుగా ఈ శాస్త్రమునుపదేశించినందువలన దీనికి పాంచరాత్రమను వ్యవహారమేర్పడినదని విహగేంద్రసంహితవలన తెలియుచున్నది.[32]

పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము అను పంచ భూతములు మానవుని అవిద్యవలన ఏర్పడినవి. ఇవి జీవులకు రాత్రుల వంటివి. ఇట్టి అయిదు విషయములతో జీవునకు ఏర్పడిన సంబంధమును

---

30. సార్ధకోటిప్రమాణేన బ్రహ్మణా కేశవాచ్ఛ్రుతమ్ ।
రాత్రిభిః పంచభిః సర్వం పాంచరాత్రాగమం స్మృతమ్ ॥
ప.సం, 1, 6-7,

31. శ్రీమన్నారాయణః శౌరిః హరిః పరమపూరుషః ।
పంచరాత్రిషు తత్సర్వం బ్రహ్మణోఽహ్యవదత్స్వయమ్ ॥
ప. పు. సం. 1-24.

32. అథ కృతయుగే ప్రాప్తే కేశవేన ప్రసాదితాః ।
అనంతో గరుడశ్చైవ విష్వక్సేనః కపాలభృత్ ॥
బ్రహ్మా ఇత్యేవ పంచైతే శృణ్వంతి పృథగీరితమ్ ।
అనంతః ప్రథమే రాత్రౌ గరుడశ్చ ద్వితీయకే ॥
తృతీయరాత్రే సేనేశః చతుర్థే వేధసా (?) శ్రుతమ్ ।
రుద్రః పంచమరాత్రేచ శ్రద్ధాశాస్త్రం పృథక్ పృథక్ ॥
విహ. సం. 1. 34-36.

తొలగించ సమర్థమైనందువలన ఈ శాస్త్రమునకు పాంచరాత్రమని పేరు ఏర్పడినది.[33]

పృథివ్యాది భూతములు, రూపరసాదిగుణపంచకము, అనిత్యములైన అజ్ఞానాంధకారప్రదములైన రాత్రులుగా అన్ని శాస్త్రములందు పేర్కొనబడినవి. వీటి భోగమునుండి నివృత్తిని పొందుమార్గము ఈ శాస్త్రమునందుపదేశించబడుటచే అది పంచరాత్రమని ప్రసిద్ధిపొందినదని కపింజలసంహిత పేర్కొనుచున్నది.[34]

శ్రీప్రశ్నసంహిత రాత్రిశబ్దము అజ్ఞానవాచకమని "పంచ" శబ్దము ఆ అజ్ఞానమును నశింపజేయునదను అర్థము నిచ్చుచున్నదని, ఈ శాస్త్రము అజ్ఞానమును నశింపజేయునది గాన దీనికి "పంచరాత్ర"మను నామ మన్వర్థమగుచున్నదని వివరించుచున్నది.[35]

బౌద్ధము, పాశుపతము, కాపాలము, శైవము, గాణాపత్యము అనబడు ఈ అయిదుశాస్త్రములు తామసశాస్త్రములని చెప్పబడుచున్నవి,

---

33. వియద్వాయుశ్చ వహ్నిశ్చ ఆపశ్చైవ ధరా తథా ।
రాత్రయో దేహినాం ప్రోక్తాః అవిద్యాసంభవాః స్మృతాః ।
తద్భోగా ద్వినివృత్తిం తు కారయేయుర్యతస్తతః ।
పాంచరాత్రమిదం ప్రోక్తం ఏతచ్ఛాస్త్రం మయా తథా ।
వి.తం. 1.74-76.

34. పృథివ్యాదీని భూతాని గుణాః పంచమహామతే ।
రాత్రయో జంతవః ప్రోక్తాః సర్వశాస్త్రేషు నిశ్చితాః ।
తద్భోగా ద్వినివృత్తిస్తు పాంచరాత్రమితి స్మృతమ్ ।
క.సం. 1. 31-32.

35. రాత్రి రజ్ఞానమిత్యుక్తం పంచేత్యజ్ఞాననాశకమ్।
తచ్ఛాస్త్రం పంచరాత్రం స్యాదన్వర్థస్యానురోధతః ।
శ్రీ.ప్ర.సం. 2 40.

ఈపంచశాస్త్రములకంటె భిన్నమైనందువలన ప్రకృతశాస్త్రమునకు పాంచరాత్రమను సంజ్ఞ కలిగినది వామనసంహితవలన తెలియుచున్నది.[36]

“రా” అనుధాతువు ఆదానము – స్వీకరించుట అను అర్థమును బోధించునది. ఐదు సంఖ్యతో ముడిపడియున్న పంచేంద్రియములు, పంచవిషయములు పంచభూతములు, శబ్దాది పంచగుణములు అను వీటన్నింటికి పంచశబ్దముతో వ్యవహారము కలదు. వీటిని స్వీకరించు మానవులు “పంచరాః” అని చెప్పబడుదురు. “పంచ రాన్ – మానవాన్ త్రాయత ఇతి పాంచరాత్రమ్”అని విశ్వామిత్రసంహిత చెప్పుచున్నది[37]

శాండిల్యసంహిత- సాంఖ్యము, యోగము, వైరాగ్యము, తపస్సు కేశవునియందు భక్తి అను ఐదింటిని అనుగ్రహించి, లోకమును ఈ శాస్త్రము కాపాడుచుండుటచే దీనికి పాంచరాత్రమను సంజ్ఞ ఏర్పడుచున్నదని ప్రతిపాదించుచున్నది[38]

---

36. బౌద్ధం పాశుపతం చైవ కాపాలం శైవమేవచ ।
గాణాపత్యం చ పంచైతే తామసాని సమీరితాః ॥
తమస్తు రాత్రిరిత్యుక్తం తద్విశిష్టేన తామసమ్ ।
తస్మాత్పంచేతరత్వాచ్చ శాస్త్రం పంచేతరం విదుః ॥
APTE, P.P. Pancharatra name and origin CASS. 2 P. 90.
37. పంచేంద్రియాణి విషయాః పంచభూతాని తద్గుణాః ॥
పంచశబ్దాభిధేయాని విద్వాంసోఽప్యాచచక్షిరే ।
రా ఇత్యయమపి ప్రోక్తో ధాతురాదాన వాచకః ॥
విషయేంద్రియ భూతానాం ఆదాతారశ్చ పంచరాః ।
మనుష్యాః పాలనాత్తేషాం పంచరాత్రమితి స్మృతమ్ ॥
విశ్వా. సం. 2. 3-5.
38. సాంఖ్యం యోగశ్చ వైరాగ్యం తపో భక్తిశ్చ కేశవే ।
పంచార్థదాయకః త్రాణాత్ విద్యా సా పాంచరాత్రికీ ॥
శాం.సం. 1. 4.78.

రాత్ర శబ్దమునకు విజ్ఞానమని అర్థమనియు అట్టి విజ్ఞానము పంచేంద్రియములవలన పొందబడుచున్నందువలన పంచవిధమనియు ఈశాస్త్రముకూడ అయిదువిధముల విజ్ఞానమును బోధించుచున్నది కనుక దీనికి పంచరాత్రమనుపేరు సరిపోవుచున్నదనియు జ్ఞానామృతసార సంహిత బోధించుచున్నది[39].

ఈ శాస్త్రము పురాణ న్యాయ, మీమాంసా, సాంఖ్య, యోగములనెడు పంచవిద్యాస్థానములలోని విషయమంతయు సంగ్రహముగ బోధించునదైనందువలనను మరియు ఆగమ, భరతశాస్త్ర, శిల్పశాస్త్ర, వైద్య శాస్త్ర, జ్యోతిశ్శాస్త్రములను ఐదుశాస్త్రముల కలయిక అయినందువలనను దీనికి పాంచరాత్రమను పేరు తగియున్నదని ఉత్పవసంగ్రహము బోధించుచున్నది[40].

బ్రహ్మ, సనత్కుమారుడు, సనకుడు, సనందుడు అను నలుగురు మహర్షులకు ఐదు రాత్రులలో శ్రీమన్నారాయణుడు ఉపదేశించినందు వలన ఈ శాస్త్రమునకు పాంచరాత్రమను పేరు ఏర్పడినదని పరమ సంహితయందు చెప్పబడినది[41].

---

39. రాత్రం చ జ్ఞానవచనం జ్ఞానం పంచవిధం స్మృతమ్,
తేనేదం భగవచ్ఛాస్త్రం పంచరాత్ర మితి స్మృతమ్॥
జ్ఞా.సా.సం. 1.1.44.

40. పురాణం న్యాయమీమాంసే తథా వ్యక్సాంఖ్యయోగతః।
పంచప్రకారో విజ్ఞేయః పంచరాత్రమితి స్మృతమ్॥
ఆగమం భారతం శిల్పం వైద్యం జ్యోతిషమేవ చ।
పంచశాస్త్రాది సంయోగాత్ పంచరాత్రమితి స్మృతః॥
ఉ.సం. 3-5.

41. తేభ్యో జ్ఞానం దదౌ సర్వం పంచరాత్రేణ సర్వశః।
ప. సం. 31.19.

పంచకాల ప్రక్రియా ప్రతిపాదనము ఈ శాస్త్రమునకు సంబంధించిన అసాధారణధర్మమను విషయము సర్వ సమ్మతము. అందనుసారముగా, అభిగమనము, ఉపాదానము, ఇజ్య, స్వాధ్యాయము, యోగము అను పంచకర్మలను అనుష్ఠించుటకు అనువుగా ప్రతిదినమును అయిదు కాలములుగ విభజించి భగవదారాధనమును బోధించుచున్నందువలన ఈ శాస్త్రము పాంచరాత్రమని పేరొందినదని కొందరు విమర్శకులు అభిప్రాయపడుచున్నారు.[42]

సాంసారిక విషవలయమగ్నులైన ఆస్తికజనులను ఉద్ధరించుటకై శ్రీమన్నారాయణుడు పంచరాత్రులయందు పాంచరాత్రాగమమును క్రమముగ నిత్యానపాయినియైన శ్రీదేవికి, స్వనాభికమల సంజాతుడైన బ్రహ్మదేవునకు, నిరంతర శయ్యాకైంకర్యపరుడగు ఆదిశేషునకు, సంతతవాహనభూతుడు సర్వవేదమయుడు అయిన గరుత్మంతునకు, సర్వసైన్యాధ్యక్షుడైన విష్వక్సేనునకు, కాలత ఏకాయనవేదమనుపేర ఉపదేశించెనని సాంప్రదాయికవాదుల అభిప్రాయము.[43]

ఆగమ గ్రంథములయందు పేర్కొనబడిన పాంచరాత్రశబ్ద వివరణలను గమనించిన పిమ్మట భగవానుడు పంచరాత్ర పరిమిత కాలమునందు పంచసంఖ్యాకులగు ఆశ్రిత భక్తులకు ఈ శాస్త్రమునుపదేశించినందువలన దీనికి పాంచరాత్రమను సార్థక వ్యవహారము

---

42. ASV. P. 132
43. శ్రీశేషపక్షీశ్వర పద్మగర్భసేనేశ ముఖ్యాన్ ప్రతిబోధయన్తమ్।
శ్రీ పాంచరాత్రాగమశాస్త్ర మాద్యం విష్ణుం పదాహం శరణం ప్రపద్యే। మ. వి. పు. 1

ఏర్పడినదని నిర్ణయించుట సముచితమని పించుచున్నది.[44]

### 1.2.1 పంచరాత్ర క్రతువు :

పాంచరాత్ర సంప్రదాయమెంతయో ప్రాచీనమైనది. ఋగ్వేదమునందలి పురుషసూక్తముతోడ ఈ సంప్రదాయమునకు సంబంధమున్నట్లు తెలియుచున్నది. పురుషసూక్తము ప్రస్తుత తత్త్వమునకంతటికిని ఆధారభూతమైనదని విమర్శకులభిప్రాయము.[45]

శతపథ బ్రాహ్మణమునందు పరమపురుషుడగు నారాయణుడు ఇతర ప్రాణులకంటె మిన్నగా తాను పరిగణింపబడు కుతూహలముతో "పంచరాత్ర"మను పేరుగల యజ్ఞమును అయిదు రోజులపాటు అనుష్ఠించెననియు ఆ యజ్ఞానుష్ఠానము ద్వారా జీవులందరికంటెను ఉన్నతమగు స్థానమును పొందగలిగెననియు చెప్పబడియున్నది. "పురుషోహ నారాయణః" అను విశేషణమే కాలక్రమమున నర-నారాయణ రూపముగ పరిణమించినట్లు ఊహింపబడుచున్నది. నారాయణుడు మానవుడై యుండియు పంచరాత్ర యజ్ఞానుష్ఠానము వల్లనే దైవత్వమును పొందియుండెననియు తరువాత కాలములోని వాఙ్మయమునందు అతడు సర్వోన్నతుడై దివ్యత్వమును పొంది-యుండెననియు చెప్పబడినది.[46] అయిదు దినములలో క్రమముగ

---

44. "పంచభి రాత్రిభిః నిర్వ్యాప్యతోఽస్యోపదేశ ఇతి పాంచరాత్రమ్"
 శ్రీ. కై. సం. పృ. 245

45. Das Gupta. S.N. History of Indian Philosophy
 Vol. III P. 13-14

46. స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతుమపశ్యత్.
 శ. బ్రా. 1.1.63

అగ్నిష్టోమ, ఉక్థ్య, అతిరాత్ర, ఉక్థ్య, అగ్నిష్టోమ యాగపంచకము విధింపబడినందువలన ఈ యాగమునకు పంచరాత్రమను సంజ్ఞ ఏర్పడెననియు దీనికే పురుషమేధమను నామాంతరమున్నట్లును తెలియుచున్నది. ఈ పంచరాత్రక్రతువునకు పాంచరాత్రశాస్త్రము నకు నామసామ్యమే తప్ప ఇంకే ఇతర సంబంధమున్నట్లు తోచదు.

1.3. పాంచరాత్ర శాస్త్రోత్పత్తి - వికాసములు :

ఏకాయనవేదమే కాలక్రమమున పాంచరాత్ర శాస్త్రముగా పరిణామము చెందినది. పాంచరాత్ర శాస్త్రోత్పత్తినిగూర్చి విచారించు నపుడు దానిపూర్వరూపమగు ఏకాయనవేద ప్రాదుర్భావమునుగురించి తెలిసికొనుట తప్పనిసరి. ఇంతకు పూర్వపు ప్రకరణమున పాంచరాత్ర శబ్దార్థ నిరూపణ సందర్భమున ప్రసక్తివశమున పాంచరాత్ర శాస్త్రోత్పత్తికి సంబంధించిన కొన్ని అంశములు సంగ్రహముగ ప్రస్తావించబడినవి. ఈ ప్రకరణమున వాటిని సమగ్రముగ నిరూపించి ఈ శాస్త్రము మొట్టమొదట ఎట్లు ఏర్పడినది తరువాత కాలక్రమమున ఎన్ని మార్పులను పొంది, ఇపుడు మనకు లభించుచున్న రూపమును ధరించినదను అంశమును నిరూపించుటకు ప్రయత్నించ బడుచున్నది.

పాంచరాత్రశాస్త్రోత్పత్తి వికాసములను పరిశీలించునపుడు ఆ వాఙ్మయపూర్వరూపమునుగూర్చి ఇతరేతర వాఙ్మయమునందు దొరకు చున్న అంశములను బాహిరసాక్ష్యములుగను, పాంచరాత్రసంహిత లలో దొరకుచున్న శాస్త్రావతరణికలలోని అంశములను అంతర సాక్ష్యములుగను దృష్టిలోనుంచుకొనవలెను. పాంచరాత్రశాస్త్రోత్పత్తిని గూర్చి విచారణచేయునపుడు మనకు పాంచరాత్రశాస్త్ర సంప్రదాయ

విదుల పవాతవవాదమొకటి. అట్లే పాశ్చాత్యులు వారి అనుయాయు లైన భారతీయపండితులు ప్రవేశపెట్టిన నవీనవాదమొకటి మొత్తము రెండు వాదములు కలవ్రడుచున్నవి. ఈ రెండు వాదములలోను పాంచరాత్ర శాస్త్రోత్పత్తిని గూర్చిన పరస్పరవిరుద్ధాభిప్రాయములు మనకు గోచరించుచున్నవి. సంప్రదాయవాదమున ఈ శాస్త్రమెప్పుడో చరిత్రకందని కాలములో ఏర్పడినదను విశ్వాసము ప్రాధాన్యత వహించుచున్నది. అట్లే భాషా.తత్వపరీక్షలకు నిలచినది నవీనవాదము ఈ వాదము ననుసరించి పాంచరాత్రము ఎప్పుడో పుట్టినది కాదు. చరిత్రకు తెలిసిన కాలములో ఏర్పడినదనియే చెప్పుచున్నారు. ఇక్కడ సంగ్రహముగ ఈ వాదములు నిరూపించబడుచున్నవి.

1.3.1 సంప్రదాయవాదము :

సంప్రదాయవాదము ననుసరించి కర్షణముతో ఆరంభించి వివిధ విభాగములతో దేవాలయ నిర్మాణము, బింబనిర్మాణము, ప్రతిష్ఠ, నిత్యనైమిత్తిక కామ్యోత్సవ విశేషములు, ప్రవత్తి, ధర్మార్థ కామమోక్షములను పురుషార్థములు మొదలగు వాటిని శ్రీపాంచరాత్ర శాస్త్రము ఉపదేశించుచున్నది. సంసారార్ణవమగ్నులైన జీవుల నుద్ధరించుటకు నిరంతర దయమానమానసుడగు శ్రీమన్నారాయణుడు అయిదు అహోరాత్రములలో లక్ష్మీదేవి, బ్రహ్మదేవుడు, ఆదిశేషుడు, గరుత్మంతుడు విష్వక్సేనుడు అను అయిదుగురికి ఏకాయనమనుపేర ఈ శాస్త్రమునుపదేశించెను.[47]

సంసారబద్ధులగు జీవులకు మోక్షమును కలిగించుటకు ఏకైక

47. జ. సం. ప్రస్తావనా పు. 48

మార్గముగా ఈ శాస్త్రముపదేశింపబడుటవలన దీనికి ఏకాయనమను పేరు అన్వర్థమైనది. పైన చెప్పబడినట్లు అయిదు అహోరాత్రముల యందు అయిదుగురికి బోధింపబడుటవలన ఈ ఏకాయనమునకే పాంచరాత్రమను ప్రసిద్ధికలిగినది.[48]

ఈ శాస్త్రముయొక్క ప్రాథమిక స్వరూపమును, ఏకాయనమను సంజ్ఞను, పరిశీలించినచో మొదట ఇది కేవలము మోక్షోపాయ ప్రతిపాదకమగు శాస్త్రమనియే తెలియుచున్నది. శ్రీమన్నారాయణ ముఖకమల వినిర్గతత్వ సామ్యముచే వేదమువలె దీనికిని స్వతస్సిద్ధమగు ప్రామాణ్యము సిద్ధించుచున్నది.

వైదికవాఙ్మయమున ఋగ్వేదమునందలి పురుషసూక్తమున[49] ఈ శాస్త్రప్రసక్తి కలదని కొందరు విమర్శకులు అభిప్రాయపడుచున్నారు.[50]

పురుషసూక్తము తరువాత శతపథబ్రాహ్మణము పంచరాత్రమనుపేరుగల యజ్ఞక్రతువును కీర్తించుచున్నది.[51] ఇందు పాంచరాత్ర శాస్త్ర సంబంధము లేకపోయినను పురుష నారాయణ సంబంధమును తెలుపు అయిదు అహోరాత్రములయందు అనుష్ఠింపబడు యజ్ఞక్రతువు ఉపదేశింపబడుచున్నది.

48. మ. ఏ. 1.1

49. "నాన్యః పన్థాః అయనాయవిద్యతే"
తై. ఆ. 3.12.1

APTE, P.P. Pancaratra Name and origin,
C.A.S.S. Studies. No. 2 P. 97

51. శ. బ్రా. 1.1.63

LIBRARY TIRUPATI 49174

1.3.1.1 ఏకాయనశ్రుతి :

శ్రీ పాంచరాత్రాగమమునకు అతి ప్రాచీనమగు వ్యవహారము ఏకాయనశ్రుతి మున్నగునది (పు. 3) చెప్పబడినది. దీనిని మూలవేదమనియు, ఏకాయనవేదమనియు, మూలశ్రుతియనియు వ్యవహరించు సంప్రదాయమేర్పడినది. ఏకాయనవేదమును ఋగాది వేదములతో గూడ నారదుడు అధ్యయనము చేసినట్లు ఛాందోగ్యోపనిషత్తుద్వారా తెలియుచున్నది.[52] దీనివలన ఏకాయనవేదము ఋగాదివేదములతో సమాన ప్రామాణ్యము కలదనియు, ఏకాయన వేదాధ్యయనము అనాది సుప్రసిద్ధమనియు భావించుటకు వీలగుచున్నది. ఇట్లు పాంచరాత్ర వాఙ్మయ భిన్నమగు వైదికవాఙ్మయమునందు గల ఏకాయన - పంచరాత్ర ప్రశక్తిద్వారా, దీని ప్రాచీనత మనకు తెలియుచున్నది.[53]

వైదికవాఙ్మయము తరువాత, స్మృతులలో జమదగ్ని స్మృతి, పాంచరాత్రమును పేర్కొనినట్లు తెలియుచున్నది.

శ్రుతి-స్మృతుల అనంతరము ఇతిహాసములగు రామాయణ[54]

---

52. ఛా. ఉ. 7.1.2

53. వైదికేన విధానేన పూజాంకుర్యాద్ధరేర్వ్రతః।
అలాభేవేద మంత్రాణాం పాంచరాత్రోదితేన వా॥
జ. సం. ప్రస్తావనా. పు. 34

54. పురాణైశ్చైవ వేదైశ్చ పంచరాత్రైస్తథైవ చ।
ధ్యాయంతి యోగినో నిత్యం క్రతుభిశ్చ యజంతి తమ్॥
శ్రీ. రా. 7.18

మహాభారత[55]ములయందును ఈ శాస్త్రము పేర్కొనబడియున్నది. పాంచరాత్ర శాస్త్రమును శ్రీమన్నారాయణుడు నారదునకుపదేశించి-నట్లును నారదుడు ఇతర మునులకు ఈశాస్త్రమునుపదేశించి ప్రచారము లోనికి తీసికొనివచ్చినట్లును మహాభారతమువలన తెలియుచున్నది.[56]

ఇతిహాసములతరువాత పురాణవాఙ్మయమునందును పాంచరాత్ర శాస్త్ర ప్రశక్తి కనబడుచున్నది. పురాణరత్నమగు భాగవతమునందు అనేకచోట్ల సాత్వతవిధి యనుపేర ఈ శాస్త్రము పేర్కొనబడినది. శ్రీమద్భాగవతమునకు వ్యాఖ్యానము రచియించిన శ్రీధరాచార్యుడు సాత్వతతంత్రమనగ భగవద్భజన ప్రతిపాదకమగు పాంచరాత్ర శాస్త్రమని తన వ్యాఖ్యలో వివరించియున్నాడు.

---

55. ఇదం శత సహస్రాద్ధి భారతాఖ్యాన విస్తరాత్।
అవిధ్యమతి మంథానం దధ్నో ఘృతమివోద్ధృతమ్॥
నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా।
అరణ్యం చ వేదేభ్య ఓషధీభ్యో యథామృతమ్॥
మ. భా. 12.331. 2-3

56. ఇదం మహోపనిషదం చతుర్వేద సమన్వితమ్।
సాంఖ్యయోగకృతం తేన పంచరాత్రానుశబ్దితమ్॥
నారాయణ ముఖోద్గీతం నారదోఽశ్రావయత్పునః।
బ్రహ్మణస్సదనే తాతః యథాదృష్టం యథాశ్రుతమ్॥
మ. భా. శాంతి. 12.326. 100-101

ఇంకను వరాహ కూర్మాది పురాణములందును ఈ శాస్త్రము కీర్తించబడినది.[57]

ఉత్పలాచార్యుడు క్రీ.శ. పదవశతాబ్దమున "స్పందప్రదీపిక" యను గ్రంథమును రచించినాడు. ఇందు పాంచరాత్ర శ్రుతి[58] పాంచరాత్రోపనిషత్[59] అని ఏకాయన వేదమును దానికి సంబంధించిన

---

57. వేదేన పంచరాత్రేణ భక్త్యాయజ్ఞేన చ ద్విజ।
ప్రాప్యోహం నాన్యథా ప్రాప్యో వర్షలక్షశతైరపి॥
పంచరాత్రం పహస్రాణాం యదికశ్చిద్గ్రహిష్యతి।
కర్మక్షయే చ మద్భక్తో యదికశ్చిద్భవిష్యతి॥
తస్య వేదాః పంచరాత్రం నిత్యం హృది వసిష్యతి।
యదిదం పంచరాత్రం తు శాస్త్రం పరమదుర్లభమ్
తద్భవాన్ వేత్స్యతే సర్వం మత్ప్రసాదాద సంశయమ్॥
జ. సం. ప్రస్తావనా. పు. 38_39

58. పాంచరాత్ర శ్రుతావపి—"యద్వత్ప్లవానేన ప్రాప్తాదమారుహేత్. ప్లవేన వా నదీం తరేత్ తద్వాచ్ఛాస్త్రేణ హి భగవాన్ శాస్త్రావగన్తవ్యః॥
స్పం. ప్ర. పు. 2

59. పాంచరాత్రోపనిషదిచ—"జ్ఞాతా చ జ్ఞేయంచ వక్తా చ వాచ్యంచ భోక్తా చ భోజ్యం చ"
అందులోనే. పు. 40

ఉపనిషత్తును ఉత్పలుడు ప్రస్తావించెను.౬౮ ఇతర సందర్భములలో పాంచరాత్రసంహితలను పేర్లతో చెప్పిన ఉత్పలుడు ఈ సందర్భమున కేవలము పాంచరాత్రసంబంధినిచెప్పుటచే ఏకాయనవేదమును దృష్టిలో నిడుకొనియే అట్లు చెప్పియుండునని యనుకొనుటకు వీలు కలుగుచున్నది.

ఉత్పలుడు పేర్కొనిన పాంచరాత్రశ్రుతి, పాంచరాత్రోపనిషత్ పాంచరాత్రసంహిత అను మూడు వాఙ్మయవిభాగములు క్రీ. శ. పదవశతాబ్దమునాటికి అందరికి తెలియునని, సంహితలుమాత్రము గాక పాంచరాత్రమున ఏకాయనశ్రుతి దానికి సంబంధించిన ఉపనిషత్తుకూడ ఉత్పలునకు తెలియునని ఊహించబడుచున్నది. అట్లే

---

౬౮. పంచరాత్రేపి "యదాఽత్మని సర్వభూతాని పశ్యతి ఆత్మానం చ తేషు, పృథక్ చ తేభ్యః, తదా మృత్యోర్ముచ్యతే జన్మతశ్చ."
స్పం. ప్ర. పు. 29
పంచరాత్రేపి–స తంత్రాదిశ్లోకాః. పు. 35
త్రివిధో దోషః స్వభావజస్తామసోవికల్పజోరాజసః. 8
యావత్తైవదేహేన వర్తతే భగవద్భూతస్తదా సర్వజ్ఞో భవతి సర్వదర్శీ. సర్వేశ్వరః సర్వశక్తిః పు. 8
తద్యథా అగ్నిర్నామ కస్మిశ్చిద్దాహ్యే నావ్యక్తింధిదు- పాదత్తే తేన తద్వ్యాప్యమితి స్వయమేవ దహతి. ఏవ మయ మాత్మాతను పాదాయ జ్ఞాతాపాదాయకారీ. స్వాత్మనైవ సర్వకరః.
అందులోనే. పు. 22

క్రీ.శ. పదునాలుగవ శతాబ్దమునందలి వేదాంతదేశికులును సచ్చరిత్ర రక్ష, పాంచరాత్రరక్ష అను గ్రంథములలో రహస్యామ్నాయమను పేరుతో ఏకాయనశ్రుతిని ఏకాయన బ్రాహ్మణమును అందలి మంత్రములను పేర్కొనియున్నారు.

ఇంతవరకు పాంచరాత్రసంహితలకంటె భిన్నమైన సంస్కృత వాఙ్మయమునందలి ఏకాయనవేద ప్రశస్తి పరామర్శింపబడినది. ఈ విధముగ పాంచరాత్రోత్పత్తి విధానములకు సంబంధించిన కొన్ని అంశములు వివరమైనవి. ఇంతవరకు ఈశాస్త్రోత్పత్తికి సంబంధించిన బాహ్యసాక్ష్యవిచారము చేయబడినది. ఇపుడు అంతరసాక్ష్యములగు పాంచరాత్రసంహితలలోని శాస్త్రావతరణికలు పరిశీలింపబడుచున్నవి.

---

61. స. ర. పు. 224

తంత్రరహస్యామ్నాయాఖ్య ఏకాయనశాఖాః భగవత్పరః అయం మోక్షాయయనత్వాత్ ఏకాయనాఖ్యః రహస్యామ్నాయః తద్భాగాశ్చ పూర్వ శ్రవ-పాక-నిషదాది శబ్దైః వ్యపదిశ్యంతే. అత ఏవ ఋగ్వేదాది వేద తద్భాగేషు అప్రశ్రవానుపాకోప-నిషదాది శబ్దాః శ్రీ. పాం. ర. భూమికా. పు. 453

62. నిరుక్తశ్చాయం పవిత్రశబ్దః ఏకాయనీయే పవిత్రమితి (శబ్దః పునః కస్యవక్తా? పునాతి త్రాయతే చేత్యతః పవిత్రమ్ ఇతి. స. ర. పు. 149-150

63. ఏకాయనశ్రుతిప్రకృతిక- ఓంకారః స్వరః మకారో వ్యంజనమ్. యః స్వరః సా ప్రకృతిః ఇతి స్వర ప్రాధాన్యముక్తమ్. అందులోనే. పు. 149

పాంచరాత్రసంహితా వాఙ్మయమున సాత్త్వత పౌష్కర జయాఖ్యసంహితలకు రత్నత్రయమను ప్రసిద్ధికలదు. ఈమూడింటిని ఈ శాస్త్రమునకు మూలసంహితలుగా పేర్కొనవచ్చును. వీటిపై ఆధారపడి ఏర్పడినవి ఈశ్వర-పారమేశ్వర-పాద్మసంహితలు. ఈ సంహితలలో పాంచరాత్రశాస్త్రోత్పత్తినిగూర్చి ఎట్లు అభివర్ణించబడినదో ఇచట సమీక్షించబడుచున్నది.

రత్నత్రయమునందు మొదట సంహిత సాత్త్వత సంహిత. ఇందు త్రేతాయుగమున వాసుదేవుడు సంకర్షణునకు ఈ శాస్త్రము నుపదేశించినట్లు చెప్పబడినది. వాసుదేవునకు కలిగిన రూపవిపర్యయమునకు కారణమేమని సంకర్షణుడు ప్రశ్నించగా– "జీవులు సత్త్వగుణమును కోల్పోయి రజోగుణ భూయిష్టులుగా నున్నందున నా రూపముకూడ రక్తవర్ణమైనదని, పర, వ్యూహ, విభవరూపములను ఆరాధించు వారికి రజోగుణము దరిచేరదని" చెప్పుచూ ఈ శాస్త్రమును వాసుదేవుడాతనికి ఉపదేశించెను. అదే శాస్త్రమును నారదుడు ఋషులకుపదేశించెనని ఈ శాస్త్రోత్పత్తి నిగూర్చి సాత్త్వతసంహితోపద్ఘాతమున వివరించబడినది.[64]

---

64. పురాతీతే కృతే ప్రాప్తే త్రేతాఖ్యే హ్యపరే యుగే।
ఉపదారక్తతాం యాతే జగద్ధాతరి చాచ్యుతే।
అథ సంకర్షణో విప్రః జ్ఞాత్వా వినయవానపి।
కిమిదం దేవ పశ్యామి తవరూప విపర్యయమ్।
ప్రహస్యోవాచ భగవాన్మేఘ గంభీరయా గిరా।
నాయం సకాలో యత్రాసీ త్సత్త్వైర బహులో జనః॥
అద్యరాగపరో లోకస్తద్వృతం ధారయామ్యహమ్।
కాలస్వభావజః కేవ కర్మజారాగ ఈ దృశః॥
వాద్యాదయతిలోకానాం త్వద్యుక్తానాం విశేషతః॥
త్రివిధేన ప్రకారేణ పరమం బ్రహ్మ శాశ్వతమ్।
ఆరాధయన్తి యే తేషాం రాగస్తిష్ఠతి దూరతః॥ సా.సం.1.18-23

పౌష్కరసంహిత రత్నత్రయమున రెండవది. ఈ సంహితలో పాంచరాత్రశాస్త్రోత్పత్తికి సంబంధించిన విమర్శ కనబడుటలేదు. శ్రీమన్నారాయణుడు పౌష్కరునకు ఈ శాస్త్రమునుపదేశించుటవలన ఈ సంహితకు ఆ పేరు వచ్చినది. పౌష్కరుడనగా పద్మభవుడగు బ్రహ్మదేవుడు. వారిద్దరి సంభాషణ రూపముగనే ఈ సంహిత ఏర్పడినది.

జయాఖ్యసంహిత రత్నత్రయమునందు మొదటిది. అందు పాంచరాత్ర శాస్త్రోత్పత్తి నిగూఢముగా ఇట్లు విశదీకరించబడినది.

జ్ఞానోపనిషద్భూతమగు ఈ శాస్త్రమును మొదట శ్రీమన్నారాయణుడు నారదునకుపదేశించెను.[65] ఇది అతి రహస్యమైనదై కొంతకాలమునకు అంతర్హితమైపోయినది.[66] నారదునివలన ఉత్తమ జ్ఞానరూపమగు దీనినుపదేశమందిన శాండిల్యుడు తిరిగి మహర్షుల కుపదేశించెను.[67]

---

65. శృణుధ్వం సంయతాన్సర్వే విష్ణోరద్భుత తేజసః।
సారభూతమిదం శాస్త్రం జ్ఞానోపనిషదం మహత్।
రహస్యమప్రకాశ్యం చ బ్రహ్మగర్భం చ శాశ్వతమ్।
అనుగ్రహార్థం చ పురా కథితం నారదస్య తత్।
జ. సం. 1. 40–42

66. అందులోనే. 1: 43–47

67. తచ్ఛృణుధ్వం మునిశ్రేష్ఠాః ధర్మం సంసారతారకమ్।
శ్రుతం మయాపూర్వం పరితుష్టాశ్చ నారదాత్।
జ.సం. 1. 48–49

సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలు రత్నత్రయము. ఈ మూడు సంహితలనుండి వరుసగ ఈశ్వర - పరమేశ్వర - పాద్మ సంహితలు మూడు ఏర్పడినవి.[68] రత్నత్రయమునందు పాంచరాత్ర శాస్త్రోత్పత్తి ఎట్లువర్ణింపబడినదను అంశము ఇప్పటివరకు పరిశీలింప బడినది. ఇపుడు ఈశ్వర-పారమేశ్వర-పాద్మసంహితలలో శాస్త్రోత్పత్తినిగూర్చి ఏమి చెప్పబడినదను విషయమును విచారింతము.

ఈశ్వరసంహిత ప్రథమాధ్యాయమునకు శాస్త్రావతరణమని ఈ అధ్యాయమున 24 శ్లోకములలో శాస్త్రోత్పత్తిగూర్చిన విపులమైన వివరణ లభించుచున్నది.[69]

నారాయణుడు నర-నారాయణాశ్రమమున తపము చేయుచుండెను. ఎందరో మహర్షులు ఆయనకు భక్తిశ్రద్ధలతో సేవలు చేయసాగిరి. కొంతకాలమునకు నారాయణుడు వారి సేవలకు మెచ్చి వారికి సాత్వతశాస్త్రమునుపదేశించుమని నారదుని ఆజ్ఞాపించెను. నారాయణాజ్ఞచే నారదుడు వారికి సాత్వతశాస్త్రమునుపదేశించెను.[70]

---

68. ......పారమేశ్వర సంహితా।
పౌష్కరార్థ వివృత్యర్థా వ్యాఖ్యారూపతాం గతా॥
సాత్త్వతస్య వివృత్యర్థ మీశ్వరం తంత్రముత్తమమ్॥
జయాఖ్యస్యాస్య తంత్రస్య వ్యాఖ్యానం పాద్మముచ్యతే॥
అందులోనే. 1. 6-8 (అధి: పార:)

69. ఈ. సం. 1. 47-71

70. అథ నారాయణో దేవస్తమాహ మునిపుంగవమ్॥
మునయో హ్యత్ర తిష్ఠన్తి ప్రార్థయానం హరేః పదమ్।
ఏతేషాం సాత్వతం శాస్త్రముపదేష్టుం త్వమర్హసి॥
అందులోనే. 1. 8-9

మోక్షమును పొందుటకు సులభమైన మార్గము వేరొకటిలేదు, గావున ఈ శాస్త్రమునకు ఏకాయనమని ప్రసిద్ధి కలిగినది. ఇది వేద మహావృక్షమునకు మూలమువంటిది. పరతత్త్వము పరబ్రహ్మయగు పరవాసుదేవుడే ఈ శాస్త్రమునకు ఆశ్రయము. ఏకాయనము పర-వాసుదేవ ప్రతిపాదకములైన దివ్యములైన బలాది మంత్రములతో విలసిల్లుచున్నది.[71]

ఇది వాసుదేవుని మాత్రమే గోచరింపచేయు ప్రకృతివేదము. కృతయుగమునను అటు తరువాత త్రేతాదియుగములందును భగవానుడు వాసుదేవుడే దీనిని ప్రవర్తింపజేసెను. దేవతాన్తరములను గోచరింపజేయు ఇతర వేదములు వికారవేదములు.[72]

---

71. శృణుధ్వం మునయస్సర్వే వేదమేకాయనాభిధమ్।
మోక్షాయనాయవై పన్థాః ఏతదన్యోనవిద్యతే।
తస్మాదేకాయనం నామ ప్రవదన్తి మనీషిణః॥
మూలభూతస్తు మహతో వేదవృక్షస్య యో మహాన్।
సద్బ్రహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రయమ్।
దివ్యైర్బలాది కైర్మన్త్రైః స్వాక్షాత్ప్రతిపాదకైః॥
అలంకృతమసందిగ్ధమవిద్యాతిమిరాపహమ్।
ఈ. సం. 1. 18-21

72. ఏష ప్రకృతి ధర్మాఖ్యో వాసుదేవైక గోచరః॥
ప్రవర్త్యతే కృతయుగే తతస్త్రేతాయుగాదిషు।
వికారవేదాస్సర్వత్ర దేవతాన్తర గోచరాః॥
అందులోనే. 1.22-23

ఏకాయనవేదము ఋగాది వేదవృక్షమునకు మూలభూతంబిది. ఋగాదులు దీనికి కణుపులవంటివి. యోగులందరు ఈ ఏకాయన-వేదమునకు శాఖలవంటివారు. ప్రపంచమూలకారణుడగు పరవాసు-దేవుని ప్రతిపాదించినదగుటచే దీనికి మూలవేదమను వ్యవహార-మేర్పడినదని ఈశ్వరసంహిత ఇట్లు చెప్పుచున్నది.

"మూలవేదవృక్షస్య మూలభూతో మహానయమ్।
స్కంధభూతా ఋగాద్యాస్తే శాఖాభూతాశ్చ యోగినః॥
జగన్మూలస్య వేదస్య వాసుదేవస్య ముఖ్యతః॥
ప్రతిపాదకతా సిద్ధా మూలవేదాఖ్యతా ద్విజాః"॥[73]

కృతయుగమున భాగవత ధర్మమను ప్రసిద్ధి దీనికి కలదు. త్రేతాయుగమున వారివారి ధర్మానుసారము అనేకానేకాభిలాషలతో దేవతాన్తరోపాసకులై ఈ భాగవతధర్మమును జనులు పరిత్యజించిరి. అందువల్లనే త్రేతాయుగమున ఈ వేదము అంతర్హితమైనది.[74]

ఈ భాగవత ధర్మమునకు సన-సనత్సుజాత-సనక-సనందన-సనత్కుమార-కపిల-సనాతనులను ఏడుగురు మహర్షులు ఆచార్యులు.

---

73. ఈ. సం. 1. 24-25

74. ఆద్యం భాగవతం ధర్మమాదిభూతే కృతేయుగే।
మానవా యోగ్యభూతాస్తే అనుతిష్ఠన్తి నిత్యశః॥
తతస్త్రేతాయుగే సర్వే నానా కామ సమన్వితాః॥
వ్యామిశ్రయాజినో భూత్వా త్యజన్త్యాద్యం సనాతనమ్।
అన్తర్దధాతి సర్వోఽయం వాసుదేవ సమాహృతః॥
తతో యోగ్యాయ భగవాన్ ప్రాదుర్భావయతి స్వయమ్।
అందులోనే. 1. 26-28

వారే ఈ ధర్మమును ప్రవర్తింపజేసిరి. మరీచి, అత్రి, అంగిరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, వసిష్ఠుడు, చిత్రశిఖండి అను ఎనిమిదిమంది తాపసులు; స్వాయంభువమనువు, శ్రీమన్నారాయణుని ఉపాసించి మూడు వేయి దివ్యసంవత్సరముల కాలము ఈ మూల వేదమును అధ్యయనమొనర్చిరి. కొంతకాలమునకు పిదప వారు లక్షశ్లోకాత్మకమగు ప్రకృతి వేదమును, సాత్వతాది ధర్మములను దృష్టిలో నుంచుకొని లోకహితాభిలాషులై ఈ శాస్త్రమును ప్రచారములోనికి తీసికొని వచ్చిరి. మనువు మొదలగువారు ఈ శాస్త్ర ధర్మము ను సంగ్రహించి ధర్మశాస్త్రములను ప్రవర్తింపజేసిరి.[75]

---

75. సనత్సనత్సుజాతశ్చ సనకశ్చ సనందనః॥
సనత్కుమారః కపిలస్సప్తమశ్చ సనాతనః।
ఏతే ఏకాన్తిధర్మస్య ఆచార్యాశ్చ ప్రవర్తకాః॥
మరీచి రత్ర్యాంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః।
వసిష్ఠశ్చ మహాతేజా ఏతే చిత్రశిఖండినః॥
మనుః స్వాయంభువశ్చాపి సమారాధ్య జగత్పతిమ్।
మహతా తపసా చైవ దేవం నారాయణం ప్రభుమ్॥
దివ్యం వర్షసహస్రం తు త్రయం సమధీత్య చ।
మూలశ్రుతిం యథావచ్చ ఋషయోఽధ్యాపితాస్తు తే॥
తతస్తే ఋషయస్త్వేష్టా లోకానాం హితకామ్యయా।
శ్లోకానాం శతసాహస్రైర్మూలవేదం నిరీక్ష్య చ॥
తథా దివ్యాని శాస్త్రాణి సాత్వతాదీని చాదరాత్।
నిరీక్ష్య వ్యక్తు తన్మూలం శాస్త్రం విదధిరే ద్విజాః॥
ఏవం మూలశ్రుతేరర్థాన్ జ్ఞాత్వా మన్వాదయోఽపి చ।
ధర్మశాస్త్రాణ్యనేకాని కరిష్యన్తి యథాతథమ్॥
ఈ. సం. 1. 29_36

శాండిల్యమహర్షి శేషాద్రిపై ఎన్నోవేల సంవత్సరములు తపస్సుచేసి ద్వాపరయుగాంతమున కలియుగారంభమున సంకర్షణుని అనుగ్రహమును బడసి ఏకాయన వేదమును ఉపదేశమునంది సుమన్తు, జైమిని, భృగు, ఔపగాయన, మౌంజ్యాయనులను మహర్షులకు తిరిగి ఉపదేశించెను.[76]

పౌష్కరసంహితను ఆధారముగ జేసికొని పారమేశ్వర సంహిత ఏర్పడినది. అందు పాంచరాత్రశాస్త్రోత్పత్తి ఈ క్రిందివిధముగ అభివర్ణించబడినది.

సనకమహర్షి నూరుసంవత్సరములు ఘోరముగ తపస్సు చేసి పరమాత్మ సందర్శన భాగ్యమునందక తీవ్రముగ దుఃఖించెను. దుఃఖభాజనుడగు ఆ మహర్షిని అదృశ్యరూపియైన వాసుదేవుడు ఇట్లాదేశించెను.[77]

---

76. పురా శేషాద్రి శిఖరే శాండిల్యోపి మహామునిః॥
సమాహితమనా భూత్వా తపస్తప్త్వా సుహత్తరమ్।
అనేకాని సహస్రాణి వర్షాణాం తపసోఽస్తతః॥
ద్వాపరస్య యుగస్యాన్తే ఆదౌ కలియుగస్య చ।
సాక్షాత్సంకర్షణాల్లబ్ధ్వా వేదమేకాయనాభిధమ్॥
సుమన్తుం జైమినిం చైవ భృగుంచైవౌపగాయనమ్।
మౌంజ్యాయనం చ తంవేదం సమ్యగధ్యాపయత్పురా।
ఈ. సం. 1. 38-41

77. సనకోనామ యోగజ్ఞో బ్రహ్మపుత్రో మహాతపాః।
భగవజ్జ్ఞాన సిద్ధ్యర్థం తపస్తేపే సుదుశ్చరమ్॥
శతవర్షం ధ్యాయమానో పరమాత్మానమాత్మని।
నలేభేఽభిమతం సోఽపి తప్త్వా ఘోర తరంతపః॥
శోకేన మహతావిష్టో బభూవ సమునిస్తదా।
తతశ్శోకార్ణవే మగ్నం జితక్రోధం జితేంద్రియమ్॥
శాంతం యోగాంగ నిరతం తం భక్తం భక్తవత్సలః।
వాక్యమేతజ్జగద్ధాతా జగాద జగతో హితమ్॥
వాసుదేవః పరంజ్యోతిరదృశ్యః పురుషోత్తమః। పార. సం. 1. 6-10

"శాండిల్యుడను మహర్షి దివ్యమంత్రక్రియోపేతము, సకలభోగ ప్రదము మోక్షఫలోపేతమునగు పాంచరాత్రశాస్త్రము నధ్యయనము చేసెను. నీవాతని నాశ్రయించి భగవద్జ్ఞానమును పొందుము."[78]

వినయావనమ్రుడైన సనకునకు శాండిల్యుడు పాంచరాత్ర శాస్త్రోత్పత్తి స్వరూపము నిట్లుపదేశించెను.[79]

ఈ శాస్త్రము కృతయుగమున నిరాశీః కర్మ (నిష్కామకర్మ) అనుపేరుతో నుండెడిది. ఇందు 1. యోగము 2. యోగధర్మము 3. శాస్త్రము అను మూడు విభాగములుండెడివి. త్రేతా ద్వాపర యుగములయందు ఇది ప్రచారపథమునలేదు. పిమ్మట అనిరుద్ధదేవ-ర్పిత విశ్వసృష్టి పరిణామమున మొదటివాడు మానసజన్ముడైన బ్రహ్మ, రెండవవాడు చాక్షుష జన్ముడైన బ్రహ్మ, మూడవవాడు వాచికజన్ముడైన బ్రహ్మ, నాల్గవవాడు కర్ణజన్ముడైన బ్రహ్మ, అయిదవవాడు నాసికాజన్ముడైన బ్రహ్మ, ఆరవవాడు అండజన్ము

---

78. అదిష్టోఽహం భగవతా తపదర్థే తపోనిధే।
శ్రుత్యర్థాంశ్చాధ్యేపయా మాసవేదమేకాయనాభిధమ్।
మూలభూతస్తు మహతో వేదవృక్షస్య యో మహాన్।
సద్బ్రహ్మ వాసుదేవాఖ్య పరతత్త్వైక సంశ్రయమ్॥
దివ్యైర్వ్యూహాదిభిర్మంత్రైః సాక్షాత్సృష్టి పాదకైః॥
అలంకృతమసందిగ్ధమవిద్యా తిమిరాపహమ్॥
అధ్యాత్మవంజాగారాఽవ్య స్వరూపం చ సమాగతిమ్।
ఏషకార్త యుగో ధర్మో నిరాశీః కర్మ సంజ్ఞితః॥
అందులోనే. 1. 32-35

79. పార. సం. 1. 12-22

యైన బ్రహ్మ ఏడవవాడు పద్మభవుడైన బ్రహ్మగా ఉత్పన్ను-లైరి.80

ఏడవ బ్రహ్మ పద్మభవుడు. ఈయన సృష్టిలో బ్రహ్మ, ముని శ్రేష్ఠులు, సువర్ణాదులు, వాలఖిల్యమహర్షులు, రాజర్షులు ఈ ప్రవృత్తి ధర్మమును భగవంతునినుండి అధ్యయనము చేసిరి. తరువాత వివ-స్వాన్, మనువు, ఇక్ష్వాకువు ఈ భాగవతధర్మమునధ్యయనము చేసిరి. ఇక్ష్వాకువు దీనిని ప్రచారము చేసినాడు.81

---

80. ఏష కార్తయుగోధర్మో నిరాశీః కర్మసంజ్ఞితః॥
యోగాఖ్యో యోగధర్మాఖ్యః శాస్త్రాఖ్యశ్చ సమాగమః।
ప్రవర్త్యతే భగవతా ప్రథమే ప్రథమే యుగే॥
యుగేషు మంద సంచార ఇతరేష్వితరేష్వపి।
అనంతచేష్టాదధ్యక్షాదనిరుద్ధాత్ సనాతనాత్
బ్రహ్మణో మానసం జన్మ ప్రథమం చాక్షుషం స్మృతమ్।
ద్వితీయం వాచికం చాన్యచ్చతుర్థం శ్రోత్ర సంభవమ్॥
నాసిక్యమపరం చాన్యదండజం పద్మజం తథా।
పార. సం. 1. 35-39

81. ఏతేష్వపిచ సర్వేషు సాక్షాద్భగవతో విభో॥
బ్రహ్మణాముని ముఖైశ్చ సువర్ణాద్యైర్మహర్షిభిః।
వాలఖిల్యముఖైశ్చాప్యైః క్రమాద్రాజర్షిభిస్తథా॥
ఏష ప్రవృత్తి ధర్మాఖ్యః ప్రాప్తః ప్రథమోద్విజ।
సప్తమే పద్మజే సర్గే ప్రాప్తో భగవతస్తథా॥
వివస్వతా తతః ప్రాప్తో మనునేక్ష్వాకుణాతతః।
ఇక్ష్వాకుణాచ కథితో వ్యాప్యలోకానవస్థితః॥
పార. సం. 1. 39-42

పాద్మసంహిత జయార్థ ప్రతిపాదిత. అందు ఈ శాస్త్రోత్పత్తి ఇట్లు ప్రతిపాదించబడినది.

ఋషులు మోక్షప్రాపకశాస్త్రమునుగూర్చి కణ్వుని ప్రశ్నించిరి. సంవర్తునినుండి అధ్యయనముచేసిన పాంచరాత్రశాస్త్రమును కణ్వుడు ఋషులకు ఉపదేశించుచు ప్రాచీన పరంపరనుగూర్చి ఇట్లు చెప్పెను "పూర్వము సంవర్తుడు బ్రహ్మను, ఈ శాస్త్రమును తనకు ఉపదేశించ మని కోరెను. బ్రహ్మ అందులకు బదులుగా "నేను ఒకానొకప్పుడు కపిలునకుపదేశించితిని. అతడు పాతాళలోకమున నున్నాడు. అతని వద్దకు వెళ్ళి తెలిసికొమ్మని" చెప్పెను. బ్రహ్మోపదేశము ననుసరించి సంవర్తుడు పాతాళమునకు వెళ్ళి కపిలుని ప్రార్థించెను. అంతట కపిలుడు, సంవర్తునకు శాస్త్రమునుపదేశించు"మని తన శిష్యుడగు పద్ముని ఆదేశించెను. ఇట్లు కపిలాజ్ఞను శిరసావహించి పద్ముడు సంవర్తునకు ఈ శాస్త్రము నుపదేశించెను.[82]

సంవర్తునకు ఈ శాస్త్రపరంపరను స్వరూపమునిట్లు పద్ముడు వివరించెను. "కేశవుడు బ్రహ్మకు ఈ శాస్త్రమును కోటిస్వర శ్లోక సంఖ్యలో ఉపదేశించెను. బ్రహ్మ కపిలునకు అయిదులక్షల శ్లోకముల

82. హే పద్మ! నాగరాజేంద్ర! జన్మవిధ్వంసహేతుకమ్।
మహోపనిషదం సర్వం శ్రుతవానసి మన్ముఖాత్॥
శ్రావ్యతాం సకలం చాయం సంవర్తో వేదపారగః।
జ్ఞానానాం పరమం జ్ఞానం సాక్షాద్వేద సమాశ్రితమ్॥
సాత్వికం దేవ దేవస్య సమారాధన కర్మజమ్।
మోక్ష్యమాణైశ్చ సతతం మృగ్యమాణం దురాసదమ్॥
పా. సం. 1. 28-30

లోము, కపిలుడు పద్మునకు లక్ష గ్రంథములలోను ఉపదేశించెను. పద్ముడు నాకు ఎనుబదివేల శ్లోకములలో ఈ సంహితనుపదేశించెను. పద్ముడుపదేశించినందువలన దీనికి పాద్మసంహితయని ప్రసిద్ధి ఏర్పడినది."[83]

ఈ విధముగ పాంచరాత్ర శాస్త్రముయొక్క ఉత్పత్తినిగూర్చి బాహిరసాక్ష్యములను అంతరసాక్ష్యములను ఇంతవరకుపరామర్శించుట ఐనది. పైపరామర్శ ఆధారముగ సంప్రదాయువాదము ననుసరించి ఈ శాస్త్రోత్పత్తినిగూర్చి ఈవిధమైన నిర్ణయములు తీసికొనవచ్చును.

1. నారదుడు శ్రీమన్నారాయణునినుండి ఏకాయన శ్రుతిని ఉపదేశముగా గ్రహించెను.

2. కాలక్రమమున ఏకాయనశ్రుతి ఆధారముగ పాంచరాత్ర శాస్త్రము ప్రవర్తింపచేయబడినది. మొదట ఈ శాస్త్రము సాత్వత ధర్మము, భాగవతధర్మముగ నుండెడిది.

3. ఈ శాస్త్రమునకు పరమ ప్రయోజనము తొలుత మోక్షము మాత్రమే. తరువాతనే లౌకికఫలములుకూడా ఈ శాస్త్రమునందు ప్రవేశించినవి.

---

83. ఉక్తేన కపిలేనైవం పద్మాఖ్యేన మహాత్మనా।
ఉదితం యన్మహచ్ఛాస్త్రం తత్సర్వం ప్రబ్రవీమితే॥
సార్ధకోటి ప్రమాణేన బ్రహ్మణా కేశవాచ్ఛ్రుతమ్।
కపిలాయదదౌ బ్రహ్మాలక్షాణాం పంచకం పునః॥
కపిలోపిచ పద్మాయ ప్రదదౌ లక్షమాత్రయా।
పద్మోఽపి దత్తవాన్ మహ్యమయుత గ్రంథసంఖ్యయా॥
యస్మాత్పద్మోపదిష్టేయం తస్మాత్పాద్మసంహితా।
పా. సం. 1. 31-34

4. శ్రీమన్నారాయణుడు మూలవేదమగు ఈ శాస్త్రమును కృతయుగమున ఉపదేశించెను. త్రేతా ద్వాపరయుగములయందు ప్రజలు రజోగుణభూయిష్ఠులగుటచే ఇది అంతర్హితమైనది. పిమ్మట ద్వాపరయుగాంతమున, కలియుగాదిన ఈ ధర్మము పాంచరాత్ర మనుపేర ప్రచారములోనికి వచ్చినది.

5. ఏకాయనవేదమును శ్రీమన్నారాయణుడు లక్ష్మీదేవికి అదిశేషునకు గరుడునకు బ్రహ్మకు విష్వక్సేనునకు అయిదు అహో-రాత్రములలో ఉపదేశించుటచే దీనికి పాంచరాత్రమను అన్వర్థసంజ్ఞ ఏర్పడినది.

1.3.2 నవీనవాదము :

నవీనవాదమనునది ఈ శతాబ్దమున పాంచరాత్రశాస్త్రముపై పరిశోధనలు సలిపిన అధునికుల సిద్ధాంతములపై ఆధారపడి ఏర్పడి-నది. ఈ శతాబ్దమున ఎందరో ప్రాచ్య పాశ్చాత్య పరిశోధకులు పాంచరాత్ర శాస్త్రోత్పత్తినిగూర్చి పరిశోధనలు సల్పియున్నారు. వారిలో ఎఫ్.ఓ. ష్రేడర్, వన్ టోయితెనెన్, హెచ్.డి. స్మిత్, కె.సి. వరదాచారి, బి. భట్టాచార్య, వి. రాఘవన్, వి. వరదాచారి, ఎమ్. నరసింహాచారి, శ్రీనివాసయ్యంగార్, పి. పి. అప్టే ప్రభృతులు ముఖ్యులు. వీరు తమ తమ గ్రంథములలోను పరిశోధన వ్యాసముల లోను పాంచరాత్ర శాస్త్రోత్పత్తినిగూర్చి పరిశీలించియున్నారు.

అహిర్బుధ్న్యసంహితను సంపాదించిన ఎఫ్.ఓ. ష్రేడర్, దానికి ఒక విపులమైన ఉపోద్ఘాతమును వ్రాసెను, ఆ ఉపోద్ఘాతమును మద్రాసులోని అడ్యార్ లైబ్రరీవారు ఒక ప్రత్యేక గ్రంథముగ ప్రచు రించిరి. అందు ష్రేడర్ పాంచరాత్రశాస్త్రోత్పత్తినిగూర్చి ఇతమిత్థముగ

చెప్పలేదు. కాని పౌష్కర,వారాహ, బ్రాహ్మ, సాత్త్వత, అహిర్బుధ్న్య పారమేశ్వర, పాద్మ, ఈశ్వర సంహితలు క్రీ.శ. ఎనిమిదవశతాబ్దము వరకు ముందే ఏర్పడినట్లు అభిప్రాయపడినాడు.[84]

బి. భట్టాచార్య జయాఖ్యసంహితకు 'Foreword' వ్రాయుచు జయాఖ్యసంహితా కాలము క్రీ.శ. 450 సం॥ అయి ఉండవచ్చునని అభిప్రాయపడెను.[85]

హెచ్.డి. స్మిత్ రత్నత్రియముపై వ్రాసిన పరిశోధన వ్యాస- ముస సాత్త్వత పౌష్కర జయాఖ్యసంహితలు మూడు, క్రీ. శ. 450 సం॥ తరువాత ఏర్పడియుండవచ్చునను అభిప్రాయమునే అంగీకరించెను.[86]

పి. పి. ఆప్టే మూలసంహితలగు సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలు క్రీ. శ. 200 సం॥ నుండి 500సం॥ మధ్యకాలమున ఏర్పడి యుండవచ్చునని ప్రతిపాదించెను. అట్లే రత్నత్రయముపై ఆధార పడి ఏర్పడిన ఈశ్వర-పారమేశ్వర-పాద్మ సంహితలు క్రీ. శ. 800

---

84. I.P. P. 23

85. Bhattacharya, B. Foreword J.S. edited by Embar Krishnamacharya, Baroda Gaekwad's oriental series Vol. 54, 1931, P. P. 26-35

86. Smith, H D. the 'Teree Gems' of the Pancaratragama Cannon-An appraisal. Adapted from a paper delivered at the 176th Annual Meeting of the American Oriental Society Philadelphia, Pennsylvania, USA, 1966.

సం॥ నుండి 800 సం॥లమధ్య ఏర్పడియుండవచ్చునని తన అభి-
ప్రాయమును ప్రకటించెను.[87]

ప్రాచ్యపాశ్చాత్య పరిశోధకుల సర్వవాదమును పరిశీలించినచో పాంచరాత్ర సంహితలన్నియు క్రీ. శ. 200 సం॥ నుండి 800 సం॥ లోపు ఏర్పడినవని స్పష్టమగుచున్నవి.

1.3.3 పాంచరాత్రశాస్త్ర వికాసము :

వెనుకటి ప్రకరణమున పాంచరాత్ర శాస్త్రోత్పత్తికి సంబంధించిన సంప్రదాయవాదము నవీనవాదము విడివిడిగా సమీక్షింపబడినవి. ఈ ప్రకరణమున పాంచరాత్రశాస్త్ర వికాసమెట్లు జరిగినదను విషయము పరామర్శింపబడుచున్నది.

పాంచరాత్ర శాస్త్రమునకు సంబంధించిన తత్త్వములపై భారతదేశమున సమగ్రమైన పరిశీలన జరుగలేదు. కొందరు పాశ్చాత్యులు ఈ శాస్త్రముపై తమ అభిమానమును ప్రదర్శించుచున్నారు. గాని, వారికి ఈ శాస్త్ర సంప్రదాయము సరిగా తెలియక పోవుటచే వారు చేయు సిద్ధాంతములు ఎంతవరకు వాస్తవమునకు దగ్గరగానున్నవనునది విచారణీయమగుచున్నది.

పాంచరాత్ర శాస్త్రముత్పన్నమైనప్పటినుండి నేటివరకు ఆ శాస్త్రమభివృద్ధి చెందిన పద్ధతిని సూక్ష్మదృష్టితో పరిశీలించినచో అందొక క్రమికవికాసము మనకు గోచరించును, డాక్టర్ పి. పి. అప్టే ఈ వికాసమును నాలుగుదశలుగా వర్గీకరించినారు.[88]

87. APTE, P.P. Pancaratra Name and origin, C.A.S.S. Studies. No. 2 P P. 109

88. P. P. Apte Pancaratra Name and Origin CASS Studies, No 2 P. 83

1. ఆదికాలము :

క్రీ. పూ. సుమారు వేయి సంవత్సరముల కాలము. ఈ కాలమున శతపథబ్రాహ్మణము నుండి మహాభారతమువరకు గల వాఙ్మయముద్భవించినది.

2. ఆగమకాలము :

క్రీ. శ. సుమారు ఒక వెయ్యి సంవత్సరములవరకు గల కాలము. మహాభారత కాలమునుండి ఆగమ వాఙ్మయము పూర్తముగా ఏర్పడిన కాలము. ఈ యుగమునందే దేవాలయసంస్కృతి సమగ్రముగ రూపుదిద్దుకొనినది.

3. ఆచార్యకాలము :

వైష్ణవధర్మమునుతీర్చిదిద్దుటకు ఉదయించిన ఆచార్యపురుషులు పాంచరాత్ర సిద్ధాంతములను తీసికొని ధార్మిక-సాంఘికోద్యమముల నిర్వహించిన సమయము. ఈ సమయము క్రీ.శ. 1000 సం॥ నుండి 1900 సం॥వరకు గల కాలము.

4. ఆధునికకాలము :

భారతీయపండితులు పాశ్చాత్యపండితులు పాంచరాత్ర శాస్త్రముపై పరిశోధనలు జరిపిన ప్రస్తుతకాలమైన ఇరువదవ శతాబ్దము. పైన పేర్కొనబడిన నాలుగుదశలలో పాంచరాత్ర శాస్త్రముయొక్క వికాసమేర్పడినదని ఊహించుటకు తగినసాక్ష్యములు లభించుచున్నవి.

1.3.3.1 ఆదికాలము :

మూలవేదమని, ప్రకృతి వేదమని ఋగాదివేదములకు మూలభూతమైనదిగా, ఈ శాస్త్రము ఏకాయనవేదముగ ప్రసిద్ధినందినది

మొదటిదశ. సంప్రదాయవాదుల ననుసరించి ఇది కృతయుగము నందు శ్రీమన్నారాయణుడు అయిదు అహోరాత్రములయందు ఏకాయనమునుపదేశించిన కాలము. తరువాత ఏకాయనము త్రేతా-ద్వాపరయుగముల యందంతర్హితమైనది. ప్రచారమునందు సరిగా లేదు. త్రేతా-ద్వాపరములు దీనికి సంధికాలమనవచ్చును. ఇది నవీనవాదముననుసరించి క్రీ.పూ. వెయ్యి సంవత్సరములకాలము.

1.3.3.2 ఆగమకాలము :

సంప్రదాయవాదము ననుసరించి మహాభారతయుద్ధము జరిగిన తరువాత ద్వాపరయుగాంతమున లేక కలియుగ ప్రారంభమున ఈ శాస్త్రము సాత్త్వతవిధిగా ప్రచారమునందినది. ఈ సమయముననే దీ రత్నత్రయమను ప్రసిద్ధిగల సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలు ఏర్పడినవి. ఈ శాస్త్రమునకు ఇవి మూడును మూలసంహితలన-వచ్చును.

నవీనవాదము ననుసరించి ఈ కాలము క్రీ.శ. ప్రారంభమైన నాటినుండి 1000 సం॥ల కాలము. అందులో రత్నత్రయము, క్రీ.శ. ద్వితీయ శతాబ్దమునుండి పంచమశతాబ్దమువరకు మధ్యగల మూడు వందల సంవత్సరములలో ఏర్పడియుండవచ్చును.

పాంచరాత్ర వాఙ్మయ చరిత్రలో ఈ వెయ్యి సంవత్సరముల కాలము చాల ముఖ్యమైనది. రెండవదశయగు ఈ సమయముననే దీ పాంచరాత్ర వాఙ్మయమునందు ఎన్నియో నూతన సిద్ధాంతములు ఏర్పడినవి. సాత్త్వత-పౌష్కర జయాఖ్య సంహితలనుండి ఈ దశ-లోనే ఈశ్వర పారమేశ్వర పాద్మసంహితలుద్భవించినవి. ఇవి క్రీ.శ. 500-800 సం॥లమధ్య ఏర్పడియుండునని చరిత్రకారుల అభిప్రాయం.

పైన చెప్పబడిన ఆరు సంహితలు మాత్రమేకాక అహిర్బుధ్న్య సంహిత, లక్ష్మీతంత్రము, పరమసంహిత, సనత్కుమార సంహిత, విష్వక్సేనసంహిత మొదలగుసంహితలు ఈకాలమునందే ఏర్పడినవి.

1.3.3.3 ఆచార్యకాలము :

ఈ కాలమున ఏకాయనవేద పరిణామరూపములగు సంహితల ద్వారా సంక్రమించిన కొన్ని అంశములను ఆధారముగా చేసికొని ఆచార్యులు వ్యూహ సిద్ధాంతము, పంచకాలవిధి, ప్రపత్తి, శరణాగతిః ఏకాన్తిధర్మము మొదలగు అంశములతో వైష్ణవధర్మమును ప్రవేశ-పెట్టిరి. ఈ మూడవదశలోనే పాంచరాత్ర సిద్ధాంతముల సారాంశముగ ఆచార్యులు వైష్ణవధర్మమును సమాజమునందు వ్యాపింపజేసిరి.

1.3.3.4 ఆధునికకాలము :

ఇది పాంచరాత్ర వాఙ్మయవికాసమునందు ఇంతవరకు గుర్తించ బడిన చివరిదశ. ఈ దశలో చాలా సంహితలు ముద్రించబడినవి.

ఆర్జి భండార్కర్, బి. భట్టాచార్య, ఎంబార్ కృష్ణమాచార్య, టి. గణపతిశాస్త్రి, వి. రాఘవన్, కె.సి. వరదాచార్య, వి. వరదా-చార్య, ఎమ్. నరసింహాచార్య, ఎ. శ్రీనివాసయ్యంగార్, కె. కె. ఎ. వెంకటాచార్య, ఎస్.ఆర్. భట్, ఎస్.బి. రఘునాథాచార్య మొదలగు భారతీయ పరిశోధకులు, ఎఫ్.ఓ. ష్రేడర్, వన్ బొయితెనెన్, హెచ్.డి స్మిత్, జాన్ హోండా మొదలగు పాశ్చాత్య పరిశోధకులు పాంచరాత్ర శాస్త్రముపై తమ పరిశోధనలను గ్రంథరూపమున శోధపత్రరూపమున ప్రకటించిరి.

తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠము మరియు పద్మశ్రీ పబ్లికేషన్స్, మద్రాసులోని పాంచరాత్ర పరిశోధన పరిషత్,

దాని అనంతరములోని శ్రీ పాంచరాత్రాగమ గ్రంథములు, వీటిలోని పాంచరాత్ర సారము మొదలగు సంస్కృత కావ్య పాంచరాత్ర సూత్రములు ప్రయోగ గ్రంథములను ప్రకటించినవి.

ఈ ప్రకారము అతి ప్రాచీనకాలమునుండి ఈ శాస్త్రము ఎన్నియో విధముల మార్పులు చెందుచు అనేకానేక గ్రంథముల ద్వారా సిద్ధాంతముల ద్వారా మహత్తర రూపమును ధరించుచునేయున్నది.

1.4 పాంచరాత్ర సంహితలు :

సంహిత యనగా ఒకచోట కూర్చుట. సమాన లక్ష్యము కలిగి ఏకసూత్రత కలిగిన అనేకార్థ సందర్భములను ఒకచోట చేర్చినచో అది సంహితయగును. వేదవిభాగము జరుగక ముందు ఋక్కులు, యజుస్సులు, సామలు కలిసిపోయి ఉండెడివి. అవి ఛత్రావస్థలో కలిసిపోయి ఉన్న మంత్రములలోని ఋక్కులను ఒకచోట చేర్చి "ఋక్సంహిత" అని యజుస్సులనొకచోట చేర్చి "యజుస్సంహిత" అని సామములనొకచోట చేర్చి "సామసంహిత" అని వేదవ్యాసుడు విభాగములుగా చెప్పెను. అప్పటినుండి ఋగ్యజుస్సామసంహితలు స్వతంత్రముగ ప్రచారమునకు నిలబడినవి.

ఇదేవిధముగ అవిభక్తమైన ఏకాయనశ్రుతిని ఆధారముగ చేసికొని తదర్థప్రకాశమగు సంహిత వాఙ్మయమును శ్రీమన్నారాయణుడు శ్రీశేష, గరుడ, పద్మగర్భ, విష్వక్సేనులకు, నారదాది మహర్షులకును ఉపదేశించెను. వారు తిరిగి వారి వారి శిష్యులకీ శాస్త్రమును ఉపదేశించుచు వచ్చిరి. అట్లు ఉపదేశపరంపరగావచ్చిన గ్రంథములకు వైదికవాఙ్మయమునందువలె సంహితలను పేరేర్పడినది.

పౌష్కరసంహిత, సంహితాలక్షణమునిట్లు ప్రతిపాదించుచున్నది సుమారు మూడున్నరవేల గ్రంథములుగాని, ఆరువేల గ్రంథములు కాని పన్నెండువేల గ్రంథములుగాని, ఈ సంఖ్యకు మధ్యలో ఏదో ఒక గ్రంథసంఖ్యలోగలది కాని, ఈ శాస్త్రమున సంహిత యనబడును.[89] గ్రంథమనగా 32 అక్షరముల శ్లోకవృత్తము.

పాంచరాత్ర శాస్త్రమున ఇటువంటి సంహితలెన్ని గలవు? వాటి స్వరూప-స్వభావము లెటువంటివి? అను విషయమును విచారించవలెను. సాంప్రదాయికుల వాదము ననుసరించి ప్రయోగ గ్రంథములలో లభించు సమాచారమునుబట్టి ఈ శాస్త్రమునందు 108 సంహితలున్నట్లు తెలియుచున్నది.

"అష్టోత్తర శత సంహితాకార శ్రీ పాంచరాత్ర
భగవచ్ఛాస్త్ర ప్రకారేణ"

అని ప్రయోగ గ్రంథములయందు ఈ శాస్త్రమున 108 సంహితలున్నట్లు చెప్పబడుచున్నది. ఈ ప్రయోగ గ్రంథవచనము ఆధారముగా ఒక అంశమును మనమూహించుటకు వీలున్నది. "రత్నత్రయముతో ప్రారంభమైన ఈ శాస్త్రము గురుశిష్య పరంపరలో ఒక కాలమునకు 108 సంహితలుగ విస్తరించినది. కాలక్రమమున కొన్ని

---

89. ఆ సహస్రత్రయాత్ సార్ధాత్ షట్ సహస్రం హి నోత్తరమ్।
ద్విషట్ సహస్రపర్యన్తం సంహితాఖ్యం తదాగమమ్।
యేచాన్యే చాంతరాలం పై శాస్త్రోక్తైవాధికైశ్చతై॥
సర్వేషాం సంహితా సంజ్ఞాబోద్ధవ్యా కమలోద్భవ॥
పౌ. సం. 38. 8_9

గ్రంథములు నశించిపోగా ఇపుడు సుమారు 30 సంహితలు మాత్రము మిగిలియున్నవి.

ఇప్పటివరకు ముద్రింపబడిన పాంచరాత్ర సంహితలలోని శాస్త్రావతార ప్రకరణములలో కొన్నింటిలో ఈ శాస్త్రమునందెన్ని సంహితలున్నవో పేర్కొనబడినది. వాటినన్నింటిని జాగ్రత్తగ పరిశీలించినచో అవి సుమారు 200 వరకు కనబడుచున్నవి.

ఇది ఇట్లుండ అహిర్బుధ్న్య సంహితను సంపాదించిన ఎఫ్. ఓ. ష్రేడర్ తన ఉపోద్ఘాతమున సంహితల పేర్లన్నింటిని పేర్కొనుచు సుమారు 225 సంహితలు ఈ శాస్త్రమునందున్నట్లు చెప్పియున్నారు.

అంతేగాక, సంహితల పేర్లను పేర్కొను ఏ రెండు గ్రంథములును సమానముగా సంహితల పేర్లనుగానీ, సంఖ్యనుగాని చెప్పుటలేదు. సంహితలమధ్య ఈ అంశమున ఏకాభిప్రాయమున్నట్లు కనబడుటలేదు. పాద్మసంహితలోని శాస్త్రావతార ప్రకరణమున సంహితలు 108 అని చెప్పబడగా పురుషోత్తమ సంహిత 108 అని, భారద్వాజ సంహిత 103 అని, కపింజల సంహిత 100 అని, విష్ణుతంత్రము 154 అని, విశ్వామిత్ర సంహిత 108 అని, మార్కండేయ సంహిత 91 అని హయశీర్షసంహిత 25 అని, లక్ష్మీతంత్రోపోద్ఘాతము 225 అని, The Panorama of Pancaratra 289 అని పేర్కొనుచున్నవి.[90]

సంహితలు పేర్కొనినపేర్లలో సమానార్థకపదములు అధికముగ కనబడుచున్నవి. ఉదా :- గరుత్మంతుని పేర 1. విహగేంద్ర సంహిత 2. గరుడ సంహిత 3. తార్క్ష్యసంహిత అనునవి కలవు. అట్లే

90. ASV P. 244-245

బ్రహ్మదేవుని పేర 1. పద్మోద్భవతంత్రము 2. పౌష్కరసంహిత 3. బ్రహ్మసంహిత 4. వాగీశతంత్రము 5. విరించిసంహిత 6. హిరణ్యగర్భ సంహిత అనునవి కలవు. వీటినన్నింటిని చూచినచో కాలక్రమేణ శాస్త్రావతార ప్రకరణములలో ఈ పేర్లన్నియు చేరి యుండుననుకొనుటకు వీలు కలుగుచున్నది.

ఈ సంహితల పట్టికలోనే కొన్ని పేర్లకు చివర సంహిత అను పేరు లేకపోవుటయు తంత్రమను పదము చేరుటయు గమనించదగిన అంశము. తంత్రమను పదము చేరినవన్నియు దాదాపు తరువాతి కాలమునకు సంబంధించినవై యుండునుకొనుటలో తప్పులేదు. మనకింతవరకు దొరకుచున్న ముద్రితా ముద్రిత మూలప్రయోగ గ్రంథములనన్నింటిని పరిశీలించిన తరువాత సంప్రదాయవాదులు చెప్పుచున్న అష్టోత్తర శత సంహిలు ఈ శాస్త్రమునందు గురుశిష్య పరంపరలో ఏర్పడియుండవచ్చుననుకొనుటకు అవకాశము కలుగు-చున్నది. పాద్మసంహిత పేర్కొన్నట్లు ఈ శాస్త్రమున 108 సంహితలు ఒకప్పుడు ప్రచారములో ఉండి యుండవచ్చును. కాలక్రమేణ కొన్ని కాలగర్భములో కలిసి ఇప్పటికి సుమారు 50 సంహితలు మాత్రము మిగిలి యుండవచ్చును.

ఇచట జతపరచినపట్టికలద్వారా సంహితలపేర్లలోగల పర్యాయ పదములు పునరుక్తులులేని 108 సంహితలను మనము స్పష్టముగ గుర్తించవచ్చును.

## పాంచరాత్ర సంహితా సూచి

1 అగస్త్యసంహితా
2 అంగిరః "
3 అచ్యుత "
4 అత్రి "
5 అధోక్షజ "
6 అనన్త "
7 అనిరుద్ధ "
8 అరుణ "
9 అంబర "
10 అహిర్బుధ్న్య "
11 ఆగ్నేయ "
12 ఆనంద "
13 ఈశ్వర "
14 ఉత్తరగార్గ్య "
15 ఉపేంద్ర "
16 ఉమా "
17 ఉమామహేశ్వర "
18 ఉశన "
19 ఐంద్ర "
20 ఔపగాయన "
21 కణ్వ "
22 కపింజల "
23 కపిల "
24 కాత్యాయన "
25 కామతంత్రము
26 కాలికతంత్రము
27 కాశ్యపసంహిత
28 కుబేరతంత్రము
29 కుమారతంత్రము
30 కూర్మతంత్రము
31 కృష్ణసంహితా
32 కేశవతంత్రము
33 క్రతుతంత్రము
34 గజేంద్రసంహిత
35 గణేశ "
36 గరుడధ్వజ "
37 గరుడ "
38 గాంధర్వతంత్రము
39 గార్గ్యసంహిత
40 గాలవసంహిత
41 గోవింద "
42 గౌతమీయతంత్రము
43 చతుర్మూర్తిసంహిత
44 జనార్దన "
45 జయాఖ్య "
46 జయోత్తర "
47 జాబాల "
48 జామదగ్న్య "

49 జైమినీయసంహిత
50 జ్ఞానార్ణవ ,,
51 తత్త్వసాగర ,,
52 తార్క్ష్య ,,
53 త్రిపుష్కర ,,
54 త్రివిక్రమ ,,
55 త్రైలోక్యమోహనతంత్రము
56 త్రైలోక్యవిజయసంహిత
57 దక్ష ,,
58 దత్తాత్రేయ ,,
59 దధీచి ,,
60 దామోదర ,,
61 దుర్గాతంత్రము ,,
62 దుర్వాస ,,
63 దేవల ,,
64 ధనంజయ ,,
65 ధ్రువతంత్రము
66 నలకూబరసంహిత
67 నారదీయ ,,
68 నారదోత్తర ,,
69 నారసింహ ,,
70 నారాయణతంత్రము
71 నైఋతతంత్రము
72 పంచతత్వసంహిత
73 పంచప్రశ్న ,,
74 పద్మనాభ ,,
75 పద్మోద్భవతంత్రము
76 పరమపురుషసంహిత
77 పరమ ,,
78 పాడినీయ ,,
79 పాద్మ ,,
80 పారమేశ్వర ,,
81 పారాశర్య ,,
82 పారిషద ,,
83 పింగళ ,,
84 పుండరీకాక్ష ,,
85 పురుష ,,
86 పురుషోత్తమ ,,
87 పులస్త్య ,,
88 పులహ ,,
89 పుష్కల ,,
90 పుష్టి ,,
91 పైంగల ,,
92 పైప్పల ,,
93 పౌష్కర ,,
94 ప్రద్యుమ్న ,,

95 ప్రహ్లాదసంహిత
96 ప్రాశేత ”
97 బలభద్ర ”
98 బృహస్పతి ”
99 బోధాయన ”
100 బ్రహ్మ ”
101 బ్రహ్మాండ ”
102 భాగవత ”
103 భారద్వాజ ”
104 భార్గవ ,,
105 భూతంత్రము
106 భూమిసంహిత
107 మాత్స్యతంత్రము
108 మధుసూదన ,,
109 మనుసంహిత
110 మరీచి ,,
111 మహాజ్ఞాన ,,
112 మహాతంత్రము
113 మహాపురుష ,,
114 మహాలక్ష్మి ,,
115 మహాసనత్కుమారసంహిత
116 మహాప్రశ్న ,,
117 మహేంద్రతంత్రము
118 మాంగళికతంత్రము
119 సంతతత్వసంహిత
120 మాధవ ,,
121 మాయాతంత్రము
122 మార్కండేయసంహిత
123 మార్కండేయసంగ్రహ ”
124 మహేశ్వర ,,
125 మిహిర ,,
126 ముకుంద ”
127 మూల ,,
128 మేదినీపతి ,,
129 మేరు ,,
130 మైత్రేయ ,,
131 మౌద్గల ,,
132 యజ్ఞమూర్తితంత్రము
133 యమసంహిత
134 యాజ్ఞవల్క్యతంత్రము
135 యోగరహస్య ,,
136 యోగహృదయ ,,
137 రాఘవ ,,
138 రోమశ ,,
139 లక్ష్మీతంత్రము
140 లక్ష్మీతిలకము

141 లక్ష్మీనారాయణతంత్రము
142 లక్ష్మీపతితంత్రము
143 లాంగలసంహిత
144 లైంగతంత్రము
145 వసుతంత్రము
146 వాగీశతంత్రము
147 వామదేవసంహిత
148 వామన "
149 వాయవీయ "
150 వారాహ "
151 వారుణతంత్రము
152 వాల్మీకితంత్రము
153 వాసిష్ఠతంత్రము
154 వాసుదేవసంహిత
155 విప్లవ "
156 విరించి "
157 విశ్వ "
158 విశ్వామిత్ర "
159 విష్ణుతత్త్వ "
160 విష్ణుతంత్రము
161 విష్ణుతిలకము
162 విష్ణుయోగతంత్రము
163 విష్ణురహస్యము
164 విష్ణువైభవము
165 విష్ణుసంభవము
166 విష్ణుసంహిత
167 విష్ణుసద్భావతంత్రము
168 విష్ణుసారతంత్రము
169 విష్ణుసిద్ధాన్త తంత్రము
170 విష్వక్సేనసంహిత
171 విహగేంద్రసంహిత
172 వీర "
173 వైకుంఠ "
174 వైజయన్తీ "
175 వైనతేయ "
176 వైభవ "
177 వైహాయన "
178 వ్యాస "
179 శక్ర "
180 శాకటాయన "
181 శాకల "
182 శాండిల్య "
183 శాతాతప "
184 శాంతితంత్రము
185 శాబరతంత్రము
186 శాశ్వతసం
187 శుకప్రశ్న
188 శుకరుద్ర

189 శుక్రసంహిత
190 శేష "
191 శౌనకీయ "
192 శ్రీకర "
193 శ్రీతంత్రము
194 శ్రీధర సంహిత
195 శ్రీనివాసతంత్రము
196 శ్రీప్రశ్న సంహిత
197 శ్రీవల్లభతంత్రము
198 శ్వేతకేతుతంత్రము
199 సంకర్షణసంహిత
200 సంవర్త సంహిత
201 సత్య "
202 సదావిష్ణు ,,
203 సనక "
204 సనత్కుమార ,,
205 సనందన ,,
206 సర్వమంగళ "
207 సాంఖ్యాయనతంత్రము
208 సాత్వతసంహిత
209 సారస్వతతంత్రము
210 సుబోధకతంత్రము
211 సౌమ్యతంత్రము
212 సౌరసంహిత
213 స్కంద "
214 స్వాయంభువతంత్రము
215 హయగ్రీవసంహిత
216 హరితంత్రము
217 హారీతసంహిత
218 హిరణ్యగర్భ "
219 హృషీకేశ "
220 కాలోత్తర "
221 చిత్రశిఖండి ,,
222 జయత్సేన ,,
223 తేజోద్రవిణ ,,
224 సాత్యకితంత్రము

225 సామన్తసంహిత[91]

సుప్రసిద్ధ విమర్శకుడు పరిశోధకుడు శ్రేడర్ మహాశయుడు 215 పాంచరాత్ర సంహితా గ్రంథములను పేర్లతో సహా ఒక పట్టికలో పేర్కొనియున్నాడు.[92]

---

91. రఘునాథాచార్యులు, ఎస్.బి. శ్రీ పాంచరాత్ర ప్రాశస్త్యము. అఖిలభారత వేదవేదాన్తాగమ సాహిత్య సమ్మేళన ప్రత్యేక సంచిక. తిరుమల, 1972. పు. 18

92. I.P. PP. 6-12

## పాద్మసంహితానుసారి పాంచరాత్ర సంహితా సూచి

1 పాద్మసంహిత
2 పద్మోద్భవ "
3 మాయావైభవసంహిత
4 నలకూబర "
5 త్రైలోక్యమోహన "
6 విష్ణుతిలక "
7 పరమసంహిత
8 నారదీయ "
9 ధనదీయ "
10 వాసిష్ఠ "
11 భాష్కర "
12 సనత్కుమారసంహిత
13 సనక "
14 సత్యసంహిత
15 విశ్వ "
16 అనంత "
17 మహీప్రశ్న "
18 శ్రీప్రశ్న "
19 పురుషోత్తమ "
20 మాహేంద్ర "
21 పంచప్రశ్న "
22 తత్త్వసాగర "
23 వాగీశ "
24 ద్రవిడసంహిత
25 శ్రీకర ,,
26 సాంవర్త ,,
27 విష్ణుసద్భావ ,,
28 విష్ణుసిద్ధాన్త ,,
29 విష్ణుతంత్రము
30 కౌమారసంహిత
31 అహిర్బుధ్న్య "
32 విష్ణువైభవిక "
33 సౌర "
34 సౌమ్య "
35 ఈశ్వర "
36 అనంత "
37 భాగవత "
38 జయాఖ్య "
39 పుష్టితంత్రము
40 శౌనకీయసంహిత
41 మారీచ "
42 దక్ష "
43 ఉపేంద్ర "
44 యోగహృదయ ,,
45 హారీతసంహిత
46 పారమేశ్వర "

47 ఆత్రేయసంహిత
48 పౌందర "
49 విష్వక్సేనసంహిత
50 శాసనవ "
51 పైఖాయన "
52 విహగేంద్ర "
53 భార్గవసంహిత
54 పరమపురుషసంహిత
55 యాజ్ఞవల్క్య "
56 గౌతమీయ "
57 పౌలస్త్య "
58 శాకల "
59 జ్ఞానార్ణవ "
60 జామదగ్న్య "
61 యామ్య "
62 నారాయణ "
63 పారాశర్య "
64 జాబాల "
65 కపిల "
66 వామన "
67 జయోత్తర "
68 బార్హస్పత్య "
69 జైమిని "

70 సాత్వతసంహిత
71 కాత్యాయనీయసంహిత
72 వాల్మీక "
73 శౌవగాయన "
74 హిరణ్యగర్భ "
75 అగస్త్య "
76 కణ్వ "
77 బోధాయన "
78 భారద్వాజ "
79 నారసింహ "
80 ఉత్తరగార్గ్య "
81 శాతాతవ "
82 అంగిరస "
83 కాశ్యప "
84 పైంగల "
85 త్రైలోక్యవిజయ "
86 యోగ "
87 వాయవీయ "
88 వారుణ "
89 కృష్ణ "
90 అంబర "
91 ఆగ్నేయ "
92 మహాసనత్కుమార సంహిత

93 వ్యాససంహిత

94 విష్ణు "

95 మార్కండేయ "

96 పారిషద "

97 బ్రహ్మనారద "

98 శుకరుద్రసంవాదసంహిత

99 ఉమామహేశ్వర ,,

100 దత్తాత్రేయసంహిత

101 శర్వసంహిత

102 వరాహమిహిరసంహిత

103 సంకర్షణసంహిత

104 ప్రద్యుమ్నసంహిత

105 వామనసంహిత

106 కల్కిసంహిత

107 రాఘవసంహిత

108 ప్రాచేతససంహిత[93]

---

93. పా. సం. I. 98-114

### 1.5 సంహితా ప్రతిపాద్యము :

మోక్షసాధనోపాయముగ ఆరాధనను విధించు ఆగమశాస్త్రము లందలి మూలగ్రంథములకు, సంహితలను వ్యవహారము కలదని లోగడ (పు. 65) వివరించబడినది. ఆ సంహితల ప్రధాన ప్రతి-పాద్యము మోక్షమే అయినప్పటికిని, నిరూపణభేదము ననుసరించి సంహితా ప్రతిపాద్యమును గుర్తించవలసియుండును.

పాంచరాత్ర సంహితలలో జ్ఞానపాదము, యోగపాదము, క్రియాపాదము, చర్యాపాదము అను నాలుగు పాదములుండవల యును. కాని ముద్రితములగు పాంచరాత్రసంహితలలో చాలావాటి యందు జ్ఞాన-యోగపాదములు మనకు లభించుటలేదు. క్రియా చర్యాపాదములు మాత్రమే లభించుచున్నవి. అందుకు కారణము ఆగమములకు దేవాలయనిర్మాణము, ప్రతిష్ఠనిత్యనైమిత్తిక కామ్యో-త్సవ నిర్వహణము ప్రధాన ప్రతిపాద్యముగాన, వీటికి అంగము లగు జ్ఞానయోగపాదములపై ఆసక్తి తగ్గిపోవుట. జ్ఞాన యోగపాద-ములు ప్రతిపాదించు అంశములు ఇతర దర్శనములలో లభించు-చుండుట అని చెప్పవచ్చును.

### 1.5.1 దేవాలయారాధనము-మూడు అవస్థలు :

దేవాలయములలో నిర్వహింపబడు ఆరాధనమును గూర్చి వివరించునపుడు మూడుదశలను మనము తెలిసికొనవలసియుండును.

మొదటిదశ-దేవాలయనిర్మాణమును సంకల్పించిన యజమాని భూపరీక్షాదులను చేసి, యోగ్యస్థలమును నిర్ణయించుకొని కర్షణము చేసి యోగ్యులగు శిల్పులచే దేవాలయ-విగ్రహ నిర్మాణములను జరిపించుట.

రెండవదశ-సర్వాంగ సుందరముగ దేవాలయ నిర్మాణము జరిగిన పిమ్మట, శిల్పులు స్థానాదివమూర్తులను తయారు చేసిన తరువాత దేవాలయమును విగ్రహములను ప్రతిష్ఠించి, తదుపరి జరుగవలసిన నిత్యనైమిత్తిక కామ్యోత్సవముల నిర్వహించుట.

మూడవదశ-ఉత్సవాదులు జరుగునపుడు సంభవించు కర్మ లోపమునకు, తగిన ప్రాయశ్చిత్తములను వెంటనే జరిపించుట.

ఇట్లు లోగడ చెప్పినట్లు (పు. 30) కర్షణము-ప్రతిష్ఠ-ఉత్స వము - ప్రాయశ్చిత్తమను అంశములు దేవాలయారాధనమునకు పూర్వోత్తరాంగములుగా ఏర్పడినవి. ఈ అంగముల నన్నింటిని పాంచరాత్రసంహిత ప్రతిపాదించుచున్నది. ప్రత్యేకముగ ఆయా పాదములలో ప్రతిపాదించబడు అంశములను మున్ముందు (పు. 69) నిరూపింతును.

1.6 పాద్మసంహితాస్వరూపము :

పాంచరాత్ర సంహితలలో మూలసంహితలు మూడు కలవని; అవి సాత్త్వత-పౌష్కర-జయాఖ్య సంహితలని వాటికి రత్నత్రయ మనిపేరని ఇంతకు ముందు (పు. 40) వివరించబడినది.[94] రత్న-త్రయములోని మూడవసంహిత జయాఖ్యసంహిత జయాఖ్యసంహిత ప్రతిపాదించిన తత్త్వము నాధారముగా చేసికొని పాద్మసంహిత రూపొందినది.[95] పద్ముడు తంవర్తునకుపదేశించుటవలన ఈ

---

94. సాత్త్వతం పౌష్కరంచైవ జయాఖ్యం తంత్రముత్తమమ్।
రత్నత్రయమితిఖ్యాతం తద్విశేష ఇహోచ్యతే॥
జ. సం. 1.2. (అధికపాఠః)

95. జయాఖ్యస్యాస్య తంత్రస్య వ్యాఖ్యానం పాద్మముచ్యతే।
అందులోనే. 1.8. (అధికపాఠః)

సంహితకు పాద్మసంహిత అనుపేరేర్పడినది.[36]

పాంచరాత్ర వాఙ్మయ సమగ్రస్వరూపమునుగూర్చి సంప్రదాయజ్ఞులు పేర్కొను కర్షణాది ప్రతిష్ఠాంత క్రియాపద్ధతి, ప్రతిష్ఠాద్యుత్సవాంత, ఉత్సవాది ప్రాయశ్చిత్తాంత, చర్యాపద్ధతి పాద్మసంహితలో సమగ్రముగ నిరూపించబడినది. ఇపుడు దొరకుచున్న సంహితలలో సర్వలక్షణసమన్వితమగు సంహితనొకదానిని పేర్కొనవలెనన్న పాద్మసంహితనే పేర్కొనవలసియుండును. అందువలననే పాద్మసంహితకు పాంచరాత్ర సంహితలన్నింటిలోను విలక్షణమైన స్థానమేర్పడినది.

1.7 పాద్మసంహితాకాలము :

పాంచరాత్ర సంహితల కాలనిర్ణయమునుగూర్చి ఇంతవరకు జరిగిన పరిశోధన పరిమితము. ఇంకను అనేక సంహితలలోని ప్రతిపాద్యాంశములు ఆధారముగా ఎంతయో పరిశోధనము జరుగవలసియున్నది. అయినప్పటికిని ఇప్పటికి జరిగిన పరిశోధనలను ఆధారముగా తీసికొని, పాద్మసంహితాకాలమును నిర్ణయింపవలెను. ఇది సంప్రదాయవాదుల సిద్ధాంతమునకు భిన్నమైన మార్గము. నవీన వాదము ననుసరించియే ఇచట పాద్మసంహితా కాలనిర్ణయము చేయబడుచున్నది.

జయార్థప్రతిపాదిక, పాద్మసంహిత అనునది ప్రహతమైన సిద్ధాంతము. కనుక ముందు జయాఖ్యసంహిత కాలమును కనుగొనవలసియున్నది. జయాఖ్యసంహిత పరస్పర సంభాషణరూపమున

---

36. యస్మాత్పద్మోపదిష్టేయం తస్మాత్పాద్మసంహితా।
పా. సం.1.34

మన్నది. ఔర్వసంవర్తకుల సంభాషణము, నారద-నారాయణుల సంభాషణము, శాండిల్య-మహర్షి సంభాషణము ఇందు ప్రధానముగ కనబడుచున్నది. ఈ పరస్పర సంభాషణమును వాకోవాక్యమందురు. పాంచరాత్ర సంహితలన్నియు ఈ వాకోవాక్యపద్ధతిలో ఏర్పడినవే. పురాణములుగూడ ఈ సంభాషణపద్ధతిలో నడచినవేగాని పురాణ సంభాషణలకు సంహితల సంభాషణలకు భేదమున్నది.

బుద్ధుడు అనేకాంశములపై సంగీతులలో ప్రసంగించినాడు. సంగీతులనగా బౌద్ధపరిభాషలో సమావేశములని అర్థము. ఈ సంగీతులలో సభ్యులు, బుద్ధుని ప్రశ్నించుట, ఆ ప్రశ్నలకు బుద్ధుడు సమాధానములను చెప్పుటకూడ కలవు. కానీ సంగీతుల సంభాషణలకు జయాఖ్యసంహితలోని సంభాషణలకు, స్పష్టమైన భేదము కనపడు-చున్నది.

శైవాగమ గ్రంథములగు తంత్రములలోని పార్వతీపరమేశ్వ-రుల సంభాషణలకు పాంచరాత్ర సంహితలలోని సంభాషణలకు సన్నిహితసంబంధము కనపడుచున్నది. నిశితముగా ఈ రెండు సంభాషణలను పరీక్షించగా తంత్రములలోని సంభాషణలపూర్వావస్థ, జయాఖ్యసంహితలోని సంభాషణలలో కనపడుచున్నది. కనుక పురాణ సంభాషణలకు తంత్రసంభాషణలకు మధ్యకాలమున జయాఖ్యసంహిత లోని సంభాషణలేర్పడి యుండవచ్చుననుటకు అవకాశమున్నది. కాబట్టి తంత్రములకు ముందే జయాఖ్య సంహిత ఏర్పడియుండును. తంత్రములకాలము ఏడవశతాబ్దమని చరిత్రకారుల నిర్ణయము.

క్రీ.శ. రెండవ శతాబ్దమునందలి "ఆర్యమంజుశ్రీ కల్పము"వ కంటె తాంత్రికపద్ధతులలో అభివృద్ధి చెందిన దశ జయాఖ్యసంహితలో

కనబడుచున్నది. కనుక రెండవశతాబ్దమునకు తరువాతనే ఇది ఏర్పడి యుండునని పించుచున్నది. ఇదే మాదిరి క్రీ. శ. మూడవశతాబ్దము లోని "గుహ్యసమాజ"మను తాంత్రిక గ్రంథమున ప్రారంభావస్థలో నున్న షట్కర్మసాధనము మొదలగునవి జయాఖ్యసంహితలో, ఎంతో అభివృద్ధి చెంది కనపడుచున్నవి. కనుక ఈ సంహిత క్రీ. శ. మూడవ శతాబ్దమునకు తరువాతనే ఏర్పడినదని విమర్శకులు అభి-ప్రాయపడుచున్నారు.

బౌద్ధతంత్ర గ్రంథములలో "భూతడామరతంత్రము" చాలా ప్రసిద్ధమైనది ఇది క్రీ. శ. ఏడవ శతాబ్దమునకు సంబంధించినది. దీనికంటె జయాఖ్యసంహిత ప్రాచీనమైనదిగా గుర్తించబడినది. క్రీ.శ. 6వశతాబ్దమున వ్యవహారములోనికివచ్చిన దీనారములు అమరకోశము నందు పేర్కొనబడినవి. అవి జయాఖ్యసంహితలో చెప్పబడకపోవుటచే ఈసంహిత 6వ శతాబ్దమునకు ముందే ఏర్పడియుండునని విమర్శకుల తలంపు.

క్రీ. శ. 414వ సంవత్సరమునకు సంబంధించిన "బిల్సాడ్" శాసనమునకు ముందుగాని క్రీ. శ. 500 సం॥ చెందిన "శోర్కాన' శాసనమునకు తరువాత గాని జయాఖ్యసంహిత ఏర్పడియుండు-ననుకొనుటకు, ఆ శాసనములందించు ఆధారములనుబట్టి వీలుకలుగుట లేదు. కనుక ఈ ఆధారములన్నింటినిబట్టి, జయాఖ్యసంహిత క్రీ.శ. 450వ సం॥ ప్రాంతమున ఏర్పడియుండునని చరిత్రకారులు నిర్ధ-యించిరి.

జయాఖ్యసంహితాసారమును తీసుకొనియే "పాద్మసంహిత" రూపొందించబడినదను అంశమున వివాదములేదు. పి. పి. ఆప్టే

క్రీ.శ. రెండవశతాబ్దమునుండి క్రీ.శ. 8వశతాబ్దములోపు పాంచరాత్ర వాఙ్మయము అభివృద్ధి చెందినదని నిశ్చయించినారు. ప్రొఫెసర్ హెచ్.డి. స్మిత్, పాంచరాత్రాగమ గ్రంథములు క్రీ.శ. 400వ సంవత్సరమునకు ముందు అభివృద్ధి చెందలేదని అభిప్రాయపడు-చున్నారు. ప్రొఫెసర్ వి. వరదాచార్య పౌష్కర-జయాఖ్య-సాత్త్వత సంహితలు ఈశ్వర-పరమ-సనత్కుమార అహిర్బుధ్న్య సంహితలు క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దమునకు ముందు ఏర్పడినవని చెప్పి-యున్నారు. క్రీ.శ. 9వ శతాబ్దమునకు సంబంధించిన ఉత్పలా-చార్యులు క్రీ.శ. పదవ శతాబ్దమునకు చెందిన యామునాచార్యులు తమ రచనలలో పాంచరాత్ర సంహితలను పేర్కొనిరి. అందుకు యామునాచార్యులు పాంచరాత్రశాస్త్ర ప్రామాణ్యమును నిరూపించు-టకు ఆగమప్రామాణ్యమును రచించెను. కనుక క్రీ.శ. 8వ శతాబ్దమునకు ముందే పాంచరాత్రసంహితలు పరిపుష్టి నందినవని చెప్పవచ్చును.

ఈఅంశములనన్నింటిని సాకల్యముగ పరిశీలించినచో జయాఖ్య సంహిత క్రీ.శ. 450 ప్రాంతమునందును, దానిపై ఆధారపడిఏర్పడిన పాద్మసంహిత క్రీ.శ. ఆరవ శతాబ్దారంభమునందును ఏర్పడియుండు ననుకొనుట సత్యదూరము కాదనిపించుచున్నది.

**1.8 పాద్మసంహితా విభాగము :**

పాంచరాత్ర సంహితలన్నింటిలో పాద్మసంహితకు ప్రత్యేక స్థానము కలదని ఇదివరకే నిరూపించబడినది. ఆ ప్రత్యేకతకు ఒక కారణము ఈ సంహిత జ్ఞాన-యోగ-క్రియా-చర్యా పాదములుగ విభజించబడి పాంచరాత్ర సిద్ధాంతములన్నింటిని సమాగ్రముగ

ప్రతిపాదించుట. ఈ సంహితలో మొత్తము 62 అధ్యాయములు కలవు. అవి జ్ఞానయోగ క్రియాచర్యాపాదములుగ విభజింపబడియున్నవి. అటుల క్రమముగ, ఈ నాలుగు పాదములయందలి ప్రతిపాద్యాంశ-ములు పరామర్శింపబడుచున్నవి.

### 1.8.1 జ్ఞానపాదము :

పాద్మసంహిత జ్ఞానపాదముతో ప్రారంభమగుచున్నది. ఇందు 12 అధ్యాయములు కలవు. ఇందులోని విషయ విభాగమిట్లున్నది—

పద్ముడు సంవర్తునకు పాంచరాత్ర శాస్త్రమునుపదేశించుట, పాంచరాత్ర శబ్ద నిర్వచనము సిద్ధాంతభేద నిరూపణము, విజ్ఞాన-శబ్దార్థము, చతుర్ముఖసృష్టి, సంసారబంధ మోక్షములు, విషయ-నిరూపణము, సృష్ట్యాదినిరూపణము, బ్రహ్మలక్షణము, బ్రహ్మప్రాప్తి సంసార హేతు నిరూపణము, గుణత్రయనిరూపణము, ఆహారత్రై-విధ్యము, గతిత్రైవిధ్యము, తపస్త్రైవిధ్యము, చతుర్ముఖాయుః పరిమాణము, సాయుజ్యాది ముక్తి, త్రైవిధ్యము, తత్త్వసంఖ్య, భువనకోశ స్వరూపనిరూపణము, భారతవర్షవర్ణనము, అతలాదిలోక స్వరూపవర్ణనము భువరాది లోకస్వరూప వర్ణనము, వైకుంఠలోక వర్ణనము మొదలగు అంశములు జ్ఞానపాదమున ప్రతిపాదింప-బడినవి.

### 1.8.2 యోగపాదము :

యోగపాదమునందు అయిదు అధ్యాయములు కలవు. అందు యోగద్వైవిధ్యము, యోగాంగనిరూపణము, నాడీశుద్ధి, ప్రాణా-యామవిధి, ప్రాణాయామఫలము, వాయుజయము, అరిష్ట నిరూ-

కరణము, ప్రత్యాహారస్వరూపము, అష్టాదశమర్మస్థాన నిరూపణము, ధారణాలక్షణము, పంచభూతస్థాన విభాగము, ధ్యానలక్షణము, జాగ్రదాది వృత్తిస్థానముల సమాధినిరూపణము మొదలగు అంశ-ములు పేర్కొనబడినవి.

1.8.3 క్రియాపాదము :

క్రియాపాదమున ముప్పదిరెండు అధ్యాయములు కలవు. అందు సిద్ధస్థాన నిరూపణము, అసిద్ధాయతన స్వరూపము, ఆచార్య లక్షణము, భూపరీక్ష, వాస్తుపురుష కల్పనము, గ్రామలక్షణము, కర్షణము, నిమిత్తపరీక్ష, బాలాలయ నిర్మాణము, ద్వితలాదినిరూప-ణము, ప్రథమేష్టకావిధి, గర్భన్యాసవిధి, అధిష్ఠానవిధి, విమానవిధి మూర్ధేష్టకావిధి, విమానదేవతలు, వర్ణలేపవిధి, లేపనత్రైవిధ్యము, అర్ధమండప గోపురాది నిర్మాణవిధి, దీర్ఘికావిధి, మహోద్యానాది నిర్మాణము, శిలాదారు సంగ్రహవిధానము, గర్భదోషపరీక్ష, మూర్తి నిర్మాణత్రైవిధ్యము, ధ్వజాద్యాయములు, శూలస్థాపనవిధి, స్థితాది మూర్తిభేదము మత్స్యాదిమూర్తినిరూపణము, లోహజ ప్రతిమా నిర్మాణవిధి, కర్మాద్యర్చామూర్తిమానము, బింబలక్షణము, పరివార విధి, అంకురార్పణవిధి, కుండకల్పనము, జలాధివాసవిధి, శయ-నాధి వాసవిధి, ప్రతిష్ఠావిధి, దశమూర్తి ప్రతిష్ఠావిధి, పాదిగ్రహణవిధి ప్రభాదిప్రతిష్ఠావిధి, గృహార్చావిధి మొదలగు ముఖ్యాంశములు వాటికి సంబంధించిన ఇతరాంశములు నిరూపించబడినవి.

1 8.4 చర్యాపాదము :

చర్యాపాదమున ముప్పదిమూడధ్యాయములు కలవు. అందు జాతినిర్ణయము, చక్రాబ్జమండలదీక్ష, నిత్యయాగవిధి, అగ్నికార్య-

విధి, పురుషసూక్తారాధనవిధి, మహాభిషేకము, సహస్రకలశాభిషేకము ధ్వజారోహణవిధి, మహోత్సవవిధి, యోగ్యాహ విష్పులు, యోగ్య-పుష్పములు, పంతకాలవిధి, పవిత్రోత్సవవిధి, వరాహాదివ్రతవిధి, దేవాలయ సమ్మార్జనఫలము, దేవస్వాపహరదోషము, జీర్ణోద్ధార-విధి, నిత్యారాధన ప్రాయశ్చిత్తవిధి, ఉత్సవప్రాయశ్చిత్తము, సిద్ధాంతభేద నిరూపణము, ముద్రావిధి, మంత్రోద్ధారవిధి మొ॥ అంశములు విశదీకరించబడినవి.

1.9 క్రియాపాద ప్రసిద్ధి :

ఆగమములు జ్ఞాన-యోగ-క్రియా-చర్యాపాదములను సంజ్ఞలతో నాలుగు విధములుగ విభజింపబడియున్నను, జ్ఞానయోగ పాదములకంటె క్రియాచర్యాపాదములే శాస్త్రాంతరాజ్ఞాత విషయ ప్రతిపాదకములై యందువలన మిక్కిలి ప్రాముఖ్యమును సంతరించు-కొనియున్నవి. అందును చర్యాపాదము, క్రియాపాదమూలకము గావున క్రియాపాదము ఆయా సంహితలలో ప్రధానమైన భాగ-మగుచున్నది.

కర్షణాది ప్రతిష్ఠాంతములైన అనేక క్రియాకలాపములు పూర్తియైన తరువాతనే ఆగమశాస్త్ర ప్రతిపాదితమైన భగవత్సాన్నిధ్య విలసితమైన దేవాలయమను వ్యవహారమునకు యోగ్యమైన స్థాన-విశేషము సిద్ధించుచున్నది. దేవాలయ నిర్మాణము, విగ్రహ ప్రతిష్ఠ పూర్తియైన తరువాతనే ఆర్తులైన భక్తులకోరికలు నిత్యారాధనాదుల ద్వారా ఫలించుచున్నవి. అనుదినము అనుష్ఠింపవలసిన నిత్యోత్సవ-ములుగాని, నిమిత్తాంతరము వలన ఆచరింపవలసిన నైమిత్తికోత్సవ-ములుగాని, ఫలవిశేషమును దృష్టిలో నుంచుకొని, ఆచరించబడు

కామ్యోత్సవములుగాని, ఆచరించు అవకాశము దేవాలయప్రతిష్ఠ విగ్రహప్రతిష్ఠ జరిగిన తరువాతనే లభించుచున్నవి. కనుక చర్యాపాదప్రతిపాద్యములైన ఉత్సవములన్నింటికిని క్రియాపాదము, క్రియాపాద ప్రతిపాద్యమగు కర్మజాతము మూలమగుచున్నది. దేవాలయమే లేనియెడల, దేవాలయమున్నను విగ్రహప్రతిష్ఠ జరిగియుండనియెడల వివిధమైన ఉత్సవములైనను నిర్వహించు అవకాశమేలేదు. ఆరాధనాదిరూపమగు నిత్యోత్సవములనుగానీ ఇతరములగు ఉత్సవ విశేషములనుగాని కడపటి ప్రయోజనము, మోక్షమేయని ఆగమశాస్త్రవిదుల సుదృఢవిశ్వాసము.

జ్ఞానము యోగము అను రెండుమార్గములు మోక్షమునకు సాధనములే అయినను అవి సామాన్యమానవునికి అందుబాటులో నుండుటలేదు. వేద వేదాంగములయందును, స్మృతీతిహాసపురాణములయందును వివిధశాస్త్రములయందును నిష్ణాతులైనవారలే జ్ఞానయోగములద్వారా పరమాత్మను పొందగలుగుచున్నారు. మరి ఈ పాండిత్యములేని వారి గతి ఏమి? అని ప్రశ్నించుకొని అట్టి వారికి సులభముగా శీఘ్రముగ భగవదనుగ్రహము లభించుటకు ఈ అర్చావతారారాధనమును క్రియాయోగముపదేశించబడినది. దీనివలన మోక్షమొక్కటేగాక ధర్మార్థకామములను త్రివర్గము కూడ కరతలామలకమగుచున్నది. జ్ఞానయోగములద్వారా సాధకునకొక్కనికే ఫలప్రాప్తికాగా ఆలయములందు భగవన్మూర్తిని ప్రతిష్ఠించి అర్చించుటవలన ప్రతిష్ఠాపక యజమానుల జీవితకాలమునందేగాక తరువాత తరముల వారికిని సర్వవిధములైన యోగక్షేమములు ఒనగూడు-

వనియు క్రియాపాదము స్పష్టము చేయుచున్నది.[97]

వేదకాలమునందలి మహర్షుల దృష్టిలో భగవత్తత్త్వము సర్వ-వ్యాపి మరియు సర్వాతిశాయిగ పేర్కొనబడియున్నది. భగవంతు-నకు సర్వాంతర్యామిత్వముకూడ చెప్పబడినది.

తన దృష్టికి గోచరించని భగవంతుని అవసర సమయముల-యందు కేవల మానసిక భావనలకే పరిమితమైన, వేదములయందు చెప్పబడిన లక్షణములతో భావించి, మనస్సును తదేకలగ్నము చేసి, ధ్యానించుట సాధకునకు కష్టతరమైనది. అందువలన ధ్యానవిషయ-మగు దేవతామూర్తికి ఒక ఆకారమును కల్పించుట, తప్పనిసరియైనది. ఏకాగ్రతతో భగవంతుని ధ్యానించవలసి వచ్చినపుడు, ఆ మూర్తి ఎదుటనే ఉండవలసిన అవసరము ఏర్పడినది.

ఈ విధమైన ఆలోచనలు కలుగుటవలన కాలక్రమమున ఐహిక అధ్యాత్మిక వస్తుపరిధులకు అందని, పరిమితశక్తియుతము లైన సాధనములచే నిర్దిష్టముగ వర్ణింపనలవి కాని, చిత్రింప సాధ్యముకాని, దశమదాటి అనంతమగు భగవత్తత్త్వము విగ్రహ-రూపముగా ఒక భౌతికశరీరమును ధరించి, భక్తులగు వారి ఆరాధనా

---

97. జ్ఞానం యోగశ్చ యదిదం కేవలం ముక్తికారణమ్।
స్థాపయిత్వాతు మాం స్థానే పురుషః స్వర్గమశ్నుతే।
యోమాం సంస్థాప్యసదనే సమారాధయతి స్వయమ్।
సతస్య కేవలాసిద్ధిః స్థానాభ్యర్ణజపామపి।
తస్మాత్సర్వాత్మనా బ్రహ్మన్‌స్థానేమాం స్థాపయేత్పుమాన్।
పా.సం. [illegible] 1.8.11

విషయమయ్యెను. విగ్రహముతోపాటుగా వేరు వేరు పరిమాణములలో శ్రేష్ఠమగు లోహములయందు ఆయా దేవతల బీజమంత్రములతో చెక్కబడిన యంత్రములను అనుష్ఠానమున చోటు చేసికొనినవి.

మహర్షులచే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు, సమిథలు, సోమ-రసము మొదలగు ద్రవ్యములచే యజ్ఞయాగములయందు వేదోక్త-విధానమున తృప్తి పరచబడిన దేవతలు వారి కోరికలను తీర్చు-చుండెడివారు. ద్రవ్యభేదమువలన, దేవతాభేదమువలన, ఫలభేదము వేదవాక్యములయందు అనేక సందర్భములలో స్పష్టముగ చెప్పబడి-యున్నది. ఆరాధనకును ఆరాధ్యదేవతకును మధ్య క్రమముగ ఘనిష్ఠమగు సంబంధము ఏర్పడసాగెను. ఈ సంబంధమువలన సాన్నిహితము అధికమాయెను. ఆరాధకుడు ఐహికాముష్మిక ప్రయో-జనములకొఱకు దేవతలపై ఆధారపడుట అధికమగుకొలది ఆరాధకు-లపై దేవతలకు దయ ప్రేమ వాత్సల్యము మొదలగు భావములు పెరుగగా, దేవతలపై ఆరాధకులకు భక్తి పెరుగసాగెను. క్రమముగ ఆరాధకుడు ఇష్టదేవతా వియోగమును భరించలేని దశ ఏర్పడెను.

దేవతల నుద్దేశించి అగ్నిలో హవిస్సును త్యాగము చేయు-చున్నను, ప్రత్యక్షముగా తమ ఆరాధ్యదైవమును దర్శించవలెనన్న కోరిక ఆరాధకునకు మిక్కుటము కాసాగెను. పరిమితమగు శక్తికల్గిన తన ఇంద్రియములతో అపరిమిత శక్తిసంపన్నుడగు భగవానుని దర్శించకోరికగల భక్తునియందు కరుణించి పరమాత్మయే సాక్షా-త్కరించి యుండవచ్చును. భగవంతుడు భక్తసులభుడనియేకదా పెద్దలు చెప్పుదురు.

ఇక ప్రత్యక్షమైన భగవన్మూర్తిని దర్శించుట తరించి [illegible]

తృప్తిచెందక మరల మరల అట్టి సాక్షాత్కారము లభించునో లేదో యను ఆలోచన భక్తునకు కలిగినది. మనస్సునందు భగవదాకారాదికము మరపురాక మునుపే అతడు సమీపమున లభించిన అదుసురాయి లోహము మొదలగు ద్రవ్యములలో ఏదియో ఒక దానిని ఎంచుకొని అందు భగవంతుని ఆకారాదులను మలచుకొనియుండవచ్చును. ఇట్లు భక్తునకు భగవంతునియందేర్పడిన భక్తివిశేషమే విగ్రహమునకును విగ్రహారాధనమునకును మూలమైయున్నది.

భగవానుని విగ్రహము భక్తునకు సాక్షాత్తుగ భగవంతునితోనే సమానము. మిక్కిలి ప్రీతికరమైన వస్తువును భద్రముగా దాచుకొనునట్లు భక్తుడు భగవంతుని మూర్తికి ఆలయమును నిర్మించి, దానిని చక్కగా అలంకరించి ఆలయప్రదేశమునంతటిని పరిశుభ్రముగా, పవిత్రముగా నుండునట్లు తగిన కట్టుదిట్టములు చేయుటకు ప్రారంభించెను. ఈ విధముగా ప్రతిమానిర్మాణ, ఆలయనిర్మాణ, శిల్పచిత్రలేఖనాది శాస్త్రములు ప్రారంభదశలో సంపూర్ణమగు దైవిక సంబంధమును కలిగియున్నవి. ఈ శాస్త్రములు పేర్కొను లలిత కళలన్నియు తొలుత భగవంతుని సేవించుటకు సాధనములుగా ఏర్పడినవేయని భావించబడుచున్నది.

సంసారదుఃఖ పరితప్తులైన జనులకు దుఃఖనివృత్తిని కల్గించి శాశ్వత సుఖానుభూతిని ప్రసాదించుటకు భగవదారాధనమొక్కటే మార్గము. భగవదారాధనమునకు దేవాలయము అవశ్యకము. దేవాలయాది నిర్మాణమును గురించి బోధించు ఆగమాంతర్గత క్రియా

పాదము దీనికంతటికి మూలకారణమైనందువలన మిక్కిలి ప్రాముఖ్య
ముసు సంతరించుకొనియున్నది.

నిత్యజీవితములో మానవుడెన్నియో క్రియలనుచేయుచున్నమ
కర్షణాది ప్రతిష్ఠాంతములగు క్రియలే సార్థకములైనవని ఆగమజ్ఞుల
విశ్వాసము. అందువలననే అన్ని ఆగమములయందును ఇట్టి క్రియ
లను తెలియజేయు సంహితాభాగములకు క్రియాపాదమని ప్రాధాన్య
మీయబడినది.

## 2 ద్వితీయాధ్యాయము :

### 2.1 వైఖానస వాఙ్మయము :

శ్రీమహావిష్ణువు విఖనస మహర్షిగా అవతరించెననియు[1], లేక శ్రీమహావిష్ణువు ఆజ్ఞచే[2] బ్రహ్మదేవుడు[3] విఖనస మహర్షిగా వైమి-

---

1. విఖనా ఇతివై విష్ణుః తజ్జావైఖానసాః స్మృతాః॥
   విష్ణ్వంశజశ్చ విఖనా మునీనాం ప్రథమో మునిః॥
   క్రియా. 38. 28_29

2. తతో భగవతాజ్ఞప్తః సృష్ట్వా తావన్మవ సంఖ్యాతావధ్యాపయా
   మాస. తథా సాంగోపాంగాని వర్శః    వి.క.ఉపో. పు.5

3. బ్రహ్మతు విఖనామునిః
   అందులోనే. పు. 3

కారణ్యమున అవతరించి[4] కల్పసూత్రములలో గృహార్చా విధానమును దేవాలయార్చా విధానమును వివరించి తన పుత్రులు శిష్యులగు భృగువు-అత్రి-మరీచి-కాశ్యపుడను వారలకు ఈ ఆరాధనశాస్త్రము నుపదేశించెననియు అందువలననే దీనికి వైఖానసశాస్త్రమను ప్రసిద్ధి కల్గినదని సంప్రదాయవిదులు చెప్పుదురు.

విఖనస మహర్షిచే శాస్త్రోపదేశమునందిన భృగ్వాదిమహర్షులు వారి శిష్యులకు అనేక గ్రంథరూపమున లిఖించి ఈ వైఖానసశాస్త్రము నుపదేశించిరి. భృగువు, అత్రి, మరీచి, కాశ్యపుడు విఖనసమహర్షికి ప్రధానశిష్యులు. వారు తమ శిష్యులకు భగవదారాధనకుపయోగించు జ్ఞానయోగ-క్రియా-చర్యలకు సంబంధించిన అనేక అంశములను బోధించిరి. ఆ బోధనలన్నియు, తంత్రములని, కాండములని అనేకవిధములుగ ప్రచారములోనికి వచ్చి సమగ్రమైన వైఖానస వాఙ్మయముగా రూపొందినది.

---

4. తతః పరం చతుర్వక్త్రో జటాకాషాయ దండభృత్।
నైమిశారణ్యమాసాద్య మునివృంద నిషేవితమ్॥
తపస్తప్త్వా చిరం కాలం ధ్యాయం స్తేజస్తు వైష్ణవమ్।
పశ్చాదవశ్యద్విష్ణూక్త మాగమం విస్తరాత్తదా॥
స శ్రౌతం చ స సూత్రం చ వేద మంత్రైరధిష్ఠితమ్।
సంక్షిప్య సారమాదాయ శాణోల్లిఖిత రత్నవత్॥
ధాతా విఖనసో నామ మరీచ్యాది సుతాన్మునీన్।
అబోధయదిదం శాస్త్రం సార్ధకోటి ప్రమాణతః॥
క్రియా. గ్రంథపరిచయః పు. 6-7

భృగ్వాదిమహర్షుల ప్రవర్తింపబడిన సంహితా గ్రంథములు గాక కర్షణాది ప్రతిష్ఠాంతము, ప్రతిష్ఠాద్యుత్సవాంతము, ఉత్సవాది ప్రాయశ్చిత్తాంతము జరుగవలసిన కార్యకలాప పద్ధతిని వివరించు ప్రయోగ గ్రంథములుకూడ వైఖానస వాఙ్మయమునందు లభించుచున్నవి.

వైఖానస వాఙ్మయమున. మరీచి ప్రోక్తమగు విమానార్చనా కల్పము భృగుప్రోక్తమగు క్రియాధికారము ఖిలాధికారము మొదలగు గ్రంథములు, అత్రిప్రోక్తమగు సమూర్తార్చనాధికరణము, కాశ్యప్రోక్తమగు కాశ్యపజ్ఞానకాండము మొదలగునవి సుప్రసిద్ధములగు గ్రంథములు.

2.2 వైఖానసశబ్దార్థము :

"వైఖానస" శబ్దము ప్రాచీన సంస్కృత వాఙ్మయమునందు వానప్రస్థాశ్రమ బోధకముగ లభించుచున్నది. బ్రహ్మచారియైనవాడు వేదాధ్యయనానంతరము గృహస్థాశ్రమ స్వీకారము చేయకనే వానప్రస్థాశ్రమమును స్వీకరించవచ్చునని విష్ణుపురాణమువలన తెలియుచున్నది.[5]

సౌభరి మహర్షి సంసారములో సుఖముగా నుండగోరి గృహస్థాశ్రమమున ధ్యానాదులవలన ఆత్మతృప్తి లభించక ఆ యాశ్రమమును పరిత్యజించి వానప్రస్థాశ్రమము స్వీకరించి వైఖానసుడై చివరకు సన్న్యాసియైన వృత్తాంతము విష్ణుపురాణమునందు లభించు-

---

5. వి.పు. III 10.15

చున్నది.[6] ఇతడు ప్రయోగించబడిన వైఖానసశబ్దము వానప్రస్థాశ్రమ ధర్మము ననుసరించువారిని తెలియజేయుచున్నది.

కాళిదాసు తన అభిజ్ఞాన శాకుంతలము నాటకమునందు వైఖానస వ్రతమును వర్ణించిన తీరును చూడగా, ఆనాడు కొందరు స్త్రీలు వివాహము చేసికొనక తపస్వినులుగానే తమ జీవితములను గడుపు ఆచారమున్నట్లు తెలియుచున్నది.[7] ఈనాటకమునకు వ్యాఖ్యాతయు స్వయముగా వైఖానసుడును అయిన శ్రీనివాసాచార్యుల వారు వైఖానసవ్రతమును గురించి వివరించుచు అది తాపసులకుకూడ మిక్కిలి కష్టమును కల్గించునదని చెప్పియున్నారు.[8] ఇక్కడ వైఖానస వ్రతము శ్రమణక ధర్మప్రతిపాదకము.[9] పై ఉదాహరణముల

---

6. తత్రావ్యనుదినం వైఖానస నిష్పాద్యమశేష క్రియా
కలాపం నిష్పాద్య క్షపిత సకలపాపః పరివర్త్య
మనోవృత్తి రాత్మన్యగ్నీన్ సమారోప్య భిక్షురభవత్।
అందులోనే. IV 2.130

7. వైఖానసం కి మనయా వ్రతమా ప్రదానాత్।
వ్యాపారరోధి మదనస్య నిషేవితవ్యమ్॥
అత్యంతమేవ మదిరేక్షణవల్లభాభిః।
ఆహో నివత్స్యతి సమం హరిణాంగనాభిః॥
అ. శా. పు. 22

8. వైఖానసవ్రతః తపస్వినాం దుష్కరో వ్రతవిశేషః
మూలైరేకే ఫలైరేకే పుష్పైరేకే దృఢవ్రతాః।
వర్తయన్తి యథా న్యాయం వైఖానసవ్రతశ్రితాః॥
అందులోనే. పు. 22

9. A.S.V. P. 80

యందు చెప్పబడిన వైఖానసశబ్దము సర్వాత్మనా నేటి వైఖానసాగమానుయాయులను బోధించునదని చెప్పుటకు వీలుకాదు.

ఆగమసంబంధియైన వైఖానసశబ్దము విఖనసునకు సంబంధించినవానిని లేక విఖనసునకు అనుయాయియైన వానిని బోధించునదై యున్నది.[10]

విఖనసుడు ధర్మాదిగుణసంయుతుడైన పరమాత్మను మనస్సుతో ఖననమొనర్చి యోగమను వాహనమునధిరోహించినందున విఖనసుడయ్యెను. మనస్సుతో భగవత్తత్త్వమును ధ్యానించి ఆయనలోని గుణములను అనుభూతికి తెచ్చుకొని యోగమార్గమున భగవంతుని చేరిన వాడగుటచే విఖనసుడను సార్థక నామమాతనికేర్పడినదని సమూర్తార్చనాధికరణము వివరించుచున్నది.[11]

యాస్కుడు వైఖానసశబ్దమునిట్లు నిర్వచించెను. "విఖననాద్ వైఖానసః"[12]

మహావిద్వాంసులు ఉత్తమూర్ వీరరాఘవాచార్యులవారు తమ వైఖానస విజయమున వైఖానసశబ్దమునిట్లు వివరించిరి "విశేషేణ

10. A.S.V. P. 82

11. అనిత్యాదాత్మనాత్మానం ధర్మాదిగుణసంయుతమ్।
యావమావిశ్య యోగేన హ్యాసీ ద్విఖనతో విభుః।
స.అ. ఉపో. పు. 19

12. నిరుక్తమ్. 3.17

తపనాత్ గర్భిరార్థో ద్ధరణాత్ విశిష్టవైష్ణవధర్మాతధారణావయిత మీమాం-
సన విశేషాద్ విఖనా ఇతి విఖనసః ఇతిచోచ్యత ఇతి జ్ఞాయతే."[13]

విఖనసుడను నామధేయముతో వ్యవహరించబడు మహర్షి బ్రహ్మదేవుని దివ్యావతరమని పైయాసిక నిఘంటువు చెప్పుచున్నట్లు తెలియుచున్నది.[14]

వైఖానసులు పవిత్రుడైన వానిని పవిత్రునిగా చేయుదురు[15] అను సందర్భమున పవిత్రుడైనవాడు అనగా విష్ణువు అనియు, ఆయనను పవిత్రునిగా చేయుట అనగా శాస్త్రవిహితమైనమార్గమున ఆరాధించుట అనియు చెప్పబడుచున్నది.[16]

విఖనసుని అనుయాయులు ఇంద్రునకు ప్రీతిపాత్రులనియు[17] మంత్రద్రష్టలనియు చెప్పబడుచున్నారు.[18] వీరు ఆశ్రమవాసులగు

13. వై. వి. పు. 15
14. విఖనాశ్చ విరించనః
ASV P. 81
15. "పవన్వంతం వైఖానసాః పవన్తే"
వి.త. ఉపో. పు. 2
16. పునాతి యదిదం విశ్వమేవాగ్నిః పార్థివోఽథవా।
వైఖానసర్షిభిస్తైః పవమాన ఇతిస్తుతః॥
బృ.దే. II 28
17. తాం. బ్రా. XIV 5.7
18. వైఖానసాః కేచన శతసంఖ్యాకాః మంత్రదృశః
పా.వి.బ్రా. 1.17

వాదములకు సూత్రకారుగా విఖ్యాతిపొందినవాడు, మార్గదర్శకు. అను ప్రసిద్ధికలదు.[19]

అట్లే తద్గృహ్యశ్రౌత సూత్రములకు కర్తయగు విఖనసు తను మహావిష్ణువుయంశమునైయాయన బ్రహ్మదేవుని అవతారమనియు విష్ణువుచే ఆజ్ఞాపింపబడి యజ్ఞార్చనాకలాపము పై సూత్రములనేకము రచించినాడనియు విమానార్చనాకల్పములవలన తెలియుచున్నది.

[illegible] [illegible] [illegible] మహావిష్ణువు ఆదేశముతో బ్రహ్మదేవుడు విఖనస మహర్షిగా అవతరించి ధర్మగృహ్యశ్రౌత సూత్రములను రచించి వాటియందలి గృహ - దేవాలయారాధనలను కొంతవరకు భృగు-అత్రి-మరీచి-కశ్యపులను తన శిష్యులకుపదేశించెననియు దానినాధారముగ చేసికొని తరువాత వారు విడివిడిగ ఈ శాస్త్రమును తమశిష్యులకుపదేశించిరనియు విఖనసమునిచే ప్రథమమున ఉపదేశించబడిన శాస్త్రము గనుక వైఖానసమను ప్రసిద్ధి కలిగినదనియు తెలియుచున్నది.

2.3 వైఖానసశాస్త్రము-ఉత్పత్తి-వివరములు :

కృష్ణ యజుర్వేదమునందలి తైత్తిరీయశాఖకే [illegible]

---

19. హవిః ప్రస్తోత్ర పూర్వే యే ద్విజాఽన్యేచ సూత్రిణః।
తత్సూత్రవిద్యముఖ్యానాం బ్రహ్మా వైఖానసః స్మృతః॥
వి. క. ఉపో. పు: 4

20. ఆదికాలేతు భగవాన్ బ్రహ్మా తు విఖనా మునిః।
యజ్ఞకామహోమార్థం తత్సూత్రం మహోత్తరమ్।
వర్ణాశ్రమాచారయుతం శ్రౌతస్మార్త సమన్వితమ్॥
అందులోనే. పు. 3-4

అను ఉపశాఖ కలదు. విఖనసుడు ఈ శాఖకు సూత్రములను రచించగా[21] ఆ శాఖకు వైఖానసశాఖ అను ప్రసిద్ధి ఏర్పడెను.

విఖనసమహర్షి కల్ప సూత్రములందు ప్రతిపాదించిన గృహ-దేవాలయార్చనవిధిని ఆధారముగ తీసికొని ఆయన శిష్యులగు భృగు అత్రి-మరీచి-కశ్యపులను వారలచే వైఖానసశాస్త్రము ప్రవర్తింపచేయబడినది. ఈ శాస్త్రోత్పత్తినిగూర్చి వికాసమునుగూర్చి రెండు వాదములు పండితసమాజమున ప్రచారములో నున్నది. అందు మొదటిది - సంప్రదాయవాదము, రెండవది - నవీనవాదము. ఈ ప్రకరణమున వైఖానస శాస్త్రోత్పత్తి వికాసముల విషయమున సంప్రదాయ - నవీనవాదములు సంగ్రహముగ నిరూపించబడుచున్నవి.

2.3.1 సంప్రదాయవాదము :

వైఖానస శాస్త్రోత్పత్తి-వికాసములగూర్చి భారతీయ పండితులు కొందరిట్లు అభిప్రాయపడుచున్నారు.

విష్వంశసంభూతుడు లేక విష్ణుప్రేరితుడైన బ్రహ్మయే విఖనస మహర్షి. ఆయన ఈ శాస్త్రమునకు మూలపురుషుడు. ప్రత్యేకముగ విఖనసమహర్షి ఏ సంహితను రచించకపోయినను తన శిష్యులగు అత్రి-మరీచి-భృగువు-కాశ్యపులను వారలకు శాస్త్రము నుపదేశించి వారిద్వారా అనేక సంహితలను ప్రచారములోనికి తెచ్చెను. ఆయన

---

21. విజ్ఞాయ యేన వేదార్థం లోకానుగ్రహ కామ్యయా।
ప్రణీతం సూత్రమౌఖేయం తస్మై విఖనసే నమః॥
వై. శ్రౌ. సూ. ఉపోద్ఘాతము

తన శిష్యులకు ఈ శాస్త్రమును ఎపుడు ఉపదేశించెనను విషయమున సరియగు ప్రమాణము దొరకుటలేదు. మహాభారతమునందలి శాంతి పర్వమున వైఖానస శాస్త్ర ప్రస్తావముకలదు.[22] కనుక మహాభారత కాలమునాటికే (క్రీ.పూ. 3000) వైఖానసశాస్త్రము సుప్రసిద్ధముగా నుండెనని భావించబడుచున్నది. వైఖానసశాస్త్రము క్రీ. పూ. 3000 నాటికే సమగ్ర స్వరూపమునందియుండుటచే అంతకుపూర్వమే ఇది ఉత్పన్నమైయుండవచ్చునని ఊహించబడుచున్నది.

అట్లే విఖనసమహర్షి శిష్యుల క్రమమునందుకూడా అభిప్రాయ భేదము కనబడుచున్నది. భృగువు-అత్రి-మరీచి-కాశ్యపులను క్రమము సంప్రదాయవాదమునను,[23] అత్రి - మరీచి - భృగువు - కాశ్యపులు లేక మరీచి అత్రి భృగువు కాశ్యపులను క్రమము నవీనవాదమునను ఆదరింపబడుచున్నది.

తాండ్యబ్రాహ్మణము,[24] జైమినీయబ్రాహ్మణము,[25] ఆర్షేయ బ్రాహ్మణము,[26] తైత్తిరీయారణ్యకము,[27] విఖనసమహర్షిని పేర్కొను

---

22. శ్రీ. వై. పు. 18-19
23. నారాయణః పితా యస్య మాతాచాపి హరిప్రియా।
భృగ్వాది మునయః పుత్రాః తస్మై విఖనసే నమః॥
వి. అ. పు. 16
24. తాం. బ్రా. XIV 8.29
25. జై. బ్రా. 1.9.3
26. ఆ. బ్రా. 1.62
27. తై. ఆ. XXIII 3

చున్నవి. బౌధాయనధర్మ సూత్రము[28], అగ్నివేశ[29], బౌధాయన[30] గృహ్యసూత్రము, బౌధాయన శ్రౌతసూత్రము,[31] హిరణ్యకేశి శ్రౌత సూత్రము[32], విఖనసమహర్షిని ప్రామాణికునిగ స్వీకరించినవి.

శ్రీసాంబశివశాస్త్రి వైఖానసాగమమునకు భూమిక వ్రాయుచు- బ్రాహ్మణములు పురాణములు క్రీ పూ. 7వ శతాబ్దమునకు ముందుగానే ఏర్పడినట్లు విఖనసమహర్షి సూత్రములు మరీచి ప్రభృతుల సంహి- తలుకూడ క్రీ. పూ. 7వ శతాబ్దము ముందుగానే రచింపబడియుండ వచ్చునని సిద్ధాన్తీకరించెను.[33]

2.3.2 నవీనవాదము :

నవీనవాదమున వైఖానస శాస్త్రోత్పత్తినిగూర్చి తగినన్ని సిద్ధాంతములేర్పడలేదు. టి. గౌద్రియన్ (T. Goudrian) హెచ్. డి. స్మిత్ (H.D. Smith) హెచ్. బ్రూనెర్(H. Brunner) డబ్ల్యు. కాలండ్ (W. Caland) జె. హోండ (J. Honda) వెల్బన్ (Welban) ప్రభృతులు వైఖానస వాఙ్మయముపైన కొన్ని పరిశోధనలను చేసియున్నారు.

ఇందు జె. హోండ తన భారతీయసాహిత్యేతిహాసమున సూత్ర- కారుడగు విఖనసమహర్షి క్రీ. శ. 4వ శతాబ్దమునందుగాని 6వ

---

28. బౌ.ధ.సూ. II 6.16
29. అ.గృ.సూ. II 6.5
30. బౌ.గృ.సూ. II 9.17
31. బౌ.శ్రౌ.సూ. XVI 24.8
32. హి.శ్రౌ.సూ. XIX 3.14
33. ఆ. ధ. ద. పు. 15

శతాబ్దమునందుగాని ఉండి యుండవచ్చునని, అంతకు ముందు కాలమునకు అతడు చెందడని అభిప్రాయపడినాడు.[34]

అట్లే ఈయన విఖనసుని శిష్యులలో అత్రి-మరీచి-భృగువు-కాశ్యపుడను క్రమమును ఆదరించుచున్నాడు. ఈయన దృష్టిలో సూత్రకారుడగు విఖనసమహర్షి (క్రీ.శ. 4శ.) ఉపదేశముల ననుసరించి అత్రి-మరీచి-భృగువు-కాశ్యపుడను వారు క్రమముగ తమ తమ సంహితా గ్రంథములను రచించి శిష్యులకుపదేశించిరి.[35] ఈ సంహితలలో గల కొన్ని విగ్రహలక్షణములను, శిల్పలక్షణములను పరిశీలించినచో ఇవి అన్నియు క్రీ.శ. 11వ శతాబ్దము తరువాత ఏర్పడినవేయని అనిపించుచున్నదని గోండ అభిప్రాయపడినాడు.[36]

రాజరాజచోళుని కాలమున (క్రీ.శ. 985-1014) వైఖానసులు విష్ణు దేవాలయములందు అర్చకులుగా నున్నట్లు శాసనముల ద్వారా తెలియుచున్నది.[37]

---

34. MRL. HIL. Vol. II Fasc. 1 P. 143

35. " "

36. They must in any case be posterior to the sutra work and can, generally speaking on the strength of the many architecotural and iconographical data contained in the texts, be hardly later in time than about 1100 AD
Ibid. P. 145

37. Ibid P. 142

మొత్తముమీద నవీనవాదము ననుసరించి అత్రి సంహిత మొదటిదనియు తరువాత మరీచి రచనలు అపైన భృగువు రచనలు అటు తరువాత చివరలో కాశ్యపుని రచనలు ఏర్పడినట్లు ఊహించుటకు వీలగుచున్నది.

2.3.3 వికాసము :

వైఖానసశాస్త్రవికాసమునుగూర్చి సంప్రదాయవాదము ఇద-మిత్థముగా ఏమియును చెప్పుటలేదు. కాని విఖనసమహర్షి తన శిష్యులకు ఒకేసారి ఆరాధనా ప్రతిపాదకమగు ఈ శాస్త్రమునుప-దేశించినట్లును వారందరు ఏకకాలముననే వారి వారి శిష్యులకుప-దేశించినట్లును సంప్రదాయవాదుల అభిప్రాయమని తెలియుచున్నది అందువలననే ఒక సంహితనుగూర్చి ఇంకొక సంహితలో సంవాదము ఏర్పడియుండవచ్చుననియు వారి అభ్యూహ.

సంప్రదాయవాదము ననుసరించి భృగువు, అత్రి, మరీచి, కాశ్యపుడను క్రమముననుసరించినచో ముందు భృగువు ప్రవర్తింప చేసిన గ్రంథములును, తరువాత అత్రి ప్రణీత గ్రంథములును, అటు తరువాత మరీచి ప్రోక్త గ్రంథములును చివరకు కాశ్యపప్రోక్త గ్రంథములను ఏర్పడినట్లు వాటికి పరస్పరము ఎక్కువ కాలభేదము లేనట్లును తెలియుచున్నది.

ఈ సంప్రదాయవిదుల అభిప్రాయములను నవీనవాదమున ఎవ్వరును అంగీకరించుటలేదు. నవ్యవాదము ననుసరించి అత్రి, మరీచి, భృగువు, కాశ్యపుడు, విఖనసుని శిష్యులమని వారు క్రమ-ముగా తమ తమ శాస్త్రముల విస్తరింపజేసినారని తెలియుచున్నది. సంప్రదాయవాదులు అధికరణము, అధికారము, కాండము అను

వాటిని విడి విడిగ సంహితలుగ పరిగణించుచున్నారు. కాని అవి ఆయా మహర్షులు ప్రవర్తింపజేసిన సంహితలలో భాగములని చెప్పుట ఉచితమనిపించుచున్నది. ఉదాహరణమునకు భృగు ప్రణీత గ్రంథము లన్నియు అధికారములుగ విభజించబడినవి. అధికారమను పదము భాగార్థముగ ఇతర శాస్త్రములందు ప్రయుక్తమైయున్నది. కనుక భృగుసంహితలోని భాగములు పదమూడు అధికారములని చెప్పుట ఉచితమనిపించుచున్నది.

మరీచి రచనలన్నియు సంహితలుగనే చెప్పబడినవి. అవి ప్రత్యేక గ్రంథములుగా పేర్కొనబడుటలో అనౌచిత్యములేదు.

అట్లే అత్రి సంహితలో పూర్వతంత్రము ఉత్తరతంత్రమను గ్రంథములలోని పూర్వోత్తర పదములు భాగసూచకములుగ కనపడు చున్నవి. కాశ్యపుని రచనలలో సత్యకాండము కర్మకాండము జ్ఞాన-కాండమనునవికూడ కాశ్యపసంహితలోని మూడుభాగములని అనుటలో ఔచిత్యము కలదనిపించుచున్నది.

జాన్‌హోండ భృగుప్రణీతములగు గ్రంథములు అత్రి మరీచి రచనలకంటె అర్వాచీనములని, మరీచి రచనల ప్రభావము వాటిపై నున్నట్లు, అభిప్రాయపడినాడు[38] అంతేకాక కాశ్యపుని రచనలు క్రీ.శ. 800 నుండి 1000 సంవత్సరముల మధ్యకాలమున ఏర్పడి యుండవచ్చుననియు అతడు సూచించినాడు.

పై పరిశీలననుబట్టి క్రీ.శ. 4వశతాబ్దమున విఖనసునిసూత్రము లేర్పడిన తరువాత, సుమారు నాలుగువందల సంవత్సరములలో

38 MRL. HIL. Vol. II Fasc. 1 P. 145

అనగా 8వ శతాబ్దములోపు అత్రి సంహిత మరీచి సంహితలు భృగు సంహిత కాశ్యపసంహిత ఏర్పడియుండవచ్చునని ఊహించుటకు వీలగుచున్నది.

తమిళనాడులోని ఉత్తరమేరూరులోగల సుందరవరదపెరుమాళ్ దేవాలయము క్రీ. శ. 8వ శతాబ్దమున మరీచి సంహితానుసారము కట్టబడినట్లు శాసనాధారములవలన తెలియుచున్నది. నేటివరకు ఆ దేవాలయమున అదేసంహిత అనుసరించబడుచున్నది. ఈ ఉదంతము మనకు క్రీ.శ. 8వ శతాబ్దమునకు మరీచి సంహిత ప్రచారములో నున్నట్లు తెలియజేయుచున్నది.[39]

అట్లే క్రీ.శ. 7వ శతాబ్దములో మహాకవి దండి రచించిన అవంతి సుందరికథలో ఇట్లు వైఖానసపూజ పేర్కొనబడుటయు పై అభి-ప్రాయమును దృఢపరచుచున్నది.[40]

"వృత్తే చ విఖనస విధాన విహితే విధా
స్థానస్థాపితేషు ప్రజ్వలత్సు ప్రదీపేషు।"

ఈ క్రమము ననుసరించి వైఖానసశాస్త్రమున అత్రిప్రోక్త-మగు ప్రధాన సంహితలో ఈ క్రింది భాగములున్నట్లు తెలియు-చున్నది.

1. పాద్మతంత్రమ్ 2. ఉత్తరతంత్రమ్ (సమూర్తార్చనాధి-కరణమ్) 3. విష్ణుతంత్రమ్ 4. ఆత్రేయతంత్రమ్ ఈ నాలుగు భాగములయందును 88 వేల గ్రంథములున్నవి.

39 Nagaswamy, R. "Marichi Samhita and Uttara Meru" A.S. PP. 37-40

40. అ.సు. పు. 158

మరీచి ప్రోక్తములగు సంహితలు :

1. జయసంహిత 2. ఆనందసంహిత 3. సంజ్ఞాన సంహిత 4. వీరసంహిత 5 విజయసంహిత 6 విజితసంహిత 7. విమలసంహిత 8. జ్ఞానసంహిత. ఈ ఎనిమిదిసంహితలు ఒక లక్ష ఎనుబదినాలుగువేల గ్రంథములు కలిగియున్నవి.

భృగుప్రోక్తములగు సంహితలోని భాగములు :

1. ఖిలము 2. క్రియాధికారము 3. వాసాధికారము 4. మానాధికారము 5. నిరుక్తాధికారము 6 ప్రకీర్ణాధికారము 7. అర్చనాధికారము 8. యజ్ఞాధికారము 9. వర్ణాధికారము 10. పురాతంత్రము 11. ఉత్తరతంత్రము. ఈ సంహితలోని గ్రంథసంఖ్య 64 వేలుగా అంచనా వేయబడినది.

కాశ్యపుని రచనయగు కాశ్యపసంహితలో ఈ దిగువభాగములు కలవు. 1. సత్యకాండమ్ 2. తర్కకాండమ్ 3. జ్ఞానకాండమ్. ఇవి కూడా 64వేల గ్రంథసంఖ్యలో నున్నట్లు తెలియుచున్నది.

వైఖానసవాఙ్మయమున ఇంతవరకు పేర్కొనిన మూలగ్రంథములు గాక కొన్ని ప్రయోగ గ్రంథములను ప్రకటింపబడినవి. అందులో భగవచ్ఛాస్త్ర గ్రంథమాల వల్లూరు వారు ముద్రించిన బ్రహ్మోత్సవానుక్రమణిక, మోక్షోపాయప్రదీపిక, ప్రతిష్ఠానుక్రమణిక శ్రీరామదేశికాహ్నికము వైఖానసమంత్రప్రశ్న మొ॥ గ్రంథములు పేర్కొనదగినవి.

వైఖానసవాఙ్మయమున ఇంతవరకు జరిగిన ప్రాచ్యపాశ్చాత్య పరిశోధనలను ఆధారముగ తీసికొని సంగ్రహముగ ఉత్పత్తి వికాస-

ములు ఈ ప్రకరణమున చర్చించబడినవి. ఇంకను ఎంతో పరిశోధన జరుగవలసియుండుటచేతను ప్రకృత పరిశోధనాంశము వేరుగా ఉండుటచేతను ఇంతటితో ఈ అంశము విరమించబడుచున్నది.

### 2.4 వైఖానస సంహితలు :

విఖనసమహర్షి తన కల్పసూత్రములందే అగ్న్యాధానమును దృష్టాంతముగా చూపుచు గృహార్చను, దేవాలయార్చను తదారాధన పద్ధతిని పేర్కొనెను—

"అథాగ్నౌ నిత్యహోమాన్తే విష్ణోర్నిత్యార్చా
సర్వదేవార్చా భవతి. అగ్నిర్వై దేవానామవమో
విష్ణుః పరమస్తదన్తరేణ సర్వా అన్యాదేవతాః,
ఇతి బ్రాహ్మణమ్. తస్మాద్గృహే పరమం విష్ణుం
ప్రతిష్ఠాప్య సాయం ప్రాతః హోమాన్తేఽర్చయతి
.... .... గృహే దేవాయతనే వా భక్త్యా
భగవన్తం నారాయణమర్చయేత్తద్విష్ణోః
పరమం పదం గచ్ఛతీతి విజ్ఞాయతే."[41]

విఖనసుడు తన సూత్రమున ఇట్లు అర్చామూర్తిని పేర్కొనుటకు మూలము ఋక్ శ్రుతి అని చెప్పుదురు.[42] విఖనసమహర్షి ఉపదేశించిన సూత్రమునాధారముగ చేసికొని అత్రి, మరీచి, భృగువు,

41. వి.క. పు. 101

42. ప్రవః పాన్తమన్ధసోధియాయతే
మహిశూరాయ విష్ణవేచార్చత।
ఋ. సం. 1.155.1

కాశ్యపుడను ఆయన శిష్యులు వైఖానససంహితలను రచించి తమ శిష్యులకుపదేశించిరి.

వైఖానసశాస్త్రమున మొత్తము 28సంహితలేర్పడినట్లు తెలియుచున్నది. అందు కొన్ని మాత్రమే దొరకుచున్నవి. చాలావరకు కాలగర్భమున కలసిపోయినవి. పోయినవి పోగా, పదునేడు గ్రంథములు మిగిలియున్నవి. వానియందు ఎనిమిది సంహితలు సంపూర్ణముగ దొరకుచున్నవిగాని, ఇంకను ముద్రించబడలేదు. ఏడు గ్రంథములు అసంపూర్ణముగా నుండి, ఇంకను ముద్రణ భాగ్యమునకు నోచుకొనలేదు.

వైఖానససంహితలు గద్యరూపములు పద్యరూపములై రెండు విధములుగా నున్నవి. 1. విమానార్చనాకల్పము 2. కాశ్యపజ్ఞానకాండము అనునవి గద్యరూపముగానున్నవి. మిగిలిన గ్రంథములు "సమూర్తార్చనాధికరణము" మొ॥నవి పద్యరూపములు. ఈ గ్రంథముల చివర కొన్నింటికి "అధికారమని", కొన్నింటికి "కాండ"మని, "తంత్ర"మని మరి కొన్నింటికి, "సంహిత"యని మిగిలిన వానికి వ్యవహారము కలదు.

వైఖానసమహర్షి శిష్యులు తొమ్మిదిమంది ఉన్నట్లు చెప్పుదురు. 1. భృగువు 2. అత్రి 3. మరీచి 4. కాశ్యపుడు అను నల్గురు కాక 5. వసిష్ఠుడు 6. అంగిరసుడు 7. పులస్త్యుడు 8. పులహుడు 9. క్రతువు అనువారు కూడ ఆయనకు శిష్యులైనట్లు తెలియుచున్నది.[43] కాని

---

43. కాశ్యపోఽత్రిర్మరీచిశ్చ వసిష్ఠోఽంగిరసో భృగుః।
పులస్త్యః పులహశ్చైవ క్రతుశ్చ నవసంఖ్యకాః॥
ఏతే విఖనసః శిష్యాః లోకానుగ్రహకారిణః।
వి.శ. ఉపో. పు. 5

మొదటి నల్గురు మాత్రమే సంహితలను ప్రవర్తింపజేసిరి. మిగిలిన వారు గ్రంథరచన చేసినట్లు తెలియదు. అంగిరసుడే మరీచి అనియు కొందరు చెప్పుదురు.

వైఖానస గ్రంథసూచి : 1. విమానార్చనాకల్పము 2. ఆనంద సంహిత 3. యజ్ఞాధికారము 4. సమూర్తార్చనాధికరణమను నాలుగు గ్రంథములలో దొరకుచున్నది. అందు మరీచి విమానార్చనాకల్పము ననుసరించి నలుగురు మహర్షులు రచించిన గ్రంథముల క్రమమిట్లు తనుపడుచున్నది—

I అత్రి 1. పూర్వతంత్రము 2. ఆత్రేయతంత్రము 3. విష్ణు తంత్రమ్ 4. ఉత్తరతంత్రము అని తంత్రములను పేర నాలుగు గ్రంథములు రచించెను.

II భృగువు : తంత్రాన్తమైన రెండు గ్రంథములను, అధికారాన్తమైన పదునొకండు గ్రంథములను మొత్తము పదమూడు గ్రంథములను ఈ విధముగ రచించినట్లు తెలియుచున్నది.

1. ఖిలతంత్రము 2. పురాతంత్రము 3. వాసాధికారము 4. చిత్రాధికారము 5. మానాధికారము 6. క్రియాధికారము 7. అర్చాధికారము 8. యజ్ఞాధికారము 9. వర్ణాధికారము 10. ప్రకీర్ణాధికారము 11. ప్రతిగృహ్యాధికారము 12. నిరుక్తాధికారము 13. ఖిలాధికారము.

III కాశ్యపుడు : కాండాన్తములగు మూడు గ్రంథములను రచించినట్లు మరీచి చెప్పుచున్నాడు. 1. సత్యకాండము 2. తర్క-కాండము 3. జ్ఞానకాండము

IV మరీచి : సంహితలనుపేరుగల ఈ క్రింది ఎనిమిది గ్రంథములను రచించినట్లు విమానార్చనాకల్పముద్వారా తెలియుచున్నది.

1. జయసంహిత 2. ఆనందసంహిత 3. సంజ్ఞానసంహిత 4. వీర-సంహిత 5. విజయసంహిత 6. విజితసంహిత 7. విమలసంహిత 8. జ్ఞానసంహిత.

మరీచి తన ఆనందసంహితయందు ఇంకొక గ్రంథసూచిని పేర్కొనినాడు. దానిననుసరించి ఈ క్రింది క్రమమున వైఖానస గ్రంథములేర్పడినట్లు తెలియుచున్నది.

I మరీచి : సంహితలనుపేరుగల ఎనిమిది గ్రంథముల నీక్రింది విధముగ రచించెను.

1. జయసంహిత 2. ఆనందసంహిత 3. సంజ్ఞాన సంహిత 4. వీరసంహిత 5. విజయసంహిత 6. విజితసంహిత 7. విమలసంహిత 8. కల్పసంహిత.

II భృగువు : అధికరణములు అధికారములను పేరుగల పది గ్రంధములను రచించెనని తెలియుచున్నది.

1. ఖిలము 2. ఖిలాధికారము 3. పురాధికరణము 4. వాసాధికరణము 5. అర్చనాధికరణము 6. మానాధికరణము 7. క్రియాధికారము 8. నిరుక్తాధికారము 9. ప్రకీర్ణాధికారము 10. యజ్ఞాధికారము

III అత్రి : తంత్రములనుపేరుగల ఈ క్రింది నాలుగు గ్రంథములను రచించెనని తెలియుచున్నది.

1. పూర్వతంత్రము 2. విష్ణుతంత్రము 3. ఉత్తరతంత్రము 4. మహాతంత్రము.

IV కాశ్యపుడు :- కాండాంతములగు మూడు గ్రంథములనిట్లు రచించినట్లు తెలియుచున్నది.

1. సత్యకాండము 2. కర్మకాండము 3. జ్ఞానకాండము

అత్రిమహర్షి తన సమూర్తార్చనాధికరణమున ఒక వైఖానస గ్రంథసూచిని పేర్కొనెను. అందు ఈ క్రింది క్రమమున గ్రంథములు పేర్కొనబడినవి.

I అత్రిమహర్షి ఈ క్రింది నాలుగు తంత్రములను రచించినట్లు తెలియుచున్నది.

1. పాద్మతంత్రము 2. ఉత్తరతంత్రము 3. విష్ణుతంత్రము 4. ఆత్రేయతంత్రము.

II అంగిరస (మరీచి) మహర్షి సంహితలనుపేరుతో ఈ క్రింది ఏడు గ్రంథములను రచించినట్లు సమూర్తార్చనాధికరణముద్వారా తెలియుచున్నది.

1. అనంతసంహిత 2. వరసంహిత 3. జ్ఞానసంహిత 4. జయ సంహిత 5. వీరసంహిత 6. సత్యసంహిత 7. జ్ఞానసంహిత.

III కాశ్యపమహర్షి కాండములనుపేరుతో ఇట్లుఅయిదు గ్రంథము లను రచించినట్లు సమూర్తార్చనాధికరణముద్వారా తెలియుచున్నది.

1. సంతానకాండము 2. కాశ్యపకాండము 3. సత్యకాండము 4. తర్కకాండము 5. జ్ఞానకాండము.

IV భృగుమహర్షి అధికారములనుపేరుతో ఎనిమిది గ్రంథము లను రచించినట్లు సమూర్తార్చనాధికరణము ఇట్లు అభివర్ణించుచున్నది.

1. ఖిలము 2. ఖిలాధికారము 3. పురాతంత్రము 4. వాసా-ధికారము 5. చిత్రాధికారము 6. క్రియాధికారము 7. మానా-ధికారము 8. ప్రతిగ్రహాధికారము.

వైఖానసగ్రంథములను సూచీరూపముగ పేర్కొనిన నాల్గవ గ్రంథము భృగుమహర్షి రచించిన యజ్ఞాధికారము. దీనిలో భృగు మరీచి, అత్రి, కాశ్యపుల రచనలు క్రమముగా ఇట్లు పేర్కొనబడినవి.

I భృగుమహర్షి పదకొండు గ్రంథములను రచించినట్లు యజ్ఞాధికారము పేర్కొనుచున్నది.

1. ఖిలము 2. క్రియాధికారము 3. వాసాధికారము 4. మానా-ధికారము 5. నిరుక్తాధికారము 6. ప్రకీర్ణాధికారము 7. అర్చనా-ధికారము 8. యజ్ఞాధికారము 9. వరాధికారము 10. పురాతంత్రము 11. ఉత్తరతంత్రము.

II మరీచిమహర్షి పదకొండు గ్రంథములు రచించినట్లు యజ్ఞా-ధికారము చెప్పుచున్నది.

III అత్రిమహర్షి గ్రంథములుకూడ పదకొండేనని ఇందు చెప్పబడినది.

IV కాశ్యపమహర్షి అయిదు గ్రంథములను రచించినట్లు ఇందు పేర్కొనబడినది.

పైన పేర్కొనబడిన నాలుగు సూచికలను పరిశీలించినచో వైఖానససంహితలకు సంబంధించిన కొన్ని విశేషములు స్పష్టమగు-చున్నవి.

మరీచి రెండు గ్రంథములయందు సంహితా సూచికలను పేర్కొనెను. రెండింటిలోను ఏడు సంహితల పేర్లు సమానముగా నున్నవి. చివరిసంహిత విషయముననే మతభేదము కనబడుచున్నది. ఆనందసంహితలో చివరిసంహితపేరు కల్పసంహిత అని నిర్దేశించబడగా

విమానార్చనాకల్పమున దాని సావమున జ్ఞానసంహిత అని పేర్కొన బడినది.

అత్రి తన సమూర్తార్చనాధికరణమున మరీచిని పేర్కొనక అంగిరసుని పేర్కొనెను. అత్రి, అంగిరస విరచితములుగా పేర్కొనిన, 1. వీరసంహిత 2. జయసంహిత 3. జ్ఞానసంహిత అను మూడును మరీచి విమానార్చనాకల్పమునందును, ఆనందసంహితయందును పేర్కొనబడినవి, ఇవిగాక ఆనందసంహితస్థానమున అత్రిఅనంతాఖ్య సంహితను పేర్కొనినాడు. అత్రి పేర్కొనిన అంగిరసుడే మరీచి యని భావించబడుచున్నది. వైఖానసశాస్త్రకారునిగా మరీచికి గల ప్రసిద్ధి అంగిరసునికి లేదు.

భృగు ప్రవచితమైన యజ్ఞాధికారమున మరీచి రచించిన సంహితలు పదకొండు అని చెప్పబడినది. ఈ సంహితలలో విమానార్చనాకల్ప మొక్కటే మరీచి సూచిక్రమమునందు పేర్కొనబడినది. మిగిలిన పదిసంహితలును మరీచి సూచియందు పేర్కొనబడినవాటికంటె భిన్నమైనవే. ఇవి మరీచి రచించినట్లు ఎక్కడను పేర్కొనబడలేదు.

ఇంతవరకు భృగ్వత్రి మరీచి మహర్షుల వైఖానస గ్రంథ సూచికలు, వాటి మధ్యగల సాదృశ్య-వైసాదృశ్యములు పరిశీలించబడినవి. ఈ పరిశీలనవలన స్పష్టముగా తేలిన అంశములివి—

1. నాలుగు సూచికలయందు పేర్కొనబడిన మరీచి గ్రంథములు మొత్తము ఇరువదిమూడు కలవని తెలియుచున్నది. కాని నేడు మరీచి రచనలలో "విమానార్చనాకల్పము" "ఆనందసంహిత" అను రెండు గ్రంథములే ముద్రించబడి లభించుచున్నవి. మిగిలిన గ్రంథములేవియును దొరకుటలేదు.

2. భృగుమహర్షి రచించిన వైఖానససంహితలు పదునాలుగు. వీటియందు ఉత్తరతంత్రము కూడ చేరినది. వీటిలో నాలుగు సంహితలు మాత్రము ముద్రింపబడినవి. మూడు సంహితలు దొరకుచున్నవి గాని ముద్రింపబడలేదు. ఒక సంహిత అసంపూర్ణముగా నున్నది. రెండు సంహితలు పూర్ణముగ నున్నవి. మిగిలిన నాలుగు సంహితలలోని భాగములు విడి విడిగా దొరకుచున్నవి.

ముద్రితములు :- 1. క్రియాధికారము 2. ఖిలాధికారము 3. ప్రకీర్ణాధికారము 4. యజ్ఞాధికారము.

అముద్రితములు :- 1. అర్చనాధికారము 2. వాసాధికారము 3. నిరుక్తాధికారము.

అంశికముగ దొరకునవి : 1.మానాధికారము 2. చిత్రాధికారము 3. వర్ణాధికారము 4. పురాతంత్రము. ఇట్లు దొరకుచున్నవి పదకొండు కాగా, పూర్తిగా దొరకనివి మూడు కలవు. మొత్తము పదునాల్గు సంహితలు భృగు ప్రణీతములు.

3. అత్రిమహర్షి రచనలు నాల్గింటి విషయమున మరీచి విమానార్చనాకల్పమునకు ఆనందసంహితకు పెద్దగా భేదములేదు. కాని ఆనందసంహితలో మహాతన్త్రమని చెప్పబడిన సంహిత విమానార్చనాకల్పమును ఆత్రేయతన్త్రమని నిర్దేశించబడినది. ఇట్లు మొత్తము అత్రి సంహితలు పదకొండు అని తెలుచున్నది.

ముద్రితము : సమూర్తార్చనాధికరణము.

అంశికముగ దొరుకునది : నిరుక్తాధికరణము.

ఇట్లు అత్రి రచనలలో దొరుకుచున్నవి రెండు కాగా మిగిలిన తొమ్మిది సంహితలు పూర్తిగా లభించుటలేదు.

కాశ్యపుని రచనలు మూడింటిని మరీచిపేర్కొనుచున్నాడు. కాని విమానార్చనాకల్పమున "తర్కకాండ"మని పేర్కొనిన సంహితను ఆనందసంహితలో "కర్మకాండ"మని మరీచి పేర్కొనుట గమనార్హము. మరీచి మతానుసారము కాశ్యపుని రచనలు నాలుగు. కాని భృగువు కాశ్యపుని రచనలను అయిదింటిని పేర్కొనుచున్నాడు. అత్రి సమూ-ర్తార్చనాధికరణమున కాశ్యపుని రచనలు అయిదింటినిచెప్పుచున్నాడు వీనియందు మూడు ఇంతకు పూర్వము చెప్పబడినవే కాని, రెండు మాత్రము క్రొత్తవి. కనుక కాశ్యపుని రచనలు మొత్తము పదకొండు అని తెలిసినది. వీటిలో జ్ఞానకాండమొక్కటే ముద్రితము. మిగిలిన పది దొరకుటలేదు.

మొత్తముమీద నాలుగు సూచికలను పరిశీలించిన తరువాత వైఖానసాగమ సంహితలసంఖ్య అరువది యని తెలుచున్నది. వాటియందు పూర్తిగా కాని లేక కొంతభాగముగాని దొరకుచున్న సంహితలు పదునేడు మాత్రమే. వాటియందు ఇప్పటికి ఎనిమిది సంహితలు ముద్రించబడినవి. రెండు పూర్ణములుగ నున్నను, ఇంకను ముద్రణ దశకు రాలేదు. మిగిలిన ఏడు సంహితలలో కొన్ని భాగములు మాత్రమే దొరకుచున్నవి. మిగిలిన నలుబదిమూడు సంహితలు పూర్తిగా కాలగర్భమున కలసిపోయినవి.[44]

### 2.5 సంహితా ప్రతిపాద్యము :

వైఖానస గ్రంథములు సంహితలని, అధికరణములని, అధి-కారములని, తంత్రములని, కాండములని అనేకవిధములుగ పిలువ

---

44. రాఘవప్రసాదచౌదరి "వైఖానసాగమ సాహిత్యసూచిక్రమః" విమర్శః, కేంద్రీయ సంస్కృతవిద్యాపీఠమ్, తిరుపతి. పు. 7-18

బడుచున్నను సమానతంత్ర ప్రసిద్ధివలన వ్యవహారసౌలభ్యముకొరకు అన్నియును ఈ ప్రకరణమున సంహితలనియే పిలువబడుచున్నవి.

ప్రతి సంహితయందును ప్రతిపాదించబడు విషయజాతము సమానముగానే యుండును. అచ్చటచ్చట సంహితలమధ్య భేదమున్నట్లు కనపడినను ఆ భేదము ఇతర గ్రంథములలోసంక్షిప్తముగ ప్రతిపాదించబడిన అంశములను వివరించుటద్వారా ఏర్పడినదేగాని ఇతరమైనదికాదు.

ఆగమశాస్త్రములన్నింటియందును ప్రధానసంహితాస్వరూపము ఒకేవిధముగ కనుపడుచున్నది. మూలసంహితలలో ప్రతిసంహితయు జ్ఞాన-యోగ-క్రియా-చర్యలనెడు నాలుగు భాగములుగా విభజించ బడుచున్నది. ఈ నాలుగు భాగములయందును సృష్టి-జీవుడు పరమాత్మ మొ॥ తాత్త్వికాంశములను జ్ఞానభాగము, అర్చనాంగమగు యోగమును యోగభాగము, కర్షణాది ప్రతిష్ఠాంత క్రియా కలాపమును క్రియాభాగము, నిత్యనైమిత్తిక కామ్యోత్సవములను ప్రాయశ్చిత్తములను చర్యాభాగము, ప్రతిపాదించుచున్నవి.

ఆగమశాస్త్రములకు ప్రధాన ప్రతిపాద్యము మోక్షము. దానిని సాధకులకు సిద్ధింపజేయుటకు ఆ శాస్త్రము అర్చావతారమూర్తిని ఆరాధించు ప్రక్రియను రూపొందించినది. ఒక బింబమున భగవంతుని ప్రతిష్ఠించి ఆరాధించవలెననిన దానికిపూర్వమే ఆలయాదుల నిర్మాణము జరుగవలెను. నిర్మాణమునకు పూర్వాంగములైన కర్షణాదులనుండి ఆలయ-బింబాదినిర్మాణమువరకు జరుగు కార్యకలాపమును ఒక దశగా ఆగమజ్ఞులు పరిభాషింతురు.

అటు తరువాత ప్రతిష్ఠ జరిగినప్పటినుండి ఆ దేవాలయమున జరుగు నిత్యనైమిత్తిక కామ్యోత్సవాదుల నిర్వహణము రెండవదశ యగుచున్నది.

ఇక ప్రతిష్ఠయందును వివిధోత్సవాదులయందును కర్మలోప-మును పూరించుటకు చేయవలసిన ప్రాయశ్చిత్తములను మూడవ దశగా చెప్పవచ్చును. ఈ మూడుదశలను ఇంతకు పూర్వము చెప్పినట్లు (పు. 103) "కర్షణాది ప్రతిష్ఠాన్తం ప్రతిష్ఠాద్యుత్సవాన్తం. ఉత్సవాది ప్రాయశ్చిత్తాన్తమ్" అని ఆగమవిదులు పేర్కొందురు. ఈ కార్యకలాపమంతయు క్రియాచర్యా విభాగములందు విషయమై సంహితా ప్రతిపాద్యమగుచున్నది.

2.6. క్రియాధికారస్వరూపము :

విఖనసమహర్షి శిష్యులలో భృగుమహర్షి ప్రథముడు. వైఖానస సంప్రదాయమున భృగ్వత్రి-మరీచి-కాశ్యపులను క్రమము పాటించబడుచున్నది. భృగుప్రణీతములైన గ్రంథములు పదునాల్గింటిలో క్రియాధికారమునకు గల స్థానము అద్వితీయము. క్రియాచర్యా భాగముల ప్రమేయము, క్రియాధికారమున చక్కగా నిరూపించబడినది.

భృగుమహర్షి రచించిన గ్రంథములు పదునాల్గింటిలో 1. క్రియాధికారము 2. ఖిలాధికారము 3. ప్రకీర్ణాధికారము 4. యజ్ఞాధికారము అను నాలుగు మాత్రమే ముద్రించబడినవి. అందు క్రియాధికారమున ముప్పదితొమ్మిది అధ్యాయములు కలవు. వైఖానసాగమగ్రంథములలో క్రియాభాగమును సక్రమముగ పరిపూర్ణముగ బోధించిన గ్రంథము క్రియాధికారము. అందువలననే చర్యాభాగము

కూడా దీనిలో కలసియున్నప్పటికిని క్రియకు ప్రాధాన్యమొసంగి ఈ గ్రంథమునకు క్రియాధికారమని నామకరణ మొనర్చియుందురు.

2.7 క్రియాధికారకాలము :

భృగుమహర్షి ప్రోక్త గ్రంథములలో లేక భృగుసంహితలో క్రియాధికారము, క్రియాచర్యా ప్రమేయ ప్రతిపాదకమని ఇంతకు పూర్వమే చెప్పబడినది. భృగుప్రోక్తములగు క్రియాధికారము, ఖిలాధికారము, ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము అను ఈ నాలుగు గ్రంథములు ప్రస్తుతము అందరికి అందుబాటులో నున్నవి.

ప్రకృత పరిశోధనమున వైఖానసక్రియలనధ్యయనము చేయుటకు క్రియాధికారము మూలగ్రంథముగ తీసికొనబడినదిగాన, వైఖానససాహిత్యములో క్రియాధికారము ఏకాలమునకుసంబంధించిన దను జిజ్ఞాస ఏర్పడుచున్నది. వైఖానససాహిత్యమంతయు విఖన సూత్ర రచనాకాలానంతరమే ఏర్పడినట్లు విమర్శకులందరు అంగీ-కరించుచున్నారు. విఖనసూత్ర రచనా కాలము క్రీ. పూ. ఏడవ శతాబ్దమని సంప్రదాయవాదము. క్రీ. శ. మూడు, నాలుగు శతాబ్దముల మధ్యకాలమని చరిత్రకారుల అభ్యూహ. ఆ తరువాత అత్రిమహర్షి రచనలు మరీచిమహర్షి రచనలు ముందు ఏర్పడినవి. సుమారుగా అవి క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దములలో ఏర్పడినట్లు భావించబడుచున్నది.

క్రీ. శ. 8వ శతాబ్దమునాటికి వైఖానస సాహిత్యమునందలి మూలగ్రంథములలో చివరివగు కాశ్యపమహర్షి రచనలు ఏర్పడి యుండినట్లు విమర్శకులు భావించుచున్నారు. అత్రి-మరీచిమహర్షుల తరువాత, కాశ్యపుని రచనలకు పూర్వము, భృగుమహర్షి రచనలు

ఏర్పడియుండుననుకొనుట కవకాశమున్నది. కనుక క్రీ. శ. ఆరు, ఎనిమిది శతాబ్దములమధ్య భృగుప్రోక్తమైన క్రియాధికారమేర్పడి యుండునమకొనుట సత్యదూరము కాదనిపించుచున్నది.

వైఖానససంహితలలో ప్రతి సంహితలోను ఇతర సంహితల పరామర్శ దాదాపు కనబడుచున్నది. అట్లే విషయనిరూపణమున పౌర్వాపర్యము కొన్నిచోట్ల సరిగా ఉన్నట్లు తోచుటలేదు. దీనినిబట్టి ఈ సంహితల విమర్శాత్మక సంస్కరణము జరుగవలసిన ఆవశ్యకత ఎంతైననుకలదను అంశము స్పష్టమగుచున్నది. అప్పుడే ఏది సహజమగు పాఠము ఏది ప్రక్షిప్తము అను విషయము స్పష్టముగ తెలిసికొనుటకు వీలగును.

2.8 క్రియాధికారవిభాగము :

భృగుమహర్షి ఉపదేశించిన గ్రంథములలో క్రియాధికారమునకొక విశిష్టస్థానము కలదు. కర్షణాది ప్రతిష్ఠాంతము, ప్రతిష్ఠాద్యుత్సవాంతము, ఉత్సవాది ప్రాయశ్చిత్తాంతమునగు క్రియాకలాపమును సాంగముగ నిరూపించుటచే వైఖానసాగమ గ్రంథములలో క్రియాధికారము ప్రముఖస్థానము నాక్రమించినది.

క్రియాచర్యాప్రమేయము ఇంత విశదముగ ఇతర గ్రంథములలో కనబడుటలేదు. ఈ ప్రకరణమున క్రియాధికారమున గల ముప్పదితొమ్మిది అధ్యాయములలో ఎంతవరకు క్రియాప్రమేయము ఎంతవరకు చర్యాప్రమేయము, ఉపదేశించబడినదను అంశము నిరూపించబడుచున్నది.

2.8.1 క్రియాభాగము :

క్రియాధికారమున ముప్పదితొమ్మిది అధ్యాయాలున్నప్పటికిని

వానియందు ఏ అధ్యాయమువఱకు క్రియాప్రమేయముపదేశింపబడినది? ఎచ్చట చర్యాప్రమేయము ప్రారంభమగుచున్నదని స్పష్టముగా చెప్పబడలేదు. ఉపదేశ విషయమును ననుసరించి స్థూలముగా ప్రథమాధ్యాయమునుండి ద్వాదశాధ్యాయమువరకు క్రియాప్రమేయముకలదని చెప్పుటకువీలగుచున్నది. త్రయోదశాధ్యాయమునుండి గ్రంథాంతమువఱకు చర్యాప్రమేయము ప్రతిపాదించబడినది. ఇచ్చట సంగ్రహముగ క్రియాప్రమేయాంశములు పేర్కొనబడుచున్నవి.

2.8.1.1 క్రియాప్రమేయము :

క్రియావిభాగమున మానసపూజ-బేరపూజ హోమపూజ అను పూజాత్రైవిధ్యము, అంకురార్పణము, భూపరీక్ష, కర్షణము, గ్రామకల్పనము, ఆద్యేష్టకాన్యాసము, గర్భన్యాసము, మూర్ధేష్టకాన్యాసము శూలస్థాపనము, అనపాయుగణము, ధ్రువబేరలక్షణము, అక్షిమోచనము: పంచగవ్యాధివాసము, క్షీరాధివాసము, జలాధివాసము, అగ్నిమథనము, కుంభపూజ, అక్షరన్యాసము, శయనాధివాసము, రత్నన్యాసము, వ్యాహృతిన్యాసము, ధ్యానాద్యర్చనము, అర్చనాంగోపచారములు, దశావతారకల్పనము, స్నపనోత్సవబలిబేర ప్రతిష్ఠ మొదలగు క్రియావిశేషములు వాని అంగములు మొదటి పన్నెండు అధ్యాయములలో ప్రతిపాదించబడినవి.

2.8.2 చర్యాభాగము :

క్రియాధికారమున పదమూడవ అధ్యాయమునుండి గ్రంథాంతమువరకు అనగా ముప్పదితొమ్మిదవ అధ్యాయమువరకు చర్యాభాగమునకు సంబంధించిన విషయములు ప్రతిపాదించబడినవి.

దీనిని చర్యాపాదమని ఎందుకు విభజింపలేదో అర్థమగుటలేదు. మహర్షుల దృష్టిలో క్రియాచర్యా ప్రమేయములు విడి విడిగానే రూపొందించబడినవి. సంప్రదాయ పరంపరలో ఈ విభాగమును విస్మరించియుండుట ఊహించబడుచున్నది. కాని పదమూడవ అధ్యాయమునుండి స్థూలముగ చివరిపరకు చర్యాభాగమని వ్యవహరించుటలో అనౌచితములేదు.

2.8.2.1 చర్యాప్రమేయము :

ప్రతిష్ఠ అయిన తరువరి దేవాలయమున జరుగు నిత్యోత్సవాదుల నిర్వహణము ప్రాయశ్చిత్తాదుల స్వరూపము చర్యాప్రమేయమగును. క్రియాధికారమునందలి పదమూడవ అధ్యాయము మహోత్సవముతో ప్రారంభమగుచున్నది. కాలోత్సవము శ్రద్ధోత్సవము, నిమిత్తోత్సవము అను ఉత్సవ త్రైవిధ్యము, ధ్వజారోహణము, గ్రామోత్సవము, వాహనవిశేషములు, తీర్థస్నానవిధి, గృహార్చాప్రతిష్ఠ, మానోత్సవములు, జీర్ణోద్ధారవిధి, జీర్ణోద్ధారావశ్యకత, బాలాలయవిధి, ధ్రువాది జీర్ణోద్ధారము, అర్చనాదోష ప్రాయశ్చిత్తము, ఉత్సవదోష ప్రాయశ్చిత్తము, మహాశాంతివిధి, అవతారకల్పనము, పవిత్రోత్సవవిధి, శమీపూజా విధి, కృత్తికాదీపోత్సవము, జ్యేష్ఠాభిషేకము పంచామృతస్నపనవిధి, అష్టబంధనప్రకరణము, పాలికాదిలక్షణము, ఊర్ధ్వపుండ్రవిధి, యాగశాలాకల్పనము మొదలగు అంశములు చర్యాప్రమేయముగ ఇందు నిరూపించబడినవి,

2.9 క్రియాధికారప్రసిద్ధి :

ఆగమములు సంహితాస్వరూపమును జ్ఞాన-యోగ-క్రియా-చర్యలను నాలుగు భాగములుగా విభజించి నిరూపించుచున్నవి. ఈ

ప్రక్రియ ఆగమశాస్త్రములన్నింటికిని సమానమే అయినప్పటికిని ఆయా ఆగమములు స్వతంత్రముగ కొన్ని మార్గములలో ఈ నాలుగు ప్రమేయములను ప్రతిపాదించుచున్నవి.

వైఖానసశాస్త్రమున క్రియాధికారము, క్రియా-చర్యాభాగము లుగా విభజించబడకపోయినప్పటికిని ఆ రెండు ప్రమేయములు అందు క్రమముగ నిరూపించబడినట్లు ఇంతకు ముందే (పు. 141) వివరించబడినది.

సంహితలయందు జ్ఞాన-యోగ-క్రియాచర్యాపాదములు ప్రతి-పాదించబడినప్పటికిని జ్ఞాన-యోగములు ఆరాధనాంగములుగ అన్వయించుటచే వాటికి ప్రాధాన్యములేదు. చర్యాపాదము నిత్యనైమి-త్తికకామ్యోత్సవములను తత్సంబంధిప్రాయశ్చిత్తములను నిరూపించును గాని, అవియన్నియు దేవాలయనిర్మాణ, బింబ నిర్మాణములు జరిగి ప్రతిష్ఠ నిర్వహించబడిన తరువాతనే ప్రసక్తములగును. కనుక ప్రాథమికముగ కర్షణాదిప్రతిష్ఠాంత క్రియాకలాపము ప్రాధాన్య-మును వహించుచున్నది. మానవుడెన్నియో క్రియలను జీవితమున ఆచరించినను జన్మబంధరాహిత్యమును సాధించు భగవదారాధనాంగ భూతములగు ఈ క్రియలే నిజమైన క్రియలని ఈ భాగమునకు క్రియాపాదమను వ్యవహారము ఆగమశాస్త్రములందేర్పడినది. ఈ అంశము ప్రథమాధ్యాయమున (1.9) విస్తరముగ విచారించబడినది గాన, ఇచ్చట విశ్లేషించుటలేదు.

మొత్తముమీద ఆగమశాస్త్రములకు అసాధారణమైన క్రియా-చర్యలలో చర్య క్రియాశ్రయము గాన, క్రియా భాగమునకు

ప్రాముఖ్యమేర్పడినదని, భావింపవచ్చును. వైఖానసవాఙ్మయమున క్రియాభాగ ప్రతిపాదక గ్రంథములలో భృగుప్రోక్తమగు క్రియాధికారము సర్వాంగ సమృద్ధమై సంపూర్ణమగు శాస్త్రస్వరూపమును తీర్చి దిద్దుచున్నది గాన, దీనికి ఇంతటి ప్రసిద్ధి ఏర్పడినది.

# 3 తృతీయాధ్యాయము :

## 3.1 క్రియాశబ్దార్థము :

లోకమున క్రియాశబ్దము కర్మసామాన్య వాచకమై ఉన్నను ఆగమములందు మాత్రము పారిభాషికముగ ప్రయోగించబడి, యున్నది. ప్రతివ్యక్తి ప్రతిక్షణము అనేకకర్మలను చేయుచుండును ఆ కర్మలనన్నింటిని క్రియలనుటకు వీలులేదు. లౌకికకర్మలు భౌతిక ఫలసాధకములు. కనుక అవి ఆగమపరములు. పరిభాషించిన క్రియలు కానేరవు. ఎటువంటి కర్మల నాచరించుటవలన సాంసారిక దుఃఖనివృత్తి కల్గునో అటువంటి ఉత్తమకర్మలనే ఆగమశాస్త్రములు క్రియలని సాంకేతికముగ ప్రతిపాదించినవి.

కామక్రోధ లోభమోహమదమాత్సర్యములనెడు అంతశ్శత్రువు లను జయించలేక "పునరపి జననం పునరపి మరణం పునరపి జననీ జఠరే శయనమ్" అన్నరీతిగా సంసార దుఃఖముచే దగుల్కొని బాధ-

పడుచున్న దీనులగు భక్తజనుల నుద్ధరించి, శాశ్వతానందరూప మోక్షమును కలిగించుటకు ఆరాధనమను సాధనమును భగవానుడు అనుగ్రహించెను. ఆ ఆరాధనము వ్యష్టిసమష్టి భేదముతో ద్వివిధము. వ్యష్టి, గృహార్చన, సమష్టి దేవాలయారాధనము, వ్యష్ట్యారాధనము గృహమునందుసల్పుకొనుచున్నను సమష్ట్యారాధనము చేయవలెనన్న కేంద్రస్థానమగు దేవాలయము కావలెను. కనుక మొదట దేవాలయ-మునునిర్మించి, అందు భగవద్బింబమును ప్రతిష్ఠించవలెను. కర్షణాది ప్రతిష్ఠాంతమగు ఈ క్రియాకలాపమును, ఆగమశాస్త్రములు "క్రియ" అను విభాగమున ప్రతిపాదనము చేసినవి. ఇది ఆగమశాస్త్రముల కన్నింటికి సాధారణలక్షణము. కనుకనే శైవవైష్ణవభేదములేక అన్ని ఆగమములలోను ఈ విధమగు క్రియాజాతమును బోధించు భాగము నకు క్రియాపాదమని, క్రియాధికారమని వ్యవహారమేర్పడినది. కర్షణము మొదలుగా గ్రామనిర్మాణ, దేవాలయ నిర్మాణ, విమాన విగ్రహవాహనాది నిర్మాణ, బింబప్రతిష్ఠా పర్యంతములగు క్రియ-లన్నియు ఆగమశాస్త్రములలో క్రియాశబ్దముచే వ్యవహరించబడు చున్నది.

పాద్మసంహితలో క్రియాపాదమున "కర్షణాది ప్రతిష్ఠాంత క్రియావిధిమతఃశృణు[1] అను ప్రతిజ్ఞావాక్యమున "ఇతి బ్రహ్మన్ క్రియాస్సర్వాః కథితాః పృచ్ఛతస్తవ[2] అను నిగమన వాక్యము నందును"క్రియా"పదము పేర్కొనబడుటచే పైఅభిప్రాయము యుక్తి యుక్తమని ఋజువగుచున్నది.

---

1. పా. సం. III. 1.6

2. అందులోనే. III. 32.134

3.2 క్రియాపాద ప్రమేయము :

పూర్వ ప్రకరణమున క్రియాశబ్దార్థము వివరించబడినది. ఈ ప్రకరణమున పాంచరాత్ర వాఙ్మయమునందలి పాద్మసంహితలోని క్రియాపాదమున ప్రధానముగ ఏయే అంశములు ప్రతిపాదించ-బడినవో వివరించబడుచున్నవి.

క్రియాపాదమునందు ముప్పదిరెండు అధ్యాయములు కలవు. కర్షణాది ప్రతిష్ఠాంత క్రియాకలాపమంతయు క్రియాపాదమున ప్రతిపాద్య విషయము. దేవాలయ నిర్మాణమునకు యోగ్యమైన భూమిని నిర్ణయించుటకు చేయు, భూ పరీక్ష మొదలు, కర్షణము, మందిర నిర్మాణము, విగ్రహ నిర్మాణము, వివిధాధివాసములు, ప్రతిష్ఠ మొ॥ ప్రధాన క్రియలకు సంబంధించిన అనేకాంగక్రియలు వాటిని సాధించుటకు కావలసిన సామాగ్రిని క్రియాపాదము వివరించు చున్నది. అధ్యాయ క్రమముననుసరించి క్రియాపాద ప్రమేయము సంగ్రహముగ నిచట నిరూపించబడుచున్నది.

1. మొదటి అధ్యాయమున సిద్ధాయతనము, అసిద్ధాయతనమని రెండు స్థానములు, యజమానస్వరూపము, ఆచార్యలక్షణము, భూ పరీక్ష, సుపద్మ, భద్రక, పూర్ణ, ధూమ్ర అను భూ ప్రభేదములు నిరూపించబడినవి. పిదప భూపరీక్షకు సంబంధించిన వివిధ ప్రకారము లను పేర్కొని వాస్తు పురుషస్వరూపము వివరించబడినది.

2. రెండవ అధ్యాయమున గ్రామలక్షణము, దండక, స్వస్తిక ప్రస్తర, ప్రకీర్ణక, నంద్యావర్త, పతాక, పద్మ, శ్రీప్రతిష్ఠిత రూప గ్రామవిభాగము, గర్భన్యాసవిధి, దేవతాభేదము ననుసరించి పూజక

భేదము, సువర్ణకారాంబష్ఠాదులకు స్థాన పరికల్పనము, ప్రతిలోమాది స్థానము, శ్మశానస్థానము పేర్కొనబడినవి.

3. మూడవ అధ్యాయమున మందిర నిర్మాణమునకు అంగ-మగు కర్షణము, కర్షణానంతరము చేయు నిమిత్తపరీక్ష, దుర్నిమిత్త దోషనివారణకు చేయు శాంతి, భూశోధనము, హోమకుంభస్థాపనవిధి మొదలగు అంశములు విశదీకరించబడినవి.

4. నాల్గవ అధ్యాయమున విఘ్నశాంతికొరకు బాలాలయ నిర్మాణము, బాలబింబమానము, వేదికల్పనము, పరివారకల్పనము, స్థండిలమానము, ఉత్తమాద్యాలయభేదము, పక్షశిలాసంచితాద్యా-లయభేదము, గర్భదోషముగల శిలాదారువులతో ఆలయమును నిర్మించిన కలుగు దోషము, ద్వితలాది విమానవిధి, పదునెనిమిది ఆలయాంగములు ప్రతిపాదించబడినవి.

5. అయిదవ అధ్యాయమున శంకుస్థాపనము, ప్రాసాదస్థాన నిర్దేశము, ఇష్టకాభేదములు, విమానమునను సరించి ప్రథమేష్టకా-భేదము, శిలలలోగల పుం, స్త్రీ, నపుంసకభేదములు, శిలావినియోగ విధానము, మృన్మయేష్టకావిధానము, ఇష్టకలలింగభేదము, ఇష్టకల-మానములు, గుణములు, వర్జనీయేష్టకలు, దేవాలయము, మానుషా-లయములయందు వాడదగిన ప్రథమేష్టకల సంఖ్య, దేవాలయ నిర్మాణఫలము, దేవాలయాపకారులకు విధించదగిన శిక్షలు, దేవాలయ నిర్మాణమున సహకరించు వారికి కలుగు పరమపదప్రాప్తి మొ॥ అంశములు వివరించబడినవి.

6. ఆరవ అధ్యాయమున గర్భన్యాసవిధానము, గర్భన్యాసము చేయకనే గ్రామనిర్మాణము గాని ఆలయనిర్మాణము గాని చేసినచో

కలుగు దోషములు, ఆలయముయొక్క ఆయామ విస్తారాది పరిమాణము మొదలగు విషయములు చర్చింపబడినవి.

7. ఏడవ అధ్యాయమున ఉపపీఠమునందలి వేదిభద్ర, ప్రతిభద్ర, సుభద్రాదిభేదములు, అధిష్ఠానమునందలి ద్వాదశాంగములు తెలియజేయబడినవి.

8. ఎనిమిదవ అధ్యాయమున వైజయంతకము, శ్రీవిశాలము, పుష్పకము, కేసరము, సుదర్శనము, స్వస్తికము, విపులసుందరము, పర్వతము, మందరము, స్వస్తిబంధము, కళ్యాణము, పాంచాలము, విష్ణుక్రాంతము, సుమంగళము, గాంధారము, పుష్కరము, మనోహరము, కౌబేరము, భద్రకోష్ఠము, వృత్తకూటము, కోష్ఠభద్రము, శ్రీభోగము, పుష్కరము, లంబమందిరము, జయావహము, వందితము, సౌభద్రము, కమలమండలము, ఇందుభద్రము ధవళకాంతము, సౌమ్యము, లలితభద్రము, వ్యాసము, శైలచ్ఛందము, మధ్యభద్రము, శ్రియశ్ఛందము, యోగానందనము, హంసతారకము, మాహేంద్రకము, సూర్యకాంతము, మంగళావహము ఉదారసారము, విజయము, అమలాంగము, విమలాకృతి, శ్రీధరము చంద్రకాంతము, శ్రీప్రతిష్ఠితము, వర్ధస్వస్తికము అను నలుబది తొమ్మిది విమానములు, వాటి స్వరూపము వర్ణించబడినది.

9. తొమ్మిదవ అధ్యాయమున వేసర-నాగర-ద్రావిడభేదములతో మూడు విధములగు ప్రాసాదములు, మూర్ధేష్టకావిధానము, స్తూపికీలవిధానము, విమానముపై భాగమున నిర్మించవలసిన దేవతామూర్తులు, వర్ణలేపవిధానము, గోడలపై దేవతామూర్తుల అర్ధచిత్రాది కల్పనము, సుధాకల్పప్రకారము, లేపన త్రైవిధ్యము, పంచవర్ణకల్పనము మున్నగు అంశములు నిరూపించబడినవి.

10. పదవ అధ్యాయమున పరివార దేవతాస్థానాదికల్పనము, అంతర్మండలాది ప్రాకారనిరూపణము, ప్రాకారమున నాలుగుదిక్కుల లోను గోపుర నిర్మాణము, దిగ్భేదమునుబట్టి చండప్రచండాది ద్వారపాల నిరూపణము, పాకశాలా స్థాన నిర్దేశము, కూప తటాకాది జలాశయవిధానము ప్రాకారమునకు వెలుపల దీర్ఘికానిర్మాణము, యత్యాదుల మఠాదికము, ఉద్యానాది నిర్దేశము, ప్రాంగణమున ఆరాధించదగిన దేవతలు, ఆదిత్యాద్యష్టాదశ గణ నిరూపణము ముఖ్యములగు అంశములు.

11. పదకొండవ అధ్యాయమున ప్రతిమా నిర్మాణమునందు ఉపయోగించదగిన రత్న-లోహ-శిలా-మృత్-దారు-స్ఫటికములను షట్ ద్రవ్యములు, ద్రవ్యభేదమువలన ఫలభేదము శిలయందలి చాతుర్విధ్యము. శిలలయందు ఏర్పడు గర్భదోషములు వాటిపరీక్ష, ప్రతిమానిర్మాణమున స్త్రీ, నపుంసక శిలల వినియోగము శిలా గ్రహణ స్థానఫలములు, ఉపాదేయ శిలా ప్రదేశములు వర్జనీయశిలాస్థానములు శిలా గ్రహణసమయము, ఉపాదేయదారు నిర్దేశము, దారుసంగ్రహణ కాలనిర్ణయము మొ॥ విశేషములు చెప్పబడినవి.

12. పన్నెండవ అధ్యాయమున మూలబేర ప్రమాణము యజమానానుగుణ్యముగ మూర్తిమానము, అంగుళవిధానము, ధ్వజాద్యష్టాయములు, ప్రస్థాదిమానభేదములు వర్ణించబడినవి.

13. పదమూడవఅధ్యాయమున శూలసంఖ్య, శూలదండముగా ఉపయోగించు లోహములు. ఏకబేర బహుబేర ప్రతిష్ఠలో బ్రాహ్మాది స్థానభేదము ప్రాసాదద్వార విస్తారమానము నిర్మాణమునందున్న గర్భగృహపుగోడలో చేయవలసిన గర్భపాత్రన్యాసము ఆసీన-భోగ-

శయ్యా-యానాసన-మూర్తి నిరూపణము, భిత్తిశూలస్థాపనము మొ॥ విశేషములు చెప్పబడినవి.

14. పదునాల్గవ అధ్యాయమున మృద్బింబ నిర్మాణవిధానము, ప్రశస్తమృత్తికాస్థానములు, ఏకోనవింశతి మృద్భేదములు నాడీ-కల్పనము, వర్ణలేపవిధానము, ద్వాదశమూర్తుల వర్ణములు, చతు-ర్వింశతిమూర్తుల వర్ణములు నిరూపించబడినవి.

15. పదునైదవ అధ్యాయమున స్థితాదిమూర్తి నిర్దేశము అందలి అవాంతరభేదములు తెలియజేయబడినవి.

17. పదహారవ అధ్యాయమున యానారూఢమూర్తిలక్షణము, చతుస్త్రింశతి మూర్తిలక్షణము, బ్రాహ్మ, ప్రాజాపత్య-వైష్ణవి-దైవి-ఆర్షి-మానుషి-ఆసురి-పైశాచి అను మూర్త్యష్టకము ఈ మూర్తులను ప్రతిష్ఠించుటవలన కలుగు ఫలములు చెప్పబడినవి.

17. పదిహేడవ అధ్యాయమున మత్స్యాది దశావతారమూర్తి నిరూపణము, శ్రీరామమూర్తి నిరూపణ సందర్భమున సీతాలక్ష్మణ భరత శత్రుఘ్నాదిమూర్తుల స్థాన నిర్దేశము వర్ణించబడినది.

18. పదునెనిమిదవ అధ్యాయమున శ్రీకృష్ణ - కల్కి - లక్ష్మీ నారాయణ - యజ్ఞమూర్తుల నిరూపణము, పంచమూర్తి ప్రతిష్ఠా విధానము విశదీకరించబడినవి.

19. పందొమ్మిదవ అధ్యాయమున బహుబేర, ఏకబేర, బల్యాది మూర్తి మానములు, పీఠమానములు, తోరణప్రభాదిక మానవిశేష-ములు, చిత్ర-అర్ధచిత్ర-చిత్రాభాసాది నిరూపణము, ప్రతిమల తాలాది మానవిశేషములు చెప్పబడినవి.

20. ఇరువదవ అధ్యాయమున ప్రతిమామాన విధానము శిలాద్యాకరాది మానవిశేషములు విషయములు.

21. ఇరువదియొకటవ అధ్యాయమున లక్ష్మ్యాది దేవీమూర్తి మానము చెప్పబడినది.

22. ఇరువదిరెండవ అధ్యాయమున హయగ్రీవుడు, గరుడుడు సూర్యుడు, సోముడు, కాముడు, గజాననుడు, షణ్ముఖుడు, ధనదుడు, రుద్రుడు, క్షేత్రపాలుడు, విష్వక్సేనుడు, వీరభద్రుడు, వినాయకుడు సప్తర్షులు, అశ్వినీ దేవతలు, ఇంద్రాది దిక్పాలకులు మొ॥ పరివార దేవతల రూపవర్ణాది నిరూపణము చేయబడినది.

23. ఇరువది మూడవ అధ్యాయమున దీపస్తంభములు, అర్ఘ్యాదిపాత్రలు, నైవేద్యపాత్రలు, దర్వి, పానీయపాత్రలు, పాదుకలు, బిందెలు, బంగారుదువ్వెన, అద్దము, సహస్రధారాపాత్ర, స్నానపాత్ర, ధూపపాత్ర, దీపపాత్ర, ఘంట, నీరాజనపాత్ర, బలిపాత్ర, ముత్యాలగొడుగు, వ్యజనములు, చామరములు, పీటలు-స్నానపాత్రలు, అలంకారాసనములు, భోజనాసనము, యాత్రా-సనము, జలద్రోణి మొ॥ పూజోపకరణముల లక్షణ పరిమాణాదికము నిరూపించబడినది.

24. ఇరువది నాల్గవ అధ్యాయమున ఆచార్య లక్షణము, అంకురార్పణము మొ॥ అంశములు చర్చించబడినవి.

25. ఇరువదిఅయిదవ అధ్యాయమున ప్రతిష్ఠా ముహూర్త నిర్ణయప్రకారము, అధివాసమండపస్థాపనము, కుండకల్పనము, చతుష్కుంభాది విధానము, అగ్నికల్పనము, ప్రపానిర్మాణము, హోమ-సాధనములు మొదలగు అంశములు వివరించబడినవి.

26. ఇరువది ఆరవ అధ్యాయమున జలాధివాస ఛాయాధివాసములు, ప్రతిష్ఠావిధి నిరూపించబడినవి.

27. ఇరువది ఏడవ అధ్యాయమున ప్రతిష్ఠావిధిశేషము, వాస్తు పురుషనిరూపణము, జలాధివాసానంతరము ధ్రువబింబమునకు చేయదగు నయనోన్మీలనము, స్నపన శయ్యాకల్పనాదికము, శక్తిన్యాసము, శాంతిహోమము, బలిదానము, ప్రతిసరబంధము, పూర్ణాహుతి మొ॥ విషయములు బోధించబడినవి.

28. ఇరువదిఎనిమిదవ అధ్యాయమున ప్రతిష్ఠా విధ్యంతర్గతమైన అష్టబంధన ద్రవ్యసంపాదనము, బహుబేరవిధానము కౌతుకాది బేరముల స్థాన నిర్దేశము, కుంభగత శక్తులను స్వామియందు ఆవాహన చేయుట, యజమానుడు భగవానునకు సర్వస్వమును సమర్పించుట గురుపూజ, జీవప్రతిష్ఠా ఫలము మొ॥ అంశములు ప్రతిపాదించబడినవి.

29. ఇరువది తొమ్మిదవ అధ్యాయమున మీనాది దశమూర్తి ప్రతిష్ఠ, కుండభేదములు ముఖ్యముగ చర్చించబడినవి.

30. ముప్పదియవ అధ్యాయమునందు శ్రీభూదేవ్యాదుల పాణిగ్రహణ విధానము బలిపీఠమండపాది ప్రతిష్ఠ, ప్రధానమగు అంశములు.

31. ముప్పదియొకటవ అధ్యాయమున ప్రభాదుల ప్రతిష్ఠ, ఘంట, అక్షమాల మొ॥ పూజాంగముల ప్రతిష్ఠ నిరూపించబడినది.

32. ముప్పదిరెండవ అధ్యాయమున గృహార్చా విధికల్పము ప్రధానాంశము. ఇందు గృహార్చామూర్తి నిర్మాణమునకుపయోగించ

దగు ద్రవ్యములు. గృహార్చామూర్తిని ప్రతిష్ఠించదగిన దిక్కును గూర్చియు, వైనతేయ-విష్వక్సేనుల ప్రతిష్ఠలనుగూర్చియు చెప్పబడినది.

3.3 క్రియాధికారప్రమేయము :

వైఖానసవాఙ్మయమునందలి భృగుసంహితలో ఒక భాగమే క్రియాధికారము. క్రియాధికారమున 39 అధ్యాయములు గలవు. అందు మొదటి పన్నెండు అధ్యాయము లు మాత్రము క్రియలను ప్రతిపాదించును. ఆపైన గల 27 అధ్యాయములు చర్యలను వివరించును. కనుక క్రియాధికారమున మొదటి పన్నెండు అధ్యాయములు మాత్రమే ఈ పరిశోధనమున స్వీకరించబడినవి.

పాంచరాత్రమునందలి పాద్మసంహితలోని క్రియాపాదము నందుగల అధ్యాయాంశములను వెనుకటి ప్రకరణమున పేర్కొనినట్లు ఈ ప్రకరణమున క్రియాధికారమునందలి పన్నెండు అధ్యాయము లలో ప్రస్తావించబడిన అంశములు క్రమముగా నిరూపించబడుచున్నవి.

1. మొదటి అధ్యాయమునందు ప్రశ్నోత్తర రూపముగా సంహిత ప్రారంభించబడినది. మహర్షులు ప్రచ్ఛకులు కాగా భృగు మహర్షి వారి సందేహములను తొలగించును. మానసపూజ, హోమపూజ, బేరపూజ అని భగవదారాధనమునందలి త్రైవిధ్యము, గృహారాధన-ఆలయారాధన భేదము, ఆచార్యవరణము, ఆచార్యలక్షణము, అంకురారోపణ ప్రకారము, చెప్పబడినవి.

2. రెండవ అధ్యాయమున ఆలయనిర్మాణమున కనువైన భూమిని పరీక్షించుట, కర్షణము, బీజావాపనము సద్యః కర్షణప్రయో

గము, వాస్తు పదకల్పనము, వాస్తు దేవతారాధనము, ముఖ్య విషయములు.

3. మూడవ అధ్యాయమున ప్రధానాలయ నిర్మాణాంగముగ బాలాలయకల్పనము బాలాలయ ప్రతిష్ఠాప్రకారము, మహాలయ స్థాపనమునందు ఏకబేర, బహుబేరాది కల్పనావికల్పములు, ప్రధానాలయమునందలి మండప ప్రాకారాది నిర్మాణప్రకారములు, మానలక్షణము మొ॥ అంశములు చెప్పబడినవి.

4. నాల్గవఅధ్యాయమున శాంతికము మొదలుగాగల పంచవిధ విమాన లక్షణములు ఏకతల-ద్వితల-త్రితలాది విమానలక్షణములు-మండప ప్రాకారాదుల లక్షణములు ఆయాది లక్షణములు, తటాక, మండపాది నిర్మాణవిధి, ప్రధానముగ తెలియజేయబడినది.

5. అయిదవ అధ్యాయమున ఆద్యేష్టకాస్థాపనవిధానము, శిలా స్థాపన ప్రకారము, మూర్ధేష్టకాన్యాసము, విమానపాలాదికల్పనము తత్ప్రతిష్ఠాప్రకారము, ధ్రువబేర నిర్మాణమునకై శూలస్థాపన విధానము, ధ్రువబేర చాతుర్విధ్యము, ధ్రువబేరమునననుసరించి పరివార దేవతాకల్పనము, ద్వారపాలాదులయొక్క నియమములు, అనపాయి మూర్తుల పరిగణనము, పరిషత్పరివారదేవతల ధ్యానములు ముఖ్యవిషయములు.

6. ఆరవ అధ్యాయమున ధ్రువబేర స్థాననిర్ణయము, ఆయాది లక్షణములు, ధ్రువబేరానుగుణముగా కౌతుకాది మూర్తులనిర్మాణము, దేవేరుల స్థాననిర్ణయము, ప్రతిష్ఠా ముహూర్త విచారము, అగ్నిమంథనము, ప్రతిష్ఠా క్రమము చెప్పబడినవి.

7. ఏడవ అధ్యాయమున ఆవాహన కుంభలక్షణము, కుంభపూజ, ఆవాహనము మొ॥ అంశములు, బాలాలయావాహనమునందలి విశేషము, చతుర్దశ కలశస్నపనము, శయనాధివాసము హౌత్రశంసనము, ప్రధానహోమము నిరూపించబడినవి.

8. ఎనిమిదవ అధ్యాయమునందు రత్నన్యాసము, కౌతుకస్థాపనము, ఆవాహనము, నిత్యార్చనోపక్రమము, అనుక్తకాలప్రతిష్ఠా ప్రాయశ్చిత్తాది విధులు వర్ణించబడినవి.

9. తొమ్మిదవ అధ్యాయమున నిత్యార్చన ప్రయోగము, ప్రాదుర్భావాదిమూర్తుల నర్చించుటలోగల విశేషములు, అర్చకలక్షణములు, అనుష్ఠాన ప్రశంస, పరిచారికకృత్యము, అర్చనాంగన్యాసవిశేషములు, ధ్రువార్చాపూజావిశేషము, అర్చనకాలవిచారము మున్నగు అంశములు చర్చించబడినవి.

10. పదియవ అధ్యాయమున అర్చనాంగోపచారములు, స్పృశ్య-దృశ్య-శ్రావ్య-భోజ్య రూపములగు చతుర్విధోపచారములు అర్చనార్హపుష్ప వివరణము తులసీమహిమ మొ॥ విషయములు చెప్పబడినవి,

11. పదకొండవ అధ్యాయమున దశావతారమూర్తులు, ఆవిర్భావావతార మూర్తులగు మోహినీ-హరిహరనాథాది మూర్తులు, లక్ష్మీనారాయణ మహాచక్రమూర్తుల ప్రతిష్ఠ ప్రతిపాదించబడినవి.

12. పన్నెండవ అధ్యాయమున స్నపన-ఉత్సవ-బలిమూర్తుల ప్రత్యేక ప్రతిష్ఠాక్రమము, దేవేరులను ప్రత్యేకముగ ప్రతిష్ఠించు విధానము పటకుడ్యాది బింబప్రతిష్ఠావిధానము నిరూపించబడినవి.

### 3.4 క్రియానిరూపణము

ఇంతకు పూర్వము మానవులెన్నియో కర్మలనాచరించుచున్నను అవియన్నియు క్రియలు కాజాలవనియు సంసారబంధోచ్ఛేదకమగు భగవదారాధనకు ముఖ్యకేంద్రమైన దేవాలయము, దాని నిర్మాణమునకు సంబంధించిన కర్మలు నిజమైన క్రియలనియు ప్రతిపాదించబడినది. ఈ క్రియలు పాంచరాత్ర వైఖానసవాఙ్మయములలో ఎన్నియో అవాంతరభేదములతో వివరించబడినవి. కాని అధ్యయన-పరిశీలన-సౌలభ్యమునకై ఇచ్చట పాంచరాత్ర వాఙ్మయమునందలి పాద్మసంహితలోని క్రియాపాదమునందలి క్రియలు, అట్లే వైఖానస వాఙ్మయములోని భృగుసంహితలోని క్రియాధికారమునందలి మొదటి పన్నెండు అధ్యాయములలోని క్రియలును ఈ ప్రకరణమున విశదీకరించబడుచున్నవి. పేరు క్రియాధికారమని ఉన్నప్పటికినీ అందలి 13వ అధ్యాయమునుండి 39వ అధ్యాయము వఱకు చర్యాప్రమేయము నిరూపించబడుటవలన, మొదటి పన్నెండు అధ్యాయములలోనే క్రియాప్రమేయము విశదీకరించబడుటవలన, ఆ అధ్యాయములు మాత్రమే క్రియాధికారమున పరిశీలనమునకు తీసికొనబడినవి.

### 3.4.1 క్రియాపాదము-పాంచరాత్ర ప్రక్రియ :

పాంచరాత్ర సంహితలలో కొన్ని క్రియను ప్రతిపాదించినప్పటికిని పాద్మసంహితలోని క్రియాపాదము క్రియాప్రమేయమును సమగ్రముగ నిరూపించినది.

క్రియాపాదము : 1. భూపరీక్ష 2. గ్రామనిర్మాణము 3. కర్షణ విధి 4. బాలాలయవిధి 5. శంకుస్థాపనవిధి 6. ప్రథమేష్టకావిధి 7. గర్భన్యాసవిధి 8. మూర్ధేష్టకావిధి 9. స్థూపికాకీలవిధి 10. శిలా-

దారుసంగ్రహవిధి 11. అంకురార్పణవిధి 12. జలాధివాసవిధి 13. ధాయాధివాసవిధి 14. నయనోన్మీలనవిధి 15. శయనాధివాసవిధి 16. ప్రతిష్ఠావిధి 17. మీనాదిమూర్తి ప్రతిష్ఠావిధి 18. పాదిగ్రహణవిధి 19. మంటపాదిప్రతిష్ఠ 20. బలిపీఠప్రతిష్ఠ 21. ప్రకారాదిప్రతిష్ఠ 22. గృహార్చాప్రతిష్ఠ అనబడు ఇరువదిరెండు ప్రధాన క్రియలను వాటికి అంగభూతములగు అనేకాంశములను నిరూపించినది. ఆ క్రియలస్వరూపము, పాంచరాత్రికులు వాటిని నిర్వహించుటకుప-యోగించు ప్రక్రియ, ఇచ్చట సంగ్రహముగ పరామర్శించబడు-చున్నవి.

### 3.4.1.1 భూపరీక్ష :

ముందు గ్రామనిర్మాణమును చేసి, ఆ గ్రామమున బ్రాహ్మ-స్థానమున దేవాలయమును నిర్మించవలెను. గ్రామ-దేవాలయము లను, నిర్మించుటకు ముందు, వాటిని నిర్మించదలచిన భూమి యోగ్య మైనదా? కాదా? అని పరీక్షించవలెను. దీనినే భూపరీక్ష అందురు. యాజమానుడు, ఆచార్యునితోను దైవజ్ఞునితోను, రథకారునితోను కలసి శుభసమయమున భూ పరీక్షను నిర్వహించవలెను. యోగ్యమైన భూమిని నిర్ణయించి, అందు గ్రామమును దేవాలయమును నిర్మించ వలెను.

### 3.4.1.1.1 స్థానద్వైవిధ్యము :

సిద్ధాసిద్ధభేదముతో స్థానములు రెండువిధములు. పర్వత మూల ప్రదేశమున, లేక శిఖరభాగమున, నదీతీరమున, నది సంగమ స్థానమున, సముద్రతీరమున, హ్రదతీర్థాదుల ప్రాంతమున, అరణ్య

మున, విశ్వకర్మచే నిర్మింపబడిన దేవాలయమున, దేవతలచే యథా విధిగ భగవత్ప్రతిష్ఠ జరిగినచో అది సిద్ధస్థానమనబడును.

అట్లుగాక, నగర గ్రామాదుల క్షేమముకొఱకు మనుష్యులచే నిర్మింపబడిన స్థానము అసిద్ధాయతనమనబడును.

3.4.1.1.2 భూవిభాగము :

భూమి : 1. సువర్ణ 2. భద్రక 3. పూర్ణ 4. ధూమ్ర అని నాలుగువిధములు.

1. సువర్ణ : సంపెంగ చందనము ఖర్జూరము, కదిమి, మరువము, గన్నేరు, పోక మొ॥ వృక్షములతోను, దర్భలతోను, రెల్లుగడ్డితోను, జలాశయములతోను, కమలములతోను, కలువలతోను కూడియుండి తూర్పుదిక్కునకు ఉత్తరదిక్కునకు నీరు ప్రవహించు లక్షణముగల భూమికి సువర్ణ అనిపేరు.

2. భద్రక : నదీతీరమునగాని, పుణ్యక్షేత్రముగ ప్రసిద్ధిచెంది క్షీరవృక్షములతోను, ఫల వృక్షములతోను, ఉద్యానవనములతోను, తోటలతోను, లతలతోను, పొదలతోను, యజ్ఞోపయోగి వృక్షములతోను దర్భలతోను, రెల్లుగడ్డితోను, పరిచేలతోను నిండి, లోపల జలముగల భూమికి భద్రక అనిపేరు.

3. పూర్ణ : ఉలవలు, పేము, అలచందలు, అరికెలు, చామలు మొ॥ ధాన్యవిశేషములతోకూడి, పర్వతప్రాంతమున లేదా పర్వతా-గ్రమున, స్వల్పముగా జలము లభించు భూమి పూర్ణ అనబడును.

4. ధూమ్ర : యవధాన్యములతోను, వెదురుపొదలతోను, జెముడు, విరిగి, కాకి, జిల్లేడు పొదలతోను కూడియుండి, ఇసుకతో నిండియున్నందువలన కఠినముగా నుండి, రొడులు, దేగలు, గడ్డలు

మొ॥ వస్తువులతోను పక్కలు తోడేలు మొ॥ జంతువులతోను నిండి-యుండు పవిటినేలను ధూమ్ర అని అందురు.

వీటిలో సుపద్మ కాంతిని, భద్రక సుఖమును, పరిపూర్ణపుష్టిని ధూమ్ర వినాశమును కలిగించును.

3.4.1.1.3 భూపరీక్ష : I

బారెడు పొడుగు, బారెడువెడల్పు, మోకాలు లోతు ఉండునట్లు నేలను త్రవ్వి, త్రవ్వగా వచ్చిన మట్టితో ఆ గుంటను పూడ్చవల-యును. పూడ్చిన తరువాత మట్టి మిగిలిపోయినచో అది ఉత్తమ భూమియని, సరిపోయినచో మధ్యమ భూమియని, సరిపోక తగ్గినచో అధమభూమియని తెలిసికొనవలెను. అధమభూమి ఏ నిర్మాణమునకును పనికిరాదు.

3.4.1.1.4 భూపరీక్ష : II

పరీక్షించదలచిన భూమిలో వరి, పెసర, యవ విత్తనములను చల్లి అవి మొలచుటనుబట్టి భూమి ఎటువంటిదో నిర్ణయించవలెను. మూడురాత్రులలో మొలకలు మొలచినచో ఆ భూమి ఉత్తమమైనదని గుర్తించవలయును. అయిదురాత్రులలో మొలచినచో అది మధ్యమ మని, ఏడు రాత్రులలో మొలచినను, అసలే మొలవకపోయినను అది అధమమైన భూమి యని తెలిసికొనవలయును. అధమభూమి దేవాలయనిర్మాణమునకు పనికిరాదు. కాని ఈ అధమభూమిపైన సహజముగ దర్భలు మోదుగలు మొలచినను, జింకలు సంచరించినను దానిని పరిగ్రహింపవచ్చును.

3.4.1.1.5 భూపరీక్ష : III

రేయటి నీరుంచి తెల్లగా నుండునది ఉత్తమభూమియనియు,

నీరు క్షారముగా నుండి పచ్చగా నుండునది మధ్యమభూమియనియు తెల్లటినీరుస్వల్పముగనుండి నీలవర్ణముగలది, అధమభూమియనియు తెలియవలెను.

3.4.1.1.6 యాజమానలక్షణము :

భూపరీక్ష సందర్భమున క్రియాపాదము యజమానలక్షణము అను ఆచార్య లక్షణములను వివరించుచున్నది.

శ్రద్ధావంతుడు, ఆస్తికుడు, భక్తుడు, ధనధాన్యసమృద్ధికలవాడు మహోత్సాహవంతుడు, నిర్మలుడు, సమర్థుడు, కృతజ్ఞుడు, లోభరహితుడు, సర్వగుణ సంపన్నుడగువాడు యజమానుడు కావచ్చును. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులలో ఎవరైనను పైగుణములు కలిగియున్నచో యజమానియై[3] దేవాలయనిర్మాణమును ప్రారంభించ వచ్చును.

యజమాని ఉత్తమలక్షణముగల ఆచార్యుని[4] ముందుగా వరించి

3. శ్రద్ధావానాస్తికో భక్తో ధనధాన్యసమృద్ధిమాన్।
మహోత్సాహః శుచిర్దక్షః కృతజ్ఞోలోభవర్జితః॥
బ్రాహ్మణః క్షత్రియోవైశ్యః శూద్రోవాప్యమలోమణః।
జానీహి యజమానం తం సర్వైః సముదితం గుణైః॥
పా.సం. III 1.15-17

4. పంచరాత్ర విదం శాస్త్రం సిద్ధాన్తేషు కృతశ్రమమ్।
భగవద్వంశజం శుద్ధమలోలు విమదాంభికమ్।
అపాపమృజమవ్యాధిమదృష్ట వరమాస్తికమ్।
తం భాగవత మాచార్యం ప్రథమంవరయేత్సుధీః॥
పా.సం. III 1.17-19

ఆయతద్వారాల. దేవాలయ నిర్మాణమును తలపెట్టవలెను. ఆదార్శ లక్షణములు రాబవు ప్రకరణమున విపులముగ చర్చించబడు-చున్నవి.

3.4.1.2-గ్రామనిర్మాణము :

వాస్తుశాస్త్ర లక్షణలక్షితములగు గ్రామాదులు, అందు నివసించు వారికి ధర్మార్థకామమోక్షరూపములగు చతుర్విధ పురుషార్థములను, సిద్ధింపజేయును. కనుక యోగ్య ప్రదేశమున యోగ్యలక్షణములుగల గ్రామాదులను నిర్మించుకొనవలెను. నివసించు జనులనుబట్టి, ఆయా ప్రాంతములకిట్లు ప్రత్యేక వ్యవహారమేర్పడెను.

1. బ్రాహ్మణులు నివసించు స్థానమునకు "గ్రామ"మనియు, "అగ్రహార"మనియు పేరు.

2. క్షత్రియుల నివాసమునకు "పురము", "నగర" మని పేరు.

3. వైశ్యుని నివాసస్థానమునకు "పత్తన"మని "మలికాకుల" మనిపేరు.[5]

ఆకారభేదమునుబట్టి గ్రామాదులు 1. దండకము 2. స్వస్తికము 3. ప్రస్తరము 4. ప్రకీర్ణకము 5. నంద్యావర్తకము 6. పతాకము

---

5. వసన్తి బ్రాహ్మణాయత్రస్థానే గ్రామః స ఉచ్యతే।
అగ్రహారశ్చ తస్యైవ నామధేయమితి స్మృతమ్॥
క్షత్రియాణాం తథావాసః పురం నగరమిత్యపి॥
వైశ్యానాం పత్తనం వాసో మలికాకులమిత్యపి॥
పా.సం. III 2.2.3

7. పద్మము 8. శ్రీప్రతిష్ఠితము అని ఎనిమిది విధములుగ పిలువ-బడుచున్నవి. ఇచట దండకాదుల లక్షణములను పరిశీలింతము.

3.4.1.2.1 దండకము :

మొదలు చివరలు సమానముగ నుండి దండమువలె సూటిగ వీథులు గలది దండక గ్రామమని చెప్పబడును.[6]

3.4.1.2.2 స్వస్తికము :

పూర్వాగ్రము, ఉత్తరాగ్రము రెండు రెండువీథులుగా నుండి దక్షిణాభిముఖముగా బయలుదేరిన వాడు పూర్వవీథిలోనికి చేరుటకు, పశ్చిమాభిముఖముగా బయలుదేరినవాడు దక్షిణవీథిలోనికి చేరుటకు ఉత్తరాభిముఖముగా బయలుదేరినవాడు పశ్చిమవీథిలోనికి వెళ్ళుటకు తూర్పుముఖముగా బయలుదేరినవాడు ఉత్తరవీథిలోనికి వెళ్ళుటకు మార్గములు కల్పించబడినచో స్వస్తిక గ్రామమనబడును. స్వస్తిక చిహ్నమువలె నుండుటవలన స్వస్తికముగా ప్రసిద్ధము.[7]

3.4.1.2.3 ప్రస్తరము :

రెండు, నాలుగు, అయిదు, ఆరు లేక ఏడు వీథులు, ఉత్తర ముఖముగా నుండి, మూడువీథులు, తూర్పుముఖముగా నున్న గ్రామమునకు ప్రస్తరమనిపేరు.[8]

6. పా.సం. III 2.5

7. పా. సం. 2.8.9

8. పా. సం. 2.10

3.4.1.2.4 ప్రకీర్ణకము :

తూర్పుదిక్కు, ఉత్తరదిక్కు మూడు మూడు వీధులతోకూడి-యున్నచో అది ప్రకీర్ణమగును.[9]

3.4.1.2.5 నంద్యావర్తము :

నాలుగు దిక్కులకు నిర్గమమార్గములు కలిగి పదమూడువీధులు ఒకదానిపై ఒకటి రాగా ఇరువదియైదు ప్రాఙ్ముఖములు కలది నంద్యావర్తనుగును.[10]

3.4.1.2.6 పతాకము :

పదునెనిమిది వీధులు ఒక్కటొక్కటిగా ఉత్తరముఖముగా అయిదు విభాగములుగా పెరుగగా తూర్పుకు చేరిన ఆరువీధులుగల గ్రామము పతాకమగును.[11]

3.4.1.2.7 పద్మము :

అయిదు ఉత్తరాభిముఖముగాను, ఏడుతూర్పుముఖముగానుగల ఇరువదిమూడు వీధులు గల గ్రామమును పద్మము అందురు.[12]

3.4.1.2.8 శ్రీప్రతిష్ఠితము :

తూర్పు ఉత్తరము అభిముఖముగా గల ఇరువది ఎనిమిది

---

9. పా.సం. 2.11

10. అందులోనే. III 2.12-13

11. అందులోనే. III 2.14

12. అందులోనే. III 2.15

వీధులు గలిగి తూర్పుముఖముగల ఎనిమిది వీధులతో కూడినది శ్రీ ప్రతిష్ఠితమవబడును.[13]

3.4.1.3 కర్షణవిధి :

దేవాలయనిర్మాణము కర్షణముతో ప్రారంభమగును. అందువలననే కర్షణాది ప్రతిష్ఠాంత కార్యకలాపమును "క్రియ"గా ఆగమ శాస్త్రములు ఉపదేశించుచున్నవి.

భూ పరీక్షచేసి యోగ్యమైన భూమిని నిర్ణయించుకొని యజమానుడు ఆచార్యాదులద్వారా కర్షణమును జరిపించవలెను. మంచి ముహూర్తమున కర్షణము జరుపవలసిన ప్రదేశమునకు యజమాని ఆచార్యునితో కలసి చేరి ప్రదక్షిణము చేసి—

"యక్షాః పిశాచా నాగాశ్చ యేఽత్ర తిష్ఠన్తి సర్వదా।
సర్వే ప్రయాన్తు తేఽన్యత్ర విష్ణోః స్థానం కరోమ్యహమ్॥"

అను మంత్రముతో ప్రార్థన చేయువలెను. తరువాత అస్త్రమంత్రముతో సంస్కరింపబడిన తెల్లని ఆవగింజలను అంతట చల్లి వాస్తుహోమమును, వాస్తుబలిని చేసి ఆ నేలను దున్నుటకారంభింతవలెను.

3.4.1.3.1 వృషభవర్ణ :

యజమానుడు బ్రాహ్మణుడైనచో తెల్లనిఎద్దులను, క్షత్రియుడైనచో ఎఱ్ఱని ఎద్దులను వైశ్యుడైనచో పచ్చని ఎద్దులను శూద్రుడైనచో నల్లని ఎద్దులను కర్షణమునందుపయోగించవలెను. నిర్దిష్టరూపముగల ఎద్దులు దొరకనిచో, కపిల-గౌరవర్ణములు గల ఎద్దులను ఎవరైనను

13. పా. సం.. III 2.1

ఉపయోగించవచ్చును. ఎద్దుల కొమ్ములను గిట్టలను ఇతర శరీరమును బాగుగా కడిగి బంగారు ఆభరణములతో అలంకరించి కర్షణమునకు-కుపయోగించవలెను.[14]

3.4.1.3.2 కర్షణసామగ్రి :

యజమాని బ్రాహ్మణుడైనచో నాగలి, కాడి, మోదుగకఱ్ఱతోను, క్షత్రియుడైనచో మఱ్ఱికఱ్ఱతోను వైశ్యుడు గాని, శూద్రుడు గాని అయినచో రావికఱ్ఱతోను చేయించవలెను. యజమాని ఏ వర్ణము వాడైనను నాగటికఱ్ఱుమాత్రము బంగారముతో చేయించినదై యుండవలయును. అన్ని వర్ణముల వారికిని పలుపుత్రాడు వెండితో గాని రాగితో గాని చేయించవలెను. బ్రాహ్మణాది వర్ణములకు వరుసగ దర్భలు, వెంటినారి, అవురుగడ్డి, రెల్లుగడ్డి మొ॥ వాటితో పగ్గములను తయారుచేయవలెను. నాగలి, కట్టుకొయ్య ఒకేజాతి కఱ్ఱతో చేయవలెను.[15]

3.4.1.3.3 కర్షణప్రక్రియ :

ఆచార్యుడు స్నానముచేసి నూతన వస్త్రాలంకారములనుధరించి ఉష్ణీషధారియై ఆచమనము చేసి ప్రాణాయామభూతశుద్ధులనొనర్చి బ్రాహ్మణానుజ్ఞను పొంది మంత్రజ్ఞులగు వైష్ణవులతో కలసి, వాసుదేవ పుణ్యాహవాచనము చేసి, మూలమంత్రమునుచ్చరించుచు, వృషభ స్కంధములపై కాడినికట్టి, కాడితో నాగలినిబంధించి భేరీపటహశంఖాది వాద్యఘోష పురస్సరముగా శాకునసూక్తాది వేదఘోషపురస్సరముగ సుముహూర్తమున, శుభలగ్నమున హృదయమున నారాయణ

---

14. పా.సం. III 3.5-7
15. అందులోనే. III 3.8-10

ధ్యానము చేయుచు పాలాశాది దండమును ములుగఱ్ఱగా ధరించి "హుంఫట్" అనుచు తూర్పుదిక్కుగా కర్షణమును మొదటిసారి ప్రారంభించవలెను. తరువాత రెండవసారి పురుషసూక్తమును పఠించుచును, మూడవమారు విష్ణుసూక్తమును పఠించుచును, నాల్గవ మారు విష్ణుగాయత్రీ పఠనముతోను, అయిదవ మారు నారాయణానువాకమును పఠించుచును, అరవమారు పంచోపనిషన్మంత్రములతోను, ఏడవమారు భూ సూక్తముతోను ప్రాదక్షిణ్యక్రమముతోను దక్షిణోత్తరముగా కర్షణమొనర్పవలెను.[16]

3.4.1.3.4 నిమిత్తపరీక్ష : ।

ఇట్లు కర్షణము చేసిన పిమ్మట నిమిత్తములను పరీక్షింపవలయును.

1. కర్షణమువలన ఆచార్యునకు మనస్తృప్తి కలిగిన నిర్మించబోవు మందిరమునకు, యజమానికిని క్షేమము కలుగును. ఆచార్యుడు తృప్తిగా లేనిచో దుఃఖము కల్గును.

2. కర్షణము జరుగుచున్నపుడు ఎద్దులు పడుకొన్నను వలుపు త్రాడు తెగిపోయినను ఎద్దులు అటు ఇటు విపరీతముగ తిరిగినను ఇంకేమైన దుశ్శకునములు కనిపించినను వెంటనే శాంతి నాచరించ వలయును.

3. వలుపుత్రాడు మధ్యభాగమునకుతెగిపోయినచో యజమాని మరణించును. మూడవభాగమందు తెగినచో రాజ్యక్షోభముకలుగును. నాల్గవభాగమందు తెగినచో ఆచార్యునకు వినాశము కల్గును.

16. పా.సం. III 3.17-21

ఇటువంటి దోషముల శాంతికొరకు పంచోపనిషన్మంత్రములతో ఆజ్యముతో నూరుసార్లు హోమము చేయవలెను. హోమాంతమున, భోజన దక్షిణాదికములతో ఆచార్య యజమానులు బ్రాహ్మణులను సంతోషపరచవలెను.[17]

3.4.1.3.5 నిమిత్త పరీక్ష : II

కర్షణానంతరము ఆ భూమిని సమముగా చేసి, శాలిముద్గయవ బీజములనుచల్లి పాదులనుచేసి, కాలువలతో నీటినిపారించి, మొక్కలు బాగుగా పెరుగువరకు ప్రతిరోజు అవసరమైన నీటిని పెట్టి పోషించి, పంటను కోసి మిగిలిన మొక్కలను గోవులకు మేపవలెను.

ఆ ప్రదేశమున పంట పుష్కలముగా పండినచో అచట నిర్మింపబడు దేవాలయము చాలాకాలము వైభవముతో నుండగలదు. తక్కువ పంట పండినచో అచట భగవత్సాన్నిధ్యము కొద్దికాలమే ఉండగలదు. అసలు పంట పండకపోయినచో ఆ మందిరము, ధన ధాన్యములు, వైభవము లేనిదగును.

3.4.1.4 బాలాలయవిధి :

సంకల్పించిన దేవాలయనిర్మాణము నిర్విఘ్నముగ పరిసమాప్తి నొందుటకు ఆ ఆలయనిర్మాణ విషయమున తీసికొనవలసిన జాగ్రత్తలను ముందుగనే చర్చించుటకు నమూనావంటిది బాలాలయము. అందువలననే నిర్మింపబోవు దేవాలయ ప్రతికృతిగానే బాలాలయ నిర్మాణము చేయవలెనని చెప్పుదురు. దీనిని చాలా తక్కువ ప్రమాణములో కర్షణానంతరము తయారుచేయుదురు.

17. పా.సం. III 3. 22.26

3.4.1.4.1 ప్రయోజనము :

గ్రామ నిర్మాణమును గాని దేవాలయ నిర్మాణమును గాని ప్రారంభించిన తరువాత, ఆ కార్యమునకు విఘ్నమును కల్గించు, దైత్య, యక్ష, రాక్షస, దానవులకు శాంతిని కల్గించుటకు, బాలాలయ-మును నిర్మించి, అందు బాలబింబమును ప్రతిష్ఠించి, నిత్యము అర్చన చేయవలయును. భగవత్సాన్నిధ్యముచే భగవదారాధనముచే నిర్మాణమునకు విఘ్నమును కల్గించు దైత్యాదులు శాంతినొంది నిర్మాణ కార్యము సఫలమగును.[18]

ప్రధాన దేవాలయ ప్రాకారమునందు ఆలయమున కనుగుణ-ముగ, తూర్పు ఈశాన్యముల మధ్యగాని, ఉత్తర ఈశాన్యముల మధ్యగాని లేదా తూర్పు ఆగ్నేయముల మధ్యగాని, దక్షిణ ఆగ్నేయ ముల మధ్యగాని లేదా దక్షిణ నిరృతుల మధ్యగాని, పశ్చిమ నిరృతుల మధ్యగాని, పశ్చిమ వాయవ్యముల మధ్యగాని లేక వాయువ్యోత్తరముల మధ్యగాని యథావకాశముగ ఏడు-అయిదు-మూడు హస్తముల పరిమాణముతో బాలాలయమును నిర్మింపవల-యును. మూలమందిరద్వారము, ఏ దిక్కున నుండునో బాలా-లయమునకున్నూ అదేదిక్కున ద్వారమును ఏర్పాటు చేయ-వలయును.[19]

3.4.1.4.2 బింబమానము :

బాలబింబమును శంఖ చక్ర గదా పద్మములతో చతుర్భుజము లతో శిలాదాదులోహములలో ఏదో ఒక ద్రవ్యముతో చేయవలెను.

---

18. పా. సం.. III 4.1-3
19. అందులోనే. III 4.4-7

బింబ పరిమాణము అయిదు అంగుళములపైన అరపై మూడంగుళ-
ములలోపు ఉన్నచో యజమానికి సుఖము కల్గును.[20]

మూలబింబము మత్స్యకూర్మాద్యవతారములకు సంబంధించిన-
దైనపుడు బాలాలయబింబముకూడ అదే అవతారమూర్తిగా నుండ-
వలెను. మూలాలయబింబము విశ్వమూర్తి అయినచో బాలాలయ
బింబము చతుర్భుజమూర్తి కావలయును. మూలబింబము యానా-
రూఢమైయున్నపుడు బాలబింబము యానారూఢముగానో లేదా
స్థానకముగానో ఉండవలయును.

బాలాలయనిర్మాణమైనతరువాత బాలబింబమునకు అంకురార్పణ
పూర్వకముగా జలాధివాసము, యాగమండపమునందే శయనాధి-
వాసము చేయవలయును. బాలాలయ మధ్యభాగముననో లేక దివ్య
భాగముననో హస్తమాత్ర నమున్నతమై మేఖలాత్రయయుతమైన
వేదికను నిర్మించి అందు ప్రభాతమున సుముహూర్తమున మూల-
మంత్రోద్ధారణపూర్వకముగా బాలబింబమును ప్రతిష్ఠించిన పిమ్మట

"పూజాంగృహీష్వ భగవన్। అస్మింస్త్వం బాలసద్మని।
శమయన్ మూలధిష్ణ్యస్య విమ్నకృద్దైత్యనంతతిమ్॥"[21]

అని భగవానుని ప్రార్థించి, యథావిధిగ పూజించవలెను. ఆ
తరువాత ద్వారమునందు చండప్రచండక్షేత్రపాల, ఖగేశ్వరులను,
ఆయా దిక్కులయందు దిక్పాలకులను, ఈశాన్యమున విష్వక్సేనుని,
నైరృతియందు గణేశుని, అశరీరగతులనుగా,హస్తమాత్రపరిమాణము
గల, మేఖలాత్రయముతో కూడియున్న, వృత్తముగా లేదా చతుర-

---

20. పా.సం. III 4.8-9

21. అందులోనే. III 4.16

శ్రముగానున్న స్థండిలమున పూజింపవలయును. కుముదాదిగణములను మహాపీఠమున అర్పింపవలయును.

ఈ విధముగ ప్రతిష్ఠింపబడిన బాలబింబమునకు ధ్వజారోహణ పూర్వకము పుష్పయాగావసానికమైన మహోత్సవమునుగాని, లేదా ఏకాహోత్సవమునుగాని జరిపింపవలయును. బాలబింబము లోహ-నిర్మితమైనచో ఆ బింబముతోనే నిత్యోత్సవమంతయు చేయవలయును ఉత్సవార్థము వేరు బింబములేనపుడు బాలబింబముతోనే ఉత్సవమును జరిపింపవలెను. నిత్యనైమిత్తిక కామ్యకర్మలన్నియు బాలాలయమునందే జరిపింపవచ్చును. బాలబింబ ప్రతిష్ఠయందు రత్నాదిన్యాసము చక్షుర్మోచనము నిషిద్ధము.[22]

3.4.1.4.3 ఆలయభేదములు :

ఆలయములు, ఉత్తమ-మధ్యమ-జఘన్య-హేయ భేదములతో నాలుగువిధములు. శిలలతో నిర్మించిన ఆలయము ఉత్తమము. ఇటుకలతో కట్టినది మధ్యమము. దారునిర్మితాలయము జఘన్యము. మట్టితో కట్టబడిన ఆలయము హేయము. ఇట్లు నిర్మాణమున ఉప-యోగించు ద్రవ్యములనుబట్టి ఆలయభేదమేర్పడినది.[23]

3.4.1.4.4 సంచితాసంచితాలయములు :

1. ఏ దేవాలయము స్థూపివరకు ఒక ద్రవ్యముతోను, ఆపైన ద్రవ్యాంతరముతోను కట్టబడునో అది సంచితాలయము.

---

22. న కుర్యాత్తత్ర విన్యాసం చక్షుర్మోచనం తథా।
పా. సం. III 4.24

23. పా.సం III 4.25-28

2. ఏ ఆలయము రెండు ద్రవ్యముల సమ్మిశ్రణముతో కట్టబడునో అది అపంచితాలయమనబడును.

3. ఏ ఆలయము మట్టితోను, కొయ్యలతోను కట్టబడునో అది ఉపపంచితాలయము.

వీటిలో పంచితాలయము ఉత్తమమైనది. అపంచితాలయము, మధ్యమము, ఉపపంచితాలయము, అధమము.[24]

3.4.1.4.5 ఆలయాంగములు :

ఆలయమునకు పదునెనిమిది అంగములు కలవు. 1. ఉపానము 2. జగతి 3. కుముదవట్టిక 4. కంఠవట్టిక 5. చరణము 6. తలము 7. కర్ణవట్టిక 8. మహతీవట్టిక 9 వాజనము 10. వేదిక 11. చరణము 12. ఉత్తరవేదిక 13. హంసమాల 14. కపోతము 15. ప్రతి 16. ప్రతివేదిక 17. కంఠము 18. శిఖరము అను ఈ పదునెనిమిది అంగములు భూమినుండి శిఖరమువరకు గల దేవాలయస్వరూపమునందు అమరియున్నవి.[25]

3.4.1.5 శంకుస్థాపనవిధి :

నిర్మింపబోవు దేవాలయముయొక్క దిగ్విభాగము, ద్వారవిభాగము చేసిన పిమ్మట శంకుస్థాపనము చేయవలెను. శంకువు హస్తమాత్రము లేదా ద్వాదశాంగుళమాత్రము దీర్ఘమై అంగుష్ఠమాత్రము చుట్టుకొలతగలదై యుండును. ఇది మంగళకరమైన క్షీరవృక్షపు కొయ్యతో తయారుచేయబడును. ఆలయనిర్మాణమునకై నిర్ణయించిన

---

24. పా.సం. III 4.27-28

25. అందులోనే. III 4.43-44

భూమియందు మధ్యభాగమున ఆచార్యుడు మూలమంత్రమును పఠించుచు శంకువును స్థాపించవలయును.[26]

శంకుస్థాపనము చేసిన తరువాత శంకువుచుట్టు రెట్టింపు చుట్టు కొలతతో ఒకమండలమును గీయవలెను. ఆ మండలమునందు పూర్వాపరాహ్ణములయందు పడు ఛాయను గుర్తించి తూర్పు పడమరలలో రెండు బిందువులనుంచవలెను. వాటినాధారముగా చేసికొని తూర్పు పడమరలయందు సూత్రమునుబట్టి రేఖను గీయవలెను. ఆ బిందు-ద్వయమునకు మధ్యభాగము తీసికొని తూర్పు దక్షిణములకు సూత్ర-మును పట్టి అట్లే దేవాలయపరిధిని నిర్ణయించుకొని మూడు గాని అయిదుగాని ఏడుగాని హస్తముల పొడుగు ఉండునట్లు లేక అంత కంటె ఎక్కువగానైనను చతురశ్రముగా స్థలమును నిర్ణయించి అష్ట-దిక్కులయందు శంకుస్థాపనము చేయవలెను. శంకుస్థాపనకాలమున శుభనిమిత్తములేర్పడినచో కార్యసిద్ధి కలుగుననియు అశుభనిమిత్తము లెదురైనచో కార్యహాని కలుగుననియు తెలిసికొనవలయును. అశుభ నిమిత్తదోష పరిహారమునకు శాంతి నొనర్పవలయును.[27]

3.4.1.6 ప్రథమేష్టకావిధి :

బింబములు, స్థిత-ఆసన-శయన-యాన-విశ్వరూప భేదములతో అయిదువిధములు. ఈ బింబములలో ఏ బింబమును ప్రతిష్ఠించుటకు ఆలయమును నిర్మించవలయునో నిర్ణయించుకొని, చతురశ్ర-వృత్త-వృత్తాయత-చతురశ్రాయత ప్రాసాదములలో బింబమునకు తగిన దానిని నిర్మించుటకు సంకల్పించవలయును.[28] యజమానుడు భక్తి

26. పా. సం. III 5.2
27. పా. సం. III 5.3 9
28. అందులోనే. III·5.10-13

కాముదైనచో రెండుబారలు గాని, దానికి కొన్ని రెట్లుగాని ఉండు-వచ్చును, మోక్షార్థియైనచో ఒకబార నుండి పది బారలవరకు యథాభి-మతముగ పైభవమునమపరించి వచ్చెడు అంతస్థులవరకు లెక్క-వేసి, ఆలయముపై నిర్మించు విమానమును కూడ లెక్కించి ప్రథమేష్టకను ప్రారంభించవలెను.[29]

3.4.1.6.1 ఇష్టకాభేదము :

ఇష్టక అనగా ఇటుక. ఇది 1. శైలజము 2. కాష్ఠజము 3. మృణ్మయము అని మూడు విధములుగా నుండును. శిలలతో తయారుచేసిన ఇటుకలు శైలజేష్టకలు. కాష్ఠములతో తయారు చేయబడిన ఇటుకలు కాష్ఠేష్టకలు. మట్టితో తయారైన ఇటుకలు మృణ్మయేష్టకలు.[30]

విమానమును శిలలతో నిర్మించదలచినచో శిలేష్టకలను కాష్ఠములతో నిర్మించదలచినచో కాష్ఠేష్టకలను, పక్వేష్టకలతో కట్టదలచినచో సుపక్వేష్టకలను ఆమేష్టకలతోనైనచో ఆమేష్టకలను శైల-ఇష్టకామయమైనను, శైల-కాష్ఠమయమైనను శిలేష్టకలను, మృణ్మయేష్టకా కాష్ఠేష్టకామయమైనచో మృణ్మయేష్టకలను ప్రథమేష్టకలుగా ఉపయోగించవలెను.[31]

ప్రతిమానిర్మాణ సందర్భమునందువలె ఇష్టకానిర్మాణసందర్భమునందును శిలాదార్వాదుల లింగభేదమును గమనించి పరీక్షించవలెను. పుంలింగశిలలతో పాదాది స్థూపాంతము, స్త్రీ శిలతో ప్రథమేష్టకను, నపుంసక శిలతో మూర్ధేష్టకను తయారుచేయవలెను. అట్లగాక శిల-

29. పా.సం. III 5,13-14
30. ఇష్టకాస్త్రివిధాః ప్రోక్తాః శిలాకాష్ఠజ మృణ్మయాః
    పా.సం. III 5.16
31. అందులోనే. III 5. 17-19

శీఘ్రముగా జరిగినచో యజమానాదులకేగాక రాజుకు రాజ్యమునకు కూడ వినాశము సంభవించును.[32]

### 3.4.1.8.2 మృన్మయేష్టకావిధి :

మృన్మయేష్టకలను తయారుచేయుటకు ముందు రథకారుడు నిర్దేశించిన ప్రదేశమునకు వెళ్ళి, మూలమంత్రమును పఠించుచు ఆజ్యముతో నూటఎనిమిది ఆహుతులను వేసి పురుషసూక్తమును పఠించుచు, చరువుతో మూలమంత్రముతో, సమిధలతోను విష్ణుపారిషదులకు చరువుతోను క్షేత్రపాలునకు భూతములకు వాస్తునాథునకు దేవతలకు ఋషులకు స్వాహాంతముగ నామమంత్రము నుచ్చరించుచు ఆహుతులను వేయవలెను. వ్యాహృతిహోమమును చేసి పూర్ణాహుతి వేయవలెను. తూర్పునుండి అన్ని దిక్కులలోను పలుపుతో బలిని వేయవలెను అటు తరువాత కులాలుడు ప్రాఙ్ముఖుడై మృన్మయేష్టకలను తయారు చేయవలెను.[33]

మట్టి ఇటుకలలో, బేసిసంఖ్యలో నిలువుగా రేఖలుగలవి పుంలింగేష్టకలు. సరిసంఖ్యలో అడ్డముగా రేఖలుగలవి స్త్రీష్టకలు. అసలు రేఖలు లేకపోయినను ప్రక్కలయందు వంకరటింకర రేఖలున్నను నపుంసకేష్టకలుగా తెలియవలెను. ప్రాసాదనిర్మాణమున పుంలింగేష్టకలను, పీఠాదినిర్మాణమున స్త్రీలింగేష్టకలను ప్రాసాదగర్భపాత్రన్యాసమున నపుంసకేష్టలను ఉపయోగింపవలయును.[34]

---

32. పా.సం. III 5. 21-22
33. పా. సం., III 5.24-31
34. అంతలోనే. III 5.32-35

### 3.4.1.8.3 ఇష్టకామానము :

హస్తమానముగల ఇటుకలు ఉత్తమమైనవి. హస్తమాన-మనగా 24 అంగుళములు. పదునెనిమిది అంగుళములుగల ఇటుకలు మధ్యమమైనవి. పదహారు అంగుళములుగల ఇటుకలు అధమమైనవి. పొడవులో సగము వెడల్పు, వెడల్పులో సగము మందము ఉండ-వలెను. పొడుగు వెడల్పు సమానముగాగలవి ఆచ్ఛాదనేష్టకలు. దేవాలయనిర్మాణమున నాలుగు ప్రథమేష్టకలను, మనుష్యావాసమున అయిదు ప్రథమేష్టకలను ఉంచవలెను.[35]

### 3.4.1.8.4 ఇష్టకాన్యాసప్రక్రియ :

ఆచార్యుడు ప్రథమేష్టకాన్యాసముకొరకు సిద్ధము చేయబడిన మండపమునందుగాని, పందిరియందుగాని వేదికనొకదానిని కల్పించ వలయును. మృత్సంగ్రహణాంకురార్పణములను చేసి, వేదికపైన నూతనవస్త్రముతో పొరలు పొరలుగా భార చతుష్టయమితమగు శాలి ధాన్యమును, దానిపైన అందులో సగము తిలలను పోసి వస్త్రముతో నాచ్ఛాదించి తొమ్మిది కుంభములను ఉంచి ఈ వేదికకు ఉత్తర-భాగమున పూర్వముఖరలె ధాన్యపీఠిని సిద్ధముచేసి ఇష్టకల అధివాసము కొరకు దర్భలను పరచి పుణ్యాహోదకముతో ప్రోక్షించి, తొమ్మిది కలశములను ధాన్యపీఠమునందు స్థాపించి, నాలుగు స్త్రీలింగేష్టకలను తీసికొని వాటియందు వాసుదేవాదిమూర్తులను ఆవాహన చేసి అర్చించి ఆ పీఠముపై స్థాపించవలెను. "పయోవ్రత" సామతో పాలతోను "మధువాతా" అను మంత్రముతో బెల్లముతోను "యాఃఫలినీ" అను మంత్రముతో నారికేళోదకముతోను, "హిరణ్యగర్భ"అనుమంత్రముతో

35. పా.సం. III 5. 36 37

లోహోదకముతోను "దధిక్రావ్ణ" అను మంత్రముతో పెరుగుతోను పంచవారుణిక మంత్రములతో పంచగవ్యముతోను "గంధద్వారాం" అను మంత్రముతో, గంధ జలముతోను, "మధువాతా" అను మంత్రముతో తేనెతోను, "ఘృతస్నాత" అను సామతో ఘృతముతోను అభిషేకించి ఆ ఇటుకలకు వస్త్రయుగ్మమును చుట్టి పుణ్యాహము నొనర్చి శయనాధివాసమొనర్చి కుండమునందుగాని స్థండిలమునందుగాని సమిదాజ్య చరుపులతో హోమము చేసి సంపాతాజ్యములో ఇటుకలను స్పృశించవలయును. తరువాత ఆచార్యుడు యజమానితో కూడ ప్రతిసరబంధమొనర్చుకొని అప్పుడనే స్వప్నము కొరకు దర్భశయ్యపై శయనించవలెను. ఆ రాత్రి సుస్వప్నము కల్గిన శుభఫలమనియు, దుస్స్వప్నము కలిగిన దుష్ఫలమనియు తెలియవలెను. తెల్లవారిన తరువాత ఋత్విక్కులతోకూడ ఇష్టకలను తీసికొని ప్రదక్షిణముగ ద్వారదేశము యొక్క పాదమూలమునందు, వేదవాద్యఘోషపురస్సరముగ ప్రథమేష్టకాన్యాస మొనర్పవలెను. ప్రధానాలయమున మూలమంత్రముతోను, లక్ష్మ్యాలయమున శ్రీ సూక్తముతోను ఇష్టకాన్యాసము చేయవలెను. ఉపానక్ విషమము కాకుండునట్లు, దక్షిణ పశ్చిమములకు మూలము, పూర్వోత్తరములకు అగ్రభాగము ఉండునట్లు ఇష్టకాన్యాసము చేయవలయును.[38]

### 3.4.1.7 గర్భన్యాసవిధి :

ప్రథమేష్టకాన్యాసమైన తరువాత, సమస్త శ్రేష్ఠ వస్తు సమన్వితమగు గర్భపాత్రము, నిర్మాణములో నున్న దేవాలయ గర్భాలయ భిత్తియందుంచుటచే గర్భన్యాసమని పేరు. ఈ పాత్రముండుట వలననే దానికి గర్భాలయమను పేరు ఏర్పడెను.

---

38. పా.సం. III 5.44.74

3.4.1.7.1 గర్భన్యాసకాలము :

ఆచార్యుడు మంచినక్షత్రముగల శుభముహూర్తమునందు శంఖ భేర్యాది ఘోషములతోగూడ రాత్రివేళయందు మాత్రమే గర్భపాత్ర న్యాసము చేయవలెను.[37]

3.4.1.7.2 గర్భన్యాసస్థానము :

నిర్మింప తలపెట్టిన దేవాలయమునందలి గర్భగృహమున అంతర్ముఖమైన ద్వారముయొక్క దక్షిణపార్శ్వమును మూడుభాగములుగా చేసి రెండు భాగములను వదిలి ద్వారసమీపమున నున్న మూడవ భాగమునందు గర్భన్యాసమును చేయవలెను. దేవతలు యజమానులైనచో పట్టికయందు, బ్రాహ్మణుడు యజమాని అయినచో పట్టిక అడుగుభాగమున, క్షత్రియుడు యజమాని అయినచో కుముదమునందు, వైశ్యుడు యజమాని అయినచో కుముదమునకు అడుగున, శూద్రుడు యజమాని అయినచో, జగతియందు గర్భన్యాసము చేయవలెను.[38]

3.4.1.7.3 గర్భపాత్రము :

గర్భపాత్రము ; బంగారముతోగాని, వెండితోగాని, రాగితోగాని, ఇనుముతోగాని, అట్లు కుదరనిచో దారువుతోగాని తయారు చేయవలయును. అది పదహారంగుళముల పొడుగు, పన్నెండు లేక ఎనిమిది లేక నాలుగు అంగుళముల వెడల్పు, అందులో సగము ఎత్తు కలిగి, నాలుగు కోళ్ళతో గాని, మూడు కోళ్ళతో గాని మూత కలిగి వృత్తముగా గాని, చతురశ్రముగాగాని ఉండవలయును. పాత్ర

---

37. పా.సం. III 6.17

38. అందులోనే. III 6.20-21

మధ్యభాగమున పదహారు గాని, తొమ్మిది గాని గర్తములుండ-వలయును.

3.4.1.7.4 గర్భన్యాసప్రక్రియ :

వెనుకటివలె వేదికపై ధాన్యపీఠిని పరికల్పించి వస్త్ర రత్న లోహ కూర్చంతోకూడిన మహాకుంభమును, దానిచుట్టు అష్టకుంభములను స్థాపించి, గంధోదకముతో నింపి, మధ్యకుంభమున, శంఖచక్రగదా ఖడ్గశార్ఙ్గముఖలముల సౌవర్ణ ప్రతికృతులను నిక్షేపించి, భూమిని ఆవాహనము చేసి అర్చించవలెను. ఎనిమిది కుంభములయందు ఇంద్రాద్యష్టదిక్పాలకులను అర్చించి, దశమృత్తికలను, సప్త-ధాతువులను, నవరత్నములను, నవధాన్యములను, నవలోహము-లను ఆ కుంభముల యందుంచవలెను.

గర్భ పాత్రయందలి 16 గర్తములయందు సువర్ణాదిద్రవ్యము లను నిక్షేపించవలెను. తొమ్మిది గర్తములున్నచో, సముద్రపుమట్టిని ముందువేసి, తరువాత ప్రాచీగర్తమున పర్వతమృదాదులను, దక్షిణ గర్తమున తీర్థమృదాదులను, పశ్చిమగర్తమున నదీమృదాదులను, ఉత్తరగర్తమున హ్రదమృదాదులను, ఆగ్నేయగర్తమున కుశీరా-శయ మృదాదులను, నైఋత గర్తమున వల్మీక మృదాదులను, వాయవ్యగర్తమున హలమృత్తికాదులను, ఈశాన్యగర్తమున దంతి దంత మృత్తికాదులను బ్రహ్మస్థానమున వృషవిషాణాగ్రమృత్తికాదు లను నిక్షేపించవలెను.

తరువాత కుండమునందుగాని స్థండిలమునందుగాని ఇంద్రాది లోకపాలురకు సమిదాజ్యములతో హోమమొనర్చి సుముహూర్తమున నిర్దిష్టస్థానమున గర్భన్యాసమొనర్పవలెను. గర్భన్యాసమును జరుప

తుండ గ్రామము గాని ఆలయము గాని నిర్మింపరాదు. అట్లు నిర్మించినచో త్వరలో నశించిపోవును.[39]

### 3.4.1.8 మూర్ధేష్టకావిధి :

దేవాలయనిర్మాణము జరుగుచున్నపుడు మూర్ధభాగమున ఇష్టకలనుంచుటకే మూర్ధేష్టకాన్యాసమని పేరు. ఈ క్రియ దాదాపు ప్రథమేష్టకావిధివలెనే ఉండును. అధివాసమండపము అందలి వేది. ధాన్యపీఠి మొదలగు వాటిని ప్రథమేష్టకావిధియందువలెనే చేయవలెను. ఇందు నవకలశ స్నపనము, పంచవింశతి కలశస్నపనము విశేషము. మూర్ధేష్టకాన్యాసమున నాలుగు నపుంసకేష్టకలను పరిగ్రహించవలెను. వెనుకటివలెనే పుణ్యాహాదులను నిర్వహించి శయనాధివాసమును అధికారహోమమును శాంతిహోమమును చేయవలెను. సంపాతాజ్యముతో ఇష్టకలను స్పృశించి ప్రతిసరబంధము చేయవలెను. తరువాత పంచవింశతి కలశస్నపనమొనర్పవలెను.[40]

ఆచార్యుడు ఉపవాసముండి దర్భశయనముపై భగవంతుని ధ్యానించుచు శయనించవలెను. మరునాటి ఉదయమున మూలమంత్రమునుచ్చరించుచు పంచవింశతి కలశములతోను, మహాకుంభస్థతోయముతోను స్నపనమొనర్చి, అర్చించి, నూతనవస్త్రములు చుట్టి, వేదవాద్యఘోషములతో ఋత్విజులద్వారా ఇష్టకలను విమానోపరితలమునకు చేర్పవలెను. ఆచార్యుడు నారాయణ ధ్యానపూర్వక-

---

39. పా.సం. III 8.43-46

40. అందులోనే. III 9. 4-10

ముగ పూర్వాది దిక్ క్రమమున ప్రణవమునుచ్చరించుచు మూర్ధేష్టకాస్థాపనము చేయవలెను.[41]

3.4.1.9 స్తూపికాకీలవిధి :

స్తూపికాకీలమును బంగారముతోగాని, వెండితోగాని, రాగితోగాని చేయించవలయును. లేదా వంపులు ముడులులేని కొయ్యతోనైనను చేయించవచ్చును. స్తూపికాకీలముయొక్క పరిమాణము ఊర్ధ్వభూమ్యంఘ్రి ప్రమాణ విస్తారాయామయుతముగా ఉండవలయును. అగ్రభాగము అంగుళీప్రమాణము లేదా నిమ్న కంఠతుల్యప్రమాణము లేదా అధ్యర్థ ప్రమాణము లేదా ద్విగుణప్రమాణము గలదై యుండి వృత్తముగా గాని, చతురశ్రముగా గాని పంచశ్రముగా గాని ఉండవలయును. వృత్తాయతముగ లేదా చతురశ్రాయతముగా నున్న విమానమునకు స్తూపికాకీలములు సరిసంఖ్యలో ఉండి, ఇతర విధములైన విమానములకు బేసిసంఖ్యలో ఉండవలయును. సరి సంఖ్య అయినచో ఇరువది, బేసి సంఖ్య అయినచో పందొమ్మిదిని మించియుండరాదు. చతురశ్ర - షడశ్ర అష్టాశ్ర వృత్తరూప దేవాలయములకు స్తూపికాకీల మీవిధముగా నుండును.[42]

ఆచార్యుడిట్లు కీలకములను సిద్ధము చేయించి మూర్ధేష్టకావిధి యందువలె అధివాస-స్నపనాదివిధులతో కీలకములను సంస్కరించి విమానాగ్రభాగమునకు చేర్పించి, అక్కడ పుణ్యాహవాచనము చేసి స్తూపికార్థము సిద్ధము చేయబడిన గర్తమునందు నవరత్నములను, ధాతులోహ బీజములను యథాశాస్త్రముగ నిక్షేపించి నవవస్త్రోత్తరీయ పంచాంగభూషణాది భూషితుడై తూర్పుదిక్కునకు అభిముఖుడుగా

41. పా. సం. III 9. 22-28

42. అందులోనే. III 9.27-30

ఉన్నవాడై శిలాసంగ్రహణకర్త చేయుచు శిలయును గర్తము-నందు స్థాపించి తిన్నగా ఉండునట్లు పరీక్షించి సున్నముతో స్థాపిత గర్తమును గట్టిగా బిగించవలెను.[43]

3.4.1.10 శిలాదారు సంగ్రహవిధి :

దేవాలయనిర్మాణమునందు విభిన్నమైన శిలలను ఉపయోగింతురు. బింబ నిర్మాణమునకు పుంశిలను, పీఠనిర్మాణమునకు స్త్రీ శిలను, రత్నన్యాసమునకు నపుంసక శిలను ఉపయోగించవలెను. అట్లే దేవీ బింబములను స్త్రీ శిలతోను, వాటి పీఠము పుంశిలతోను, రత్నన్యాసమును నపుంసకశిలతోను చేయవలయును.

3.4.1.10.1 శిలాభేదము :

శిలలు ; సిత-పాటల-పీత-కృష్ణభేదముతో నాలుగువిధములుగా చెప్పబడును. నాలుగువర్ణముల వారు యజమానులుగా దేవాలయ నిర్మాణము చేయునపుడు క్రమముగ ఈ నాలుగు శిలలను ప్రతిమా నిర్మాణమున ఉపయోగించవలయును. ఇంకొకపక్షమున బ్రాహ్మణుడు యజమానిగా ఉన్నచో పై నాలుగు శిలలను, క్షత్రియుడు యజమాని అయినచో చివరి మూడు శిలలను, వైశ్యుడు చివరి రెండు శిలలను, శూద్రుడు కృష్ణశిలను మాత్రము ఉపయోగింపవలయును.[44]

3.4.1.10.2 గర్భదోషపరీక్ష :

గర్భదోషముగల శిలలు పరిహరణీయములు. గర్భము అనగా శిలలోపలి భాగము డొల్లగా నుండుట. దీనిని గుర్తించుటకు గిడ-

43. పా. సం. III 9.11-20

44. అందులోనే. III 11. 6.8

వెన్నను, మేకపాల్కు చూర్ణమును గురివిందగింజ చూర్ణమును ఆవు పాలతో మిశ్రమము చేసి శిలకు పట్టుగా పూయవలయును. అట్లు పూసిన శిలపై చారలు మండలములు మధులు కనిపించినను లోటుగా ధ్వని వినిపించినను చెప్పతిప్పర్శ లభించినను ఆ శిలయందు గర్భ-మున్నట్లు తెలిసికొనవలెను.

పాటల మండలములు కనిపించిన శిలలోపల పాటల పాంసువు ఉన్నట్లును, శ్వేత పంకజ చిహ్నములు కనిపించిన శ్వేతపాంసువు-ఉన్నట్లును తెలిసికొనవలెను. కపిలవర్ణముతోగాని సున్నగా గాని, రక్తపీత వర్ణముగాని కనిపించినచో శిలాగర్భమునందు కాకేలున్నట్లు గ్రహించవలెను. పావురపు రంగువంటి రంగు కనిపించినచో బల్లియు ఎరుపు రంగు కనిపించినచో ఎఱ్ఱని కప్పయు, తెలుపురంగు కనిపించి-నచో తెల్లని కప్పయు, తెలుపు బంగారు రంగుల మిశ్రమవర్ణమునచో చిన్నపిట్టయు, ఇనుపరంగు కనిపించినచో ఉడుమును, గుడ వర్ణమున్నచో రాయియు, మధువర్ణము కనిపించిన రాతి మిణుగురు పురుగు, సారంగపక్షి వర్ణమున్నచో తేలును, ఖడ్గమృగవర్ణమున్నచో నీడుమ, నీలవర్ణము కనిపించినచో మిడుతయు, రూక్షవర్ణమున్నచో మరుగుమ, కపిలవర్ణము లభించిన మూషికమును, కృష్ణవర్ణము కని-పించినచో కృష్ణసర్పమును, లేతకపపు వర్ణము లభించినచో కీటయు శిలాగర్భమున ఉన్నట్లు నిశ్చయించవలెను.[45]

ఈ విధముగా శిలయందు గర్భపరీక్ష చేసి గర్భవచ్ఛిలలను పరిహరించవలెను. గర్భముగల శిలతో ప్రతిమా నిర్మాణమొనరించి

---

45. పా. సం. III 11.11-21

నచో యజమాని వంశము నశించుటయేగాక రాజునకు రాష్ట్రమునకు స్థాపకుడగు ఆచార్యునకు వినాశము సంభవించును. కనుక రథకారుడు గర్భదోషము నుద్ధరించవలెను. తరువాత శాంతిని జరుపవలెను. చల్లనిస్పర్శ గల శిలతో బింబ నిర్మాణము చేసినచో దైవసాన్నిధ్యము, సర్వసంపదలు ఫలమని చెప్పబడినది.[46]

3.4.1.10.3 లింగభేదము :

శిలలు స్త్రీ పుం నపుంసక భేదములతో మూడువిధములు. పగుల గొట్టినపుడు కంచుగంటవలె ధ్వనించునవియు, శిరః ప్రదేశమునందును మధ్యభాగమునందును కంచువలె ధ్వనించుచు మూలమునందు కంచు తాళమువలె ధ్వనించునవి పుం శిలలని తెలియవలెను. భేదసమయమున పుంశిలకంటె తక్కువ ధ్వనిని కల్గించు శిలలు స్త్రీశిలలని తెలియవలెను. నాదవిహీనమైన శిల నపుంసక శిలయని చెప్పబడును.[47]

శీతలస్పర్శ గల శిల సౌమ్యమై వైష్ణవసంజ్ఞను పొంది మహా ఫలమును అనుగ్రహించును. ఉష్ణస్పర్శగల శిల ఆగ్నేయమై రౌద్ర సంజ్ఞితమై రోగ కారకమగును. సౌమ్యశిల అభయప్రదము. బ్రాహ్మి శిల సృష్టికరియగును. వేసవిలో చల్లగాను వర్షర్తువున వెచ్చగానుండి ఏకవర్ణముగల శిల శుద్ధమైనది. ప్రతిమా నిర్మాణమున కనుకూలమైనది. సంకీర్ణముగా అనేక వర్ణములతో కూడిన శిల రోగమును కలిగించునదైనందువలన పరిగ్రహింపదగినదికాదు.[48]

---

46. పా.సం. III 11. 21-24

47. అందులోనే. III 11. 26-29

48. అందులోనే. III 31-34

**3.4.1.10.4 ఉపాదేయ శిలలు :**

ప్రసిద్ధములైన పర్వతములయందలి శిలలనే పరిగ్రహించవలయును. భూమిలోపలినుండి తీయబడిన శిల ప్రశస్తమైనది.

1. పుష్పవనములతోను, జలాశయములతోను నిండియున్న భూమికి "వారుణి" యనిపేరు. అందలి శిలలు సర్వకామప్రదములుగా చెప్పబడినవి.

2. ఏ ప్రదేశమునందు ఉత్తరదిక్కున జలముండునో దక్షిణమున క్షేత్రముండునో, పశ్చిమమున క్షీరవృక్షములుండునో, ఆ భూమికి "మాహేంద్రి" అనిపేరు. అక్కడి శిలలు పుష్టిని కలిగించును.

3. ఏ ప్రదేశమునకు తూర్పు దక్షిణ దిక్కులయందు కాశ్మీర దేశమునకు చెందిన ఖదిరాది వృక్షములుండునో ఎందు ఆలకోళ్ళు, లకుముకి పిట్టలు, గద్దలు, పందులు, వ్యాఘ్రాది క్రూర జంతువులు ఉండునో ఎక్కడ జలము అంతర్గతముగా స్వల్పముగా లభించునో ఆ నేలను "ఆగ్నేయి" అని చెప్పుదురు. అక్కడ లభించు శిలలు స్వల్పవిభవముగలవైనందువలన అప్రశస్తములు.

4. తాటిచెట్లు క్రూరమృగములు మెండుగా నుండి నీరుగాని, గడ్డిగాని లేనిదై ముళ్ళచెట్లతోకూడిన నేల "వాయవి" అని చెప్పబడును. అట్టి భూమియందలి శిలలు ఫలప్రదము కానందువలన నిందితములు.

**3.4.1.10.5 వర్జనీయస్థానములు :**

నదీతీరము, చెరువుగట్టు, శ్మశానము, చతుష్పథము, గ్రామము పట్టు, లవణోదకపీడిత ప్రదేశము, అమేధ్యభూమి, శబర చండాలాదుల నివాసభూమి, ఇసుకతోను, దుమ్ముతోను నిండిన ప్రదేశము, గడ్డి

వరకలుకూడ మొలవనిచోటు, జలవర్జిత ప్రదేశము, దేవాలయ సమీప ప్రదేశము, వాతాతపాగ్నులచేత తప్త ప్రదేశముల యందుండు శిలలు వర్జనీయములు. అట్టి శిలలను స్వీకరించిన వారికి సర్వానర్థములు కలుగును.[49]

3.4.1.10.6 శిలాసంగ్రహణప్రక్రియ :

ఆచార్యుడు యజమానరథకారస్థపతులతో కలసి శిలాసంగ్రహణ ప్రదేశమున అంకురార్పణమును చేసి పూర్వమువలె వేదికను ధాన్యపీఠమునుసమకూర్చి ధాన్యపీఠముపైన మహాకుంభమును కరకమును కలశాష్టకమును స్థాపించి పుణ్యాహవాచనము చేసి కుండమునందుగాని స్థండిలమునందుగాని హోమమునాచరించి ఉపవాసముండి స్వప్నాధిపతి మంత్రమును జపించి దర్భశయ్యపై పరుండవలెను.

స్వప్నమునందు ఆ పర్వతము ప్రకాశించుచు కనపడెనేని అచట శిలాసంగ్రహణము చేయవలయును. స్వప్నమే లేకపోయినను దుఃస్వప్నము కలిగినను శాంతినాచరించవలెను.[50]

తరువాత ప్రాసాదమునకు ప్రతిమలకు తగినట్లు సూత్రపాతమును చేసి రథకారానుజ్ఞతో శిలలను ఖండించవలెను. శిలాఖండములను సిద్ధము చేసికొనిన తరువాత పురుషసూక్తముతో కలశస్థతోయములో అభిషేకించి శిలలను శకటాదికముపై తీసికొనిరావలెను. దేవీ బింబ నిర్మాణమునకు, సిద్ధము చేయబడిన శిలలను శ్రీసూక్తముతో అభిషేకించి తీసికొనిరావలెను.

49. పా. సం., III 11.41-44

50. అందులోనే. III 11. 67

3.4.1.10.7 దారుసంగ్రహవిధి :

శిలాసంగ్రహము నెప్పుడైనను చేయవచ్చును. కాని దారు సంగ్రహణమును మాత్రము కార్తికమాసము నుండి జ్యేష్ఠమాసము వరకుగల ఎనిమిది మాసములలోనే చేయవలయును.

3.4.1.10.8 ఉపాదేయదారు :

బింబ నిర్మాణమునకు చందన, అగురుడు, కాశ్మీర, హరిచందన కేసర, ఖదిర, కురవ, మద్ది, ఇప్ప, దేవదారు, జాతిబిల్వ, శమి, టేకు, పనస, కదంబ, తిలక, నమేరు, ఫలిని, సురభి, చంపక, శింశుప, క్షీరిక, సాల, బీజక, కురువిందక, శిరీశ, చూత, తమాల, సరళ, అర్జున, కుటజ, కరకేశి, పత్త్రవర్ణ, మధుష్ఠిల, వెలగ, నిచుల,పున్నాగ ఖదిర, రాజవృక్షాదుల కొయ్యను ఉపయోగించవలెను. మంచిసారము గలవై సర్వదోషవర్జితములై విస్తారముగల వృక్షములనే, స్వీకరించవలయును.[51]

3.4.1.10.9 వర్జనీయదారు :

స్వయముగా ఎండిపోయిన, కాలిన, విరిగిన, ఔరడులేని వంకర లనున్న తొఱ్ఱలలో పక్షులు నివాసమున్న చండాలాద్యధములచేతను, ప్రతిలోమ జాతుల వారిచేతను ఆశ్రయింపబడియున్న నివాసములుగానున్న చైత్యములందున్న, దేవతాధిష్ఠితములుగానున్న, శ్మశానములందున్న, మార్గములందున్న, దేవాలయ సమీపమునందున్న, బావులు చెరువుల సమీపమునందున్న వికృతములుగా నున్న వృక్షములు, బింబనిర్మాణమునకు నిషిద్ధములు

---

51. పా.సం. III 11. 87-92

నిషిద్ధవృక్షముల కొయ్యలతో బింబములను నిర్మించినచో కర్తృ కారయిత ఇరువురును వంశనాశనమును పొందుదురు.

3.4.1.10.10 దారుసంగ్రహప్రక్రియ :

శిలాసంగ్రహమువలెనే దారుసంగ్రహము కూడ చేయవలెను. ఆచార్యుడు యజమాన రథకారాదులతో దారుసంగ్రహ ప్రదేశమునకు వెళ్ళి పుణ్యాహవాచనమాచరించి పురుషసూక్తముతో హోమమొనర్చి సంపాతాజ్యముతో వృక్షమును స్పృశించి భూతబలినొసంగి స్వప్నా-ధిపతి మంత్రమును జపించి దర్భాస్తరణముపై శయనించవలెను. స్వప్నమున దారువు ప్రకాశించిన ప్రాతఃకాలమున దారుసంగ్రహ-ణము చేయవలెను. దారువు స్వప్నమున కనపడకపోయినను దుః-స్వప్నము కలిగినను శాంతిహోమము నాచరించవలెను.

తరువాత సుముహూర్తమున ఆచార్యుడు వృక్షమును చూచుచు "కర్మణాపూర్వపృత్తేన" అనుగాథ[52] నుచ్చరించుచు ప్రాఙ్ముఖుడై గొడ్డలితో స్వయముగ వృక్షమును ఛేదించుటకు ప్రారంభించవలెను. అంతట ఆచార్యానుజ్ఞతో రథకారులు వృక్షమునుఛేదించవలెను. ఛేదించ బడిన వృక్షమును కుంభతోయముతో అభిషేకించి ఆలయమునకుచేర్చి దానితో బింబాదులను నిర్మించవలెను. అజ్ఞానమువలన సంస్కరింప-బడని తరువుతో బింబమును నిర్మించినచో అది అందరకు అనర్థమును కల్గించును. సంస్కరించి ఉపయోగించినచో లోకాభ్యుదయమును కలిగించును.[53]

52. పా.సం. III 11. 101-103

53. అందులోనే. III 11.111-112

**3.4.1.10.11 స్థితాదిమూర్తి విభాగము :**

స్వరూపవిశేషములనుబట్టి ప్రతిమలు ప్రధానముగా 1. స్థిత-మూర్తి 2. ఆశీనమూర్తి 3. శయనమూర్తి 4. యానారూఢమూర్తి 5. విశ్వరూపమూర్తి అని అయిదు విధములగుచున్నవి మొదటి మూడు మూర్తులు భోగ, యోగభేదముతో రెండువిధములు. నాలుగు అయిదు మూర్తులగు యానారూఢ, విశ్వమూర్తులకు భోగ యోగ భేదములేదు. శయనమూర్తి సర్గసంహారభేదముతో అధికముగా రెండు విధములు. మొత్తము అయిదుమూర్తులు ఉత్తమ-మధ్యమ-జఘన్య భేదముతో మరల మూడువిధములు.[54] ఆసీనమూర్తి, యోగ, భోగ భేదముతోకాక శేషాసనమూర్తి గాకూడ ఉండును. శేషాసనమూర్తిలో ఉత్తమ-మధ్యమ-అధమ భేదముకలదు.[55]


---

54. పా. సం.. III 11. 112

55. అందులోనే. III 11. 113

# మూర్తి పంచక విభాగము

## మూర్తులు



**3.4.1.11 అంకురార్పణవిధి :**

ప్రతిష్ఠాదులకు ముందు నవధాన్యములను, పాలిక - ఘటిక - శరావాది పాత్రలయందు హోమాదులొనర్చి ఉంచుటకే, అంకురార్పణమనిపేరు. అంకురారోపణము బీజావాపనము అనియు అంకురార్పణ పర్యాయపదములు కలవు. ఆచార్యుడు అంకురారోపణమాచరించి, అంకురోత్పత్తినిబట్టి కార్యసిద్ధిని ఊహించును.

3.4.1.11.1 ఆచార్యలక్షణము :

బ్రాహ్మణుడు, విద్వాంసుడు, పంచరాత్ర పరాయణుడు ఎట్టి దోషములులేనివాడు సర్వగుణసంపన్నుడు పరిశుద్ధుడు సన్మార్గనివాడు మంచిశాస్త్రజ్ఞానము-నడవడిక-శీలము కలిగినవాడు, వేదముల యందు ఛందస్సునందు ధర్మమునందును ఆసక్తి కలవాడు, పంచకాల ప్రక్రియను బాగుగా అర్థము చేసికొని ఆచరణమునందుంచినవాడు, ఓర్పుగలవాడు, జితేంద్రియుడు సమర్థుడు ఊహ, ఊహాపోహలయందు విచక్షణుడు, యజనయాజన అధ్యయన అధ్యాపనదానప్రతిగ్రహము లనెడు షట్ కర్మలయందు శ్రద్ధాసక్తులు కలవాడు. మంత్ర-తత్త్వ-వర్ణ-పాద-కాల-భువనములను షడధ్వలను తెలిసికొనినవాడు, వేదాంగములను చదువుకొనినవాడు, పరులనొప్పింపనివాడు, ప్రణవ వ్యాహృతి-అక్షర-నక్షత్ర-కాల-వర్ణ-తోయ-నిగమ - దేవతా - వైరాజ - క్రతు-గుణ-మూర్తి-శక్తి షడ్గుణ-లోకన్యాసము లనెడు షోడశన్యాస ప్రయోగమునందు ప్రావీణ్యము గలవాడు కాంతస్వభావుడు సిద్ధాన్తభేదములను తెలిసినవాడు, కపటములేనివాడు, దయగలవాడు బ్రహ్మజ్ఞానము గలవాడు, సత్యవచనుడు, సూక్ష్మబుద్ధి గలవాడు ఉచితానుచితములను తెలిసి దేశకాలములనుబట్టి పలుకువాడు,

అసూయలేనివాడు, కామ క్రోధాద్యరిషడ్వర్గములను జయించినవాడు, సర్వ ప్రాణులయందును సమబుద్ధి గలవాడు, ఆపదలయందును, అభ్యుదయమునందును సమానముగా ప్రవర్తించువాడు మితముగా మాటలాడువాడు ద్వాదశాక్షరాది మంత్రధ్యానపరుడు, మానసయాగపరుడు సర్వశుభలక్షణములతో కూడియున్నవాడు సర్వశాస్త్రార్థములను తెలిసియున్నవాడు, చక్రాబ్జమండలదీక్షను పొందినవాడు, గృహస్థుడు లేదా బ్రహ్మచారి లేదా వానప్రస్థుడు ఆచార్యపదవిని పొందుటకు అర్హుడగుచున్నాడు.[58]

3.4.1.11.2 మృత్సంగ్రహణము :

అంకురావాపనము చేయుటకు మృత్తును సంగ్రహించుటకే మృత్సంగ్రహణమని పేరు. ఆచార్యుడు ఖనిత్రమును అర్చించి ఋత్విజుని శిరస్సుపై మంచి ఏనుగుపై గాని రథముపై గానిగుఱ్ఱముపై గాని అతని నెక్కించి మృత్సంగ్రహణమునకుయోగ్యమైన ప్రదేశమునకు శాకున సూక్తమును బహ్వృచ మంత్రములను పఠించుచు గ్రామమునకు తూర్పుదిక్కునకు గాని, ఉత్తరదిక్కునకు గాని, వెళ్ళవలెను.

మంచిప్రదేశమున "సహస్రార హుం ఫట్" అని భూమిని ప్రోక్షించి, భూసూక్తముతో స్పృశించి, భూమిని వరాహమూర్తిని ధ్యానించి, పుష్పములతో అర్చించి, అస్త్రమంత్రముతో జలముతో ప్రోక్షించబడి పుష్పములతో అర్చించబడిన, ఖనిత్రముతో, వరాహమంత్రము నుచ్చరించుచు భూమిని త్రవ్వి, లోహాది పాత్రలలో

---

58. పా.సం. III 24. 1-13

మూలమంత్రముతో రోసి, నూతనవస్త్రముతో నాచ్ఛాదించి, ఇట్లే గోకులమునుండి కొంతమట్టిని స్వయముగా తీసికొని ఆచార్యుడు ఏనుగును గాని రథమును గాని, గుఱ్ఱమునుగాని ఎక్కి, ఋత్విజులు శాకునసూక్తమును, శ్రీసూక్తమును, భూసూక్తమును చదువుచుండగా అంకురార్పణమండపమునకు రావలెను.[57]

3.4.1 11.3 అంకురార్పణపాత్రలు :

అంకురార్పణమునకుపయోగించు పాత్రలను ; 1. పాలికలు 2. ఘటికలు 3. శరావములని మూడువిధములుగ విభజింతురు.

1. పాలిక : పాలిక 25 అంగుళములఎత్తు 16 అంగుళముల ముఖవిస్తారము 7 అంగుళముల బిలము 8 అంగుళముల పాదపీఠము కలిగియుండును. ఉమ్మెత్తపూవు ఆకారములో పద్మమువంటి ముఖముతో నుండును.

2. ఘటిక : ఘటిక 22 అంగుళముల ఎత్తు నాలుగుదిక్కుల లోను 4 అంగుళముల ముఖములు మధ్యలో 6 అంగుళముల ముఖము, మొత్తము అయిదు ముఖములు కలిగియుండును.

3. శరావము : శరావము 20 అంగుళముల ఎత్తు 12 అంగుళముల వెడల్పు కలిగియుండును.

57. పా. సం. III 24. 43-54

ఇవి శైవవమునననుసరించి బంగారు మొ॥ లోహములతో గాని లేక మట్టితోగాని తయారు చేయవచ్చును.[58]

పైమూడు ఒక్కొక్క రకమునకు 36 పాత్రలనుపయోగించుట ఉత్తమక్లప్తి. రకమునకు 16 పాత్రలనుపయోగించుట జఘన్యక్లప్తి లేకపోయినచో రకమునకు 12 గాని, 8 గాని, 4 గాని గ్రహించవచ్చును. మొత్తము పాలికలనే 16, 8, 4 వంతున ఘటికలకు శరావములకు బదులుగా తీసికొనవచ్చును. దైవకార్యమున, వరిసంఖ్యతోను మానుషకార్యమున బేసిసంఖ్యతోను పాత్రలను పరిగ్రహించవలెను.[59]

3.4.1.11.4 అంకురార్పణప్రక్రియ :

ఆచార్యుడు అంకురార్పణ మండపమున పాత్రల సంఖ్యనుబట్టి అంకురార్పణ మండలమును గీయవలెను. పూర్వము చెప్పిన పాలికఘటిక-శరావాదుల సంఖ్యలనుబట్టి క్రియాపాదము అయిదువిధముల అంకురార్పణ మండలములను పేర్కొనుచున్నది. 108, 88, 64, 40, 12 పాత్రలను ఉపయోగించునకు కావలసిన మండలమును నిర్మించవలెను.[60]

అంకురార్పణ మండలమును వేసి, విష్ణుగాయత్రితో పాత్రలను ప్రక్షాళనమొనర్చి, వాటిమెడలో సహదేవిదూర్వాశ్వత్థ పల్లవములను కట్టి వాటిలో మొదట మట్టిని ఆపైన ఇసుకను తరువాత పేడను వేసి మండలముపై ధాన్యపీఠమును తయారు చేసి పద్మమును లిఖించి,

58. పా. సం. III 24. 29-34

59. అందులోనే. III 24. 35-38

60. అందులోనే. III 24. 59-66

పశ్చిమమునుండి తూర్పుకు ఘటికలను, పరమేష్ఠివిద్యతోను, నైరృతి నుండి ఆగ్నేయమునకు పాలికలను, పురుషమంత్రముతోను, వాయవ్యమునుండి ఈశాన్యమునకు శరావములను విశ్వమంత్రముతోను స్థాపించవలెను.81

తరువాత అర్ధాంగుళాంతరముండునట్లు "ఇంద్రందనత్వా" అను మంత్రముతో, తంతువేష్టనమొనర్చి పాలికాది పాత్రలకు పశ్చిమ ప్రదేశమున ధాన్యపీఠమును చేసి, దానిపై సోమకుంభమునుస్థాపించి నీవారశాలి ముద్గశ్యామాక ప్రియంగు యవ తిల గోధుమాదియాజ్ఞిక ధాన్యములను తీసికొని యాగమండపమునకు వెళ్ళి బీజములను గోక్షీరముతో విష్ణుగాయత్రితో కడిగి ధాన్యాధి దేవతలనావాహనచేసి అర్చించి సోమకుంభమునందు సోముని అర్చించి పుణ్యాహమొనర్చి ఘటికా పాలికా శరావములయందు బ్రహ్మను విష్ణువును ఈశానుని అర్చించి ద్వారతోరణ-ధ్వజ కుంభ దేవతల నర్చించి అందరకు పాయసాన్నమునుగాని, శుద్ధాన్నమును గాని నివేదించి అగ్ని ప్రతిష్ఠ చేసి సోమునారాధించి హోమమొనర్చి సంపాతాజ్యముతో పాలికాదులను ధాన్యములను స్పృశించి పూర్ణాహుతి చేసి పుణ్యాహమునొనర్చి ఆచార్యుడు ద్వాదశాక్షరవిద్యతో బీజావాపనము చేయవలెను. "మూర్ధానందివో" అనుమంత్రముతో మట్టితో పాత్రలనాచ్ఛాదించి "ఇమంమే" అను మంత్రముతో సోమకుంభ జలముతో పాత్రలను తడిపి బలిని వేయవలెను.

తలపెట్టిన కార్యము పూర్తియగువరకు ప్రతిదినము సోమకుంభ పూజ అనిర్వాణ దీపారోహణ బలిప్రదానములను చేయుచుండవలెను. హరిద్రా జలముతో అంకురములను పెంచవలెను.

---

81. పా. సం.. III 24. 74 76

### 3.4.1.12 జలాధివాసవిధి :

శిల్పించే మాన - ఉన్మాన - ప్రమాణ - పరిమాణ - ఉపమాన-లంబమానములను లక్షణములతో బింబములు నిర్మించబడి నయున్మీలనము జరిగిన తరువాత పర్యగ్నికరణము చేసి బింబశుద్ధి కొరకు జలాధివాసము చేయవలెను. దారులోహశిలామయములైన బింబములకే జలాధివాసము చేయవలెను. లోహబింబములకు పీఠసంయోజనానంతరమే జలాధివాసము.

### 3.4.1.12.1 అధివాసయోగ్యజలము :

నదియందు, దిగుడు బావియందు, చెరువునందు, సెలయేరునందు జలాధివాసము చేయవలెను.

కొద్దిగా నీరున్నచోట, శ్మశానసమీపమున, ఉప్పు-వగరు-కారము-చేదు నీటియందు, పురుగులు కట్టిన నీటియందు, నీచులు కూర్చొను చైత్యవృక్ష సమీపమున, ఊషరక్షేత్రమున, నాచుపట్టిన నీటియందు, రంగుమారిన నీటియందు, బింబములను జలాధివాసము చేయరాదు.[62]

### 3.4.1.12.2 జలాధివాసప్రక్రియ :

ఆచార్యుడు పుణ్యాహమొనర్చి ధాన్యపీఠమున కుంభస్థాపనము చేసి ద్వాదశాక్షర విద్యతో ఆ కుంభమున స్వామినావాహించి ఆ కుంభజలముతో మూలమంత్ర పఠన పూర్వకముగా బింబమునకు స్నపనమొనర్చి అర్ఘ్యాదులతో అర్చించి జలాధివాసముకొరకు సంకల్పమును చేయవలెను.

62. పా.సం. III 20. 62-64

అధివాసజలమును పురుషమంత్రముతో శోషింపజేసి అగ్ని మంత్రముతో దహించి నివృత్తిమంత్రముతో అప్లావితకల్పముగా భావించి, ఆ ధ్యానమునుండి వినిర్గతములైన అమృతకిరణములతో నద్యాదులను పూరించవలెను. నీటిలో చతురశ్రపీఠమును పరికల్పించి దానిపై ఆస్తరణమును, దిండును ఉంచి, దానిపై యోగపీఠమును పరికల్పించి బ్రాహ్మణులు శాకునసూక్తమును చదువుచుండగా సంహారక్రమమును స్మరించి, బింబమును ఉదఙ్ముఖముగా తూర్పునకు శిరస్సుండునట్లుగా శయనింపజేసి నాలుగు దిక్కులయందు నాలుగు వేదములను ఇతిహాసపురాణములను పండితులు పఠించుచుండగా అనిర్వాణదీపములను వెలిగించి వివిధ వాద్యఘోషములను చేయించవలెను.

ఇట్లు మూడు రాత్రులు గాని, ఒక్క రాత్రిగాని, యామార్థము గాని, జలాధివాసమొనర్పవలెను. జలాధివాసము పూర్తియగువరకు అంతు ఎవరును స్నానపానాదులు చేయరాదు. మహాప్రతిష్ఠలో ప్రదోషకాలమునందు జలాధివాసము చేయవలయును.[63] నద్యాదులు లేనిచో జలద్రోణియందు, కటాహమున కొద్దికాలము మాత్రమే జలాధి వాసము చేయవలయును.

3.4.1.13 ఛాయాధివాసవిధి :

జలాధివాసము దారులోహశిలాప్రతిమలకు చేయవలెనని వెనుకటి ప్రకరణమున తెలిసికొంటిమి. మృన్మయాదిబింబములందు జలాధి-

---

63. ప్రదోషేష్వధివాసః స్యాచ్ఛయనం చ మహానిశి।
పా.సం. III 28. 60

వాసము కూడదుగాన తత్ప్రత్యామ్నాయముగ ఛాయాధివాసము విధింపబడినది.[84]

3.4.1.13.1 ఛాయాధివాసప్రక్రియ :

ఆచార్యుడు జలాధివాసమునందువరి శిల్పుల నయనోన్మీలన చేసి వెళ్ళిన తరువాత పర్యగ్నికరణమొనర్చి పంచగవ్యాదులతో ప్రోక్షించి కూటాదిమ్యాపాతిరేక దోష శాంతికొరకు శాంతిహోమమును చేయవలయును.

ఛాయాధివాసము కొరకు సువర్ణాది లోహముతో గాని లేక మట్టితో గాని జలద్రోణిని లేక కటాహమును తయారుచేసి ధాన్య పీఠమును స్థాపించి గంధోదకముతో పూరించి పుణ్యాహమొనర్చి ప్రోక్షించి ద్వారతోరణ కుంభములనర్పించి జలమును ఆయా మంత్రములతో శోధించి దహించి అమృతకల్పనచేసి యోగపీఠమును సంకల్పించి ఇరువది ఎనిమిది దర్భలతోకట్టిన కూర్చలో సంహార క్రమమును స్మరించి మూలమంత్రముతో హరివావాహనచేసి అర్పించి ఆ కూర్చను జలద్రోణిలో తూర్పున తల ఉండునట్లు సంహారక్రమముతో శయనింపచేయవలయును.[85]

శ్రీదేవికి భూదేవికి ఇరువదిమూడు దర్భలతోను బ్రహ్మరుద్రులకు ఇరువదియైదు దర్భలతోను ఇతర దేవతలకు రెండు దర్భలతోను కట్టిన, కూర్చల నుపయోగించవలెను. జలద్రోణికి ప్రక్కగా ధాన్య

84. యస్యాః ప్రతికృతేస్స్యాజ్జలాధివాసో జలే భవేత్।
తస్యాశ్ఛాయాధివాసోఽయం కథితః కమలాసన।
పా.సం. III 28. 40-41

85. పా.సం. III 26. 28-32

పీఠముపై మహాకుంభమును కరకమును ఉపకుంభాష్టకమును స్థాపించి మహాకుంభమున బ్రహ్మను కరకమున సుదర్శనుని కలశాష్టకమున అష్టదిక్పాలకుల ఆవాహన చేసి అర్చించవలెను. బింబములకు నూతన వస్త్రమును కప్పి "రక్షోహణ" మంత్రముతో తెల్లని ఆవాలను అంతట చల్లి అనిర్వాణదీపములను వెలిగించి బ్రాహ్మణులు వేదములను ఇతిహాసపురాణములను పఠించుచుండగా, ఆచార్యుడు చక్రమంత్రమును వలయమునందు న్యసించి బయటకు రావలెను.[66]

3.4.1.14 నయనోన్మీలనవిధి :

మండపమును శోధించి, నాస్తిక భిన్నమర్యాద-దేవబ్రాహ్మణ నిందక-పాప-రోగయుత-నిందిత-పిశున-పాషండ-హీనవృత్తి-ప్రతిలోమ-సమత్సర-ఆర్త-మూర్ఖులను లోనికి రాకుండ చేయవలెను. వాదకులు వాద్యఘోష సల్పుచుండగా పండితులు వేదాధ్యయనము చేయుచుండగా అపరాహ్ణమున ఆచార్యుడు బింబమును నీటినుండి బయటకుతీసి తీరమున ప్రాఙ్ముఖముగ కూర్చుండబెట్టి కుంభకలశములను జలమునుండి బయటకు తీసి ఆయా దేవతలకు ఉద్వాసనము చెప్పి బింబములను ఆ జలముచే ప్రోక్షించి అలంకరించి యాగమండపమునకు వాహనముపై తీసికొని వెళ్ళి ఉత్తరభాగమున కూర్చుండబెట్టవలెను.[67]

ఆచార్యుడు గర్భగేహమున జలద్రోణిలో నుంచిన కూర్చను బయటకు తీసి, కూర్చలో నున్న భగవంతుని బింబమున ధ్యానించి,

---

66. పా.సం. III 28. 33-39

67. అందులోనే. III 27. 21-33

పుణ్యాహమొనర్చి నయనోన్మీలనోపకరణములను ప్రోక్షించి, కూర్చ కూడిన దర్పణమున దేవునావాహన చేసి పదిహేడు కలశములతో స్నపనము చేసి బ్రహ్మాది దేవేరులకు తొమ్మిది కలశములతోను బ్రహ్మర్షులకు ఏడు కలశములతోను ఋషులకు అయిదు కలశములతోను దేవతలకు మూడుగాని లేక ఒక కలశముతోగాని స్నపనము చేయవలయును.[88]

దర్పణమునందు దేవుని బింబమును భావించి అర్పించి ధ్రువ బేరహృదయమున ద్వాదశాక్షర మంత్ర న్యాసమునొనర్చి కంబళములతో బింబమును కప్పి తేనెలో ముంచిన బంగారు శలాకతో నేత్రోన్మీలనము చేయవలెను.

3.4.1.15 శయనాధివాసవిధి :

ఆచార్యుడు స్నపన వేదికకు తూర్పునగాని దక్షిణమునగాని శయ్యావేదిని నిర్మించి ద్వాదశాక్షరిని పఠించుచు గంధోదకమును ప్రోక్షించి అయిదు భారముల ధాన్యమును రెండున్నర భారముల బియ్యమును అందులో సగము నువ్వులను అన్తరాన్తర వస్త్రయోగముతో పరచి వ్యాఘ్రచర్మమును మెత్తటి రత్నకంబళమును రంగు రంగుల పట్టువస్త్రమును దిండ్లను ఏర్పాటుచేసి అలంకరించవలెను.

వేదపండితులు వేదఘోషను చేయుచుండగా బింబమును "ఉత్తిష్ఠ" మంత్రముతో లేపి శయ్యపై ఆధారాది పద్మాస్తపీఠమును సంకల్పించి "ఇదంవిష్ణుః", "విశ్వతశ్చక్షుః" అను మంత్రముల నుచ్చరించుచు తూర్పుతలగా దక్షిణాననముగ లేక మందిరాననముగ లేక దక్షిణశీర్షముగ గాని శయ్యపై బింబమును పరుండబెట్టి "యువా

88. పా.సం. III 27. 35 39

సువాహా॥" అను మంత్రముతో కంబళములతో వస్త్రములతో బింబా-
మును కప్పవలెను.[69]

3.4.1.16 ప్రతిష్ఠావిధి :

ఆచార్యుడు శయనాధివాసమొనర్చిన మరుసటిరోజు ఉదయము ఏకబేర ప్రతిష్ఠ అయినచో ద్వారమునకు కుడిప్రక్కన వాస్తుహోమ-మును చేసి గర్భగృహమును ప్రవేశించి చతురస్రమైన లేక వృత్తా-కృతియైన హస్తమాత్ర విస్తారాయామయుతమైన (24 × 24 అంగుళ-ములు) క్రింద నాలుగు ఆవరణములు గల శిలను ఉంచి, ప్రథమా-వరణమునందలి గర్తములలో యవాద్యష్టబీజములను, ద్వితీయా-వరణ గర్తములలో వజ్రాద్యష్ట రత్నములను, తృతీయావరణ గర్తములలో మనశ్శిలాద్యష్టధాతువులను, చతుర్థావరణ గర్తములలో సువర్ణాదిలోహ నిర్మిత కూర్మ శంఖ చక్రములను, మధ్యగర్తమున శాలిధాన్యము, పాదరసము, బహ్మరాగము, బంగారములను ఉంచి, స్త్రీ శిలతో శ్రీసూక్తముతో మూసివేసి, సున్నముతో దృఢముగా చేయవలెను.[70]

తరువాత పుణ్యాహవాచనమొనర్చి స్త్రీ శిలను ప్రోక్షించి స్త్రీ శిలా పద్మమధ్యమమున ప్రణవమును, కర్ణికయందు అకారాది స్వరములను, పూర్వాది దళములయందు కాదిక్షాన్త వర్ణములను, న్యాసము చేయవలెను. ఆ దళములయందు విమలాది నవశక్తులను[71]

69. పా.సం. III 27. 69-93

70. అందులోనే. III 28. 1-16

71. విమలోత్కర్షిణీ జ్ఞానా క్రియా యోగేతి శక్తయః॥
ప్రహ్వీసత్యా తథేశానాఽనుగ్రహా నవమీస్మృతాః॥
పా.సం. III 28-17

ఆవాహన చేసి అర్చించి పిండికయందు శ్రీదేవిని అర్చించి పిమ్మట సుదర్శనుని ఆరాధించవలెను.

శయ్యావేదిపై నున్న స్వామిని పూజించి మహాకుంభమును ఉపకుంభమును, అష్టమంగళములను తీసికొని ఋత్విక్కులు వెంట-రాగా, ఆచార్యుడు కరకమును తీసికొని అవిచ్ఛిన్నమైన జలధారతో మార్గమును తడుపుచు దేవాలయమునకు ప్రదక్షిణము చేసి గర్భా-లయమున ప్రవేశించి ధాన్యపీఠమున కుంభములనుంచి పరల శయ్యావేదిక దగ్గరకు వెళ్ళవలెను.

"ఉత్తిష్ఠ బ్రహ్మణస్పతే" అనుమంత్రముతో శయ్యావేదినుంచి స్వామిని తీసికొని సకల వాద్యఘోషముతో ఆచార్యుడు షడంగన్యాసాదికము నొనర్చి, ప్రదక్షిణపూర్వకముగ గర్భాలయమును ప్రవేశించి గర్భగృహద్వారమున స్వామిని అర్ఘ్యాదులతో పూజించి పీఠికకు ప్రదక్షిణము చేయవలెను. సుముహూర్తమున "ప్రతిష్ఠాసి" అను సామతో, "ఆత్వాహార్షం", "ధ్రువాద్యౌః" అను మంత్రములను ఋత్విజులు చదువుచుండగా ఆచార్యుడు, స్వామికెదురుగా నిలబడి "ఓం లాం నమః పరాయ సర్వాత్మనే నమః" అను సర్వమంత్రముతో బింబమును పిండికపైనుంచి ఊర్ధ్వ లంబిత సూత్రముతో సమతను పరీక్షించి పిండికానాళరంధ్రమును లాక్షాద్యష్ట బంధనములో దృఢ-పరచి పుణ్యాహమొనర్చి స్వామిని ఆవాహనము చేయవలెను.

తరువాత ఆచార్యుడు మూలమంత్రముతో స్వామి నావాహనము చేసి బ్రహ్మరంధ్రముద్వారా ప్రతిమలో ప్రవేశించినట్లు ధ్యానించి కుంభస్థుడైన స్వామిని మూలమంత్రముతో బింబమున సంయోజనము చేసి మంత్రన్యాసమొనర్చి సాన్నిధ్యమును ప్రార్థించి పరివార

కల్పనము చేసి అర్ఘ్యాదులతో అర్చించి పాయసాన్నమును నివేదించి "యుంజానువాసా" అను మంత్రముతో నూతన వస్త్రాదులతో స్వామి నాచ్ఛాదించి మూడురోజులు గర్భమందిరద్వార కవాటములను బంధించవలెను. నాల్గవరోజు తలుపులు తీసి స్నపనమొనర్చి, ధ్వజా రోహణమొనర్చి మహోత్సవమును జరిపించవలెను. ఇది విరజేర విధానము.

3.4.1.16.1 ప్రతిష్ఠాపంచకము :

ప్రతిష్ఠలు ; 1. స్థాపనము 2. ఆస్థాపనము 3. సంస్థాపనము 4. ప్రస్థాపనము 5. ప్రతిష్ఠ అని అయిదు విధములు. స్థిత బింబ ప్రతిష్ఠ జరిగినచో దానిని స్థాపన అందురు. ఆసీన బింబప్రతిష్ఠకు ఆస్థాపన అనిపేరు. శయనబేర ప్రతిష్ఠకు సంస్థాపన అనిపేరు. యానారూఢ బింబ ప్రతిష్ఠకు ప్రస్థాపన అనిపేరు. అర్చనాపీఠమున కర్మార్చను స్థాపించుటకు ప్రతిష్ఠ అని పేరు.[72]

3.4.1.16.2 గర్భగేహస్థానములు :

గర్భగేహమున తూర్పువకు ఎనిమిది, ఉత్తరమునకు ఎనిమిది చందనార్ద్ర సూత్రములను ఆస్ఫాలనము చేసినచో నలుబదినాల్గింది కోష్ఠములేర్పడును. ఆ కోష్ఠములను నాలుగు స్థానములుగ విభజింతురు. అవి 1. బ్రాహ్మము (మధ్యభాగము) 2. దైవము 3. మానుషము 4. పైశాచము. బ్రాహ్మమున అర్చనాపీఠము. దైవస్థాప-

---

72. స్థాపనా స్థాపనే చైవ తథా సంస్థాపనాపి చ।
ప్రస్థాపనా ప్రతిష్ఠేతి ప్రతిష్ఠా పంచకం స్మృతమ్।
పాం.పం. III 13. 101-102

ముఖస్థితి. మానుషమున పరివారము, పైశాచమున, ఆయుధములు ఉండవలెను. కొంచెము మానుషస్థానము నాశ్రయించి దైవస్థానమున ఆసీనమూర్తి, దివ్యమానుషములందు శయనమూర్తి, పైశాచమున యానారూఢమూర్తి ఉండవలెను.[73]

స్థానవిభాగమును ఇంకొకవిధముగా కూడా చేయుదురు. పది పది సూత్రములద్వారా ఎనుబదిఒక్క ప్రకోష్ఠములను సాధించి, మధ్యభాగము బ్రాహ్మముగను రెండవది దైవముగను మూడవది పైతృకముగను నాల్గవది మానుషముగ, అయిదవది పైశాచముగను నిర్ణయింతురు. ఏకబేరమైనచో బ్రాహ్మణమునందు, బహుబేరమైనచో దైవికమునందు ప్రతిష్ఠించవలెను. దైవమానుషముల యందు ఆసీనమూర్తిని, దైవమానుష పైతృకములయందు శయనమూర్తిని మానుషపైశాచములయందు యానారూఢమూర్తిని, ప్రతిష్ఠించవలెను స్థానవిపర్యయము జరిగినచో రాజునకు రాష్ట్రమునకు వినాశము కల్గును.

3.4.1.16.3 బహుబేర ప్రతిష్ఠ :

ఆచార్యుడు గర్భాలయమున ప్రవేశించి కర్మార్చను (కౌతుక మూర్తిని) అర్చనాపీఠమున పురుషసూక్తముతో స్థాపించి ఉత్సవాది బింబములను ప్రక్కన ఉంచి ధారావశిష్టమైన కరకస్థ జలమును శరావమునందుంచి సన్నని ధారతో మూలమంత్రము నుచ్చరించుచు బింబములకు పరిషేచనమొనర్చి ఎదురుగా ధాన్యపీఠమున కుంభముల స్థాపించి ఆవాహన చేయవలెను.[74]

---

73. పా. సం. III 13. 36-41
74. అందులోనే. III 28. 42-50

ఆచార్యుడు సదావిష్ణువును మహావిష్ణువునందు నియోగించి, మహావిష్ణువు హృదయకమలమున ఆవాహన చేసి, మహాకుంభగతశక్తిని, కుంభమునందు ఆవాహనము చేయబడిన కౌతుకాదిశక్తిని, మూర్తి కుంభగతశక్తులను, ఆయా కుంభములలోని కూర్చలతో మూలమంత్రముతో స్వామిలోనికి చేర్చి, బింబ బ్రహ్మరంధ్రమును ప్రణవముతో మూసివేసి ఆవాహన స్థాపన ముద్రలను ప్రదర్శించి, "జితంతే" అని స్తుతించి ప్రతిమాముద్రను ప్రదర్శించి స్వామిని పుండరీకాక్షవిద్యతో అభిముఖముగ ధ్యానించి నమస్కరించి స్వాగత ముద్రను ప్రదర్శించి న్యాసమొనర్పవలెను.[75]

3.4.1.16.4 న్యాసవిధి :

న్యాసములు ; 1. సృష్టిన్యాసము 2. స్థితిన్యాసము 3. సంహార న్యాసము అని మూడువిధములు. స్థితమూర్తికి స్థితిన్యాసము. ఆసీన మూర్తికి సృష్టిన్యాసము సంహారశయన బేరమునకు సంహృతిన్యాసము, సృష్టిశయన బేరమునకు సృష్టిన్యాసము, భోగ - యోగ శయనములకు, స్థితిన్యాసము, విశ్వరూపమూర్తికి స్థితిన్యాసము, యానారూఢమూర్తికి మూడు న్యాసములు చేయవచ్చును. లేక అన్ని ఆసీనమూర్తులకు స్థితిన్యాసము చేయువచ్చును.[76]

3.4.1.16.5 పరివారప్రతిష్ఠ :

చండ-ప్రచండ-గరుడ-విష్వక్సేనాది పరివారముసంతను వారి వారి స్థానములయందు స్థాపించి ఆచార్యుడు, మహాకుంభమును తీసికొ

75. పా. సం. III 28. 57-64

76. అందులోనే. III 28. 65-67

వారి వారి మంత్రములతో ప్రోక్షించి మిగిలిన మహాకుంభజలమును బలిపీఠమున పోయవలెను. మహానసాగ్ని కుండమున గార్హపత్యాగ్నిని ప్రతిష్ఠించి యజమానితో స్వామి సన్నిధికి వచ్చి ప్రార్థించి మధుపర్కమును సమర్పించవలెను.[77]

### 3.4.1.17 మీనాదిమూర్తి ప్రతిష్ఠావిధి :

విభవమూర్తులగు మీనాదిమూర్తులకు మహాప్రతిష్ఠవలెనే అధివాసాదుల నన్నింటిని చేయవలెను. షోడశన్యాసము చేయరాదు. మీనాదిమూర్తులను వారుణసామముతోను పురుషసూక్తముతోను మహాకుంభమునందు ఆవాహనము చేసి, కర్మాంతమున కుంభజలముతో ప్రోక్షించి ప్రతిష్ఠించవలెను.

నృసింహ-వామనమూర్తులను కుంభమునందు ఆవాహనము చేయునపుడు "యుంజతే" అను అనువాకమును చెప్పవలెను. పరశురాముని పురుషసూక్తముతో స్థాపించవలెను. శ్రీరామ శ్రీకృష్ణ ప్రతిష్ఠలు విడిగా చేయవలసినచో పూర్వోక్తమగు ప్రతిష్ఠాపద్ధతితో తత్పరివారమునుకూడా ప్రతిష్ఠించవలెను[78]. మీనాది దశమూర్తులకు షోడశన్యాసములేదు.[79]

### 3.4.1.18 పాణిగ్రహణవిధి :

ఆచార్యుడు అంకురార్పణమొనర్చి పాణిగ్రహణ దినమున సంకల్పపూర్వకముగ ఉద్వాహ కౌతుకమును బంధించి స్వామిని

77. పా.సం. III 28. 74-77
78. అందులోనే. III 29. 1-31
79. నేష్యతే షోడశన్యాసోమీనాదిదశ మూర్తిషు।
అందులోనే III 28. 32

దేవిని అలంకరించి కళ్యాణమండపమునకు తీసికొనివెళ్ళి అగ్నిప్రతిష్ఠ చేసి యజమాని "జగత్కారణభూతాయ దేవాయ మదీయ గోత్ర జాం కన్యకాం ప్రజాపతిత్వ కర్మభ్యః ప్రతిపాదయామి" అని దేవిని వహిరణ్యోదకముగ స్వామికి సమర్పించవలెను.

పురుషసూక్తముతో విష్ణుగాయత్రితో శ్రీసూక్తముతో సమిదాజ్య చరువులతో హోమమొనర్పవలెను. విష్ణుసూక్తముతో లాజహోమమును పంచోపనిషన్మంత్రములతో ప్రాయశ్చిత్తాహుతులను ద్వాదశాక్షర మంత్రముతో పూర్ణాహుతిని చేయువలెను.[80]

3.4.1.18.1 ఘృతారోపణము :

ఘృతము దూర్వాంకురములు చందనము శాలితండులములను పాత్రలలో ఉంచి ఆచార్యుడు దేవపరు దేవికి అంగములయందు "మంగళమ్" అని దూర్వను, పాదములయందు "సుశోభనమ్" అని ఘృతమును వదుముయందు "సుభద్రమ్" అని చందనమును, తలపై "సుమంగళమ్" అని శాలితండులములను ఉంచి అందరితో అర్ఘ్యి చేయించి "రసేనాస్మి" అను మంత్రముతో మధుపర్కమును నివేదించి గ్రామోత్సవము చేయువలయును.[81]

3.4.1.19 మండపాదిప్రతిష్ఠ :

మండప ఆస్థానమండపగోపుర ప్రతిష్ఠలనుకూడ క్రియాపాదము వివరించుచున్నది. మహాప్రతిష్ఠలోవలె వేదికను నిర్మించి మహాకుంభా దుల స్థాపించి విశోధనమునుండి ధ్యానమువరకు ఆచరించి అగ్ని-

80. పా.సం. III 30. 1-23

81. అందులోనే. III 30. 24-27

ప్రతిష్ఠ చేసి శాంతిహోమము నాచరించి ఆచార్యుడు మహాకుంభమును తీసికొని మండపాదులను కూర్చతో ప్రోక్షించవలెను.

3.4.1.20 బలిపీఠ ప్రతిష్ఠ :

ఆస్థానమండప గోపుర మధ్యభాగమున మహాబలిపీఠమును, అష్టదిక్కులయందు ఉపపీఠములను నిర్మించవలెను.

3.4.1.20.1 బలిపీఠస్వరూపము :

బలిపీఠము గర్భాలయముతో సమమైనపొడుగు, వెడల్పుగలది గాని దానిలో సగముగాని నాల్గవవంతుగాని లేక గర్భమందిరమును అయిదుభాగములు చేసి అందులో ఒక భాగముండునట్లుగాని లేక తొమ్మిది భాగములు చేసి ఒక భాగముండునట్లుగాని లేక గర్భమందిరము కంటే ఒక హస్తము తక్కువగాని, అయిదు హస్తములు ఎక్కువ గాని విస్తారమునకు రెట్టింపు ఉత్సేధము కలదిగా గాని నిర్మించవలెను. పంచాంగ కల్పనలతో కపోత హంసమాలలతో పంకజముతో కోణముల యందు గరుడసింహములతో నాలుగు దిక్కులయందు విఘ్నేశ - ఈశ్వర-గరుడ - దుర్గలతో ప్రక్కన మెట్లతో కూడియుండునట్లు నిర్మించవలెను.

3.4.1.20.2 ప్రతిష్ఠాప్రక్రియ :

ఆచార్యుడు వాస్తుహోమ అంకురార్పణలనాచరించి శాంతిహోమాది క్రియాకలాపమును దేవాలయమునకు చేసినట్లే చేసి మూలమంత్రముతో మహాకుంభజలముతో బలిపీఠమును కూర్చతో సంప్రోక్షించి తూర్పునుండి విఘ్నరాజ-ఈశాన-పక్షిరాజ-దుర్గలను, మధ్య, విష్ణు-పార్షదులను ప్రోక్షించి కుముదాది గణేశులను వారి వారి అనుచరులతో

ఆవాహన చేసి సాన్నిధ్యమును ప్రార్థించి, నిత్యము బలిని వేయ-వలెను.

ఇట్లే మహానస ధాన్యాగారాదుల ప్రతిష్ఠనుగూడ చేయవలెను.

3.4.1.21 ప్రభాది ప్రతిష్ఠావిధి :

మహాప్రతిష్ఠతో ప్రభాదుల ప్రతిష్ఠ జరిగినచో ప్రత్యేకముగా అధివాసాదులను చేయవలసిన పనిలేదు. బింబములతోపాటే చేయ-వచ్చును. లేక కాలానన్తరమున విడిగా ప్రతిష్ఠ చేయవలసి వచ్చి-నచో జలాధివాసాదులను ఇంతకు పూర్వము చెప్పినట్లే చేసి, ప్రభను ధ్యానించి, హోమమొనర్చి ఆజ్యముతో శాంతిహోమమును చేసి సంపాతాజ్యముతో ప్రభను స్పృశించి, కుంభజలముతో ప్రోక్షించి శుభముహూర్తమున స్వామిని అధిష్ఠింపజేసి మహోత్సవమొనర్ప-వలెను.

ఇట్లే చిన్న చిన్న మార్పులతో పీఠస్థాపన, ఘంటాప్రతిష్ఠ, ధూపదీపప్రతిష్ఠ, భేర్యాది ప్రతిష్ఠ, రథఛత్రాది ప్రతిష్ఠ, అక్షమాలా ప్రతిష్ఠ మొదలగు వాటి నాచరించవలెను.

3.4.1.22 గృహార్చా ప్రతిష్ఠావిధి :

సువర్ణాది లోహనిర్మితముగాని చందనాదిదారు నిర్మితముగాని అయిన ప్రతిమను గృహారాధనముకొరకై ప్రతిష్ఠించవలెను. బ్రాహ్మణు నకు ఇరువదినాలుగంగుళముల ప్రతిమను, క్షత్రియునకు ఇరువది యొక్క అంగుళముల ప్రతిమను, వైశ్యునకు పందొమ్మిది అంగుళ-ముల ప్రతిమను, శూద్రునకు పదిహేడు అంగుళముల ప్రతిమను తయారుచేయవలెను.

లోహవిగ్రహమైనచో బ్రాహ్మణునకు పన్నెండు అంగుళములు క్షత్రియునకు తొమ్మిదంగుళములు, వైశ్యునకు ఏడంగుళములు, శూద్రునకు అయిదంగుళములు. ప్రతిమామానమని తెలియవలెను. ఇంటిలో వాయవ్యదిశయందు గృహార్చను ప్రతిష్ఠించవలయును.

యజమాని ఆచార్యవరణమొనర్చి ప్రాంగణమునందుగాని నదీ తీరమునందుగాని, వందిరివేసి, వేదికను, నాలుగుగాని ఒకటిగాని కుండములుగల శాలను నిర్మించి ఆచార్యునిద్వారా ప్రతిష్ఠ చేయించ-వలెను.

ఆచార్యుడు అంకురార్పణ-జలాధివాస-నయనోన్మీలన-పాద్యాది ద్రవ్యకలశస్న పన-శయనాధివాస-కుంభావాహనాదికములను వెనుకటి వలె చేసి, తత్త్వహోమమును, శాంతిహోమమునువేసి సంపాతాజ్యముతో స్పృశించి సుముహూర్తమున ప్రతిమాస్థాపన స్థానమున రత్నన్యాస మొనర్చి ప్రతిష్ఠించి, ఆవాహనాది కర్మలను చేయవలెను.

ఆచార్యాజ్ఞతో యజమాని భగవానుని ఇట్లు ప్రార్థించవలెను.
"దాసోఽస్మి తవదేవేశ సపుత్ర గణ బాంధవః।
సన్నిధత్స్వగృహే యావదన్వ వాయోమమాచ్యుత॥
పూజాం మయాయథాశక్తి విహితాం వికలామపి।
గృహాష్వ భగవన్। భక్తజనానుగ్రహ కామ్యయా॥"

ఇట్లేశ్రీవత్స, కౌస్తుభ, వనమాలా, కిరీట, భూషణ, పంచాయుధ చండాది ద్వారపాల, గరుడ, ఆదిత్య, విష్వక్సేన, ప్రతిష్ఠలను నిర్వ-హించవలెను.

### 3.4.2 క్రియాధికారము-వైఖానసప్రక్రియ :

క్రియను వైఖానససంహితలు కొన్ని ప్రతిపాదించినవి భృగు

సంహితలోని, క్రియాధికారము మొదటి పన్నెండధ్యాయములలో క్రియా ప్రమేయమును స్పష్టముగ వివరించినది,

క్రియాధికారములోని పన్నెండు అధ్యాయములలో 1.అంకురార్పణము 2.భూపరీక్ష 3.కర్షణము 4.గ్రామకల్పనము5.బాలాలయము6.ఆద్యేష్ట కాన్యాసము 7. గర్భన్యాసము 8. మూర్ధేష్టకాన్యాసము 9. ధ్రువాది బేరవిధి 10. యాగశాలానిర్మాణము 11. అక్షిమోచనము 12. పంచగ వ్యాధివాసము 13. క్షీరాధివాసము 14. జలాధివాసము 15. కుంభ-పూజ 16. అక్షరన్యాసము 17. శయనాధివాసము 18. రత్నన్యాసము 19. వాహ్యాదిన్యాసాదులు 20. శిలాబేర ప్రతిష్ఠ 21. దశావతార ప్రతిష్ఠ 22. స్నపనోత్సవబేర ప్రతిష్ఠ మొదలగు ప్రధాన క్రియలు వాటికి సంబంధించిన అంగములు వివరించబడినవి.

3.4.2.1 అంకురార్పణము :

ప్రతిష్ఠాదినమునకు తొమ్మిది, ఏడు, అయిదు లేదా మూడు దినములకు ముందు అంకురార్పణ మాచరింపవలెను. వ్యవధిలేని సమయములయందు అప్పటికప్పుడే అయినను అంకురార్పణము చేయవచ్చును. దానినే సద్యోంకురార్పణమందురు.[82]

ఆరంభదినమునకు తొమ్మిది, ఏడు, అయిదు లేదా మూడు దినములకు ముందు, అంకురార్పణ మాచరింపవలసియుండగా మధ్యకాలమున అమావాస్యగాని సంక్రమణముగాని వచ్చినచో సద్యోంకురార్పణమునే ఆచరించవలయును. అట్లే అధివాసములతో చేయు కర్మలయందును, సద్యోంకురార్పణమునే చేయవల-

82. క్రియా. 1. 26-27

యును.[83] ఆరంభకాలమునకు ముందు రాత్రిగాని లేక అప్పటికప్పుడు గాని సద్యోంకురార్పణమును చేయవచ్చును. ఒకేరోజు అనేకక్రియలు చేయవలసి వచ్చినచో ఒకే అంకురార్పణము పరిపోషను. కాని అవి బహుకర్తృకములైనచో విడివిడిగా అంకురార్పణములను చేయవలయును.

3.4.2.1.1 పాత్రసంఖ్య :

అంకురార్పణ పాత్రలు ; పాలికలు, కుంభములు, శరావములు అని మూడువిధములు. బ్రాహ్మణాది వర్ణములవారు యజమానులైనపుడు క్రమముగా ప్రత్యేకము ఒక్కొక్కటి పదహారుగాని, పన్నెండుగాని, ఎనిమిదిగాని, నాలుగుగాని ఉండునట్లు పాత్రల నేర్పాటు చేసికొనవలెను. అట్లుగాక అన్ని వర్ణములవారికి ప్రత్యేకము నాలుగు పాత్రలను కూడ ఉపయోగించవలెను.[84]

సద్యోంకురార్పణమునందు ప్రత్యేకము తొమ్మిదిగాని, అయిదుగాని, ఒక్కటిగాని, పాత్రలనుపయోగించవలెను. ప్రతిష్ఠాకర్మ ఎన్ని దినములు ఆచరించబడుచున్నదో, అన్ని పాత్రలను ఉపయోగించుటయు కలదు.[85]

---

83. అమావాస్యావ్యవహితే కుర్యాత్సద్యోఽంకురార్పణమ్॥
సంక్రమవ్యవధానేఽపి సద్య ఏవేతి కేచన।
కర్మణాం సాగ్నివాసానాం సద్య ఏవాంకురార్పణమ్॥
అందుంసే. 1. 27-28

84. క్రియా. 1 32-33

85. సప్తాహం పంచరాత్రం వా సద్యః కాలాంకురార్పణే॥
దినసంఖ్యాక్రమాత్కార్యాదన్ని మునిసత్తమాః।
క్రియా. 1. 33-34

### 3.4.2.1.2 అంకురార్పణప్రక్రియ :

యజమాని ఇంటియందుగాని, ఇతర ఆలయములయందుగాని, శుభ్రమైన ప్రదేశమునందు, పందిరిచేసి నాలుగుదిక్కులలో నాలుగు హస్తములమేరకు గోమయముతో శుద్ధి చేయవలయును. తూర్పు ఉత్తరములకు ఆరు సూత్రములను వేసి పంక్తియందు బ్రహ్మ పీఠమును శేషాది పీఠములను పరికల్పించవలయును. పంక్తి బయటకూడ ఈపీఠములను కల్పించవలెనని మరీచిమహర్షి చెప్పెను. ఒక్కొక్క పీఠము ఆరు అంగుళముల ఎత్తు, పదునారు అంగుళముల పొడవు వెడల్పులు కల్గియుండవలెను. ఒక్కొక్కపీఠమున నాలుగు వేదికలుండవలయును.

యజమాని ఇంటియందుగాని, ఇంకొక శుభ్రమైన ప్రదేశము నందుగాని ఇరువదియైదు ఉపచారములతో స్వామిని అర్చించి, కాళ్ళు కడిగికొని ఆచమనము చేసి మధ్యభాగమున బ్రహ్మను, తూర్పు ద్వారమున కిరువైపుల శేషుని వినాయకుని, దక్షిణద్వారమున గరుడుని, పశ్చిమద్వారమున సుదర్శనుని, పంక్తీశుని, ఉత్తర ద్వారమున భూతనాథుని అర్చించవలయును. ఉత్తరద్వారమునకు ముందు సోముని, శాంతుని పూజించవలయును. తూర్పునుండి ఈశాన్యమువరకు జయాదులను అప్సరసలను ఆరాధించవలెను.

మట్టితోగాని ఇసుకతోగాని పాలికాది పాత్రలను పూరించి వాటికి కుశలనుగాని తంతువులనుగాని చుట్టవలెను. బ్రహ్మస్థానమునకు చుట్టు గల పంక్తియందు విష్ణుగాయత్రిని జపించుచు భూదేవిని అర్చించి ఈశానాదికోణములయందు పాలికలను ద్వారములకు దక్షిణపార్శ్వ-ములయందు శరావములను ఉంచవలయును. పాలికాది పాత్రల

యందు భూమిని పూజించి పుణ్యాహమును చేసి బంగారుతోగాని, వెండితోగాని, రాగితోగాని, కంచుతోగాని చేసిన పాత్రయందు నీరు పోసి, పాలతో కడిగిన బీజములను అందులో వేసి వాటిలో సోముని ఆరాధించవలయును. తూర్యఘోషము జరుగుచుండగా ఆచార్యుడు గాని, యజమానిగాని "సోమంరాజానమ్" అను మంత్రమును విష్ణు సూక్తమును జపించుచు పాలికాది పాత్రలయందు బీజావాపనము చేయవలయును. వరుణమంత్రమునుచ్చరించుచూ వాటిపై నీటిని చల్లవలయును. అంకురములేర్పడువరకు జాగ్రత్తగా రక్షించ-వలయును.

అంకురములు నల్లబడిపోయినచో ద్రవ్యనాశము కల్గును. ఎఱ్ఱబడినచో కలహమేర్పడును. వంకర తిరిగినచో రోగములు కలుగును మొలవనిచో మరణము కలుగును. పచ్చగాగాని తెల్లగాగాని ఋజు-వుగా పైకి మొలచినచో యజమానికి ఆచార్యునకు శుభము కల్గును.[86]

అంకురార్పణము ముందుగా చేయలేకపోయినచో తెల్లని తుండులములతో పాలికాదులను పూరించి పద్మాది పుష్పములతో పాత్రలను అలంకరించి అంకురార్పణమొనర్పవలెను. అంకురములకు చంద్రుడధిదేవత. కావున పగటివేళయందు అంకురార్పణ చేయ-రాదు.[87]

### 3.4.2.1.3 ఆచార్యలక్షణము :

నిషేకాదిసంస్కారములను వైఖానససూత్రోక్తమార్గమునపొంది యున్నవాడు, బ్రాహ్మణుడు, స్వవేదశాఖను అధ్యయనము చేసిన-

86. క్రియా. 1. 58-58
87. అందులోనే. 1. 22-23

వాడు, వేదతత్త్వమును తెలిసినవాడు, సౌమ్యుడు, జితేంద్రియుడు, దోషరహితుడు, విష్ణ్వర్చనపరాయణుడు, ఊహాపోహలతో సంశయములను పోగొట్టుకొనగలిగినవాడు, పత్నీపుత్రులు కలవాడు శాంతస్వభావుడు, జ్ఞానశీలుడు, ధార్మికుడు అగు వానిని యజమానుడు ఆహ్వానించి దేశికునివలె పూజించి సమస్త కార్యముల మంచిచెడ్డలను ఉపదేశించు ఆచార్యునిగ ఉండవలెనని ప్రార్థించవలెను. ఇక ఆనాటి నుండి ఆలయప్రతిష్ఠాది కార్యకలాపము పూర్తియగువరకు ఆచార్యుడు చెప్పినట్లు యజమాని తదితరులు నడచుకొనవలసియుండును.

### 3.1.2.2 భూపరీక్ష :

అంకురార్పణము చేసిన పిమ్మట దేవాలయ నిర్మాణమునకు ఎన్నుకొనిన భూమిని పరీక్షించవలెను. యజమాని ఇంటియందు దేవుని ఇరువదియైదు ఉపచారములతో అర్చించి "ప్రీయతాంభగవాన్" అనుచు ప్రణమిల్లి, "ప్రసీద" అనుచు భగవానుని అనుమతిని పొందవలెను. ఆ పిమ్మట ఉత్తమవర్ణమునకు చెందిన సుందరియగు ఒక కన్యను ఎన్నుకొని ఆమెను సర్వవిధముల ఆభరణములతో శ్వేత వస్త్రానులేపనములతో అలంకరించి పాయసమును త్రాగించి పద్మములను దీపములను ఆమెచేతులయందుంచి సర్వమంగళములతో ఆమెను ముందుకు నడిపించవలెను. ఆ కన్యవెంట శాకునస్వస్తిసూక్తపఠనము చేయుచు ఆచార్యుడు యజమానుడు తోయధారాపురస్కరముగ వృక్షములతోను, జంతువులతోను కూడిన, దేవాలయ నిర్మాణార్థము ఎన్నుకొనిన ప్రదేశమునకు చేరవలయును. గంధ, వర్ణ, ఆకార, రస, పరీక్షలతోను శకునములతోను ఆ భూమిని చక్కగా పరీక్షించి అర్చించవలెను.

క్రియా. 1. 22-25

3.4.2.2.1 శిల్పిలక్షణము :

ఆయా కర్మలయందు నిపుణులైన శిల్పులు ; 1. కులాలుడు 2. తక్షకుడు 3. పారశవుడు అని మూడువిధములుగా నుందురు. త్రివిధములగు వస్తువులతో వీరు విగ్రహములను నిర్మింతురు.

పర్వతములపై నవిగ్రహనిర్మాణము, విమానములపై నున్నవు బొమ్మల నిర్మాణము, గోడపై బొమ్మలను వేయుటలను కులాలుడు చేయును. మహాద్యాభాస కర్మలను పారశవుడొనర్చును.

లోహశిలాదారువులతో నిర్మించు విగ్రహములను తయారు- చేయుట, అష్టబంధనములను వేయుట, గ్రామాదుల వాస్తువిన్యా- సము, బ్రాహ్మణుల గృహనిర్మాణము, ప్రాసాదమండప ద్వార ప్రాకారములను నిర్మించుట అను క్రియలను తక్షకుడొనర్పవలయును. ఈ ముగ్గురిని శిల్పులందురు.[89]

3.4.2.3 కర్షణము :

ఆషాఢము మొదలు మార్గశిరమాసములోపు ఆరునెలలకాలములో యజమానునకనుగుణముగ నున్న శుభదినమందు కర్షణము చేయ- వలయును. నాగలికాడి తయారు చేసికొనుటకు శాస్త్రనిర్దిష్టమగు వృక్షము సమీపించి మూలమును శుభ్రముచేసి, గోమయములో అలికి రుద్రాదులను అష్టోపచారములతో పూజించి "వనస్పతిభ్యః", "కుమా- రీభ్యః", "వృక్షరాజేభ్యః" అని చెప్పుచు బలిని సమర్పించవలెను. ఆ తరువాత వనరాజగు అగ్నికి, సోమాదులకు ప్రీతి కలుగునట్లుగ హోమము చేసి "నిర్దగ్ధమ్" అని ఉచ్చరించుచూ పరశ్విని కర్షణము

---

89. క్రియా. 2. 18-23

చేసి, మరల వృక్షమును ఆరాధించి రాత్రిశేషమును అక్కడనే గడిపి, ప్రాతఃకాలమున వృక్షమును సరిగా ఛేదించి, కాడి మొదలగు కర్షణో-పకరణములను తయారు చేయించవలయును. భూతాదులకు నాలుగు దిక్కులయందు బలిని సమర్పించి పుణ్యాహవాచనము చేసి వృషభ-ముల కొమ్ములను, గిట్టలను సువర్ణాభరణములతో అలంకరించి ముందరి కుడికాలికి కంకణమును బంధించి రాత్రిశేషమును గడపి ప్రాతఃకాలమున స్నానాదులను పూర్తి చేసికొని ఆ భూమికి పశ్చిమ భాగమున దేవదేవుని అర్చించవలయును.

ఆచమనాన్తములగు ఉపచారములతో చక్రిపక్షికాది పరివార సమేతముగా "ప్రియతాంమేదినీ" మొదలుగాగల భూమి దైవత్యకము లగు అయిదు మంత్రములను పఠించి ప్రణామము చేసి దేవదేవునకు ప్రణమిల్లి అనుమతిని పొంది "నమోవరుణ" అను మంత్రమును పఠించుచు సరిహద్దును నిర్ణయించి "అక్షైర్మాదీవ్య" అనుమంత్రముతో నాగలిని ప్రోక్షించి "త్వంవృషే"తి మంత్రముతోను "సౌరభేయి" అను మంత్రముతోను కుడి ఎడమభాగములయందు వృషభములను కాడికి ధర్భతాడితో కట్టి "యుగంయుగ" అనుమంత్రముతో కాడిని నాగలికి బంధించి హరిని స్మరించుచు "ఋషింగృహ్ణామి" అను మంత్రముతో వృషభములను పట్టుకొని "విష్ణుర్మా" అను మంత్రముతో ఆత్మరక్షణ-మును కల్పించుకొని "యేఽస్మిన్ దిశే" అనుమంత్రమును జపించుచూ కర్షణమును ఆచరించవలెను. అన్నిరకముల బీజములను సేకరించి మొలచునట్లు చేసి నీటితో తడుపవలయును.

3.4.2.3.1 సద్యఃకర్షణము :

అంతనిదానముగా చేయుట కవకాశములేని సందర్భముల-యందు భూమిని పరీక్షించి వెంటనే దున్ని బీజములను పేకరించి

బ్రాహ్మణులకర్పించి వచ్చిగడ్డిని, ఎండుగడ్డిని ఆ భూమియందంతటను చల్లించి గోగణమును తెప్పించి, ఆ గడ్డిని గోవుల కాహారముగా త్యాగము చేయవలయును. "భుంజంతు దేవాః" అను మంత్రమును పఠించుచు బలిని సమర్పించి దేవదేవుని ఆరాధించవలయును.[90]

### 3.1.2.4 గ్రామకల్పనము :

గ్రామ పరిమాణమును నిర్ణయించుకొని, ఆయాది పరీక్షలుచేసి, తూర్పునకు, ఉత్తరమునకు అభిముఖముగ పదిహేడుసూత్రములను వేసి వచ్చిన 256 పదములలో బ్రాహ్మ, పైశాచ భాగములను వదలి బ్రాహ్మస్థానమున వాయువ్యభాగములో తూర్పుముఖముగ విష్ణు-మందిరమును నిర్మించవలెను. ఈశాన, ఆగ్నేయ, నైరృతులయందు సభ, గోష్ఠములు, ఆపణములను కట్టవలెను. బ్రహ్మసూత్రమునకు పశ్చిమమున దేవమందిరమును కట్టదలచినచో ఉత్తరమున పైశాచ భాగమును వదలి బాహ్యస్థానమునగాని, లోపలగాని, ప్రాఙ్ముఖముగ మందిరమును నిర్మించవలెను.

పైశాచస్థానమున దేవమందిరమును నిర్మించినచో గ్రామవాసులందరు ఆధి-వ్యాధులతో పీడింపబడుదురు.[91] ఆ స్థలమును అరువదినాలుగుభాగములుగ చేసి బహిరావరణమున భద్రకాళిని శివుని శాస్తను బహిర్ముఖులుగా ప్రతిష్ఠించవలయును. తక్కిన వారందరు మిగిలిన ఆవరణములలో నుందురు. మానుషస్థానమున లోపలి పగ-భాగమున ఇండ్లను నిర్మించవలెను.

---

90. క్రియా. 2. 55-58

91. యదిపైశాచ భాగస్థం దేవదేవస్య మందిరమ్।
ఆధివ్యాధ్యాదిభిస్సర్వే పీడ్యన్తే వాస్తువాసినః॥
అందులోనే. 2. 60.

### 3.4.2.5 బాలాలయము :

ప్రధానాలయ ప్రవేశమునకు ఈశాన్యముగ లేదా ఉత్తరముగ లేదా వాయవ్యముగ బాలాలయమును నిర్మించి, స్వామిని ప్రతిష్ఠించి అర్చనము అవిచ్ఛిన్నముగ కొనసాగించుచు ప్రధానాలయమును నిర్మించవలయును. బాలాలయమునందు ఉత్సవము చేయు కోరిక కల్గినచో ఆలయమునకు ఎదురుగా ధ్వజమునుస్థాపించి ఉత్సవమును చేసికొనవచ్చును.

### 3.4.2.6 ఆద్యేష్టకాన్యాసము :

దేవాలయమును నిర్మించునపుడు ఆద్యేష్టకాన్యాసమునకు ముందు వాస్తుహోమాదికము పూర్తియైన పిమ్మట, ఆహవనీయక-అన్వాహార్య-గార్హపత్య - ఆవసథ్య - సభ్యాగ్నులనెడు పంచాగ్నులను కల్పించి ఆఘారహోమాంతమున విష్ణువును ధ్యానించుచు ఆహవనీయాగ్ని యందు వైష్ణవ-పౌరుష - ఐంద్రసూక్తములతోను, అన్వాహార్యాగ్ని యందు వైష్ణవ-యామ్య - నైరృతసూక్తములతోను, గార్హపత్యాగ్ని యందు వైష్ణవవారుణ-వాయు సూక్తములతోను, ఆవసథ్యాగ్ని యందు వైష్ణవ-సౌమ్య-ఈశాన-సూక్తములతోను, సభ్యాగ్నియందు వైష్ణవ సర్వదైవత్య సూక్తములతోను హోమము చేయవలెను. ఆ తరువాత తూర్పున ఆహవనీయాగ్ని కుండమునందు నాలుగు ఆద్యేష్ట-కలనుంచి అర్చించి, తూర్పున ప్రారంభించి నాలుగు వేదములను క్రమముగ ఆఇష్టకలయందు భావించి, సప్తకలశములతో పేరుపేరుగా ఆ ఇష్టకలనుద్దేశించి స్నపనమును నిర్వహించి, సభ్యాగ్నికి పశ్చిమ దిక్కుగా ధాన్యరాశిపై వస్త్రపంచకమును పరచి, నూతనవస్త్రములతో చుట్టబడిన ఇష్టకలను ధాన్యరాశిపైనుంచి చతుర్వేదాధిదేవతలను ఆ

నాలుగు ఇటుకలపై సమారోపణము చేసి, వాటికి ప్రతిసరబంధము చేసి వేరు వేరుగా పరుండబెట్టవలయును. శుభముహూర్తమున స్థాపకులు ఆ ఆద్యేష్టకలతో బయలుదేరి శాకునసూక్త, స్వస్తిసూక్తములను పఠించుచు గ్రామమును లేదా ఆలయమును చుట్టి వచ్చి లోపలకు ప్రవేశించి భగవంతుని ధ్యానించుచు ద్వారమునకు దక్షిణభాగమున ఇష్టకలను స్థాపించవలెను.

ఇట్లే గోపుర ప్రాకార ఆస్థానమండపాదులకు ప్రథమేష్టకాన్యాసమునొనర్చవలెను. శాలాశ్రయములకు ప్రథమేష్టకాన్యాసము లేదు. మహానసమునకు ఆగ్నేయమూలన ప్రథమేష్టకాన్యాసము చేయవలెను.

3.4.2.7 గర్భన్యాసము :

గోపురవ్యతిరిక్తమైన మందిరాదులకు గర్భన్యాసము చేయవలెను. కొందరు మహానసమునకుగూడ గర్భన్యాసము చేయవలెనందురు. శిలాధికారోక్త ప్రకారముగ గర్భపాత్రము తయారుచేసి గర్భద్రవ్యములను ఉంచి పాత్రను మూసివేసి సుముహూర్తమున యజమాని బ్రాహ్మణుడైనచో, పట్టికోర్ధ్వభాగమున, క్షత్రియుడైనచో ఉపానోర్ధ్వభాగమున, వైశ్యశూద్రులైనచో అంతకంటె ఒక్కొక్క అంగుళము క్రిందిభాగమున ద్వారదక్షిణదిక్కున భిత్తి మధ్యమున, మూడవభాగమున బ్రహ్మస్థానమునకు దగ్గరగా గర్భపాత్రన్యాసము చేయవలెను. ఆ పాత్రయందు విష్ణువును ఆవాహనము చేసి మానసికముగ స్నపనమును అర్చనమును అధివాసము హోమము శిలోక్త పద్ధతిలో చేయవలెను.

3.4.2.8 మూర్ధేష్టకాన్యాసము :

విమాననిర్మాణము పూర్తియైన పిమ్మట ఆచార్యుడు సర్వ-

లక్షణోపేతములైన అయిదు మూర్ధేష్టకలను తీసికొని అధివాస- హోమ స్నపనార్చనాదికమంతయు ఆద్యేష్టకల విషయమునందువలె నిర్వ-హించి ధాన్యపీఠమున వరతురామును పూజించి స్తూప్యాధారేష్టకయందు వరాశ్రకృతిని అర్పించి పూర్వోక్త మంత్రములతో నాలుగు మూర్ధేష్టకలను స్థాపించి భూమి సూక్తపఠనపూర్వకముగా అయిదవది యగు స్తూప్యాధారేష్టకను స్థాపించి "ఆత్వాహార్ష" సూక్తముతో స్తూపికీలమును ఉంచి ఆయా దిక్కులయందు విమానేశులను ఆవాహనము చేసి అర్పించవలయును.

3.4.2.9 ధ్రువాదిబేరవిధి :

నిర్మించబడిన ఆలయము, గర్భగృహము, అధిష్ఠానము, ద్వారము, కర్త మొ॥ అంశములనుబట్టి ధ్రువాదిబేరముల స్వరూప-మును నిర్ణయించవలెను. గర్భాలయమునకు మూడవభాగముగాని, నాలుగవభాగముగాని, అయిదవభాగముగాని, ధ్రువబేరపరిమాణ ముండవచ్చును. మూడవ భాగమున్నచో ఉత్తమమని నాల్గవ భాగమున్నచో మధ్యమమని అయిదవభాగమున్నచో అధమమని తెలియవలెను.[92]

ధ్రువబేరపరిమాణము క్రియాధికారమునందు ఇంకొకవిధము-గను చెప్పబడినది. గర్భాలయమునకు సగముగాని, అయిదుభాగము-లలో మూడుభాగములుగాని, మూడుభాగములలో రెండుభాగములు గాని ధ్రువబేరమున్నచో అధమ మధ్యమోత్తమభేదము వాటియందు చెప్పవచ్చును.[93]

---

92. క్రియా. 6. 9.

93. అందులోనే. 6. 10-14

ధ్రువబేరమునకు అయిదవవంతు కర్మార్చయుండవలెను. ధ్రువబేరలక్షణములతోనే కౌతుకబేరమును నిర్మించవలెను. ధ్రువబేరముతో సమానముగ ఉత్సవబేరమును, ధ్రువబేరమునకు ముఖమాత్రోత్సేధముగల, బలిబేరమును లేక కౌతుకబేరమునకు సగము గాని మూడింట ఒకటవ భాగముగాని పరిమాణముగల బలిబేరమును నిర్మించవచ్చును.

3.4.2.10 యాగశాలానిర్మాణము :

షోడశ స్తంభయుతముగ యాగశాలను నిర్మించవలయును. యథావకాశముగ స్తంభమునకు స్తంభమునకు మధ్యదూరము నాలుగు లేదా మూడు హస్తములుండునట్లు చూడవలెను. అగ్నికుండములు వేది యథాశాస్త్రముగ నిర్మించవలెను. వేదికకు ఉత్తర దిక్కునందు సభ్యాగ్నికుండముండవలయునని, అత్రిమహర్షి వచనము. సభ్యాగ్నికి దక్షిణ తూర్పుదిక్కులనడుమ ఆగ్నేయమునందు పద్మకుండ స్థానమని కాశ్యపుడు చెప్పియున్నాడు.

3.4.2.11 అక్షిమోచనము :

బింబప్రతిష్ఠా దినమునకు అయిదురోజుల ముందు అక్షిమోచనము చేయవలయును. అక్షిమోచనమునే నయనోన్మీలనమనియు అందురు.

పందిరిలోగాని మండపమునందుగాని కూటమునందుగాని జాపావనాగ్నిని ప్రతిష్ఠించి వాస్తుహోమమును చేయవలయును. పర్యగ్నికరణమును పంచగవ్యస్నపనమును చేసి దేవదేవునిబింబమును శోధించి రెండు మూరల విస్తారముగల ధాన్యపీఠమునందుంచి అఘారహోమమును చేసి, కుండమునందు లేదా స్థండిలమునందు

అంగహోమమును చేయవలయును. తరువాత పంచభూత మంత్రములతోను, విష్ణుసూక్త పురుషసూక్తాది మంత్రములతోను జయాదులతోను స్థాపినుండి ఉపాసమువరకుగల అంగములను పేరు పేరున చెప్పి హోమమును చేసి బంగారు కుంచెను, బంగారుపాత్రతో రంగును తీసికొని వచ్చి, ఉత్తరపుదిక్కునకు తిరిగి దేవునకు కుడివైపు ఆచార్యుడు నిలబడి, నూతన వస్త్రమును కప్పి, వర్ణమునందుభూమిని వర్ణపాత్రమునందు సూర్యుని, కుంచెలో చంద్రుని అర్చించి, ఆత్మసూక్తమును జపించవలెను. కుంచెతో రంగును తీసికొని, విష్ణుసూక్తమును చెప్పుచు కుడికన్నును, పురుషసూక్తమునుచ్చరించుచు ఎడమ కన్నును ఉన్మీలనము చేయవలెను.

కనురెప్పల పెంట్రుకలు, కనురెప్పలు, ఎఱ్ఱటిరంగు, నల్లగుడ్డు తెల్లగుడ్డు ఆరు మండలములలో పంచమహాభూతములను, పరమాత్మ క్రమముగా స్మరించి, ప్రచ్ఛన్నపటమును తీసివేసి దర్శనీయ వస్తువులను చూపించవలెను.

ధాన్యరాశిని, తిలరాశిని, నేతిని, పెరుగును, తేనెను, పాలను ఒక్కొక్కటి ఒక కుంచము పరిమాణముండునట్లు బంగారు కలశములతో, కంచుపాత్రలతో తీసికొని దండాకారమైన ధాన్యపీఠమునందుంచవలెను. సామవేదమును, యజుర్వేదమును, ఋగ్వేదమును అథర్వవేదమును దేవతలను అర్చించి సర్వలక్షణ లక్షిత సర్వాభరణ భూషితసవత్సమైన ఆవును స్వామి ముందుంచి అర్చించవలెను. ధాన్య రాశిలో చంద్రుని, తిలరాశిలో పితృదేవతలను పూజించి స్వామికి చూపించవలెను.

**3.4.2.12. పంచగవ్యాధివాసము :**

కౌతుకాది బింబములకు ప్రతిష్ఠకు ముందు కొన్ని అధివాసము-

లను చేయవలయును. ఆలయమునకు ఉత్తరదిక్కున వేసిన పందిరిలో పంచగవ్యాధివాసము చేయవలెను. మూర్తులు చిన్నవైనచో నీటి తొట్టియందే పంచగవ్యములతో అధివాసము చేయవచ్చును. "శుక్ర మసి" అనుమంత్రముతో పదహారవ భాగము నెయ్యిని "దధిక్రావణ్ణ" అనుమంత్రముతో నెయ్యికి రెండురెట్లు పెరుగును, "ఆప్యాయస్వ" అనుమంత్రముతో మూడురెట్లు పాలను, "గంధద్వారాం" అను మంత్రముతో నాలుగురెట్లు గోమయమును, గాయత్రీ మంత్రముతో ఆరురెట్లు గోమూత్రమును కలిపి పంచగవ్యమును సిద్ధము చేసికొన-వలయును[34] "పవిత్ర" మను మంత్రముతో పంచగవ్యము నుంచుటకు చేసిన గర్తమును నింపవలెను. పంచగవ్యమునందు శివుని ఆరాధించవలెను. విష్ణుసూక్త పాఠముతో తూర్పున శిరముండు-నట్లు దేవదేవుని శయనింపజేయవలయును. ఆ దినము గడచిన పిమ్మట విష్ణుసూక్త పఠనముతో బింబమునుండి పైకి తీసి "వారిశ్చ త్ర" అను మంత్రమును పఠించుచు శుద్ధోదకముతో అభిషేకించ-వలెను.

### 3.4.2.13 క్షీరాధివాసము :

"శన్నో దేవీ"అనుమంత్రమును పఠించుచు జలద్రోణిని బాగుగా శుభ్రముచేసి "అధర్వంక్షీరం" అనుమంత్రముతో పాలతో నింపి "పవిత్రం పుణ్యం" అను మంత్రముతో పాలయందు అధర్వుని అర్చించవలయును. ఆ ప్రదేశమున పద్మాదిపుష్పములను పఱచి దర్భలతో అయిదు శయనములను సిద్ధము చేయవలెను. అక్కడి క్షీరమునే క్షీరసముద్రముగాను, అక్కడ శయనించిన మూర్తినే

---

34. క్రియా. 6. 97-99

శేషశయనమువలెగాను భావించుచు దేవదేవుని ధ్యానించుచు పంచగవ్యాధివాసమునందువలె స్వామిని శయనింపజేయవలయును.

### 3.4.2.14 జలాధివాసము :

నదియందుగాని, చెరువునందు కాని, క్షేత్ర దిగుడుబావియందు కాని ఒక పందిరినివేసి దర్భలు పుష్పములు కుశలతో నూతనవస్త్రములమర్చి "పుణ్యం తీర్థం శివం తోయం" అను మంత్రమును పఠించుచు స్వామిని అర్చించి యథాపూర్వకముగా శయనమునందు శయనింపజేయవలయును. ఇట్లు చేయుటకు అవకాశములేని పరిస్థితులయందు మూడురోజులు లేదా ఒకరోజు లేదా ఒక పగలు లేదా ఒక యామము లేదా యామార్థము మంత్రపూర్వకముగ బింబశుద్ధికొరకు జలాధివాసమును జరిపించవలయును.[95]

ఓంబడు అత్యధిక పరిమాణములోనుండి అధివాసములను చేయుటకు వీలుగాని పక్షమున 108 కుంభములను పంచగవ్యముతోను 108 కుంభములను క్షీరముతోను, 108 కుంభములను కుశోదకముతోను నింపి, వాటితో యథాక్రమముగ ఆయా మంత్రపఠనము చేయుచు అభిషేకించవలెను.[96]

### 3.4.2.15 కుంభపూజ :

ప్రయతుడైన ఋత్విక్కు పాజ్ముఖుడై "ధారాను" అను మంత్రమును పఠించుచు పుణ్యనదినుండి జలమును పరిశుద్ధమగు పాత్రతో తీసికొనిరావలెను. అంతట ఆచార్యుడు ప్రసన్నమనస్కుడై శ్వేత-గంధానులేపనములతోకూడినవాడై ఉత్తరీయాంగుళీయాదిభూషణము

---

95. క్రియా. 8. 110-111

96. అందులోనే. 8. 112-113

లతో అలంకృతుడై యాగశాలను ప్రవేశించి కుంభపూజను చేయ-వలెను.

3.4.2.15.1 కుంభలక్షణము :

కుంభము ముప్పదిరెండు అంగుళముల పరిమాణమును వహించ గలిగినదై యుండవలెను. దానిని లోహముతోగాని, మట్టితోగాని అర్కఫలాకారముతో నుండునట్లు తయారుచేయించవలెను. దీనికి పగుళ్ళు, రంధ్రములు ఉండరాదు.[97]

3.4.2.15.2 కుంభసంస్కారము :

కుంభమును చేతులలోనికి తీసికొని "ఇషేత్వా" "వ్యస్తదా" "భద్రం నరోన" అను మంత్రముల పఠించుచు దారము చుట్ట-వలయును. "శుచీవోహవ్య" అను మంత్రమును పఠించుచు జలముతో కుంభమును శుభ్రము చేసి ఆ జలమును వస్త్రముతో వడపోసి "ఇదమాపశ్శివా" అను మంత్రముతో కుశలతో పవిత్రీకరించి "అవ-ఉద్దన్తు" అనుమంత్రముతో కుంభమును పూరించవలెను. "ఆపోహిష్ఠ" అను మంత్రముతో గంధాధివాసితమైన కుంభమును స్పృశించి రత్నములను, బంగారముతో రెండంగుళములుండునట్లు తయారు చేసిన ఏనుగును, గరుత్మంతుని, అష్టమంగళములను, ఆయుధము-లను, కూర్మమును, స్రుక్స్రువములను, శ్వేతచ్ఛత్రధ్వజాదులను, కుశలను పుష్పాక్షతలను క్షౌమవస్త్రయుగ్మమును లేక సూక్ష్మవస్త్ర యుగ్మమును పూలమాలలను కుంభమునకు చుట్టవలయును. రావి చిగుళ్ళను కూర్చనుదూర్వాంకురములను కుంభమునందుంచవలెను.

3.4.2.15.3 సప్తధాతువులు :

మానవ శరీరమునందు గల సప్తధాతువులవలె కలశమునందు

---

97. క్రియా. 7. 2-4

కుంభమునందుకూడ సప్తధాతువులున్నవి. రత్నములే అస్థులు. తంతువులే సిరలు. మృత్తు, మాంసము. ఎఱ్ఱమట్టి శోణితము. జలమే మేదస్సు. కూర్చయే శుక్రము. ఆచ్ఛాదనవస్త్రమే చర్మము. ఈ సప్తధాతువులలో ఏ ఒక్కటి లోపించినను భగవత్సాన్నిధ్యము దుర్లభము. రత్నిమాత్రవిస్తారము తాలోత్సేధముగు త్రివేదికపై తయారుచేసిన ధాన్యపీఠముపైన కుంభమును ఉంచవలెను.[98]

3.4.2.16 అక్షరన్యాసము :

కుంభమునందు అక్షరన్యాస మొనర్చవలెను. ఆచార్యుడు ప్రణవముతో దిగ్బంధమొనర్చి హృదయమునందు ఆదిబీజన్యాస-మొనర్చుకొని ఆత్మసూక్తమునుగాని పురుషసూక్తమునుగాని జపించి నారాయణానువాకమును పఠించి శుద్ధస్ఫటిక సంకాశుడు అర్ధచంద్ర సమాకృతియైన వరుణుని పవిత్రమైన కుంభోదకమున ధ్యానించ-వలెను. ప్రణవముతోను వైష్ణవమంత్రములతోను కుంభగతతోయము నభిమంత్రించవలెను. జగత్కారణమైన ఆదిబీజమును ఆధారపీఠమున న్యసించి ప్రణవముతో దిగ్బంధనము చేయవలెను. "సహస్రశీర్షం దేవం"అని జపించి స్వస్తికాసనమున ఉత్తరాభిముఖముగ నిశ్చలుడై కూర్చొని ఇంద్రియములను విషయములనుండి నిగ్రహించి మనస్సు నేకాగ్రమొనర్చుకొని పద్మకోశ ప్రతీకాశమైన హృదయమున అగ్నిశిఖామధ్యమమున పరమాత్మను ధ్యానించవలెను. ధ్యానాంత-మున ఆకాశమున విద్యుల్లేఖవలె సర్వభూతాత్మకము అక్షరము శబ్ద జ్ఞానాత్మకము ఓంకారమయమునైన పరబ్రహ్మను హృదయము నందుంచుకొని కుంభగతమైన భక్తితో ఆవాహనము చేసి సకలోప-చారములతో అర్చించవలెను.[99]

---

98. క్రియా. 7. 12-14

99. అందులోనే. 7. 15-25

**3.4.2.17 శయనాధివాసము :**

శయ్యావేదికి మధ్యభాగమున "వేదాహ"మను మంత్రమును పఠించుచు ఒకదానిపై వేరొకటిగా తిల-తండుల-శాలిధాన్యపు రాశిని ఉంచి, మరల అదేవిధముగ వ్రీహి తండుల రాశిని ఉంచి, దానిపై "వేదాహ"మను మంత్రపఠన పూర్వకముగ కృష్ణాజినము మొ॥ వాటితో చేసిన శయ్యలను ఒకదాని తరువాత వేరొకటిగా పఱచి శయ్యను తయారు చేయవలెను.

**3.4.2.17.1** పంచశయనములు :

చర్మజములు, రోమజములు, ముండజములు, అండజములు, వామజములు అని శయనములుగా అయిదు ప్రకారములుగానుండును.

1. వ్యాఘ్రాదిచర్మముతో తయారు చేయబడిన శయనమునకు చర్మజశయనమని పేరు.

2. గొఱ్ఱెలు మొ॥ వాటి రోమములతో నిర్మించబడిన దానికి రోమజశయనమని పేరు.

3. దూదితో తయారైన పరుపునకు ముండజశయనమని పేరు.

4. పక్షుల ఈకెలతో తయారుచేయబడిన శయనమునకు అండజశయనమని వ్యవహారము.

5. పట్టుదారములతో తయారైన వస్త్రముతో చేయబడిన శయనమునకు వామజశయనమని పేరు.

చర్మజాది పంచశయనములు లభించనిచోట్ల అయిదు వస్త్రములను పఱచి శయనమును తయారు చేయవలెను.[100] ఈ విధముగ ధాన్యరాశి పై భాగమున శయనమును సిద్ధపరచి శిరోభాగమునందు

---

100. అలాభే చర్మజాదీనాం పంచవస్త్రాణి వా స్తరేత్।
క్రియా. 7.76.

పాదములచెంతకు దిండ్లనుకూడ సమర్పించవలెను. దేవీమూర్తులకును ఇట్లే శయనోపచారములను సిద్ధముచేసి పూర్ణకుంభమును అంకురములను దీపములను అష్టమంగళములను నాలుగు దిక్కులయందుంచవలెను. పిమ్మట శయనమునందు ఫలా కుంభములతో అలంకృతుడైన శేషుని పూజించవలెను. మిత్రాదులను జయాదులను శయనమునకు బయట ప్రాగాది దిక్కులయందు అర్చించవలెను.

### 3.4.2.17.2 శయనాధివాస ప్రక్రియ :

కారుణసూక్తమును పఠించుచు దేవదేవుని శయనమున, పరుండబెట్టి, దక్షిణమున శ్రీదేవిని ఉత్తరమున భూదేవిని స్థాపించవలెను. స్నపనోత్సవమూర్తులను కూడ దక్షిణోత్తర దిక్కులందు నిలుపవలయును. ఒకే వేదికయందు ఆ ఇద్దరు మూర్తులకు విడిగా శయనమును కల్పించవలయును. కుంభమును దేవునివలెనే భావించుచు భక్తితో దేవుని ముందుంచవలెను. అష్టోపచారములతో వేర్వేరుగా దేవుని, కుంభమును ఆరాధించి స్థాపకులతోకూడ ఆచార్యుడు పుణ్యాహవాచనము చేయవలయును.

### 3.4.2.18 రత్నన్యాసము :

ఆచార్యుడు ప్రాతఃకాలానుష్ఠానమును పూర్తిచేసికొని, యాగశాలను ప్రవేశించి, దేవదేవునకు ప్రణమిల్లి శయనమునందున్న స్వామిని మెల్లగా ఓంకారముతో ప్రబోధించి "భూః ప్రపద్యే" అను మంత్రముతో నమస్కరించి విష్ణుసూక్తముతో ఉద్ధరించి వస్త్రమాల్యాది నిర్మాల్యమును తొలగించి, నూతన వస్త్ర పుష్పాభరణాదులతో అలంకరించవలెను. స్వామిని త్రయోదశోపచారములతో అర్చించి, రత్నములను, ధాతువులను, బీజములను తీసికొని లోపలకు ప్రవే-

శించి అర్చాపీఠమునందు, శివపీఠమునందును, గుంటలను చేసి "తమేకనేమి" అనుమంత్రముతో రత్నాదులను స్పృశించి "ప్రజాపతేః ప్రథమ"మనుమంత్రముతో బంగారుకూర్మమూర్తిని "తమేకనేమి" అనుమంత్రముతో బంగారుగజమూర్తిని "శతధార"మనుమంత్రముతో బంగారు గరుడమూర్తిని తూర్పుదిక్కున "బ్రహ్మదేవాది"మంత్రముతో బ్రహ్మస్థానమునందు బ్రహ్మమణిని, "ఇంద్రం ప్రణవంత" మను మంత్రముతో తూర్పుదిక్కున వజ్రమును ఉంచవలెను. "అగ్నా-వగ్ని"రను మంత్రముతో ఆగ్నేయమున ముత్యమును ఉంచవలెను. "యమోదాధార" మను మంత్రముతో దక్షిణమున వైఢూర్యమును నిక్షిప్తము చేయవలెను. "పవనః ప్రథమ" అనుమంత్రముతో నైరృతి దిక్కుయందు శంఖమణిని ఉంచవలెను. వారుణమంత్రములను నాల్గింటిని పఠించుచు పశ్చిమమున స్ఫటికము నుంచవలెను. "మరు-తః పరమాత్మా" అను మంత్రముతో వాయవ్యమున పుష్పకమును "సోమంరాజాన"మను మంత్రముతో ఉత్తరమున చంద్రకాంతమణిని "ఈశానస్సర్వ" మనుమంత్రముతో ఈశాన్యమున నీలమణిని, "శన్నో నిధత్తా" మను మంత్రముతో వాసుకికి "అమృతమణిని, "ధాతాధాతృాడా" మను మంత్రముతో సాధ్యగణమునకు లోహితమణిని "విశ్వే దేవస్య" అనుమంత్రముతో విశ్వేదేవులకు ఉత్పలమణిని "అధిబ్రహ్మ యతతే" అను మంత్రముతో సిద్ధగణమునకు పగడమును "ఇమాం మూర్ధన్యా" అనుమంత్రముతో గంధర్వులకు మనశ్శిలను, "అప్ప రస్సు" అనుమంత్రముతో అప్సరసలకు ముత్యమును "యంకాద్ర-పేయా" అనుమంత్రముతో నాగులకు విమలమణిని "అర్కస్థు" అను మంత్రముతో సూర్యునకు కురువిందకమును, "తత్త్రిద్వేష" అను మంత్రముతో భూతగణమునకు ఉత్తమనీలమణిని అవాంతరదిక్కుల యందు అమృతమణ్యాదిరత్నములను, మధ్యపదాష్టకమునందు

"శన్నోనిధత్తాం" మొ॥ మంత్రములచే బీజములను ధాతువులను ఉంచవలెను. సువర్ణమును గైరికాదిధాతువులను, హరితాలమును, మనశ్శిలము, అంజనమును, నల్లసీసమును, రసమును, సౌరాష్ట్రి-మును, గోరోచనమును, నాలుగుదిక్కులయందు ఆయా మంత్రములతో ఉంచవలెను. సర్వ గంధములతోకూడిన సర్వబీజములను బ్రహ్మస్థానమునందుంచవలెను.

తూర్పున అరువదిరోజులలో పండు వ్రీహిధాన్యమును, మినుములను, ఉలవలను ఉంచవలెను. దక్షిణమున గోధుమలను, పెసలను, నైరృతదిక్కునయందు తిలలను, తిల్వములను, పశ్చిమమున రెండు రకముల యవలను, నివ్వరిధాన్యమును, ప్రియంగుకములను. ఉత్తరమున ముద్గగోధుమలను ఈశాన్యమున సర్వబీజములను ఉంచవలెను. పూర్వోక్తమంత్రములతోనే యథాక్రమముగా వీటి నన్నింటిని బయటకూడా ఉంచి బ్రహ్మస్థానమునకు చుట్టు అష్ట-మంగళములను ఉంచవలెను.

తూర్పుదిక్కున "భూయామ"అనుమంత్రముతో శ్రీవత్సమును ఆగ్నేయమున "నమస్సులోమి" అనుమంత్రముతో పూర్ణకుంభమును దక్షిణమున "న వీకోఽభూత్" అనుమంత్రముతో భేరిని, నైరృతిదిక్కుయందు "దేవస్యత్వా" అనుమంత్రముతో దర్పణమును, పశ్చిమమున వైష్ణవ మంత్రోచ్చారణముతో మత్స్యయుగ్మమును వాయవ్యమున "త్వామేతా" మను మంత్రముతో అంకుశమును, ఉత్తరమున "తన్మాయశ్రోగ" అను మంత్రముతో శంఖమును, ఈశాన్యమునందు "బ్రహ్మదేవ" అనుమంత్రముతో ఆవర్తచిహ్నమును ఉంచవలెను. గద, చక్రము, అసి, శక్తి, శరము అను ఈ అయిదింటిని, "భూమా-నవోగ్రం" అను మంత్రముతో మధ్యభాగమునందును, దక్షిణ భాగమునందును. శంఖముశార్ఙ్గము, ఖేటకము అను ఈ మూడింటిని

శించి అర్చాపీఠమునందు, ఉపపీఠమునందును, గుంటలను చేసి "తమేకనేమి" అనుమంత్రముతో రత్నాదులను స్పృశించి "ప్రజాపతేః ప్రథమ"మనుమంత్రముతో బంగారుకూర్మమూర్తిని "తమేకనేమి" అనుమంత్రముతో బంగారుగజమూర్తిని "శతధార"మనుమంత్రముతో బంగారు గరుడమూర్తిని తూర్పుదిక్కున "బ్రహ్మదేవాది"మంత్రముతో బ్రహ్మస్థానమునందు బ్రహ్మమణిని, "ఇంద్రం ప్రణవంత" మను మంత్రముతో తూర్పుదిక్కున వజ్రమును ఉంచవలెను. "అగ్నా-వగ్ని"రను మంత్రముతో ఆగ్నేయమున ముత్యమును ఉంచవలెను. "యమోదాధార" మను మంత్రముతో దక్షిణమున వైడూర్యమును నిక్షిప్తము చేయవలెను. "పవనః ప్రథమ" అనుమంత్రముతో నైరృతి దిక్కునయందు శంఖమణిని ఉంచవలెను. వారుణమంత్రములను నాల్గింటిని పఠించుచు పశ్చిమమున స్ఫటికమునుంచవలెను. "మరు-తః పరమాత్మా" అను మంత్రముతో వాయవ్యమున పుష్పకమును "సోమంరాజాన"మను మంత్రముతో ఉత్తరమున చంద్రకాంతమణిని "ఈశానసర్వ" మనుమంత్రముతో ఈశాన్యమున నీలమణిని, "శన్నో నిధత్తా" మను మంత్రముతో వాసుకికి "అమృతమణిని, "ధాతాధాతృాదా" మను మంత్రముతో సాధ్యగణమునకు లోహితమణిని "విశ్వేదేవస్య" అనుమంత్రముతో విశ్వేదేవులకు ఉత్పలమణిని "అధిబ్రహ్మయతశే" అను మంత్రముతో సిద్ధగణమునకు పగడమును "ఇమాం మూర్ధన్యా" అనుమంత్రముతో గంధర్వులకు మనశ్శిలను, "అప్సరస్సు" అనుమంత్రముతో అప్సరసలకు ముత్యమును "యంకాద్ర-వేయా" అనుమంత్రముతో నాగులకు విమలమణిని "అర్యమ్ణ" అను మంత్రముతో సూర్యునకు కురువిందకమును, "తత్త్రిణ్యేష" అను మంత్రముతో భూతగణమునకు ఉత్తమనీలమణిని అవాంతరదిక్కుల యందు అమృతమణ్యాదిరత్నములను, మధ్యపదాష్టకమునందు

"శన్నోనిధత్తాం" మొ॥ మంత్రములచే బీజములను ధాతువులను ఉంచవలెను. సువర్ణము గైరికాదిధాతువులను, హరితాలమును, మనశ్శిలను, అంజనమును, నల్లసీసమును, రసమును, సౌరాష్ట్రిక-మును, గోరోచనమును, నాలుగుదిక్కులయందు ఆయా మంత్రములతో ఉంచవలెను. సర్వ గంధములతోకూడిన సర్వబీజములను బ్రహ్మస్థానమునందుంచవలెను.

తూర్పున అరువదిరోజులలో పండు వ్రీహిధాన్యమును, మినుములను, ఉలవలను ఉంచవలెను. దక్షిణమున గోధుమలను, పెసలను, నైరృతదిక్కుయందు తిలలను, తిల్వములను, పశ్చిమమున రెండు రకముల యవలను, నివ్వరిధాన్యమును, ప్రియంగుకములను: ఉత్తరమున ముద్గగోధుమలను ఈశాన్యమున సర్వబీజములను ఉంచవలెను. పూర్వోక్తమంత్రములతోనే యథాక్రమముగా వీటి నన్నింటిని బయటకూడా ఉంచి బ్రహ్మస్థానమునకు చుట్టు అష్ట-మంగళములను ఉంచవలెను.

తూర్పుదిక్కున "భూయామ"అనుమంత్రముతో శ్రీవత్సమును ఆగ్నేయమున "నమస్సులోమి" అనుమంత్రముతో పూర్ణకుంభమును దక్షిణమున "స ఏకోఽభూత్" అనుమంత్రముతో భేరిని, నైరృతిదిక్కు యందు "దేవస్యత్వా" అనుమంత్రముతో దర్పణమును, పశ్చిమమున వైష్ణవ మంత్రోచ్చారణముతో మత్స్యయుగ్మమును వాయవ్యమున "త్వామేకా" మను మంత్రముతో అంకుశమును, ఉత్తరమున "తన్మాయుశ్రీగ" అను మంత్రముతో శంఖమును, ఈశాన్యమునందు "బ్రహ్మదేవ" అనుమంత్రముతో ఆవర్తచిహ్నమును ఉంచవలెను. గద, చక్రము, అసి, శక్తి, శరము అను ఈ అయిదింటిని, "భూమా-నవోగ్రం" అను మంత్రముతో మధ్యభాగమునందును, దక్షిణ భాగమునందును. శంఖముశార్ఙ్గము, ఖేటకము అను ఈ మూడింటిని

"శన్నోయశో గ్ర" అలో మంత్రముతో వామభాగమునందును, ఆయా వర్ణవృద్ధికై గ్రువాది వర్ణచిహ్నములను ఉంచవలెను.

శ్రీదేవియొక్క స్థానమునందు "శ్రియేజాత" అనుమంత్రముతో శ్రీరూపమును, హరిణీ స్థానమునందు, మేదిన్యాది మంత్రముతో హరిణీ చిహ్నమును, పైభాగమున "ప్రజాపతేః ప్రథమ" మను మంత్రముతో కూర్మాకృతిని ఉంచవలెను. పైన చెప్పబడిన చిహ్న-ములనన్నింటిని యథాశక్తిగా బంగారముతో చేయించి సమర్పించ-వలెను.

3.4.2.18.1 ప్రతినిధిద్రవ్యములు :

రత్నములు లభించనిచో యవలను, ధాతువులు లభించనిచో పాదరసమును, ఆయా ద్రవ్యములకు ప్రతినిధులనుగా ఏర్పాటు చేయవలెను.[191] ఆ గర్తమును పట్టువస్త్రముతో కప్పి సున్నముతో పూయవలెను. పీఠము పురాతనమై పూర్వమెన్నడో రత్నాదిద్రవ్యము లతో సుప్రతిష్ఠితమైయున్నచో ఆయా రత్నాది ద్రవ్యజాతమును భావించి, ఆయా మంత్రములను ఉచ్చరించుచు "ఆపోహిష్ఠాది" మంత్రములతో కుశోదకముతో ప్రోక్షించవలెను.

3.4.2.19 వ్యాహృతిన్యాసము :

బింబముయొక్క మూర్ధాదిపాదాంతము వ్యాహృతిన్యాసము చేయవలయును. ప్రణవముతో కలిపిన యకారమును పాదముల-మధ్య, అకారమును హృదయమునందు, ప్రణవమును మూర్ధము

191. క్రియా. 8. 32-33

తందుమ న్యాసము చేయవలయును. ఏకాక్షరాది మంత్రములతో యథావిధిగా అకారాద్యక్షకారాంతము న్యాసము చేయవలెను.

పిమ్మట ఆత్మసూక్తమును జపించి, కూర్చతో కుంభగతమైన శక్తియుతమగు, తోయమును "ఆయాతు భగవాన్" మరియు "విష్ణుమావాహయామి" అను మంత్రములతో బింబముయొక్క శిరస్సుపై ఉంచవలెను. తూర్పు మొదలుగా, పురుషసత్య, అచ్యుత, అనిరుద్ధ- లను బింబముయొక్క శిరమునందు ఆవాహన చేసి, పీఠమునకు చుట్టు ఆయా దిక్కులయందు పుష్పన్యాసోక్త దేవతల నావాహన చేయవలయును.

శ్రీదేవీ హృదయమున "శ్రీం" అను అక్షరమును, భూదేవి హృదయమున "లం" అను అక్షరమును న్యాసము చేయవలయును. కూర్చతో కుంభతోయమును తీసికొని "శ్రియేజాత" అనుమంత్రముతో శ్రీదేవిని, భూసూక్తముతో భూదేవిని క్రమముగా ఆవాహన చేయ- వలయును. గర్భాలయమునందలి దేవతలను, ద్వారేశులను, ద్వారపాలకులను, విమానేశులను, లోకపాలురను, అనపాయులను, వారి వారి మంత్రములతో ఆవాహన చేసి, కౌతుకాది బింబములయందు, ధ్రువబింబము నుండి క్రమముగా మంత్రన్యాసమును అక్షరన్యాస- మును చేయవలయును.

3.4.2.20 శిలాబేర ప్రతిష్ఠ :

శిలాబేరమును సర్వాంగ సుందరముగ నిర్మించి అమంత్రక- ముగ, అక్షిమోచనమొనర్చి, పంచగవ్యాధివాసాదులను చేసి బ్రహ్మ స్థానమున ప్రతిష్ఠించవలెను. పర్యగ్నికరణమును పంచగవ్యస్నపన మును చేసిన తరువాత. సమంత్రకముగ అక్షిమోచనమొనర్చవలెను. మరల పంచగవ్యపూర్ణములైన కుంభములను శిలాబేరోపరిభాగమున

నిలిపి రంధ్రముగుండా పంచగవ్యధార బేరముపై పడునట్లు అధి-వాసమును చేయవలయును. తరువాత శుద్ధజలముతో అభిషేకమొనర్చ వలెను. లేకపోయినచో శిలాబేరమునకెదురుగా పంచగవ్యపూర్ణము-లగు కుంభములనుంచి, ఆయా మంత్రములను నూటఎనిమిదిసార్లు జపించి, ఆ కుంభములతో స్నపనము చేయవలయును. మహాప్రతిష్ఠా మార్గమననుసరించి ప్రతిష్ఠను చేయవలయును.

స్నపన-ఉత్సవ-బేర ప్రతిష్ఠయందు సభ్యాగ్నిని కొందరికాగ్ని పరికల్పించవలయును. బలిబేర ప్రతిష్ఠలో సభ్యాగ్నిని ఒక్కదానినే ఏర్పాటు చేయవలెను. ప్రతిష్ఠాంతమున నిత్యకుండమునందు అగ్న్యాధానమును చేయవలెను. నిత్యాగ్నిని చేయు ఉద్దేశ్యము లేకపోయి-నచో పంచాగ్నులలోనే హోమమొనర్చవలయును.

3.4.2.20.1 ధ్రువాద్యర్చనము :

దేవదేవుని అర్చనము సాకారము, నిరాకారము అని రెండు విధములు. ముఖ్యమగు ప్రతిమారాధనము, సాకారమని చెప్పబడు-చున్నది. స్థండిలమున లేదా జలమున లేదా హృదయమున లేదా సూర్యమండలమున, భగవంతుని అర్చించుటనే నిరాకారమని చెప్పు-దురు. ఈ రెండింటియందును సాకారమగు అర్చనము ఉత్తమము. ఇది నిత్యము నైమిత్తికము అని రెండువిధములు.

కౌతుకమూర్తిని బ్రహ్మస్థానమునందు స్థాపించి అర్చించవలెను. కౌతుకమూర్తికి దక్షిణోత్తరదిక్కులతో స్నపనమూర్తిని, ఉత్సవ-మూర్తిని ఆరాధించవలెను. దీనికి విపర్యయమగు పక్షమునుకూడ కొందరు చెప్పుచున్నారు. గర్భాలయము ఇరుకుగా నున్నచో, ముఖ మండపమునందో లేక అంతరాళమునందో స్థాపించి పూజించవచ్చునని

రెండవపక్షము. కౌతుకబేరమునకు ఉత్తరదిక్కుగా బలిబేరమును అర్చించవలెను.

ఒకే వైదిక కర్మను అనుష్ఠించుటకు పంచాగ్నులు ఎట్లు కల్పించ బడినవో, ఒకే శరీరమున పంచ ప్రాణములనెట్లు చెప్పుచున్నారో అట్లే ఒకే దేవాలయమున పంచబేరములను కల్పించవలెను ; .లేదా త్రేతాగ్నులవలె ధ్రువ, బలి, ఉత్సవబేరములను మూడింటినిగాని; లేదా ఔపాసనాగ్నివలె ధ్రువబేరము నొక్కదానినైనను కల్పించ-వలెను.[102]

ధ్రువబేరార్చనము పుష్పన్యాసావసానముగ నుండును. జల-పుష్ప-అనులేపనములతో ధ్రువబేరమును అర్చించక చేయు ఆరాధ-నము నిష్కలము, నిరాలంబమునై, కేవలాముష్మిక ప్రదమగు-చుండును.

కౌతుకార్చనము సాలంబము, సగుణము, శ్రేష్ఠము, సకలము అని చెప్పబడుచున్నది. గృహస్థాశ్రమమునందున్న సకాలములగు-వారికి కౌతుకార్చనము ప్రశస్తము. నిష్కామకర్మల నొనర్చు వారి కొఱకు ధ్రువబేరార్చనము చెప్పబడుచున్నది.

ధ్రువబేరమునందున్న శక్తిని కౌతుకబేరమునందు ఆవాహన చేసి నిత్యము యథావిధిగా దేవదేవుని అర్చనము చేయవలయును. సకాములగు వారికి అకాములగు వారికిని తగినటువంటిదిగను ఐహికా-ముష్మికఫలముల నను గ్రహించునదిగను, సాలంబముగను, సగుణము గను, శ్రేష్ఠముగను, సకలముగను కౌతుకార్చనము ప్రశంసించ-

102. క్రియా. 8. 7-10

బడుచున్నది. అయినప్పటికిని ధ్రువబేరార్చనము చేయగోరికగల వారు స్నాన-శ్లోత-అనులేపనములు మినహా మిగిలినఉపచారములతో ధ్రువబేరార్చనము చేసి పిమ్మట కౌతుకబింబమునందు యథావిధిగ అర్చనమును చేయవలయును.

నిత్యార్చనము - అధికార్చనము - విశేషార్చనమని మూడు విధముల అర్చనము కౌతుకబింబమునందు చెప్పబడినది. బలియాత్రాంతమగు అర్చనము నిత్యార్చనమనియు ఉపసంధ్యార్చనము అధికార్చనమనియు అంకురార్పణముతో కలిపి చేయు అర్చనము విశేషార్చనమనియు చెప్పబడుచున్నది.[103]

ఉత్సవమును శ్రద్ధాభక్తులతో ఉత్సవబింబమునందు చేయవలయును. స్నపనము, శాంతికకర్మ విష్ణు పంచదినోత్సవము. శ్రద్ధాభక్తులతో స్నపనబేరమునందు చేయవలయును. ఉత్సవాంగమగు స్నపనమును ఉత్సవబింబమునందును స్నపనాంగమగు ఉత్సవమును స్నపనబేరమునందును చేయవలయును. ప్రతిదినము ఉత్సవసంధ్యల చివర బలిబేరమునకు ఉత్సవము చేయవలెను. స్నపనబేరము లేనిచోట్ల ఉత్సవబేరమునందే స్నపనమును చేయవలయును. స్నపనబేరము ఉత్సవబేరముకూడ లేని ఆలయములయందు కౌతుకబింబమునందే సర్వవిధములగుఉత్సవములు జరిపించవలయును.

3.4.2.20.2 అర్చకలక్షణము :

వైఖానస సూత్రానుసారము నిషేకాదిక్రియాన్వితుడు ఆత్మగుణసంపన్నుడు విప్రుడుస్వాధ్యాయసంయుతుడు, మంచినడవడిక

103. క్రియా. 9. 16-18

గలవాడు, సత్యవచనుడు, జ్ఞానశీలుడు, యోగజ్ఞుడు భక్తుడు అయిన గృహస్థుడు లేదా బ్రహ్మచారి అర్చకుడన బరగును.[104]

3.4.2.20.3 అర్చనాంగవిధి :

ఉపచారములు అర్చనలో అంగభూతము లగుచుండును. అరువదినాలుగు ఉపచారములు, ఏబది అయిదు ఉపచారములు, నలుబదిఎనిమిది ఉపచారములు, నలుబదిరెండు ఉపచారములు, ముప్పదినాలుగుపచారములు ముప్పదిఆరు ఉపచారములు, ముప్పదిరెండు ఉపచారములు, ఇరువదితొమ్మిది ఉపచారములు, ఇరువది ఏడు ఉపచారములు అని, ఇవి తొమ్మిదివిధములుగా నుండును.[105]

హవిస్సులేని ఆలయార్చా విధానమునందు పదమూడు ఉప-చారములు, ద్రవ్య దేవార్చనమునందు పరివారార్చనమునందు పదకొండు ఉపచారములు చెప్పబడినవి. శివాదిమూర్తుల అర్చనము నందును పదకొండు ఉపచారములే చెప్పబడినవి. ద్రవ్యార్చనము నందు స్నపనమునందును ఎనిమిది ఉపచారములు, హోమమునందు ఆరు ఉపచారములు మరియు అవతారమూర్తుల అర్చనమునందు షోడశోపచారములు విధించబడినవి.

3.4.2.21 దశావతారప్రతిష్ఠ :

దశావతారములు-మత్స్య-కూర్మ-వరాహ-నారసింహ-వామన-పరశురామ-శ్రీరామ-బలరామ-శ్రీకృష్ణ కల్కిరూపములతో నున్నవి. ఇందు మొదటి అయిదు, ఆవిర్భావములని, చివరి అయిదు ప్రాదు-

104. క్రియా. 9. 22-24

105. క్రియా. 10. 1-4

ర్భావములని సంప్రదాయము.[106]

3.4.2.21.1 అవతారభేదములు :

మత్స్యకూర్మములు రెండువిధములుగాను, వరాహావతారము మూడువిధములుగాను, నరసింహావతారము అయిదువిధములుగాను, వామనావతారము రెండువిధములుగాను, భార్గవరామావతారము ఒకే విధముగాను, శ్రీరామావతారము రెండువిధములుగాను, బలరామా-వతారము రెండువిధములుగాను శ్రీకృష్ణావతారము అసంఖ్యాకము గాను కల్కి ఏకరూపముగను వర్ణించబడినవి.[107]

3.4.2.21.2 ప్రతిష్ఠాప్రక్రియ :

క్రియాధికారమున మత్స్యాదిమూర్తుల వివిధలక్షణములు వివరించబడినవికాని, వాటి ప్రతిష్ఠాప్రక్రియనుగూర్చి ప్రత్యేకముగ చెప్పబడలేదు.

1. మత్స్యమూర్తి : ఆదిమత్స్యము, వేదోపదేశకమత్స్యమను ద్వివిధములగు మత్స్యమూర్తుల లక్షణములు వివరించబడినవి. ప్రతిష్ఠలో పౌండరీకాగ్నిలో హోమము చేయవలయును.

2. కూర్మమూర్తి : ఆదికచ్ఛప, మందరధారికచ్ఛపభేదముతో కూర్మమూర్తుల ద్వైవిధ్యము వివరించబడినది. గార్హపత్యాగ్నిని కూర్మ ప్రతిష్ఠలో వుపయోగించవలెను.

---

106. మత్స్యఃకూర్మోవరాహశ్చ నారసింహోఽథ వామనః।
రామోరామశ్చ రామశ్చ కృష్ణఃకల్కీతి తేదశ॥
అవిర్భావాః పంచపూర్వే ప్రాదుర్భావాస్తథాపరే।
క్రియా. 11. 1-2

107. అందులోనే. 11. 3-5

3. వరాహమూర్తి : ఆదివరాహమూర్తి, ప్రళయవరాహమూర్తి యజ్ఞవరాహమూర్తి అని వరాహమూర్తి మూడువిధములుగా వర్ణింపబడినాడు. ఈ మూర్తుల ప్రతిష్ఠలో సభ్యాగ్నియందు హోమమొనర్పవలెను. "ప్రాచీమేకాం" అను మంత్రముతో అష్టోత్తర శతాహుతులను వేయవలెను. ప్రతిష్ఠాప్రక్రియ శిలోక్తపద్ధతిలో చేయవలెను.

4. నరసింహమూర్తి : నరసింహమూర్తిని 1. గిరిజనరసింహుడు 2. స్థూణజ నరసింహుడు 3. సుదర్శన నరసింహుడు 4. లక్ష్మీ నరసింహుడు 5. పాతాళనరసింహుడు అని అయిదువిధములుగా అభివర్ణించిరి. గిరిజ, స్థూణజనరసింహులనుగూర్చి శిలాధికారపద్ధతిని అనుసరించవలెను. సుదర్శననరసింహునకు "యోవా నృసింహ"అను మంత్రముతోను చక్రమంత్రద్వయముతోను అష్టోత్తరశతాహుతులను వేసి హోమము చేయవలెను.

లక్ష్మీనృసింహ ప్రతిష్ఠలో లక్ష్మీదేవికి ఔపాసనాగ్నికుండమును విడిగా చేయవలెను. ఏకకుండములోనే హోమమును చేయవచ్చునని కొందరు చెప్పుచున్నారు. శ్రీ, ధృతి, పవిత్రి, లక్ష్మి అను మూర్తులకు శ్రీసూక్తముతో "శ్రియేజాత" "శంసానియచ్ఛతి" అనుమంత్రములతో అష్టోత్తరశతాహుతులను వేయవలెను. నారసింహునకు వేరే కుండమున్నచో పురుషసూక్తముతో హోమము చేయవలెను.

సుదర్శన నృసింహమూర్తిని, స్తంభోద్భవనృసింహమూర్తిని గ్రామమునందు ప్రతిష్ఠించరాదు. గ్రామమునకు బయటపర్వతాగ్రమున, నదీతీరమున లేదా వనమునందు స్థాపించవచ్చును.

పాతాళనృసింహమూర్తి ప్రతిష్ఠలో గరుడమంత్రముతో శేషమంత్రముతో, ఇరువదియొక్క ఆహుతులను "యోవానృసింహ"అను మంత్రముతో మూడెనిమిది ఆహుతులను ఆహవనీయాగ్నియందు

సమర్పించవలెను. నారసింహవికల్పములు లోకమున వివిధములుగా నున్నవి.

5. వామనమూర్తి : వామనమూర్తిని వామన, త్రివిక్రమ భేదముతో రెండువిధములుగా చెప్పుదురు. వామనుడు ఛత్రదండాదులను ధరించి వటురూపధారియై యుండును.

త్రివిక్రముడు మూడువిధములుగా నుండును. మోకాలువరకే పాదమునెత్తినవాడు ప్రథముడు. నాభివరకు పాదము నెత్తినవాడు ద్వితీయుడు. లలాటమువరకు పాదమునెత్తినవాడు తృతీయుడు[108] వామనప్రతిష్ఠను చేయునపుడు అన్వాహార్యమునందు హౌత్రశంసనమును చేసి "యోవా త్రిమూర్తిః" అను మంత్రముతో అష్టోత్తర శతాహుతులను వేయవలెను. స్థాపనాదులనన్నింటిని విష్ణుసూక్తముతో చేయవలెను. కిలోక్తమార్గమున ప్రతిష్ఠావిధి నాచరించవలెను.

6. పరశురాముడు : పరశురాముని ఒకే ఒకమూర్తిగా ప్రతిష్ఠించవలెను. ప్రధానాగ్నియగు అన్వాహార్యమునందు హౌత్రశంసనము చేయవలెను. "విష్ణుర్భూరిష్ఠ" అనుమంత్రముతో డెబ్బది ఒక్క ఆహుతులనువేసి మిగిలిన కార్యములను పూర్వోక్త పద్ధతిన ఆచరించవలెను.

7. దాశరథిరాముడు : శ్రీరాముని సాయుధమూర్తి నిరాయుధమూర్తి అని రెండువిధములుగ చెప్పుదురు. శరచాపాదులతోకూడినచో సాయుధమూర్తి. సింహాసనమున కూర్చుని ఆయుధములను ధరించక

---

108. జానుమాత్రోద్ధృతేపాదే ప్రథమస్తు విధీయతే।
నాభిమానే ద్వితీయః స్యాత్తృతీయస్స్యాల్లలాటకే॥
క్రియా. 11. 73.

యుండుమూర్తి నిరాయుధమూర్తి ఉభయులకు ప్రక్కన సీతాదేవి యుండును.

అన్వాహార్యాగ్నిలో హౌత్రశంసనము చేసి "రాయామీశ" అను మంత్రముతో డెబ్బదిఒక్కసార్లు హోమము చేయవలెను. సీతాదేవికిని లక్ష్మికి చేసినట్లే హోమము చేసి ప్రతిష్ఠ చేయవలయును.

8. బలరాముడు : సాయుధ నిరాయుధభేదముతో బలరాముడు ద్వివిధముగ వర్ణించబడినాడు. ఆహవనీయాగ్నిలో హౌత్రశంసన-మొనర్చి "జ్ఞామేకాం" అనుమంత్రముతో నూటఎనిమిది ఆహుతులను చేయవలెను. మిగిలిన క్రియలన్నియు విష్ణువునకువలె చేయవలెను.

9. శ్రీకృష్ణుడు : శ్రీకృష్ణుని రూపములు అసంఖ్యాకములు. నిరాయుధుడైన శ్రీకృష్ణుని దేవీగణముతో కలిపి ప్రతిష్ఠించవచ్చును. 1. నవనీతనటుడు 2. కాళీయమర్దనుడు 3. గోపాలకృష్ణుడు 4. పార్థసారథి మొదలగు రూపములు శ్రీకృష్ణునకెన్నియో కలవు.

పౌండరీకాగ్నిని ప్రధానాగ్నిగజేసి హౌత్రశంసన మొనర్చి "సత్యస్సత్యస్థ"అనుమంత్రముతో అష్టోత్తరశతాహుతులను వేసి హరికి వలెనే మిగిలిన క్రియల నాచరించి ప్రతిష్ఠ చేయవలెను.

10. కల్కి : యుగాంతసమయమున విష్ణువు కల్కిరూపమున ఖడ్గ-ఖేటకాదులనుధరించి మ్లేచ్ఛాదులను సంహరించును. ప్రధానమగు పౌండరీకాగ్నిలో హౌత్రశంసనమొనర్చి "ఋతంసత్య"మను మంత్ర-ముతో అష్టోత్తరశతాహుతులను వేసి ప్రతిష్ఠించవలెను.

3.4.2.22 స్నపనోత్సవబేర ప్రతిష్ఠ :

ధ్రువ-కౌతుకాదుల ప్రతిష్ఠ పూర్తైన తరువాత స్నపనోత్సవ బింబముల ప్రతిష్ఠ చేయవలెను. బింబనిర్మాణమును యథాశాస్త్రముగ

సాదరించి అక్షిమోచనము అధివాసనములను చేసి పథ్యకుండమునందు కాని పద్మకుండమునందు కాని హోమము చేసి ప్రతిష్ఠనొనర్చవలెను.

అన్యాగ్ని విహితమైన హోమమును పథ్యాగ్నిలో చేయవలయును. నిత్యాగ్నిని పథ్యకుండమున ప్రతిష్ఠించి హోమము చేయవలెను. నిత్యాగ్ని విచ్ఛేదము కలిగినచో పంచకుండముల నేర్పాటు చేసి హోమము చేయవలెను. ధ్రువబేరమునందు ఆవాహనము చేసి నమస్కరించి, కుంభస్థాపనముచేసి ధ్రువమూర్తినుండి కుంభమునందు ఆవాహనము చేసి స్నపనము శయనాధివాసము కౌతుకబంధనము, హౌత్రము, హోమము మొ॥ వాటిని చేసి మంత్రన్యాసమును అక్షర న్యాసమునుచేసి ముందు కౌతుకబేరమునందు ఆవాహన చేసి తరువాత ధ్రువబేరమునుండి ఉత్సవబేరమునందు ఆవాహన చేసి అర్చించి హవిస్సును నివేదించవలెను. ఉత్సవమూర్తికి ఉత్సవమును, స్నపనమూర్తికి స్నపనమును యథాశక్తిగ చేయవలయును.

## 4 చతుర్థాధ్యాయము :

### 4.1 క్రియానిరూపణభేదము :

మూడవ అధ్యాయములో పేర్కొనినట్లు (పు.145) "క్రియ"అను పదము ఆగమశాస్త్రములలో సాంకేతికమగు అర్థమున ప్రయోగించబడినది. కర్షణమునుండి ప్రతిష్ఠవఱకు ఎన్నియో ప్రధానక్రియలు, అంగక్రియలు ఆగమశాస్త్రములందు ప్రతిపాదించబడుచున్నవి. వీటి నన్నింటిని నిరూపించుభాగము క్రియాపాదమని ఇదివఱకే చెప్పబడినది. (పు. 146)

క్రిందటి అధ్యాయమున పాంచరాత్ర వాఙ్మయమునందలి పాద్మసంహితలోని క్రియాపాదప్రమేయము, అట్లే వైఖానసవాఙ్మయమునందలి భృగుసంహితలోని క్రియాధికారప్రమేయము సంగ్రహముగ ప్రతిపాదించబడినది. అందే క్రియానిరూపణమున క్రియాపాదమునందలి పాంచరాత్ర శాస్త్రమనుసరించు ప్రక్రియ విడివిడిగ నిరూపించబడినది. క్రియాపాదమునందు పాంచరాత్ర సంప్రదా-

యము ననుసరించి ఇరువదిరెండు ప్రధాన క్రియలు నిరూపించ-బడినవి. వాటికి అంగములగు ఎన్నో అంశములు వివరించబడినవి. అట్లే వైఖానస సంప్రదాయము ననుసరించి, క్రియాధికారమున ఇరువదిమూడు ప్రధాన క్రియలు, వాటికి సంబంధించిన అంగములు వివరించబడినవి.

క్రియాపాద-క్రియాధికారములు నిరూపించిన క్రియలను ఈ క్రిందివిధముగా విశ్లేషించవచ్చును.

1. రెండు శాస్త్రములు సమానముగా నిరూపించిన క్రియలు.
2. ఒకే శాస్త్రమునందు అసాధారణముగా నున్న క్రియలు.

పాంచరాత్ర వైఖానసశాస్త్రములయందు సమానముగా నిరూ-పించబడిన క్రియల సాదృశ్య-వైసాదృశ్యములు క్రమముగ నిచట పరామర్శించబడుచున్నవి.

4.2 క్రియలు-సాదృశ్య వైసాదృశ్యములు :

పాంచరాత్ర వైఖానసశాస్త్రములయందు పదమూడు ప్రధాన క్రియలు సమానముగ నిరూపించబడినవి. కాని రెండుశాస్త్రములకు ప్రక్రియా నిరూపణమున ఎన్నియో భేదములు కలవు. కనుక ఈ ప్రకరణమున పదమూడు ప్రధాన క్రియల ప్రక్రియాసామ్యభేద-ములు నిరూపించబడుచు అందలి విశేషములు సంగ్రహముగ సమీ-క్షించబడుచున్నవి.

4.2.1 భూపరీక్ష :

4.2.1.1 క్రియాపాదము :

భూ పరీక్షనుగూర్చి పాద్మసంహితలోని క్రియాపాదము ఎంతో విపులముగ వర్ణించుచున్నది. గ్రామమున బ్రాహ్మస్థానమున

దేవాలయము నిర్మించవలెనని దేవాలయనిర్మాణమునకు నిర్ణయింప బడిన భూమిని యజమాని, ఆచార్యునితోను, దైవజ్ఞునితోను కలసి పరీక్షించవలెనని క్రియాపాదమునందు చెప్పబడినది.

నిర్మాణ ప్రదేశమునుబట్టి దేవాలయము సిద్ధాయతనమని, అసిద్ధాయతనమని రెండువిధములని ఇందు చెప్పబడినది.

భూమి గతలక్షణములనుబట్టి 1. సుపద్మ 2. భద్రక 3. పూర్ణ 4. ధూమ్ర అని భూములు నాలుగువిధములుగ పేర్కొనబడినవి. క్రియాపాదమున త్రివిధములగు భూపరీక్షలు వర్ణించబడినవి. త్రవ్వి తీసిన మట్టి అదే గుంటకు సరిపోవుట, ఎక్కువగుట, తక్కువగుట అను అంశములనుబట్టి మొదటి పరీక్ష, భూమిలో చల్లిన విత్తనములు మొలకెత్తు వ్యవధినిబట్టి రెండవపరీక్ష, ఆ భూమిలో దొరకు నీటిరుచిని బట్టి మూడవపరీక్ష ఇచట పేర్కొనబడినది. (3.4.1.1, 3.4.5)

ప్రసక్తివశమున యజమానలక్షణము, ఆచార్యలక్షణమును కూడా ఈ సందర్భమున క్రియాపాదము విశదపరచుచున్నది.

4.2.1.2 క్రియాధికారము :

భూపరీక్షకు ముందు యజమాని ఇంటిలో భగవదర్చనము చేసి అనుమతిని తీసికొని సౌందర్యవతియగు కన్యను అనేకాభరణములతో అలంకరించి పాయసము త్రాగించి పద్మములను దీపమును ఆమె చేతులయందుంచి మంగళవాద్యములతో శాకునాదిసూక్తముల పఠించుచూ పరీక్షించవలసిన భూమివరకు ఆమెను తీసికొని వెళ్ళవలెనని యజమాని, ఆచార్యుడు తోయధాపురస్సరముగ ఆమెను అనుసరించ వలెనని క్రియాధికారము చెప్పుచున్నది.

భూపరీక్షా విధినిగూర్చి క్రియాధికారము ఎక్కువగా వివరించ-

లేదు. గంధ-వర్ణ-ఆకార-రస పరీక్షలను చేయవలెనని మాత్రమే సూచించుచున్నది.

ఈ సందర్భమున క్రియాధికారము శిల్పిలక్షణములను వర్ణించుచున్నది. అట్లే శిల్పులు 1. కులాలుడు 2. తక్షకుడు 3. పారశవుడు అని మూడువిధములని, వారు చేయు పనులుకూడా ఇందు వర్ణించబడినవి.[1]

4.2.1.3 సమీక్షణము :

భూపరీక్ష పాంచరాత్ర-వైఖానసాగమములయందు సమానమైన క్రియ. దేవాలయనిర్మాణమునకు ముందు ఆ భూమిని పరీక్షించవలెనని క్రియాధికారము చెప్పుచుండగా, గ్రామ నిర్మాణమునకు ముందుకూడా భూపరీక్ష చేయవలెనని క్రియాపాదము చెప్పుచున్నది.

---

1. శిల్పినస్త్రివిధాః ప్రోక్తాస్తత్తత్కర్మోప జీవినః।
కులాలస్తక్షకశ్చైవ తథా పారశవస్త్వితి॥
త్రైవస్తుకాని బేరాదీ శైలోర్ధ్వే చిత్రకర్మచ।
సుధాకర్మ విమానోర్ధ్వే భిత్తౌ చిత్ర క్రియాదికమ్॥
ఏతత్కులాలకః కుర్యాన్మకాద్యాభాసకర్మ యత్।
తత్తు పారశవః కుర్యాత్తక్షకస్సర్వమేవ తత్।
లోహాశ్మదారుబేరాదీ వాస్తుబంధాదికాం క్రియామ్।
గ్రామాది వాస్తువిన్యాసం పక్షిణాం గృహకర్మచ॥
ప్రాసాద మండపద్వార ప్రాకారాణాం చ కల్పనమ్।
ఆచరేత్తక్షకస్సర్వం శుద్ధశ్శిల్పిన ఏవ తత్॥
అన్యథాయది స గ్రామో రాజారాష్ట్రం చ నశ్యతి।
క్రియా. ౬. 10-23

యజమాని ఆచార్యునితోను, దైవజ్ఞునితోను, రథకారునితోను భూపరీక్ష చేయవలెనని క్రియాపాదము చెప్పుచుండగా, సర్వాభరణాలంకృత, సుందరియగు కన్య వస్త్రములను, దీపములను చేతులలో నుంచుకొని ముందు నడువగా భూపరీక్షకు యజమాని వెళ్ళవలెనని క్రియాధికారము ప్రతిపాదించుచున్నది. క్రియాపాదమున భూపరీక్షా పద్ధతులు మూడువిధములుగ విపులముగ ప్రస్తావించబడినవి. క్రియాధికారమున భూపరీక్షా పద్ధతి అసలు వివరించబడలేదు.

క్రియాపాదమున చేయబడిన సుపద్మాది భూవిభాగము ఆధునిక విజ్ఞానశాస్త్రజ్ఞులచేతకూడ కొనియాడదగినది. క్రియాధికారమున ఈవిధమైన భూవిభాగము లేనేలేదు. ఈ సందర్భమున ఆచార్య యజమాన లక్షణములను క్రియాపాదము, శిల్పిలక్షణములను, క్రియాధికారము, ప్రత్యేకాంశములుగ నిరూపించుచున్నవి.

మొత్తముమీద రెండుశాస్త్రములందుగల భూపరీక్ష అను క్రియను పరిశీలించిచూడగా, క్రియాపాదమునందలి ప్రతిపాదకము సమగ్రముగ కనుపడుచున్నది.

4.2.2 గ్రామనిర్మాణవిధి :

4.2.2.1 క్రియాపాదము :

దేవాలయముసమష్టిపూజకు ఆశ్రయముగాన, గ్రామనిర్మాణమునందే, ఆగమశాస్త్రములు దేవాలయస్థానమును నిర్ణయించుచున్నవి. వాస్తుశాస్త్రలక్షణ లక్షితములగు గ్రామములయందు నివసించుటవలన పురుషార్థసిద్ధి కలుగునని క్రియాపాదము తెలియుచున్నది.

క్రియాపాదమునందు జననివాసస్థానములు రెండువిధములుగ విభజించబడినవి. నివసించు జనులనుబట్టి గ్రామము, అగ్రహారము,

పురము, మొ॥ విభాగము, స్థానముయొక్క ఆకారమునుబట్టి దండకాది విభాగము మొ॥ వివరములు విస్తరముగ మూడవ అధ్యాయమున పేర్కొనబడినవి (3.4.1.2). గ్రామములు ఎనిమిదివిధములని క్రియ పాదము వాటిలక్షణములను స్పష్టముగ ప్రతిపాదించినది. గ్రామ నిర్మాణమునుశాస్త్రోక్త పద్ధతిలోచేసి నియమితస్థానమునందే దేవాలయ నిర్మాణమే చేయుట అవశ్యమని క్రియాపాదమునందు స్పష్టీకరించ బడినది.

4.2.22 క్రియాధికారము :

గ్రామనిర్మాణారంభమున వాస్తుశాస్త్రోక్తములగు ఆయాది పరీక్షలనుచేసి తూర్పునకు ఉత్తరమునకు ఎదురుగా పదిహేడు సూత్రములను వేయగా వచ్చిన 256 పదములలో బ్రాహ్మాదిస్థాన విభాగము చేయవలెనని క్రియాధికారముపదేశించుచున్నది. బ్రహ్మ స్థానమున వాయవ్యభాగమున తూర్పుముఖముగ విష్ణుమందిరమును నిర్మించవలెనని ఇందు చెప్పబడినది. పైశాచస్థానమున దేవమందిర-మును నిర్మించరాదని, అందువలన ప్రజలకు ఆధి-వ్యాధులు కలుగు-నని ఆ భాగమును 64 భాగములు చేసి బహిరావరణమున భద్రకాళిని, శివుని, శాస్తను, బహిర్ముఖులుగ ప్రతిష్ఠించవలెనని మానుషస్థానమున లోపలి అర్ధభాగమున నివాస గృహములను నిర్మించవలెననికూడ క్రియాధికారము నిరూపించుచున్నది.

4.2.23 సమీక్షణము :

క్రియాపాదము గ్రామనిర్మాణవిధియందును సువిస్తరమైన మార్గమునేఆశ్రయించినది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యనివాసస్థానము లకు చరిత్రకందని కాలమునుండి ఈనాటివరకు ఆగమశాస్త్రములలో వ్యవహారములే కనిపించుట ఎంతో ఆశ్చర్యకరమైన అంశము

ఈనాటికిని గ్రామము అగ్రహారమను పదములతో బ్రాహ్మణ నివాస-మును, పురము నగరమను పదములతో పరిపాలకులైన క్షత్రియుల నివాసమును, పత్తనము, మలికాడులమను పేర్లతో వైశ్యులనివాసము లుండుట ప్రత్యక్షసిద్ధమగు అంశము.

అకారభేదమునుబట్టి క్రియాపాదము నిరూపించిన దండకాది గ్రామములు ఈనాటికిని ఎన్నోచోట్ల కనుపడుచున్నవి. ఈవిధమైన నిర్మాణము ఆరోగ్యాదులనిచ్చి ప్రజల మనుగడకు దోహదముచేయు-నని వైజ్ఞానికులును అంగీకరించుచున్నారు. బ్రాహ్మాదిస్థానవిభాగము చేయుపద్ధతి మాత్రమే క్రియాధికారమునందలి ప్రత్యేకత. విష్ణు మందిరమును, సభను, భద్రకాళి, శివుడు మొ॥ వారి మందిరము-లను మానవ నివాసములను ఏయే స్థానములందు నిర్మించవలెనో క్రియాధికారమునందు స్పష్టముగ ప్రతిపాదించబడినది. ఈ క్రియను నిరూపించుటలో పాంచరాత్ర వైఖానసాగమములకు వాటి వాటి ప్రత్యేకతలు గమనించదగియున్నవి.

### 4.2.3 కర్షణవిధి :

#### 4.2.3.1 క్రియాపాదము :

ఆగమశాస్త్రములు ప్రతిపాదించు క్రియలలో ముఖ్యమైనది కర్షణము. ఈ కర్షణమును క్రియాపాదము చాల విస్తరముగ ప్రతి-పాదించినది. కర్షణము చేయవలసిన ప్రదేశమున "యక్షాః పిశాచాః" అను మంత్రమునుచ్చరించి, అస్త్రమన్త్ర పవిత్రములైన తెల్లని ఆవగింజలను చల్లి వాస్తుహోమమును, వాస్తుబలిని చేయవలసినదని క్రియాపాదము బోధించుచున్నది.

యజమానినిబట్టి నాగలికి కట్టు వృషభముల వర్ణముండవలెనని అట్లు కుదరనిచో కపిల-గౌర-వర్ణములుగల వృషభములను అందరును

ఉపయోగించవచ్చునని, స్వర్ణాభరణములతో వృషభములనలం-
కరించవలెననియు ఇందు చెప్పబడినది.

యజమాని వర్ణమునుబట్టి నాగలి కొడికి ఉపయోగించు కఱ్ఱ
ఉండవలెనని, కఱ్ఱు మాత్రము అందరికీ బంగారుతో చేసినదీ ఉండ-
వలెనని, పలుపుత్రాడు వెండిదిగాని, రాగిదిగాని ఉండవలెనని
దర్భలు మొ॥ వాటితో యజమానికి అనుగుణముగా వర్గము తయారు
చేయవలయునని క్రియాపాదము నిరూపించినది..

సుముహూర్తమున ఆచార్యుడు మూలమంత్రముతో తూర్పు
దిక్కుగా కర్షణమునారంభించి పురుషసూక్తాది ఏడు మంత్రములతో
ఏడుపార్లు కర్షణము చేయవలెనని క్రియాపాదము చెప్పుచున్నది.

క్రియాపాదమున కర్షణానంతరము జరిగిన సంఘటనలనుబట్టి
అప్పటి విత్తనముల మొలకలనుబట్టియు రెండువిధములుగ నిమిత్త
పరీక్షచేసి కొన్ని ఫలితములూహించవచ్చునని చెప్పబడినది.

4.2.3.2 క్రియాధికారము :

క్రియాధికారమున కర్షణోచితకాలము చెప్పబడినది. కొడి
తయారుచేయుటకు చేయువలసిన వృక్షసంగ్రహముకూడ ఇందు
విస్తరముగ వర్ణింపబడినది. వృషభములను స్వర్ణాభరణములతో
అలంకరించి ముందు కుడికాలికి కంకణమును కట్టి స్వామిని భూమిని
ఆరాధించి "నమోవరుణా"ది వివిధమంత్రముల నుచ్చరించుచు
కర్షణము నాచరించవలెనని క్రియాధికారము చెప్పుచున్నది.

త్వరగా కర్షణము చేయవలసి వచ్చినపుడు భూపరీక్ష చేసి
అప్పటికప్పుడే కర్షణము చేయు పద్ధతిని కూడా క్రియాధికారము
పేర్కొనినది దీనినే పద్యః కర్షణమందురు.

4.2.3.3 సమీక్షణము :

క్రియా ప్రమేయము ఆగమశాస్త్రములలో కర్షణమను క్రియతో ప్రారంభమగుచున్నది. కనుకనే "కర్షణాది ప్రతిష్ఠాంత"మను పరిభాష ఆగమములలో ఏర్పడినది. క్రియాపాద-క్రియాధికారములలో కర్షణ ప్రక్రియలలో వినియోగించబడు మంత్రములకు ఏ కొంచమును పోలికలేదు. సువర్ణాభరణములతో వృషభముల నలంకరించవలెనను అంశముననే క్రియాపాద-క్రియాధికారములకు పోలికగాని ఇతరాంశములలోలేదు.

వృషభముల వర్ణము, నాగలి, కాడి, పగ్గము, యజమానినిబట్టి ఉండవలెనని క్రియాపాదము విధించుచున్నది. కాని క్రియాధికారమున అట్టి విధివాక్యమేలేదు. పలుపు వెండిదిగాని రాగిదిగాని ఉండవలెనని క్రియాపాదమున చెప్పబడినది. ఆ విషయమున క్రియాధికారము మౌనము వహించినది.

మొదట తూర్పుముఖముగ కర్షణము చేయవలయునని, తరువాత వివిధ మంత్రములతో మొత్తము ఏడుసార్లు కర్షణము చేయవలెనని, కర్షణానంతరము రెండువిధములుగ నిమిత్తపరీక్షను చేసి మందిర భవిష్యత్తును నిర్ణయించవలెనని క్రియాపాదము చెప్పుచున్నది. కాని కర్షణము ఇన్ని పర్యాయములు చేయవలెననిగాని, కర్షణానంతరము నిమిత్తపరీక్ష చేయవలెననిగాని క్రియాధికారము పేర్కొనుటలేదు.

అట్లే తాత్కాలికముగ కర్షణము చేయవలసివచ్చినపుడు "సద్యః కర్షణము"ను క్రియాధికారము విధించినదిగాని క్రియాపాద మీ అంశమున మౌనము వహించినది.

**4.2.4 బాలాలయవిధి :**

**4.2.4.1 క్రియాపాదము :**

నిర్మింపదలచిన ఆలయమునకు విఘ్నము కల్గించు దైత్య సంతతిని శాంతింపజేసి నిర్విఘ్నముగ ఆలయము పూర్తియగుటకు ఆ ప్రదేశమున భగవత్సాన్నిధ్యముండవలెను. అందుకొరకే బాలాలయ నిర్మాణము చేసి, అచటి స్వామికి ఆరాధనాదులను నిర్వహించవలెనని క్రియాపాదము తెలియజేయుచున్నది.

బాలాలయ నిర్మాణస్థానమును పరిమాణమునుగూర్చి క్రియాపాదము ఎన్నో సూచనలు చేసినది. దేవాలయనిర్మాణము జరుగనున్న స్థలమునందు తూర్పు మొ॥ ప్రధానదిక్కులకు ఈశాన్యము మొ॥ మూలలకు మధ్యభాగమున బాలాలయమును నిర్మించవలెనని క్రియాపాదము తెలియజేయుచున్నది. బాలాలయ ద్వారము ప్రధానాలయద్వారమున్న దిక్కునకే ఉండవలెను. బాలబింబ నిర్మాణమునుగూర్చి కూడ క్రియాపాదమెన్నో అంశములను విశదపరచినది. అయిదు మండి ఇరువదిమూడు అంగుళములలో శిలాదారు లోహములలో ఏదో ఒకదానితో తయారుచేసిన బింబమును బాలబింబముగ ప్రతిష్ఠించుకొనవచ్చునని మూలమూర్తి ననుసరించి బాలమూర్తి స్వరూపముండవలెనని క్రియాపాదము చెప్పుచున్నది.

మహాప్రతిష్ఠ జరిపినట్లే బాలాలయమునకు బాలబింబమునకు ప్రతిష్ఠ జరుపవలెననియు, రత్నన్యాసము చతుర్థస్నపనముమాత్రం చేయరాదనియు మహోత్సవాదుల నిర్వహించవలయుననియు ఇందు వివరించబడినది.

ఇట్టి ప్రకరణమున క్రియాపాదము నిర్మాణమునకందుపయోగించిన ద్రవ్యమునుబట్టి ఉత్తమ, మధ్యమ, జఘన్య, హేయములని

ఆలయములు నాలుగువిధములని ద్రవ్యసాంకర్యముతో కట్టిన ఆలయములు శంచితాపంచితములని రెండువిధములని పేర్కొనబడినది. దేవాలయమునకు ఉపపాదాదిశిఖరాంతము లగు అంగములు పదునెనిమిది కలవనికూడ క్రియాపాదము నిరూపించుచున్నది.

4.2.4.2 క్రియాధికారము :

బాలాలయమునుగూర్చి క్రియాధికారమున ఎక్కువ వివరణ లేదు. ఇందు బాలాలయనిర్మాణమునకు ఈశాన్యము, ఉత్తరము, వాయవ్యమను మూడుస్థానములు మాత్రమే సూచింపబడినవి. బాలాలయమునందు ఉత్సవము చేయవలెనన్న ధ్వజము స్థాపించి చేసికొనవచ్చునని క్రియాధికారము ప్రతిపాదించుచున్నది.

4.2.4.3 సమీక్షణము :

ప్రధానాలయమును మున్ముందు ఎట్లునిర్మింతురో అదేవిధముగా తక్కువ పరిమాణములో ఆలయమును బింబమును నిర్మించి, యథాశాస్త్రముగా ప్రతిష్ఠించి, నిత్య - నైమిత్తిక - కామ్యోత్సవములను నిర్వహింతురు. అట్లు నిర్మించిన ఆలయమును బాలాలయమందురు.

బాలాలయమును గూర్చి ఎన్నో విశేషములు క్రియాపాదము నందు వర్ణించబడినవి. బాలాలయమునకు దిగంతరాళములయందు ఎనిమిదిస్థానములను క్రియాపాదము సూచించుచుండగా క్రియాధికారము మూడుస్థానములను మాత్రమే చెప్పుచున్నది. మూలాలయ, బాలాలయద్వారములుఏకముఖముగ నుండవలెనను మాటకూడ క్రియాధికారమున కనుపడదు. బాలమూర్తి పరిమాణమును క్రియా పాదము పేర్కొనబడిగాని క్రియాధికారము ఆ ప్రస్తావనమునైనా తీసికొనలేదు.

రత్నన్యాసము చతుర్థస్నపనములేకుండ ప్రతిష్ఠా ప్రక్రియ అంతయు మూలాలయమునకువలెనే బాలాలయములకుకూడ నిర్వహించవలెనని క్రియాపాదము పేర్కొనుచున్నది. కాని క్రియాధికార మావిషయమును ప్రస్తావించలేదు. క్రియాపాదమున ప్రస్తావించబడిన ఉత్తమాదిభేదమునుగాని సంచితాసంచితాలయభేదమునుగాని క్రియాధికారము ప్రస్తావించలేదు.

4.2.5 ప్రథమేష్టకావిధి :

4.2.5.1 క్రియాపాదము :

ప్రధాన మందిర నిర్మాణమునకు మొట్టమొదట ఇటుకను ఉంచుటకే ప్రథమేష్టకావిధియనిపేరు. ఇష్టకనే తెలుగులో ఇటుక అందురు. క్రియాపాదము, దేవాలయము నిర్మించుటకు ముందు ప్రధానమూర్తి ఎవరో స్థితాసనశయన విశ్వరూపములలో ఎట్లుండునో నిర్ణయించుకొని దానినిబట్టి ఆలయము, చతురశ్ర, వృత్త, వృత్తాయుత, చతురశ్రాయుతములలో ఏ పరిమాణములో ఎంతవెడల్పుతో ఎంత ఎత్తుతో ఎన్ని అంతస్థులలో నిర్మించవలెనో ఆలోచించుకొని ఆలయాగ్రమున కట్టు విమానమెటువంటిదో దృష్టిలో నుంచుకొని ప్రథమేష్టకాన్యాసము చేయవలెనని ప్రతిపాదించుచున్నది.

ఇంకను ఇందు శైలజ-కాష్ఠజ-మృన్మయభేదముతో ఇష్టకలు మూడువిధములని విమానమునందుపయోగించు ద్రవ్యమునుబట్టి ఇష్టకాద్రవ్యముండవలెనని ఇష్టకలలోని లింగభేదమును గమనించవలెననికూడ చెప్పబడినది.

క్రియాపాదము మృన్మయేష్టకలను తయారుచేయుప్రక్రియను విస్తరముగ నిరూపించి ఇష్టకామానమును అనుసరించి వాటిలోగల

ఉత్తమ-మధ్యమ-అధమ భేదమును వివరించినది.[2] ఇష్టకాన్యాస ప్రక్రియను క్రియాపాదము చాలా విపులముగ వర్ణించినది.

### 4.2.5.2 క్రియాధికారము :

క్రియాధికారము దీనినే ఆద్యేష్టకాన్యాసమనుచున్నది. వాస్తు హోమాధికమ్ము నొనర్చి ద్వార దక్షిణభాగమున ఆద్యేష్టకాన్యాసము చేయవలెనని విస్తరముగనే న్యాసప్రక్రియ ఇందు వర్ణింపబడినది.

గోపుర-ప్రాకార-ఆస్థానమండపాదినిర్మాణమున ఆద్యేష్టకాన్యాస మొనర్చవలెనని, శాలాశ్రయములకు ఇష్టకాన్యాస మక్కరలేదని మహానసమునకు ఆగ్నేయమున ఆద్యేష్టకాన్యాసమాచరించవలెనని క్రియాధికారము నిరూపించుచున్నది.

### 4.2.5.3 సమీక్షణము :

ప్రథమేష్టకావిధి అను క్రియను క్రియాపాదము రూపొందించిన పద్ధతి సమగ్రము సంపూర్ణముగనున్నది. ద్రవ్యభేదమునననుసరించి ఇష్టకలను శైలజ-కాష్ఠజ-మృణ్మయేష్టకలని, మానమునననుసరించి ఉత్తమ-మధ్యమ-అధమేష్టకలని, స్వరూపమునననుసరించి పుం-స్త్రీ-నపుంసకేష్టకలని క్రియాపాదము వివరించినది. కాని క్రియాధికారమున ఈ ప్రస్తావమే లేదు.

---

2. చతుర్వింశాంగులాయామా శ్రేష్ఠాస్యాన్మధ్యమా పునః।
అష్టాదశాంగులాయామా కనిష్ఠా షోడశాంగులా॥
అర్ధాయామంతు విస్తారం తదర్ధం ఘనమిష్యతే।
ఆయామ సమవిస్తారా స్యాదాద్యా ద్వేష్టకా॥
పా.సం. III 5. 32-35

మందిరనిర్మాణమునకు ముందు మూర్తిస్వరూపమును, ఆలయ స్వరూపమును, విమానస్వరూపమును నిర్ణయించుకొని వాటిననుసరించి ప్రథమేష్టకాన్యాసమొనర్చవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది గాని క్రియాధికారము ఈ అంశమున ఏమియు వివరణ నిచ్చుటలేదు.

మొత్తముమీద ప్రథమేష్టకావిధినిరూపణమున క్రియాధికారము కంటె విస్తరముగ ఆవశ్యకములగు అంశములన్నింటిని నిరూపించినదని తెలియుచున్నది.

4.2.8 గర్భన్యాసవిధి :

4.2.8.1 క్రియాపాదము :

గర్భమనగా గర్భపాత్రము. గర్భపాత్రను ప్రథానమందిరపు గోడలోనుంచుటనే గర్భన్యాసమందురు. కర్షణాది ప్రతిష్ఠాంతక్రియలలో ఇదొక ముఖ్యక్రియ. ఈపాత్రను అచట ఉంచుటవలననే దానికి గర్భాలయమనుపేరు ఏర్పడినది.

క్రియాపాదము గర్భన్యాసకాలమును, గర్భన్యాసస్థానమును,[3] గర్భపాత్రస్వరూపమును విస్తరముగ అభివర్ణించినది. గర్భపాత్రలోని 18 గర్తములయందుంచవలసిన ద్రవ్యములను వివరించి గర్భన్యాసప్రక్రియను ఇది విపులముగ ప్రతిపాదించినది (3.4.1.7.1-4)

---

3. దేవానాం పట్టికాయాంతు గర్భన్యాసః ప్రశస్యతే।
విప్రాణాం పట్టికాధస్తాన్నృపాణాం కుముదోపరి॥
వైశ్యానాం కుముదేచైవ శూద్రాణాం జగతోపరి।
పా.సం. III 6. 20-21

గర్భన్యాసము రాత్రియందిగాని పగటియందు చేయరాదని ఇందు నిర్దేశించబడినది.4

4.2.8.2 క్రియాధికారము :

గర్భన్యాసవిధియందు క్రియాధికారము శిల్పోక్త పద్ధతినే అనుసరించినది. గోపురమునకు తప్ప మిగిలిన మందిరములకు గర్భన్యాసము చేయవలెనని, గర్భపాత్రను శిల్పాధికారోక్త ప్రకారముగ తయారుచేయవలెనని క్రియాధికారము తెలియజేయుచున్నది. గర్భపాత్రయందుంచవలసిన ద్రవ్యములను క్రియాధికారము పేర్కొనలేదు. వర్ణముల ననుసరించి గర్భపాత్రన్యాసమునకు నాలుగుస్థానములను క్రియాధికారము సూచించినది. విష్ణువును స్మరించుచు శిల్పోక్త పద్ధతిలో స్నపనార్చనాధివాసహోమములను చేయవలెననియు ఇందు చెప్పబడినది.5

4.2.8.3 సమీక్షణము :

మందిరమునందలి ప్రధానాలయమునకు గర్భాలయమనుపేరు ఏర్పడుటకు కారణమైనది గర్భన్యాసమను ఈ క్రియ. గర్భమనగా ఆగమజ్ఞుల పరిభాషలో గర్భపాత్రము.

గర్భపాత్రస్వరూపమును, అందుంచవలసిన ద్రవ్యములను,

---

4. నిశాయామేవ కుర్వీత గర్భన్యసనం గురుః।
సుముహూర్తే సునక్షత్రే సుపక్షకరణైర్యుతే॥
పా.సం. III 6.17

5. తత్ర విష్ణుం స్మరన్ బుద్ధ్యా స్నపనం చార్చనం తథా।
అధివాసం చ హోమంచ శిల్పోక్తవిధినా చరేత్।
క్రియా. 5. 32-33

గర్భన్యాసస్థానమును, గర్భన్యాసకాలమును క్రియాపాదము చక్కగా ప్రతిపాదించినది. కాని క్రియాధికారము ఈ అంశములలో గర్భన్యాసస్థానమును మాత్రముచెప్పి, మిగిలిన అన్ని విషయములందును శిలాధికారమువనుసరించమని పేర్కొనినది.

ఇక గర్భన్యాసవిధానమునుగూర్చి క్రియాపాదము విస్తరముగ ప్రతిపాదించగా, క్రియాధికారము శిలాధికారమువమువరించి వ్నవనాదుల నాచరించవలెననుట గమనార్హము.

4.2.7 మూర్ధేష్టకావిధి :

4.2.7.1 క్రియాపాదము :

విమాననిర్మాణమైన తరువాత మూర్ధభాగమున ఇష్టకలనుంచుటకే మూర్ధేష్టకావిధి అనిపేరు. దీనిని ప్రథమేష్టకావిధివలెనే ఆచరించవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది. మూర్ధేష్టకావిధిలో నవకలశస్నపనము పంచవింశతి కలశస్నపనము విశేషము మూర్ధేష్టకలుగ నాలుగు నపుంసకేష్టకలను తీసికొనవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది.

అధివాసములను, హోమమును, స్నపనమును పూర్తిచేసి శిఖానోపరితలమున నారాయణ ధ్యానపూర్వకముగ పూర్వాదిదిక్క్రమమున మూర్ధేష్టకాన్యాసమునర్చవలెనని క్రియాపాదము వివరించుచున్నది.

4.2.7.2 క్రియాధికారము :

క్రియాధికారము మూర్ధేష్టకల న్యాసము అయినదని చెప్పుచున్నది. అధివాసాదులన్నియును అద్యేష్టకావలె ఆచరించవలయు

ననియు ధాన్యపీఠమున పరశురాముని, స్తూప్యాధారేష్టకయందు వరాప్రకృతిని అర్చించమని విశేషముగ క్రియాధికారము పేర్కొను-చున్నది.

4.2.7.3 సమీక్షణము :

విమాననిర్మాణము పూర్తియైస్తూపికాకీలమును స్థాపించుటకు ముందు మూర్ధేష్టకాన్యాసముప్రక్రియ ప్రవక్తమగుచున్నది. క్రియాపాద – క్రియాధికారములు రెండును మూర్ధేష్టకాన్యాసములకు సంబంధించిన అధివాసాదుల విషయమున ప్రథమేష్టకాన్యాసము ననుసరించవలెనని ప్రతిపాదించినవి.

ఇష్టకాసంఖ్య విషయమున క్రియాపాదము నాలుగు ఇష్టకలనో క్రియాధికారము అయిదు ఇష్టకలని[7] భిన్నాభిప్రాయములనావిష్క-రించినవి. ధాన్యపీఠిపై పరశురాముని, స్తూప్యాధారేష్టకయగు అయిదవఇష్టకయందు వరాప్రకృతిని అర్చించమని క్రియాధికారము అధికముగ చెప్పినది. క్రియాపాదము ఈ విషయమున మౌనము వహించినది.

4.2.8 అంకురార్పణవిధి :

4.2.8.1 క్రియాపాదము :

క్రియాపాదము అంకురారోపణమును సాంగోపాంగముగ

---

6. యన్మయ్యో యాదృశాః పూర్వం కల్పితాః ప్రథమేష్టకాః
మూర్ధేష్టకాశ్చ తన్మయశ్చ తత్ప్రస్తాదృశాస్మృతాః।
పా.సం. III 9. 5-6

7. సమాప్తే చ విమానేతు పునర్మూర్ధేష్టకాం న్యసేత్।
పూర్వోక్తలక్షణోపేతాః శిలాః పంచాథవేష్టకాః।
క్రియా. 5. 33-34

వివరించినది. అంకురార్పణము, అంకురారోపణమనియు, బీజారోపణ మనియు వ్యవహరించబడును. అంకురార్పణమును నిరూపించుచు క్రియాపాదము, ఆచార్యలక్షణమును మృత్సంగ్రహణమునుకూడ నిరూపించినది.

అంకురార్పణమునందుపయోగించిన పాత్రలను పాలికలు, ఘటికలు, శరావములందురు. విడివిడిగ వాటి లక్షణములను వాటికి ఉపయోగించవలసిన ద్రవ్యములను సంఖ్యను క్రియాపాదము పేర్కొనినది. అంకురార్పణ మండలములను అయిదింటిని చెప్పి, అందు ఘటికా-పాలికా-శరావాదుల స్థానములనునిర్దేశించి, వాటియందు బ్రహ్మను, విష్ణువును, ఈశానుని అర్చించవలెనని సోమకుంభమున సోముని అర్చించవలెనని క్రియాపాదమునందు చెప్పబడినది.

4.2.8.2 క్రియాధికారము :

ప్రతిష్ఠాగులకు ముందు తొమ్మిదిగాని, ఏడు, అయిదు, మూడు దినములకు ముందుగాని, సమయములేనిచో అప్పటికపుడుగాని, అంకురార్పణము చేయవలెనని క్రియాధికారము చెప్పుచున్నది. తగినంత సమయములేని సందర్భములలో అప్పటికప్పుడు చేయు అంకురార్పణమును సద్యోఽంకురార్పణమందురు.[8]

ఒకేరోజు అనేక క్రియలు చేయవలసి వచ్చినచో ఒక అంకురార్పణము సరిపోవునని క్రియాధికారము అభిప్రాయపడినది.

---

8. ఆరంభదివసాత్పూర్వం నవమేఽథవా సప్తమే।
పంచమేఽహని వాకుర్యాత్తృతీయేవాఽంకురార్పణమ్॥
అథవా త్వరయాయుక్తః కుర్యాత్తత్సద్య ఏవవా।
క్రి. 1. 26-27

అంకురార్పణపాత్రలను పాలికలు, కుంభములు, శరావములని మూడువిధములుగ ఇది వర్గీకరించినది. వర్ణములనుబట్టి ప్రతిష్ఠాదిన-సంఖ్యనుబట్టియు పాత్రసంఖ్యను నిర్ణయించవలెనని లేక అందఱకు నాలుగుపాత్రల చొప్పున ఏర్పాటుచేసుకొనవచ్చునని అంకురార్పణము రాత్రివేళలోనేగాని పగటివేళ చేయరాదనియు[9] ఇందు చెప్పబడినది.

అంకురార్పణము జరిగిన తరువాత, మొలచిన అంకురముల రూపమునుబట్టి, కార్యసిద్ధిని ఊహించుటయు,[10] క్రియాధికారమున చెప్పబడినది. ప్రసక్తివశమున ఇందు ఆచార్యలక్షణము కూడా బోధించబడినది.

4.2.8.3 సమీక్షణము :

జరుగబోవు కార్యము సఫలమగునా? లేదా? అని తెలియుటకు, ముందుగా అంకురార్పణము చేయుదురు. అంకురములకొరకు చేయు బీజార్పణమునే అంకురార్పణమందురు. అంకురములకొరకుబీజములను అంకురములకొరకు ఆవాపము చేయుటనే బీజావాపమందురు.

---

9. అంకురాణాంతు సర్వేషాం చంద్రః ప్రోక్తోఽధిదైవతమ్।
నైవ ప్రీణాతి భగవానంకురార్పణమహ్ని చేత్॥
తస్మాత్సర్వ ప్రయత్నేన రాత్రావేవాంకురార్పణమ్।
క్రియా. 1. 62-63

10. శ్యామేషు ద్రవ్యనాశః స్యాద్రక్తేషు కలహో భవేత్।
తిర్యగ్గతేషు రోగస్స్యాదప్రరూఢేషు వై మృతిః॥
శుభం పీతేషు శుక్లేషు ఋజూర్ధ్వగతి రోహిషు।
కర్తుః కారయితుశ్చాపి భవత్యేవ న సంశయః॥
అందులోనే. 1. 56-58

క్రియాపాదము అంకురార్పణపాత్రలను పాలికలు-ఘటికలు-శరావములని చెప్పగా, క్రియాధికారము ఘటికలస్థానమున కుంభము లని చెప్పుట గమనించవలెను. సద్యోంకురార్పణమును, ఒకేరోజు చేయు క్రియలకు ఒకే అంకురార్పణము చాలుననియు, క్రియాధి-కారము ప్రస్తావించినది. కాని క్రియాపాదము చెప్పలేదు. అంకు-రార్పణ పాత్రల లక్షణములను, ద్రవ్యములనుగూర్చి క్రియా-పాదము విస్తారముగ చర్చించినది. కాని క్రియాధికారమునందు అటువంటి చర్చ కనపడదు.

అంకురార్పణ మండలములపై దింటిని క్రియాపాదము పేర్కొని నది కాని, క్రియాధికారమున అన్ని మండలములు పేర్కొనబడలేదు. ఘటిక-పాలిక-శరావములయందు బ్రహ్మ విష్ణు మహేశ్వరులను, సోమకుంభమున సోముని అర్చించవలెనని క్రియాపాదము పేర్కొను చున్నదిగాని క్రియాధికార మీ అంశమున ఏమియు చెప్పలేదు.

ప్రతిష్ఠా దినసంఖ్యనుబట్టి అంకురార్పణ పాత్రలను నిర్ణయించ వలెనని క్రియాధికారము ప్రతిపాదించినది. కాని క్రియాపాదము ఆ విషయమును ప్రస్తావించలేదు. అంకురార్పణ నిరూపణసందర్భమున మృత్సంగ్రహణమును క్రియాపాదమువివరించినదిగాని క్రియాధికార మా ప్రస్తావమును తీసికొనిరాలేదు.

ఇట్లు క్రియాపాద - క్రియాధికారములయందు అంకురార్పణ విషయమున విభిన్నాభిప్రాయములు వివ్కరించబడినవి. రెండు గ్రంథములయందు అంకురార్పణ ప్రక్రియ సమగ్రముగానే నిరూపించబడినది.

### 4.2.9 జలాధివాసవిధి :

#### 4.2.9.1 క్రియాపాదము :

మాన-ఉన్మాన-ప్రమాణ పరిమాణ-ఉపమాన లంబమానము లనులక్షణములతో బింబనిర్మాణము జరిగిన తరువాత వర్యగ్నికరణము చేసి దారు-లోహ-శిలామయములైన బింబముల శుద్ధికొరకు జలాధివాసము చేయవలెనని క్రియాపాదము వివరించుచున్నది.

జలాధివాసమునకు ఏ జలము తగినది?[11] ఏది తగనిదను[12] విషయమును క్రియాపాదము వివరముగ చర్చించినది. అధివాస యోగ్యజలమునందు, నదిలోనో, దిగుడుబావిలోనో, చెరువులోనో, సెలయేరులోనో, అధివాస ప్రక్రియను పూర్తిచేసి మూడురాత్రులు గాని ఒక్కరాత్రిగాని, యామార్ధముగాని, జలాధివాసము చేయవలయునని అధివాససమయమున విగ్రహములు జలమునందున్నపుడు ఆ నీటిని ఎవ్వరును స్నానాదులకువయోగించరాదని క్రియాపాదము పేర్కొనుచున్నది.

---

11. నదీషు దీర్ఘికాయాం వా తటాకే నిర్ఝరేఽపివా।
జలాధివాసనం కుర్యాత్ ప్రసన్నే పలిలేపి వా॥
పా.సం. III 26. 61.

12. అల్పేలో యే శ్మశానాప్తే లవణోదక దూషితే।
కషాయేకటుకే చైవ తిక్తే ఫేనైశ్చ దూషితే॥
చైత్యవృక్షసమీపేచ నీచైరధ్యాసితే తథా।
ఊషరే శైవలయుతే పర్ణాంతరయుతే తథా॥
ఏవమాదిషు దుష్టేషు ప్రతిమాంనాధివాసయేత్।
అందులోనే. 26. 62-64

నద్యాదులులేని ప్రదేశమునందు జలద్రోణిలో ఏ కొంతసేపో జలాధివాసమును చేయవచ్చుననికూడ క్రియాపాదము తెలియజేయు చున్నది.

4.2.9.2 క్రియాధికారము :

జలాధివాసయోగ్యస్థానము, నది, చెరువు దిగుడుబావి అని క్రియాధికారము పేర్కొనుచున్నది.

జలాధివాసకాలముమూడురోజులు లేదా ఒకరోజు లేదా ఒకపగలు లేదా ఒకయాయము, లేదా యామార్థమని బింబశుద్ధికొరకే జలాధివాసమని క్రియాధికారము విశదీకరించుచున్నది.[13]

బింబము బృహత్పరిమాణములోనుండి జలాధివానముచేయుటకు వీలుకానిచో పంచగవ్యము, క్షీరము, కుశోదకములతో నూటఎనిమిది నూటఎనిమిది కుంభములను నింపి బింబమునకు అభిషేకము చేయవలెనని క్రియాధికారము సూచించుచున్నది.[14]

4.2.9.3 సమీక్షణము :

జలాధివానమనునది ఒక విలక్షణమైన క్రియ. అధివాసములన్నియు బింబశుద్ధికొరకేనను అంశమున క్రియాపాద - క్రియాధికారములకు అభిప్రాయభేదములేదు. జలాధివానము నదిలోగాని,

---

13. క్రియా. 6. 110-111

14. అశక్యమధివాసాయ గౌరవాద్బింబముత్వరః।
పంచగవ్యైశ్చ క్షీరేణ కుశోదైశ్చ పృథక్ పృథక్॥
శతమష్టోత్తరం కుంభాన్ పూరయిత్వాऽత్ర దేవతాః।
పూర్వవత్ పూరయిత్త్వైవ మన్త్రైరేవాభిషేచయేత్॥
క్రియా. 6. 112-113

చెరువులోగాని, తిగుడుబావిలోగాని చేయవలెనను జలాధివాస స్థాన విషయమున క్రియాపాద - క్రియాధికారములకు ఏకాభిప్రాయము కలదు. క్రియాపాదమున ఈ సందర్భమున పెలయేరుకూడా జలాధివాసస్థానముగ పేర్కొనబడినది. క్రియాధికారము దానిని పేర్కొన-లేదు.

బింబపరిమాణము చాలా పెద్దదైనపుడు పంచగవ్యాదులతో స్నపనము చేయవలెనని క్రియాదికారము మాత్రమే చెప్పుచున్నది. మొత్తముమీదజలాదివాసవిషయమున క్రియాపాద-క్రియాదికారము లకు పెద్దగా అభిప్రాయభేదములేదు.

4.2.10 నయనోన్మీలనవిధి :

4.2.10.1 క్రియాపాదము :

జలాదివాసను పూర్తైనపిదప బింబమును పవాద్యఘోషముగ యాగమండపమునకు చేర్చి పుణ్యాహమొనర్చి దర్పణమున దేవుని ఆవాహనచేసి సప్తదశకలశ స్నపనమొనర్చి శ్యాదులకును స్నపన మొనర్చి ధ్రువబేర హృదయమున ద్వాదశాక్షర మంత్రన్యాసము చేయవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది.

తరువాత కంబళములతో బింబమును కప్పి బంగారు శలాకను తేనెలో ముంచి, నేత్రోన్మీలనము చేయవలెనని క్రియాపాదమునందు చెప్పబడినది.

4.2.10.2 క్రియాధికారము :

క్రియాదికారమున నయనోన్మీలనము అక్షిమోచనమని చెప్ప-బడినది. బింబప్రతిష్ఠకు అయిదురోజుల ముందు అక్షిమోచనము ఇందు విధించబడినది.

వాస్తుహోమ-పర్యగ్నికరణ-పంచగవ్యప్రోక్షణములను చేసి అంగహోమమును చేసి బంగారు కుంచెను, బంగారుపాత్రతో రంగును తీసికొనివచ్చి బింబముపై నూతనవస్త్రమును కప్పి వర్ణమునందు భూమిని, వర్ణపాత్రమున సూర్యుని, కుంచెలో చంద్రుని అర్చించి, ఆత్మసూక్తమును పఠించి, విష్ణుసూక్తముతో కుడికన్నును, పురుష సూక్తముతో ఎడమకన్నును ఉన్మీలనము చేయవలెను.

కనురెప్పల వెంట్రుకలు, కనురెప్పలు ఎఱ్ఱటిరంగుగను, నల్ల గుడ్డు తెల్లగుడ్డు త్రైజనముగను ఆరు మండలములలో పంచభూతము లను స్మరించి ప్రచ్ఛన్నపటమును తీసివేసి ధాన్యరాశిని, తిలరాశిని, నేతిని, పెరుగును, తేనెను, పాలను సమర్పించి, చతుర్వేదములను పఠించి సవత్స అయిన ఆవును స్వామి ముందుంచి పూజించవలెనని క్రియాధికారము విస్తరముగ అక్షిమోచనమును వివరించుచున్నది.

4.2.10.3 సమీక్షణము :

నేత్రోన్మీలనము, నయనోన్మీలనము, అక్షిమోచనము అను పదములు సమానార్థకములు. ఈ క్రియను క్రియాపాదమువకంటె క్రియాధికారము చక్కగా నిరూపించినది. అక్షిమోచనము బింబ-ప్రతిష్ఠకు అయిదురోజుల ముందు చేయవలెనని క్రియాధికారము అక్షిమోచనకాలమును నిర్దేశించినది. కాని క్రియాపాదము ఈ అంశ-మును ప్రస్తావించలేదు.

తేనెలో ముంచిన బంగారు శలాకతో బింబముపై కంబళిని కప్పి నేత్రోన్మీలనముచేయవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచుండగా బంగారు కుంచెను, బంగారు పాత్రముతో రంగును తీసికొని వచ్చి ఆచ్ఛాదన వస్త్రమును కప్పి అక్షిమోచనము చేయవలెనని క్రియా-ధికారము, విభిన్నమైన ప్రక్రియను నిర్దేశించుచున్నది.

వర్ధమునందు భూమిని, పాత్రయందు సూర్యుని కుంచెయందు చంద్రుని, ఆవాహనము చేసి, అర్చించి, ఆత్మసూక్తమును పఠించి, విష్ణుసూక్తముతో కుడికన్నును, పురుషసూక్తముతో ఎడమకన్నును ఉన్మీలనము చేయవలెనని క్రియాధికారము నిరూపించుచున్నది. ఈ అంశములను క్రియాపాదము పూర్తిగా ప్రస్తావించలేదు.

నేత్రోన్మీలనానంతరము ధాన్యరాశి సవత్సయగు ధేనువు మొ॥ మంగళద్రవ్యములను స్వామికి చూపించవలెనని క్రియాధికారము పేర్కొనినది కాని క్రియాపాదము ఈ ప్రస్తావమునే తేలేదు. మొత్తముమీద ఈ క్రియను, క్రియాపాదమునకంటె క్రియాధికారమే విస్తరముగ నిరూపించినదని చెప్పవచ్చును.

4.2.11 శయనాధివాసవిధి :

4.2.11.1 క్రియాపాదము :

ప్రతిష్ఠకు పూర్వపుక్రియలలో శయనాధివాసమొక ప్రత్యేక క్రియ, దీనిని క్రియాపాదము చక్కగా నిరూపించినది. స్నపన వేదికకు తూర్పునగాని, దక్షిణమునగాని శయనవేది స్థానమని క్రియాపాదము ప్రతిపాదించినది. ధాన్యము, బియ్యము, నువ్వులు శయనవేదిపై అస్త్రరాస్త్రరాయోగముతో పరచి శయ్యను తయారు చేయవలెనని, ప్రాక్ఛిరముగా దక్షిణాననముగా లేక మందిరానన-ముగా శయ్యావేదిపై బింబమును పరుండబెట్టవలెనని శయనాధివాస ప్రక్రియను క్రియాపాదము చక్కగ నిరూపించినది.

4.2.11.2 క్రియాధికారము :

శయనాధివాసమను క్రియ క్రియాధికారమున విపులముగ నిరూపించబడినది. శయ్యావేదిపై తిలతండుల శాలి ధాన్యములతో శయ్యను తయారుచేయవలెనని ఇందు చెప్పబడినది.

క్రియాధికారమున పంచశయనములు ప్రస్తావించబడినవి. అవి. 1. చర్మజము 2. రోమజము 3. ముండజము 4. అండజము 5. వామజము. ఈపంచశయనములు దొరకనిచో పంచవస్త్రశయనము అను తయారుచేసి పూర్ణకుంభమును, అంకురములను, దీపములను, అష్టమంగళములను నాలుగుదిక్కులయందుంచి శయనముపై అధిదేవుని అర్చించవలెనని క్రియాధికారము పేర్కొనుచున్నది.

శాకునసూక్తమును పఠించుచు దేవదేవునిశయనముపై పరుండ పెట్టి దక్షిణభాగమున శ్రీదేవిని, ఉత్తరమున భూదేవిని శయనింపజేయవలెనని ఇందు ప్రతిపాదించబడినది.

4.2.11.3 సమీక్షణము :

క్రియాపాదమున స్నపనవేదికకు తూర్పునగాని, దక్షిణమున గాని శయనవేదిస్థానమని చెప్పబడినది. క్రియాధికారము శయనవేదిస్థానమును పేర్కొనలేదు. శయన రచనమున క్రియాపాద - క్రియాధికారములు రెండును తిలతండుల ధాన్యములనుపయోగించవలెనని పంచవస్త్ర శయనము నేర్పాటు చేయవలెనని చెప్పినది.

క్రియాధికారమునందు విశేషముగ చర్మజ-రోమజ-ముండజ-అండజ-వామజములను పంచశయనములు ప్రతిపాదించబడినవి. శయనమునకు నాలుగుదిక్కులయందు, అష్టమంగళాది మంగళ ద్రవ్యములను స్థాపించవలెనని క్రియాధికారమునందు చెప్పబడగా క్రియాపాదమున పంచశయనముల ప్రస్తావముగాని మంగళద్రవ్య స్థాపనముగాని చెప్పబడలేదు.

4.2.12 ప్రతిష్ఠావిధి :

4.2.12.1 క్రియాపాదము :

కర్షణముతో ప్రారంభించిన ప్రథాన క్రియలలో చిట్టచివరి

క్రియ ప్రతిష్ఠ. అందువలననే "కర్షణాది ప్రతిష్ఠాంతమ్" అను పరిభాష ఆగమశాస్త్రములయందేర్పడినది.

క్రియాపాదము ప్రతిష్ఠ అను ప్రధాన క్రియను తదంగములను విస్తరముగ ప్రతిపాదించినది. ఏకబేర ప్రతిష్ఠ అయినచో ద్వారమునకు కుడిప్రక్కన వాస్తుహోమముచేసి నాలుగు ఆవరణములుగ పీఠమును గర్భగేహమున స్థాపించి ఆయా ద్రవ్యములను గర్తములయందుంచి అక్షరన్యాసమొనర్చి విమలాది నవశక్తులనావాహనము చేసి పిండికయందు శ్రీదేవిని సుదర్శనుని అర్చించవలెనని క్రియాపాదము చెప్పుచున్నది.

తరువాత శయ్యావేదికపైనున్న స్వామిని అర్చించి ఆచార్యుడు కలశమును తీసికొని అవిచ్ఛిన్నమైన జలధారతో దేవాలయమును ప్రదక్షిణము చేసి గర్భాలయమును ప్రవేశించి వేదవాద్యఘోషములతో బింబమును గర్భాలయమునకు రప్పించి సర్వమంత్రముతో సుముహూర్తమున పిండికపైనుంచి అష్టబంధనములతో బంధించి స్వామిని మూలమంత్రముతో ఆవాహనము చేయవలెను.

కుంభస్థుడైన స్వామిని మూలమంత్రముతో బింబమున సంయోజనము చేసి మంత్రన్యాసము చేసి సాన్నిధ్యమును ప్రార్థించి, అర్చించి పాయసాన్నమును నివేదించి నూతన వస్త్రాదులతో స్వామి నాచ్ఛాదించి మూడురోజులు గర్భగృహకవాటమును బంధించవలెనని నాలుగవరోజు కవాటమును తెరచి స్నపనమును చేసి ధ్వజారోహణమొనర్చి మహోత్సవమును చేయవలెనని విస్తరముగ క్రియాపాదము ప్రతిపాదించుచున్నది.

ఈ సందర్భమున క్రియాపాదమున 1. స్థాపనము 2. ఆస్థాపనము 3. సంస్థాపనము 4. ప్రస్థాపనము 5. ప్రతిష్ఠ అను పంచ

విధప్రతిష్ఠలు పేర్కొనబడినవి. అక్షి గర్భగేహమునగల 1. బ్రాహ్మ 2. దైవ 3. మానుష 4. పైశాచములను నాలుగుస్థానములనుగూర్చియు ఆయా స్థానములందు ఉంచవలసిన బింబములనుగూర్చియు ఇందు నిరూపింపబడినది. గర్భగేహస్థాన విభాగమునకు రెండవపద్ధతిగూడ ఇచ్చట పేర్కొనబడినది.

బహుబేర ప్రతిష్ఠలో సదా విష్ణువును మహావిష్ణువులో నియోగించి మహావిష్ణువు హృదయకమలమున ఆవాహనమొనర్చి మహాకుంభగత కౌతుకాదిశక్తులను మూర్తి కుంభగతశక్తులను మూలబింబములోనికి చేర్చి బింబముయొక్క బ్రహ్మరంధ్రమును ప్రణవముతో మూసివేసి ఆవాహనాది ముద్రలను ప్రదర్శించి న్యాసమొనర్చవలెనని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది.

క్రియాపాదము 1. సృష్టి 2. స్థితి 3. సంహారన్యాసములను మూడు న్యాసములను వాటి ప్రయోగమును ఈ సందర్భమున విశదీకరించినది.

ఇట్లు క్రియాపాదము ప్రతిష్ఠాస్వరూపమును తదంగస్వరూపమును సమగ్రముగ ప్రతిపాదించినది.

### 4.2.12.2 క్రియాధికారము :

శిలాబింబమును సర్వాంగసుందరముగ నిర్మించి అక్షిమోచనమొనర్చి తంత్రగవ్యాధివాసాదులనుచేసి బ్రహ్మస్థానమున ప్రతిష్ఠించవలెనని క్రియాధికారము పేర్కొనుచున్నది.

మహాప్రతిష్ఠా మార్గమునననుసరించి ప్రతిష్ఠ చేయవలెనని క్రియాధికారము చెప్పుచున్నది. ఇతర వివరములను పేర్కొనలేదు. స్నపనోత్సవ బేరప్రతిష్ఠలోగల విశేషములు ఇందు పేర్కొనబడినవి.

అర్చనము సాకార-నిరాకారభేదముతో రెండువిధలగు, ప్రతిమారాధనము సాకారమని, స్థండిల్య-జల-హృదయ-సూర్య మండలాదులయందు చేయు అర్చనమే నిరాకారార్చనమని ఇందు చెప్పబడినది. సాకారార్చనము ఉత్తమమని ఇది నిత్యనైమిత్తిక భేదముతో ద్వి-విధమని క్రియాధికారము తెలియజేయుచున్నది.[15]

ఈ సందర్భమున పంచాగ్నులవలె ధ్రువ-కౌతుక-ఉత్సవ తీర్థ బలిబేరములను పంచబేరములనుగాని త్రేతాగ్నులవలె ధ్రువ బలి ఉత్సవబేరములను త్రివిధబేరములనుగాని, ఔపాసనాగ్నివలె ధ్రువ బేరము నొక్కదానినిగాని స్థాపించవలెనని క్రియాధికారము ప్రతి-పాదించుచున్నది.[16]

నిష్కాములకు ధ్రువబేరార్చనమని, సకాములగు గృహస్థులకు కౌతుకబేరార్చనమని ఇది ఐహికాముష్మిక ఫలప్రదమని క్రియా-ధికారము నిరూపించుచున్నది.[17]

కౌతుకబేరమునకు 1. నిత్యార్చనము 2. అధికార్చనము

15. సాకారం చ నిరాకారం హరేరారాధనం ద్విధా॥
ప్రతిమారాధనం ముఖ్యం సాకారమభిధీయతే।
స్థండిలే జలేచైవ హృదయే సూర్యమండలే॥
ఆరాధనం నిరాకారమతః సాకారముత్తమమ్।
సాకారం తత్ ద్విధా ప్రోక్తం నిత్యం నైమిత్తికన్త్వితి॥
క్రియా. 9. 1.3

16. క్రియా. 9. 7-10

17. అందులోనే. 9. 10-11

3. విశేషార్చనము అని త్రివిధములగు అర్చనములను[18] క్రియా-
ధికారము ప్రతిపాదించుచున్నది.

ఈ సందర్భమున అర్చకలక్షణములను అర్చనాంగములగు
వివిధోపచారములును క్రియాధికారమున విశదీకరించబడినవి.

4.2.12.3 సమీక్షణము :

క్రియలలో చిట్టచివరిది అత్యంత ప్రధానమైనది ప్రతిష్ఠ అను
క్రియ. ఈ క్రియను పాద్మసంహితయందలి క్రియాపాదము సమ-
గ్రముగ నిరూపించినది. క్రియాధికారము ప్రతిష్ఠావయికపదార్థము
లను అంగములను సమగ్రముగ వివరించినది. కాని ప్రతిష్ఠా
ప్రక్రియను పరిపూర్ణముగ ప్రతిపాదించలేదు. ఇతరాంశముల
విషయమునందువలె ఖిలాదులనుండి గ్రహించవలెనని అట్లు చెప్పి-
యుండవచ్చును.

క్రియాపాదము ప్రతిష్ఠాపంచకమును సోదాహరణముగ ప్రతి
పాదించినది. కాని క్రియాధికారమున ఆ అంశము పేర్కొనబడలేదు.
అట్లె బ్రాహ్మాది చతుస్థానములను, అందు స్థాపించవలసిన బింబాదు-
లను క్రియాపాదము పేర్కొనినదిగాని క్రియాధికారము ఆ అంశము
ప్రస్తావించలేదు.

బహుబేర ప్రతిష్ఠనుగూర్చి క్రియాపాద-క్రియాధికారములు
రెండును విస్తరముగ పేర్కొనినవి. పాంచరాత్రమున న్యాసములు
అసాధారణములుగాన క్రియాపాదముస్థిత్యాదిన్యాసముల విపులముగ
నిరూపించినది.

18. నిత్యార్చామధికార్చాం చ విశేషార్చాం చ కౌతుకే
అందులోనే. 9. 16.

సాకార నిరాకారార్చనము క్రియాధికారము పేర్కొనినదిగాని క్రియాపాద మా ప్రస్తావనను చేయలేదు. పంచబేరస్వరూపము క్రియాధికారము చక్కగా ప్రతిపాదించినది. కాని క్రియాపాదము నందు ఆ అంశము ప్రస్తావించబడలేదు. నిష్కాములకు ధ్రువార్చన మని పరాములకు కౌతుకార్చనమని క్రియాధికారము ప్రస్తావించిన అంశము క్రియాపాదమున కనబడుటలేదు.

కౌతుకబేరమునకు త్రివిధములగు అర్చనములు క్రియాధికార-మున చెప్పబడినవిగాని క్రియాపాదమున ఆ విషయము పేర్కొన-బడలేదు.

ఉపచారప్రైవిధ్యము వాటి వినియోగము ఈ సందర్భమున క్రియాధికారమున ప్రస్తావించబడినది. కాని క్రియాపాదమునందు ఆ ప్రస్తావనలేదు.

మొత్తముమీద ప్రతిష్ఠా ప్రక్రియా విషయమున క్రియా-పాదము, ప్రతిష్ఠకు సంబంధించిన ఇతరాంశముల విషయమున క్రియాధికారమును ప్రత్యేకతలను కలిగియున్నవని చెప్పుటలో అనౌచిత్యములేదు.

4.2.13 మీనాదిమూర్తి ప్రతిష్ఠావిధి :

4.2.13.1 క్రియాపాదము :

మీనాది దశావతారమూర్తుల ప్రతిష్ఠయందును అధివాసాదుల-నన్నింటిని చేయవలెనని షోడశన్యాసము చేయవక్కరలేదని వారుణ హోమతోను, పురుషసూక్తముతోను మీనాదిమూర్తులను కుంభమునందా వాహనము చేసి ప్రతిష్ఠించవలెనని క్రియాపాదమునందు చెప్ప-బడినది.

నృసింహవామనమూర్తులను కుంభమునందావాహనము చేయు నపుడు "యుంజతే" అను అనువాకమును, పరశురాముని ఆవాహనలో పురుషసూక్తమును చెప్పవలెననియు, శ్రీరామ శ్రీకృష్ణ ప్రతిష్ఠలను వేరుగా చేసినచో మహాప్రతిష్ఠా పద్ధతిలో చేయవలెననియు క్రియా-పాదము ప్రతిపాదించుచున్నది.

4.2.13.2 క్రియాధికారము :

దశావతారములలో మొదటి అయిదు ఆవిర్భావములని, చివరి అయిదు ప్రాదుర్భావములని, మత్స్యకూర్మములు రెండువిధములని, వరాహావతారము మూడువిధములని, నరసింహావతారము అయిదు విధములని, వామనావతారము ద్వివిధమని, భార్గవరామావతారము ఒకేవిధమని, శ్రీరామావతారము ద్వివిధమని, బలరామావతారము ద్వివిధమని, శ్రీకృష్ణావతారము అసంఖ్యాకమని, కల్కి ఏక విధమని క్రియాధికారము ప్రతిపాదించుచున్నది. ఇందు దశావతారములకు ప్రతిష్ఠా ప్రక్రియ ప్రత్యేకముగ వర్ణించబడలేదు. అవతారభేదము, వారి ప్రతిష్ఠలో హోమాగ్నిభేదము ఈ క్రిందివిధముగ చెప్పబడినది.

| అవతారము | భేదములు | అగ్ని |
|---|---|---|
| 1. మత్స్యావతారము | 1. ఆదిమత్స్య | పౌండరీకాగ్ని |
| | 2. వేదోపదేశకమత్స్య | |
| 2. కూర్మావతారము | 1. ఆదికచ్ఛప | గార్హపత్యాగ్ని |
| | 2. మందరధారికచ్ఛప | |
| 3. వరాహావతారము | 1. ఆదివరాహ | సభ్యాగ్ని |
| | 2. ప్రళయవరాహ | |
| | 3. యజ్ఞవరాహ | |
| 4. నరసింహావ- | 1. గిరిజనృసింహ | ఆహవనీయాగ్ని |
| తారము | 2. స్థూణజనృసింహ | " |
| | 3. సుదర్శననృసింహ | " |
| | 4. లక్ష్మీనృసింహ | ఔపాసనాగ్ని |
| | 5. పాతాళనృసింహ | ఆవహనీయాగ్ని |
| 5. వామనావతారము | 1. వామన | అన్వాహార్యాగ్ని |
| | 2. త్రివిక్రమ | " |
| 6. పరశురామావతారం | — | " |
| 7. దాశరథి | 1. సాయుధమూర్తి | " |
| రామావతారము | 2. నిరాయుధమూర్తి | " |
| 8. బలరామా- | 1. సాయుధమూర్తి | " |
| వతారము | 2. నిరాయుధమూర్తి | " |
| 9. శ్రీకృష్ణావతారము | అసంఖ్యాకమూర్తులు | పౌండరీకాగ్ని |
| 10. కల్క్యవతారము | — | " |

4.2.12.2 పరీక్షణము :

దశావతారమూర్తుల ప్రతిష్ఠలో ప్రధానమూర్తి ప్రతిష్ఠయందు వలె అధివాసములన్నింటిని చేయవలెను. షోడశన్యాసము చేయ-నక్కరలేదని క్రియాపాదము ప్రతిపాదించుచున్నది. క్రియాధికారమీ విషయమున ఏమియు చెప్పలేదు.

మీనాదిమూర్తులను, వారుణసామతోను, పురుషసూక్తముతోను కుంభమునందావాహనము చేయవలెనని క్రియాపాదము చెప్పుచుండ ఈ విషయమున క్రియాధికారమేమియు చెప్పుటలేదు.

క్రియాధికారము దశావతారములను రెండుగా విభజించి, మొదటి అయిదు అవిర్భావములని, చివరి అయిదు ప్రాదుర్భావము-లని చెప్పినది. క్రియాపాదమునందు ఇటువంటి విభాగములేదు.

నృసింహప్రతిష్ఠలో "యుంజతే" అను అనువాకమును, పరశు-రామప్రతిష్ఠలో పురుషసూక్తమును చెప్పవలెనని క్రియాపాదము చెప్పుచుండగా, క్రియాధికారమట్లు ప్రత్యేకముగా ఏమియుచెప్పలేదు

క్రియాధికారము, దశావతారప్రతిష్ఠలో అవతారముల అవాంతర భేదమును ప్రతి అవతారమునకు ప్రత్యేకాగ్నిని, అందు హోమము చేయవలసిన ప్రత్యేక మంత్రమును చెప్పగా, క్రియాపాదము అవాంతరభేదమునుగాని హోమప్రసక్తినిగాని తీసికొనిరాలేదు.

4.3 క్రియాపాదము-ప్రత్యేకక్రియలు :

ఇంతవరకు క్రియాపాద-క్రియాధికారములలో సమానముగా నిరూపింపబడిన పదమూడు క్రియల స్వరూపాదులనుగూర్చి తులం-కషముగ చర్చింపబడినది. ఈ ప్రకరణమున క్రియాపాదమున మాత్రము చెప్పబడిన ప్రత్యేక క్రియలనుగూర్చి చర్చింపబడు-చున్నది.

క్రియాపాదము మొత్తము ఇరువదిరెండు క్రియలను నిరూపించినది. అందు పదమూడు క్రియలను క్రియాధికారముతో సమానముగా నున్నవి. మిగిలిన తొమ్మిది క్రియలు క్రియాపాదమునందు ప్రతిపాదించబడిన ప్రత్యేకక్రియలుగా క్రింద పేర్కొనబడుచున్నవి

1. శంకుస్థాపనవిధి
2. స్తూపికాకీలవిధి
3. శిలాదారుసంగ్రహవిధి
4. ఛాయాధివాసవిధి
5. పాలిగ్రహణవిధి
6. మండపాది ప్రతిష్ఠ
7. బలిపీఠ ప్రతిష్ఠ
8. ప్రపాది ప్రతిష్ఠ
9. గృహార్చా ప్రతిష్ఠ

ఈ క్రియల స్వరూప విశేషములనుగూర్చి తృతీయాధ్యాయమున విస్తరముగ విచారించబడినది.

4.4 క్రియాధికారము - ప్రత్యేకక్రియలు :

క్రియాధికారము మొత్తము ఇరువదిరెండు క్రియలను ప్రతిపాదించినది. అందు క్రియాపాదముతో పదమూడు క్రియలు సమానముగనున్నవి. మిగల తొమ్మిది క్రియలు క్రియాధికారమున ప్రత్యేక క్రియలుగా ఈ క్రింద పేర్కొనబడుచున్నవి.

1. ధ్రువాదివిధి
2. యాగశాలానిర్మాణవిధి
3. పంచవ్యాధివాసము
4. క్షీరాధివాసము
5. కుంభపూజ
6. అక్షరన్యాసము
7. రత్నన్యాసము
8. హృత్పూతిన్యాసము
9. స్నపనోత్సవాదిబేర ప్రతిష్ఠ

పై క్రియలన్నియు తృతీయాధ్యాయమున ప్రత్యేకముగ నిరూపించబడినవి.

మొత్తముమీద క్రియాపాదము క్రియాధికారము కొన్ని అంశములయందు సమానముగను, మఱికొన్ని అంశములందు ప్రత్యేకముగను స్వశాస్త్రానుగుణముగ క్రియలను నిరూపించినవి. ప్రధానాంశములు పదమూడింటిలోను ఉభయశాస్త్రములకు గల సాదృశ్యవైసాదృశ్యములు ఈ అధ్యాయమున సమీక్షించబడినవి. ప్రత్యేకాంశములు తృతీయాధ్యాయమున నిరూపించబడుటచే వాటి-నిచట వివరించలేదు.

పాంచరాత్ర-వైఖానసాగమములలోని "క్రియ"ను నిరూపించుటలో వాటి వాటిదృక్కోణములలో క్రియాపాదము, క్రియాధికారము కృతకృతములైనట్లు భావించవచ్చు.

## ౫ పంచమాధ్యాయము

### ౫.1 ఉపసంహారము :

పాంచరాత్ర-వైఖానసములు వైష్ణవాగమములుగ సుప్రసిద్ధములు. ఈ ఆగమములలోని సంహితలు జ్ఞానయోగ-క్రియా-చర్యా పాదములుగ విభజించబడి, ఆయా ప్రమేయములను ప్రతిపాదించుచున్నవి. అందు క్రియాప్రమేయము, దేవాలయనిర్మాణమునకు ముందు జరుగు కర్షణమునుండి ప్రతిష్ఠ వరకుగల క్రియాకలాపము. దీనిని పాంచరాత్ర-వైఖానససంహితలు క్రియాభాగమున నిరూపించుచున్నవి.

కర్షణమునుండి ప్రతిష్ఠవరకు పాంచరాత్ర-వైఖానసాగమములు ఎన్ని క్రియలను ప్రతిపాదించుచున్నవి? అందు రెండు ఆగమములను సమానముగ ఉపపాదించు క్రియలేవి? క్రియాస్వరూపనిరూపణమున, ప్రక్రియా ప్రతిపాదనమున, పాంచరాత్ర-వైఖానసాగమ-

ములకెంతవఱకు సాదృశ్యముకలదు? ఆయా క్రియలయందు రెండు ఆగమములకుగల భేదమురేవి? అను అంశములు, పాంచరాత్రా-గమమునందలి పాద్మసంహితలోని క్రియాపాదమును, వైఖానసా-గమమునందలి భృగుసంహితలోని క్రియాధికారమును ప్రామాణిక-గ్రంథములుగ దీసికొని ఈ సిద్ధాంతవ్యాసమున అధ్యయనము చేయబడినవి. నాలుగు అధ్యాయనములలో జరిగిన ఈఅధ్యాయనము నందలిసారభూతములైన అంశములు కొన్ని, ఉపసంహారరూపమున ఇందు పొందుపరచబడుచున్నవి.

1. తంత్రశబ్దార్థమును వివరించి ఆగమశబ్దమును నిర్వచించి న్యాయమంజరి ఆగమప్రామాణ్యములయందలి జయంతభట్ట-యామునాచార్యుల మతములను, పేర్కొనుచు ఆగమప్రామా-ణ్యము సాధించబడినది.

2. పాంచరాత్ర శబ్దార్థ నిరూపణమున వివిధ పాంచరాత్ర సంహిత లావిష్కరించిన మతములనన్నింటిని క్రమముగ సమీక్షించి, శ్రీ, శేష, గరుడ, పద్మగర్భ, విష్వక్సేనులకు శ్రీమన్నారాయణుడు అయిదు అహోరాత్రములయందు ఈ శాస్త్రము నుపదేశించుటచే దీనికి పాంచరాత్రమను సంజ్ఞ అన్వర్థమైనదని నిరూపించబడినది.

3. పాంచరాత్ర శాస్త్రోత్పత్తి-వికాస విషయమున ప్రసిద్ధములైన సంప్రదాయవాదమును, నవీనవాదమును సవిస్తరముగ పరామర్శించి, క్రీ. పూ. రెండవశతాబ్దమునుండి నాలుగుదిశ లలో ఈ శాస్త్రము వృద్ధినందినదను నవీనవాదము యుక్తి యుక్తముగ నున్నదని నిర్ధారణ చేయబడినది.

4. పాంచరాత్ర సంహితల స్వరూప స్వభావములను వర్ణించి

సంహితా సంఖ్యా విషయమునగల మతభేదమును పేర్కొని, సంప్రదాయోక్తమగు, అష్టోత్తరశతసంహితావాదము యుక్తి సహజముగ మున్నదని నిరూపించబడినది.

5. పాంచరాత్ర శాస్త్ర ప్రమేయమైన జ్ఞాన-యోగ-క్రియా చర్య అను నాల్గింటిని సమగ్రముగ నిరూపించుటచే ఈ శాస్త్రము నందలి పాద్మసంహిత సంహితావాఙ్మయమునందే ప్రథమగణనార్హమైనదని హేతుబద్ధముగ ప్రతిపాదించబడినది.

6. రత్నత్రయమునందలి జయాఖ్య సంహితార్థమును ప్రతిపాదించు పాద్మసంహిత క్రీ. శ. ఆరవ శతాబ్దమునందు ఏర్పడి ప్రసిద్ధినందినదని సోపష్టంభముగ నిర్ధారణ చేయబడినది.

7. ఆగమశాస్త్రములకు అసాధారణములగు క్రియాచర్యలలో చర్యాప్రమేయము క్రియాశ్రితముగాన క్రియాస్వరూప నిరూపణము అభ్యర్హితమని క్రియాపాద ప్రసిద్ధి సవిస్తరముగ ప్రతిపాదించబడినది.

8. వైఖానసవాఙ్మయమును సమీక్షించి, అత్రి, మరీచి, భృగువు, కాశ్యపుడను నల్గురు శిష్యులకు విఖనసమహర్షిచే ఉపదేశించబడిన శాస్త్రముగాన, దీనికి వైఖానసమను ప్రసిద్ధి కలిగినదని హేతుబద్ధముగ నిరూపించబడినది.

వైఖానస శాస్త్రోత్పత్తి వికాసములయందు ఇంతవఱకు గల సంప్రదాయవాదమును ఆధునిక విమర్శకులు ప్రతిపాదించిన నవీనవాదమును కూలంకషముగ చర్చించి, క్రీ.శ. నాలుగు-ఎనిమిది శతాబ్దములమధ్య ఈ శాస్త్రముత్పన్నమై క్రమిక

వికాసమునందినదను సవీనవాదము వంయుక్తముగ నున్న-
దని విశదీకరించబడినది.

10. వైఖానససంహితా సూచికలయందుగల సంహితా సంఖ్య సుమారు అరువదివరకు ఉన్నప్పటికిని, ప్రస్తుతము అత్రి, మరీచి, భృగు, కాశ్యపప్రోక్తములగ నదునేడు సంహితలు మాత్రమేదొరకుచున్నవని, అందు ఇప్పటికి ఎనిమిదిమాత్రమే వెలుగు చూడకల్గినవని నిర్ధారణ చేయబడినది.

11. క్రియాధికారమను పేరున్నప్పటికిని అందుగల ముప్పది తొమ్మిది అధ్యాయములలో క్రియా-చర్యా ప్రమేయములు రెండునుకలవని, మొదటి పన్నెండు అధ్యాయములు క్రియను ప్రతిపాదించుచున్నవని సోదాహరణముగ ప్రతిపాదించ-బడినది.

12. క్రియాశబ్దార్థమును నిరూపించి, పాద్మసంహితలోని క్రియా-పాదప్రమేయమును, భృగు సంహితలోని క్రియాధికార-ప్రమేయమును సంగ్రహముగ ప్రతిపాదించి, క్రియాపాదము నందుగల ఇరువదిరెండు ముఖ్యక్రియల స్వరూపము సవిస్తరముగ నిరూపించబడినది.

13. భృగుసంహితలోని క్రియాధికారమునందుగల క్రియానిరూపణ ప్రక్రియను పమీక్షించి, అందుగల ఇరువదిరెండు ప్రధాన క్రియలస్వరూపము సమగ్రముగ నిరూపించబడినది.

14. క్రియాపాద-క్రియాధికారములందు నిరూపించబడిన క్రియ-లలో రెండు శాస్త్రములయందు సమానముగా ప్రతిపాదించ-

బడిన భూపరీక్షాది త్రయోదశ క్రియలను విడివిడిగ కీసికొని ఆయా క్రియలను నిరూపించుటలో క్రియాపాద - క్రియాధికారము వైశిష్ట్యము మధ్యస్థదృష్టితో సమీక్షించబడినది.

15. క్రియాపాదమునందు మాత్రమే చెప్పబడిన శంకుస్థాపనాది ప్రత్యేక క్రియలను, క్రియాధికారమునందు మాత్రమే నిర్దేశించబడిన ధ్రువాదిబేరవిధి మొ॥ ప్రత్యేక క్రియలను పేర్కొని క్రియానిరూపణమున క్రియాపాద-క్రియాధికారములు కృత-కృతములైనట్లు విశదీకరించబడినది.

# ఉపయుక్త గ్రంథసూచి

## (BIBLIOGRAPHY)

### మూల గ్రంథములు

### (ORIGINAL TEXTS)


అనిరుద్ధసంహితా
శ్రీనివాస అయ్యంగార్, ఎ.
మైసూరు, 1956.

అహిర్బుధ్న్యసంహితా
దేవశిఖామణి రామానుజాచార్యః
అడ్యార్, 1916.

ఆగమప్రామాణ్యమ్
నరసింహాచార్య, ఎమ్.
బరోడా గైక్వాడ్ ఓరియంటల్ సిరీస్-160
బరోడా, 1976.

ఋగ్వేదసంహితా
సొంతక్కె, ఎన్.ఎస్.
వైదిక సంశోధమండల్
పూనా, 1972.

ఈశాద్యష్టోత్తరశతోపనిషదః
వాసుదేవశర్మా
నిర్ణయసాగర్ ప్రెస్
బొంబాయి, 1925.

ఈశ్వరసంహితా
అనంతాచార్యస్వామి, పి.బి.
శాస్త్ర ముక్తావళిసిరీస్-45
కాంచీపురం, 1923.

ఉత్సవసంగ్రహః
సంపత్కుమారముని, హెచ్.హెచ్.
జి.ఆర్. జోషియార్ సన్స్
మైసూర్, 1956.

కపింజల సంహితా
సీతారామానుజాచార్యులు, పి.
భద్రాచలం.

కాశ్యపజ్ఞానకాండమ్
పార్థసారథి భట్టాచార్యులు, ఆర్.
తి.తి. దేవస్థానములు.
తిరుపతి, 1960.

క్రియాధికారః
రఘునాథాచార్య, ఎస్.బి.
తి.తి. దేవస్థానములు.
తిరుపతి, 1982.

క్రియాకైరవచంద్రికా
(రాకా వ్యాఖ్యా సహితా)
రఘునాథాచార్య, ఎస్.బి.
శ్రీ మదుభయవేదాన్తాచార్యపీఠమ్
పడిగద్దపాలెం, 1976.

శిలాధికారః
పార్థసారధిభట్టాచార్యులు, ఆర్.
తి.తి. దేవస్థానములు
తిరుపతి, 1961.

జయాఖ్యసంహితా
కృష్ణమాచార్య, ఎంబార్
ఓరియంటల్ ఇన్స్టిట్యూట్
బరోడా, 1931.

తాండ్యమహాబ్రాహ్మణమ్
చిన్నస్వామిశాస్త్రి
చౌఖాంబా సంస్కృత సీరీస్
వారణాసి, 1935.

తైత్తిరీయారణ్యకమ్
మైసూరు, 1900.

నారదీయసంహితా
రాఘవప్రసాదచౌదరి
కేంద్రీయ సంస్కృతవిద్యాపీఠమ్
తిరుపతి, 1971.

న్యాయభాష్యమ్
గంగానాథఝా
బెనారస్, 1925.

న్యాయమంజరి
గంగాధరశాస్త్రితైలంగః
బెనారస్, 1895.

పరమసంహితా
కృష్ణస్వామి అయ్యంగార్, ఎస్.
ఓరియంటల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్
బరోడా, 1940.

పరమపురుషసంహితా
సీతారామాచార్య, పి.
భద్రాచలం, 1938.

పాద్మసంహితా (Part I)
సీతాపద్మనాభన్ అండ్ ఆర్.ఎస్. సంపత్
పాంచరాత్ర పరిశోధన పరిషత్
మద్రాస్, 1974.

పాద్మసంహితా (Part II)
సీతాపద్మనాభన్ అండ్ వరదాచారి, వి.
పాంచరాత్ర పరిశోధన పరిషత్
మద్రాస్, 1982.

పారమేశ్వరసంహితా
గోవిందాచార్యః
శ్రీరంగమ్, 1953.

పురుషోత్తమసంహితా
సీతారామాచార్య, పి.
భద్రాచలం, 1931.

పౌష్కరసంహితా
సంపత్కుమారముని, హెచ్.హెచ్.
మేల్కోట, 1934.

భార్గవతంత్రమ్
రాఘవప్రసాదచౌదరి
గంగానాథఝా
కే.సం. విద్యాపీఠ గ్రంథమాలా
అలహాబాద్, 1981.

భారద్వాజసంహితా
సరయూప్రసాదమిశ్ర
బొంబాయి, 1927.

మహాభారతమ్
సుక్తంకర్, వి.ఎస్.
భండార్కర్ ఓరియంటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్
పూనా, 1933.

మహోత్సవవిధిః
నరసింహాచార్య, ఎస్.బి.ఎల్.
రఘునాథాచార్య, ఎస్.బి.
పద్మశ్రీ పబ్లికేషన్స్
తిరుపతి, 1985.

మార్కండేయసంహితా
శేషాచార్యులు, సి.వి.
తి.తి. దేవస్థానములు
తిరుపతి, 1984.

యాజ్ఞవల్క్యస్మృతిః
నారాయణశాస్త్రి
బెనారస్, 1930.

రక్షాగ్రంథాః
వీరరాఘవాచార్య, టి.
ఉభయవేదాన్త గ్రంథమాలా
మద్రాసు, 1969.

లక్ష్మీతంత్రమ్
కృష్ణమాచార్య, వి.
అడ్యార్ లైబ్రరీ అండ్ రిసెర్చి సెంటర్
అడ్యార్, మద్రాసు, 1975.

విమానార్చనాకల్పమ్
రంగాచార్యులు, డి.
ఈగావారిపాలెం, 1927.

విశ్వామిత్రసంహితా
శంకరభట్ట, యు.
కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమ్
తిరుపతి, 1970.

విష్ణుతిలకసంహితా
రాఘవాచార్య, కె. కృష్ణశాస్త్రి, వి.
బెంగుళూరు, 1896.

విష్ణుపురాణమ్
అణ్ణంగచార్య, పి.బి.
కాంచీపురమ్, 1972.

విష్వక్సేనసంహితా
లక్ష్మీనరసింహభట్ట
కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమ్
తిరుపతి, 1972.

శతపథబ్రాహ్మణమ్
శ్రీరామస్వరూపశర్మ
రిసెర్చి ఇన్స్టిట్యూట్ అఫ్
ఏన్షియంట్ సైంటిఫిక్ స్టడీస్
న్యూఢిల్లీ, 1967.

శాండిల్యసంహితా
గోపీనాథ్ కవిరాజ్
బెనారస్, 1935.

శ్రీప్రశ్న సంహితా
సీతాపద్మనాభన్
కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమ్
తిరుపతి, 1969.

శ్రీమద్భాగవతమ్
(శ్రీధరీయ వ్యాఖ్యానసహితమ్)
వావిళ్ళ ప్రెస్
మద్రాసు, 1941.

శ్రీమద్రామాయణమ్
వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
మద్రాసు, 1935.

సనత్కుమారసంహితా
కృష్ణమాచార్య, వి.
అడ్యార్, మద్రాసు, 1969.

సమూర్తార్చనాధికరణమ్
తి.తి. దేవస్థానమ్
తిరుపతి, 1943.

స్పందప్రదీపికా
పండితవామనశాస్త్రి
విజయనగర శాంస్క్రిట్‌సిరీస్ Vol. XIV
బొంబాయి, 1898.

సాత్త్వతసంహితా
శాస్త్ర ముక్తావళీసిరీస్-15
కాంచీపురం, 1902.

సామవిధానబ్రాహ్మణమ్
శర్మ, బి.ఆర్.
కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమ్
తిరుపతి, 1964.

# పరిశీలనలు
## (STUDIES)


అశోక్‌కుమార్ కాలియా. — లక్ష్మీతంత్రధర్మ్ ఔర్ దర్శన్
అఖిల భారతీయ సంస్కృత పరిషత్
లక్నో, 1977.

తారానాథ భట్టాచార్య — తర్కవాచస్పత్యమ్
చౌఖాంబా సంస్కృతసిరీస్
వారాణసి, 1962.

శ్రీనివాసాచార్యులు, డి. — శ్రీమదాచార్యవైభవము
కోరుకొండ, 1964.

Bhatt, S.R. — The Philosophy of Pāñcarātra
Madras, 1968.

Dasguptha, S.N. — A History of Indian Philosophy
Vol. III
Motilal Banarasidas Delhi, 1975.

Gonda, Jan. — A.History of Indian Literature
Medieval Religious Literature in
Sanskrit, Vol. II Fasc 1
Ottoharrassowitz, Wiesbaden, 1977

Hastings, James — Encyclopaedia of Religion and
Ethics Vol. XII Newyork, 1958.

Hiriyanna, M. — Out lines of Indian Philosophy
London, 1932.

Macdonell, A. A History of Sanskrit Literature
Varanasi, 1971.

Narasimhachari, M. Yāmuna's contribution to Viśiṣṭadvaita
Madras, 1976.

Radhakrishna, S. Indian Philosophy
London, 1948

Schrader, F.O. Introduction to Pāñcarātra and the Ahirbudhnya Samhita the Adyar Library and Research Centre, Adyar, Madras, 1916/1973

Smith, H.D. A descripture Bibliography of the printed texts of the Pāñcaratrāgama Vol. II
Baroda, 1981.

Sanskrit books and Manuscripts relating to Pāñcarātra Studies.
A decriptive Catalog
Syracuse University
USA, 1978.

& Venkatachari K.K.A. A source book of Vaisnava Iconography Pāñcarātra Parisodhana Parishad.
Madras, 1969.

| | |
|---|---|
| Srinivasa Raghavan, A. | Viśiṣṭādvaita<br>Ramanuja Research Society<br>Madras, 1974. |
| Suvira Jaiswal | The Origin and Development of Vaiṣṇavisam<br>Delhi, 1957. |
| Teun Goudriaan &SanjuktaGupta | A history of Indian Literature<br>Vol. II Fasc. 2<br>Otto Harrassowitz<br>Wiesbaden, 1981. |
| Varadachari, V. | Āgamas and South Indian Vaisnavism<br>Prof. M. Rangacharya<br>Memorial Trust<br>Triplicane, Madras, 1982. |
| Venkatachari, K.K.A. | Āgama and S'ilpa<br>Anantacharya Indological<br>Research Institute<br>Bombay, 1984. |
| Vettam Mani | Purāṇic Encyclopadia<br>Delhi, 1975. |

Vidyarthi, P.B. Early Indian Religious thought
New Delhi,
1976

# పరిశోధన పత్రములు
## (RESEARCH PAPERS)
### 3. 1. సంస్కృతము

नरसिंहाचार्यः यस्. वि. एल्. : महोत्सवोलोकहितायनूनम्
ति. ति. देवस्थानम्
तिरुपति, 1971.

रघुनाथाचार्यः, एस्. वि. : विष्वक्सेन विषये पाञ्चरात्र
वैखानसयोः मतभेदः
Journal of the Ganganatha The Kendriya Sanskrit Vidyapeetha, Vol. XXIX
Parts 1-4, Allahabad, 1973.

... ... ... : पाञ्चरात्रे वैदिकमन्त्र
विनियोगः। तिरुमल, 1982

राघवप्रसादचौधरी वैखानसागम साहित्यस्य-
सूचीक्रमः -विमर्शः
राष्ट्रीय संस्कृत संस्थानीया-
षाण्मासिकी अनुसन्धान
पत्रिका
केन्द्रीय संस्कृतविद्यापीठम्
तिरुपति।

## 3.2 ENGLISH


| | |
|---|---|
| Apte, P.P | Pāñcarātra Name and origin CASS-Studies, Number-II |
| " | Ekāyanaveda CASS-Studies, Number-II |
| " | Maṇḍalāradhanā Journal of the oriental Institute Vol. XXII No 1 June, 1973. |
| " | The Gita and Pāñcarātra All India Veda Vedanta-Āgama Literary Exhibition Souvenir Tirumala, 1972. |
| Dandekar, R N. | God in Hindu thought Journal of ABORI Vol. XL-VII XL-IX Poona, 1967. |
| Narasimhachrya, M. | A source book of Vaiṣṇava Iconography according to Pāñcarātrāgama texts Intorduction PP XIX-XXXII Madras, 1969. |
| Raghavan, V. | The Nama Pāñcarātra |

Journal of the American Oriental Society
85- 1965- 73 - 79

Raghunathacharya, S B. Mahotsava in Pāñcarātra
A Short Study
Sri Ramanujavani SRV Centre
Madras, 1977.

Smith, H.D. The Three Gems of the
Pāñcarātrāgama Cannon"
an appraisal
Pennsylvania, 1966.

A typological survey of
Definitions : The Name
Pāñcarātra
The Journal of Oriental
Research 1964-65, 1965-66
Vols. : XXXIV-XXXV
The Kuppuswamy Sastri
Research Institute
Madras, 1973.

Srinivasa Iyengar, A. Origin and History of Temple
Worship, TTD Journal
Tirupati.

Vanbuitenan, J.A.B. The Name Pāñcarātra History
of Religion Journal
I (1961) 291-299

Varadachari, V. Rāmānuja's influence on Temple and Religious worship Sri Ramanuja Vani, SKV Centre, Madras, 1977.

Finitized form of God in Ramanuja's system Reprinted from Vishveswaranand Indological Journal Vol. XVIII Pts. i-ii (1980)

Venkatachari, K.K.A Pāñcharātra and woaship Souvenir All India Vedavedanta Āgama Lilerary exhibition Tirumala, 1972.

## 3.3 తెలుగు

పార్థసారథిభట్టాచార్యులు, ఆర్. : ఆగమములు
జర్నల్ ఆఫ్ ఎస్.వి.ఓ.ఆర్.ఐ
Vol. XIV
తిరుపతి, 1955.

" : ఆగమములు వాని అవాంతర
భేదములు
జర్నల్ ఆఫ్ ఎస్.వి.ఓ.ఆర్.ఐ
Vol. VI
తిరుపతి.

" సమూర్తయజనము
వైఖానసశాస్త్రము
జర్నల్ ఆఫ్ ఎస్.వి.ఓ.ఆర్.ఐ
Vol. XI
తిరుపతి, 1947.

" విగ్రహారాధనమహిమము
శ్రీవైఖానసశాస్త్రము
అఖిలభారత వేదాంతాగమ
సాహిత్యప్రదర్శన
ప్రత్యేకసంచిక
తిరుపతి, 1972.

పార్థసారథిభట్టాచార్యులు, ఆర్. : వైఖానసశాస్త్రము – దాని
విశిష్టత

జర్నల్ ఆఫ్ ఎస్.వి.ఓ.ఆర్.ఐ
Vol, XI
తిరుపతి, 1956.

రఘునాథాచార్యులు, ఎస్.బి. : శ్రీపాంచరాత్రప్రాశస్త్యము
అఖిలభారత వేద వేదాంతా-
గమ సాహిత్య ప్రదర్శన
సంచిక.
తిరుపతి, 1972.

# సంకేతపదసూచి
**(ABBREVIATIONS)**

| | | |
|---|---|---|
| అ.సం. | | అనిరుద్ధసంహితా |
| అహి.సం. | | అహిర్బుధ్న్యసంహితా |
| ఆ.ప్రా. | | ఆగమప్రామాణ్యమ్ |
| ఈ.సం. | | ఈశ్వరసంహితా |
| ఈ.శ. | | ఈశాద్యష్టోత్తరశతోపనిషదః |
| ఉ.సం. | | ఉత్సవసంగ్రహః |
| ఋ.సం. | : | ఋగ్వేదసంహితా |
| క.సం. | : | కపింజలసంహితా |
| కా.జ్ఞా. | : | కాశ్యపజ్ఞానకాండః |
| క్రి.యా. | : | క్రియాధికారః |
| క్రి.కై.చం. | : | క్రియాకైరవచంద్రికా |
| ఖిలా: | : | ఖిలాధికారః |
| ఛాం.ఉ. | : | ఛాందోగ్యోపనిషత్ |
| జ.స్మృ. | : | జమదగ్నిస్మృతిః |
| జ.సం. | : | జయాఖ్యసంహితా |
| జ్ఞా.సా.సం. | : | జ్ఞానామృతసారసంహితా |
| తం.వా. | : | తంత్రవార్త్తికమ్ |
| త.వా. | : | తర్కవాచస్పత్యమ్ |
| తాం.బ్రా. | : | తాండ్యబ్రాహ్మణమ్ |
| తై.ఆ. | : | తైత్తిరీయారణ్యకమ్ |
| నా.పాం. | : | నారదపాంచరాత్రమ్ |
| నా.సం. | : | నారదీయసంహిత |

| | | |
|---|---|---|
| న్యా.ద. | : | న్యాయదర్శనమ్ |
| న్యా.భా. | : | న్యాయభాష్యమ్ |
| ప.పు.సం. | : | పరమపురుషసంహితా |
| ప.సం. | : | పరమసంహితా |
| పా.తం.ప్ర. | : | పాద్మతంత్రప్రయోగః |
| పా.సం. | : | పాద్మసంహితా |
| పార.సం. | : | పారమేశ్వరసంహితా |
| పు.సం. | : | పురుషోత్తమసంహితా |
| భా.సం. | : | భాష్కరసంహితా |
| భా.సం. | : | భారద్వాజసంహితా |
| భా.తం. | : | భార్గవతంత్రమ్ |
| భృ.సం. | : | భృగుసంహితా |
| మ.సం. | : | మరీచిసంహితా |
| మ.భా. | : | మహాభారతమ్ |
| మ.వి. | : | మహోత్సవవిధిః |
| మా.సం. | : | మార్కండేయసంహితా |
| యా.స్మృ. | : | యాజ్ఞవల్క్యస్మృతిః |
| ర.గ్రం. | : | రక్షాగ్రంథాః |
| ల.తం. | : | లక్ష్మీతంత్రం |
| ల.తం.ద. | : | లక్ష్మీతంత్ర ఔర్ దర్శన్ |
| వా.సం. | : | వామనసంహితా |
| వి.క. | : | విమానార్చకల్పః |
| విశ్వా.సం. | : | విశ్వామిత్రసంహితా |
| విష్వ.సం. | : | విష్వక్సేనసంహితా |

| | |
|---|---|
| వి.తి.సం. : | విష్ణుతిలకసంహితా |
| వి.సం. : | విష్ణుసంహితా |
| వి.తం. : | విష్ణుతంత్రం |
| విహ.సం. : | విహగేంద్రసంహితా |
| శ.బ్రా. : | శతపథబ్రాహ్మణం |
| శ.క. : | శబ్దకల్పద్రుమః |
| శాం.సం. : | శాండిల్యసంహితా |
| శ్రీ.సం. : | శ్రీప్రశ్నసంహితా |
| శ్రీ.పాం.ర. : | శ్రీపాంచరాత్రరక్షా |
| శ్రీ.రా. : | శ్రీమద్రామాయణం |
| శ్రీ.వై. : | శ్రీమదాచార్యవైభవం |
| శ్రీ.కీ.కౌ. : | శ్రీరామానుజకీర్తికౌముది |
| స ర. : | సచ్చరిత్రరక్షా |
| స.సం. : | సనత్కుమారసంహితా |
| స.అ. : | సమూర్తార్చనాధికరణం |
| స్పం.ప్ర. : | స్పందప్రదీపికా |
| సా.సం. : | సాత్త్వతసంహితా |
| సా.బ్రా. : | సామవిధానబ్రాహ్మణం |
| AP | Āgama Prāmāṇya |
| AS | Āgama and Silpa |
| ASV | Āgamas and South Indian Vaiṣṇavism |
| DBTP | A descriptive bibliography of the printed texts of the Pāñcarātrāgama |

| | |
|---|---|
| EIRT | Early Indian Religious Thought |
| ERE | Encyclopaedia of religion & ethics |
| HIL | A history of indian literature |
| HSL | A history of sanskrit literature |
| HIP | A history of indian philosophy |
| IPH | Indian Philosophy |
| IPS | Introduction to Pāñcarātra and Ahirbudhnya Samhita |
| ODV | The origin and development of Vaiṣṇavism |
| OIP | Outlines of Indian Philosophy |
| PP | The Philosophy of Pāñcarātra |
| PE | Purāṇic Encylopaedia |
| RG | Raksha Grandhas |
| SMPS | Sanskrit Books and Manuscripts Relating to Pāñcarātra Studies |
| SBM | Sanskrit Books and Manuscripts Catalogue |
| SBVI | A Source Book of Vaiṣṇava Iconography |
| STAA | Sybolism in Temple Art and Architecture |
| TAA | Temple Art and Architecture |
| V | Vis'iṣṭādvaita |
| YCV | Yāmuna's Contribution to Vis'iṭādvaita |

CENTRAL LIBRARY